# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము , మార్చి 25, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --2

శక సంవత్సరము - 1925, చైత్రం - 4

**TUESDAY, THE 25th MARCH, 2003**
**11 L.A. X S. VOL-- V No. - 2**
**4 - Chaitra , 1925 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పదవ సమావేశము )

**మంగళవారము, మార్చి 25, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ

5. 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXXIX (39) | – | ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. XXIX (29) | – | అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానములు, పర్యావరణం |
| అభ్యర్థన నెం. XXVI (26) | – | మత సబంధ దేవాదాయముల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXXVII (37) | – | పర్యాటన, కళాసంస్కృతులు |
| అభ్యర్థన నెం. XXXVI (36) | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. XL (40) | – | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. XX (20) | – | కార్మిక, ఉపాధి కల్పన |

(ప్రతిపాదించబడినవి)

(కోత తీర్మానములు)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. కమిటీ నివేదిక సమర్పణ

(వెనుకబడిన తరగతుల కమిటీ నివేదిక)

8. సభా కార్యక్రమము

9. స్పెషల్ మెన్షన్

10. సభా కార్యక్రమము

11. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో వివిధ రకాల వైట్ కాలర్ నేరాలను అదుపు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం గురించి

12. 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXX (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXXVIII (38) | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXVIII(28) | – | పశుసంవర్థన, మత్స్యాగారములు |

12. ప్రభుతవ్వ బిల్లు

2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు

(ఎల్.ఎ.బిల్ నెం.4/2003 )

-----------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## జన్యుపరంగా మార్పు చేయబడిన వరి విత్తనాల అభివృద్ధి

ప్రశ్న నెం. 241(7079)

డా. జి.ఉమ(తెనాలి) – గౌ. వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

(అ)వర్షాభావ పరిస్థితులను తట్టుకునే జన్యుపరంగా మార్పు చేయబడిన వరి విత్తనాలను అభివృద్ధి చేసిన విషయం వాస్తవమేనా?
(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పద్దే శోభనాద్రీశ్వరరావు):**

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.జి. ఉమ : అధ్యక్షా, గౌ.మంత్రిగారు రీసెర్చ్ అన్నది మన దేశంలో జరగలేదన్నారు. అయినప్పటికీ, యు.ఎస్.ఏ.లోని కార్నేల్ యూనివర్సిటీలో ముఖ్యంగా జెనిటికల్లీ మాడిఫైడ్ రైస్‌ను కనుక్కోవడం జరిగిందని వార్తలు వచ్చాయి. ఈ రోజు మన

దేశంలో వరి సాగు అన్నది 55 శాతం కేవలం వర్షం మీదే ఆధారపడి జరుగుతున్నది. వర్షాభావ వంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే, ఏబయోటిటిక్ స్ట్రెసెస్ ముఖ్యంగా డ్రాట్ కాని, సెలినిటీ కాని, ఎక్స్ట్రీమ్ టెంపరేచర్స్‌ను కాని ఎదుర్కోవడానికి డ్రాట్ రెసిస్టెన్స్ రైస్‌ను కనుగొనడానికి పరిశోధనలు చేయాలని ప్రభుత్వం ఏమైన ఆలోచిస్తున్నదా? అలాగే ఏ విత్తనాల నుండి జెనిటికల్లీ మాడిఫైడ్ వెరైటీస్‌ను తీసుకొని రావడానికి ఆలోచన చేస్తున్నది? జన్యు మార్పిడి గాని, వ్యవసాయ బయో టెక్నాలజీనిగాని నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎటువంటి పరిశోధనలు చేస్తున్నదో గౌ. మంత్రిగారు తెలియచేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు : మేడమ్ స్పీకర్, జన్యుపరంగా విత్తనాలను అభివృద్ధి చేయాలి, జెనిటికల్లీ మాడిఫైడ్ క్రాప్స్‌ను తీసుకొని రావాలన్నప్పుడు, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్, 1986, సెక్షన్ 4 ప్రకారం, కేంద్రంలో ఉన్నటువంటి జెనిటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ వారికి మనం అప్లయ్ చేసి, పర్మిషన్ తీసుకొని, కొన్ని సంవత్సరాలు పరిశోధనలు చేసి, ఫీల్డ్ ట్రయల్ చేసి, దాని యొక్క సమాచారం వారికి అందించి, ఆ తరువాత ఆ కమిటీ, పర్యావరణానికి ఏమి ఇబ్బంది కలుగచేయడం లేదని అని నిర్ధారణకు వచ్చిన తరువాత, వారు అనుమతి ఇచ్చిన తరువాత దానిని కమర్షియల్‌గా మనం ప్రొడక్షన్‌లోకి తీసుకొని రావడానికి వీలుంటుంది. గౌరవ సభ్యురాలు ప్రస్థావించినటువంటి విషయం ముఖ్యంగా అధ్యక్షా, ఏబయాటిక్ స్ట్రెసెస్ అంటే డ్రాట్ అట్లాగే సెలినిటీ పెరిగిపోతున్నది. ఈ రోజు మన దేశంలో కూడ ఎలినినో ప్రభావం వల్ల కాని, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఇతర పరిణామాల వల్ల కాని మన రాష్ట్రంలో కూడ గత 8 సంవత్సరాల్లో దాదాపు 6 సంవత్సరాలు డిజాస్టర్స్, ఫ్లడ్స్, సైక్లోన్స్ వంటి నేచరల్ కెలామిటీస్ వల్ల చాల నష్టం పొందాం . ముఖ్యంగా డ్రాట్ వల్ల విపరీత నష్టం పొందుతున్నాం . అట్లాగే కొన్ని లక్షల హెక్టార్లో సెలినీటీ డెవలప్ అవుతున్నది. కాబట్టి సెలైన్ భూములో కూడ పంటలు పండించుకోగల్గినటువంటి పరిస్థితిని తీసుకొని రావలసిన అవసరం ఎంతైనా ఉంది. దానికి డ్రాట్ రెసిస్టెన్స్ వెరైటీస్ ఉపయోగపడతాయి. దీనిని రెండు పద్ధతుల్లో చేయవచ్చు. జెనిటికల్లీ మాడిఫైడ్ ఆర్గానిజమ్స్ రూట్ ఒకటి, రెండవది, బయో టెక్నాలజీ రూట్ ద్వారా కూడ తీసుకొని రావచ్చు. వీటలో ఇప్పటికే డైరక్టర్ ఆఫ్ రైస్ రీసెర్చ్ వాళ్లు కొన్ని రకాలు ముఖ్యంగా బ్రౌన్ ప్లాంట్ హాపర్, గ్రౌండ్ వాటర్ హాపర్ రూపొందించేందుకు వాళ్లు జిఐసిఏ పర్మిషన్ తీసుకున్నారు. అట్లాగే మన రాష్ట్రంలో కూడ వ్యవసాయ విశ్వవిద్యాలయం నెదర్లాండ్స్‌ను రిక్వెస్టు చేసి ఒక ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. డ్రాట్ రెసిస్టెన్స్ జీన్స్‌ను ఐడెంటిఫై చేసేదానికి ముందుగా సహాయం కావాలని చెప్పి కోరడం జరిగింది. అది వచ్చిన తరువాత జిఐసిఏ ద్వారా చేసి, వారి నుండి పర్మిషన్ తీసుకొని దానికి కావలసిన జెన్యూన్ విత్తనాలు తయారుచేయడానికి, ఈ డ్రాట్ రెసిస్టెన్స్ వెరైటీ ఆఫ్ హై ఈల్డింగ్ తయారుచేయడానికి ప్రయత్నం చేస్తాం . ఇప్పుడు కూడ మన దగ్గర రెండు వెరైటీలున్నాయి ఎర్రమల్లెలు, ఐఇటి 9993 అని. ఇవి మ్యాయిస్చర్ స్ట్రెసెస్‌ను ఎదుర్కొనే రకాలు అని గౌరవ సభ్యురాలకు తెలియచేయస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు): మేడమ్, మంత్రిగారు గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నలకు నో, డజ్ నాట్ అరైజ్ అన్నారు. జన్యుపరంగా లైసెన్స్ లైసెన్సు తీసుకొని గత అయిదారు సంవత్సరాలుగా దీనిని అగ్రికల్చరల్ యూనివర్సిటీ వాళ్లు డెవలప్ చేస్తున్నారని అని చెప్పారు. మాకు ఉన్న సమాచారం ప్రకారం యల్లో రైస్, గోల్డెన్ రైస్, బి.టెక్ రైస్ వంటి రకాలను మనీలాలోని సంస్థ నుండి తీసుకొని ఐసిఏఆర్ వారు పరిశోధనలు చేస్తున్నారని, అది ఇంకా రీసెర్చ్ స్టేజ్‌లోనే ఉందని తెలిసింది. ఈ రకం వరిలో మంచి పోషక విలువలు ఉన్నాయని అంటున్నారు. విటమిన్ ఏ ఎక్కువుగా ఇందులో ఉండటం వల్ల ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మార్కెట్‌లో ఉన్న మాట. ఇదే నిజమైతే ఈ వైరటీలను ఐసిఏఆర్ రీసెర్చ్ స్థాయి నుండి తీసుకొని యూనివర్సిటీలో ఏమైన రీసెర్చ్ చేస్తున్నారా? యూనివర్సిటీలో ఎంత భూమిలో దీనిని పండిస్తున్నారు, ఎప్పటి నుండి పండిస్తున్నారు? ఇప్పటివరకు మనం హైటెక్ అని చాల ప్రచారం చేశాం . దాని తరువాత ఇప్పుడు బయో టెక్నాలజీ అని ప్రచారం చేస్తూ కొన్ని కోట్ల రూపాయాలు ఖర్చు పెడుతున్నాం . ఈ బయో టెక్నాలజీ మీద ఎంత ఖర్చు పెట్టాం ? దీనివల్ల ఇప్పటికే ఫీల్డ్‌లో ఎంత మంది రైతులకు ఉపయోగకరంగా ఉంది? ఎందుకంటే ఎవరో సైంటిస్టులు పర్మిషన్ తీసుకొని

పరిశోధనలు చేసిన వాటిని తీసుకొని వచ్చి రైతుల మీద బలవంతంగా రుద్దుతున్నారుల . మొన్ననే మనం చూశాం బి.టి. కాటన్ విత్తనాల విషయంలో . దీని గురించి గతంలో మీరు బాగా ప్రచారం చేశారు. నిజానికి ఫీల్డ్ దగ్గరకు వచ్చేసరికి మా నియోజకవర్గంలో మంత్రిగారికి తెలుసో తెలియదో , నిలబెట్టించి మేము కాంపన్‌సేషన్ ఇప్పించిన పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారు కూడ ఇదే హౌజ్‌లో సీడ్‌ను బట్టి, నేలను బట్టి ఉంటుంది అని చెప్పారు. అట్లాగే మన రాష్ట్రంలో ఉన్న భూసార పరిస్థితులను బట్టి, భూమి పరిస్థితులను తట్టుకునే విధంగా మన వ్యవసాయ యూనివర్సిటీలో పరిశోధనలు చేసిన తరువాత రైతుల ఉపయోగంలోకి తీసుకొని వస్తారా? లేకపోతే ఏవరో సైంటిస్టులు తీసుకొనివచ్చారు కాబట్టి హడావుడిగా రైతుల నెత్తి మీద రుద్దుతారా?

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట): అధ్యక్షా, జన్యుపరంగా వరి విత్తనాలను బయో టెక్నాలజీ ద్వారా అభివృద్ధి చేయపడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే విధంగా బయో టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. ఆచార్య ఎన్.జి.రంగా విశ్వ విద్యాలయం వారు జన్యుపరమైన విత్తనాలను తయారుచేసేందుకుగాను రెండున్నర కోట్ల రూపాయాల వ్యయంతో నెదర్లాండ్స్‌తో పరిశోధనలు జరుపుతున్నారు. దానికి అనుసబంధంగా బయో టెక్నాలజీ ద్వారా కృషి చేసి ఈ విధంగా జన్యుపరమైన విత్తనాలను అభివృద్ధి చేయడానికి వరి విత్తనాలు అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనడానికి స్టేట్ గవర్నమెంట్ సహకారం అందించాలి. అదే విధంగా స్టేట్ సీడ్స్ ఇండస్ట్రీ ఉంది. మన రాష్ట్రంలో సీడ్ ఇండస్ట్రీ బాగా అభివృద్ధి చెందుతున్నది కాబట్టి సీడ్ ఇండస్ట్రీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కనుక సపోర్ట్ అందించి, ఏదైన పరిశోధన చేసేందుకు కృషి చేస్తారా?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ జన్యుపరమైన మార్పులతో తీసుకొని వచ్చామని చెపుతున్న ఎర్రమల్లెలు అనే వరి వంగడాలను డివిజన్ స్థాయి, మండల స్థాయిలో కూడ స్లప్లయ్ చేస్తారా? లేదా? ఎందుకంటే ఎర్రమల్లెలు అనే రకం వర్షాభావ పరిస్థితులను కూడ తట్టుకొని పంటను ఇస్తుంది. కాబట్టి మెట్ట ప్రాంతాల్లో రానున్న కాలంలో వాటిని మండల, డివిజన్ స్థాయిలో వాటిని సప్లయ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

SMT.R.SHOBA(Madanapalli): Madam Speaker, the Hon'ble Minister has told that genetic modification has not been done so far in paddy. I would like to know from the Hon'ble Minister as to whether any mutant variety of paddy is emerged or not.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు కన్నా లక్ష్మీనారాయణగారు ప్రస్థావించినటువంటి గోల్డెన్ రైస్ విషయానికి వస్తే, మానవుడి యొక్క ఫుడ్ సెక్యూరిటే కాకుండా, న్యూట్రిషనల్ సెక్యూరిటీ కూడ భర్తీ చేయవలసిన అవసరం ఉంది. గోల్డెన్ రైస్‌లో విటమిన్ ఏ ఎక్కువుగా ఉంటుంది. నైట్ బ్లైండ్‌నెస్ ఉన్న వారికి విటమిన్ ఏ డెఫిషన్సీని నివారించడానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. అయితే అది ఇంకా కమర్షియల్ స్టేజ్‌కు రాలేదండీ. కనుక్కొన్నారు. దానిని ఇంకా ఫర్దర్‌గా రీసెర్చ్ చేస్తున్నారు. జెనిటికల్లీ మాడిఫైడ్ ఆర్గానిజమ్స్ , అట్లాగే అందులో నుండి తయారు అయ్యేటటువంటి జి.ఎం.ఓ క్రాప్స్ పైన శాస్త్రజ్ఞుల్లోనే భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కొన్ని దేశాల్లో జి.ఎం .ఓ. క్రాప్స్ పెరిగిపోతున్నాయి. అమెరికా, చైనా, అర్జంటీనా వంటి కొన్ని దేశాల్లో. అదే యూరప్‌కు వచ్చేటప్పటికీ అక్కడ కంజూమర్స్ నుండి కాని, రైతుల నుండి కూడ కొంతవరకు ప్రతిఘటన వస్తున్నది. అక్కడ జిఎంఓ క్రాప్స్ పెద్దగా ఎక్స్‌టెన్షన్ జరగడం లేదు. ప్రధానంగా ఏమిటంటే జెనిటికల్లీ మాడిఫైడ్‌ను ప్లాంట్ జీన్స్‌ను మార్చడం ద్వారా చేయవచ్చు. అట్లాగే బాక్టీరియా నుండి మనకు కావలసిన డిజైర్డ్ క్యారక్టర్‌స్టిక్స్ జీన్స్‌ను కూడ తయారుచేసుకోవచ్చు . అయితే ప్లాంట్ జీన్స్ నుండి చేసిన రకాలు అయితే పర్యావరణానికి గాని, ఆరోగ్యానికి గాని అపకారం జరగదు అనేది జనరల్ ఫీలింగ్. బ్యాక్టీరియా నుండి తీసింది అయితే అది భవిష్యత్‌లో మానవులకు, దేశానికి, పర్యావరణానికి దెబ్బ అనే అప్రెహెన్షన్స్ ఉన్నాయి. Ultimately, it is the scientific com□munity which has to clarify that. Regarding, B.T. Cotton, ఆ రోన కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది, రైతులు పండించుకున్నారు, మేమా ఇన్‌ఫర్మేషన్ కలెక్టు

చేశాం . మొన్న ఈ మధ్యనే తమరు అనుమతి ఇస్తే, ఒక ప్రశ్నకు సమాధానంగా కూడ చెప్పాను. మళ్లీ రేపు చెప్పబోయే రిప్లయ్‌లో కూడ మరికొన్ని వివరాలు చెపుతాను. ముఖ్యంగా బయో టెక్నాలజీ గురించి చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు బయో టెక్నాలజీ ఫ్రంట్‌లో రెండున్నర కోట్ల రూపాయాలతో నెదర్లాండ్స్ సహాయంతో ప్రాజెక్టు మొదలుపెట్టారు. అట్లాగే రాజయ్యగారు ఎర్రమల్లెలు గురించి చెప్పారు. లాస్ట్ సీజన్‌లో 500 క్వింటాళ్ల వరకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తప్పనిసరిగా రేయిన్‌ఫెడ్ ఏరియాల్లో సర్వసాధారణంగా మ్యాయిశ్చర్ స్ట్రెసెస్‌కు గురయ్యే ప్రాంతాలకు వాటిని సరఫరా చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం . స్థానికంగా ఇండెంట్ తీసుకోమని వ్యవసాయ శాఖ అధికారులను అడుగుతాం . No mutant variety of paddy is developed by ANGRAU or ICAR.
ఉ.8.40

## జాతీయ నదీ సంరక్షణ కార్యక్రమం క్రిందకు వచ్చే పట్టణాలు

ప్రశ్న నెం. 242 (6870)

శ్రీ యూనిస్ సుల్తాన్ (ఖమ్మం)– గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తలియచేస్తారాః

(అ)డ్రైనేజ్ ఏర్పాటు కోసం జాతీయ నదీ సంరక్షణ కార్యక్రమాన్ని వర్తింప చేసిన ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల సంఖ్య ఎంత?
(ఆ) ఖమ్మం పట్టణాన్ని జాతీయ నదీ సంరక్షణ కార్యక్రమం కిందకు తీసుకురావడానికి ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకొందా?
(ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ):**

(అ)జాతీయ నదీ సంరక్షణ కార్యక్రమం కింద నాలుగు పట్టణాలు అంటే రాజమండ్రి, భద్రాచలం, రామగుండం, మంచిర్యాల పట్టణాలకు వర్తింపచేయడమయింది.
(ఆ) లేదండీ
(ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు యూనిస్ సుల్తాన్‌గారు మున్నేరు నదీపరివాహక ప్రాజెక్టులో ఖమ్మం పట్టణాన్ని కూడ చేర్చవలసిందిగా కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి టి.ఆర్.బాలుగారికి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. వారు కూడ 8-1-2002వ తేదీన ఒక లెటర్ వ్రాశారు. ఈ ప్రాజెక్టులో చేర్చాలంటే మున్సిపాల్టీ లేదా రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు భరిస్తే , కేంద్రం 70 శాతం నిధులు ఇవ్వడానికి పరిశీలిస్తామని ఆ లెటర్‌లో చెప్పడం జరిగింది. కలెక్టరుగారు కూడ డి.ఎం.ఏ. కు లెటర్ వ్రాశారు ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయమని. అయితే ఆ ప్రాజెక్టు రిపోర్టు గవర్నమెంట్‌కు ఇంకా అందలేదు కాబట్టి నా ఆన్సర్‌లో లేదండీ అని చెప్పాను. ప్రాజెక్టు రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని గౌ.సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను.

SRI YOUNIS SULTAN: Madam Speaker, National River Conservation Programme was started by late Sri Rajiv Gandhi twenty years ago for cleaning of major rivers. Fortunately, the Minister had admitted that he has received letter. But in the answer he said 'does not arise' . Madam Speaker, Khammam town is depending on Munneru river for drinking water and particularly, three town area is suffering like anything during rainy season. I have personally requested the Hon'ble Minister for Environment and he has admitted. Five times, I have given letter tof the Chief Minister but still they are pursuing. I request that at least this year they give consent letter so that this Scheme is taken up.

They cannot let go this opportunity because 70% of the funding is by the Central Government and only 30% funding is by the State Government. The cost of the scheme is Rs.10 crores. A Commitment Letter from the State Governfment is enough. More than one year back, the Central Minister has written a letter confirming the Scheme to be taken up for Khammam town. But the State Governfment is still trying to inverstigate. I request the Government to give a consent letter to the Central Government.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తూ, మొదటి ప్రశ్నకు....

మేడమ్ స్పీకర్ : మళ్లీ మీరెందుకు చదువుతారు. ప్రశ్న అడగండి.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, డిసెంబరు 2, 2001వ తేదీన గౌరవ ప్రధానమంత్రిగారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఎల్.బి. స్టేడియంలో 305 ఎం .ఎల్.డీ.ల సామర్థ్యం గల సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నేషనల్ రివర్ కన్జర్వేషన్ క్రింద ఇనాగరేట్ చేసిన మాట వాస్తవమా, కాదా? రెండవది, హైదరాబాద్ సిటీకి సంబంధించి 295 కోట్ల రూ.ల అంచనాలతో ఉప్పల్‌లోని నల్లచెరువు, నాగోలు, నందిముసాయిగూడ, జియాగూడ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కొరకు ఈ నాలుగైదు ప్రాజెక్టులను చేపట్టాలని పథకం రూపొందించారు. అయితే మూసీనది ప్రక్షాళన కొరకు నందనవనం అనే ప్రాజెక్టు మీద ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టి చేశాం . అయితే ప్రధానమంత్రి ఇనాగరేట్ చేసిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎప్పటి వరకు అయితే పెట్టమో అప్పటి వరకు it cannot become a Nandanavanam. Already crores of rupees have been spent on this project. ఈ మూసీ రివర్‌లో నేను చెప్పిన ఈ ప్రాజెక్టులను తీసుకొని వచ్చినట్లయితే, మురుగునీటిని ట్రీట్‌మెంట్ చేసి, వదిలితే, ఇండ్రస్టీస్‌కు కావలసిన నీటి కింద దానిని రీ-యూజ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

మేడమ్ స్పీకర్ : ప్రశ్నకు సంబంధించినంతవరకు జవాబు చెప్పండి.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, యూనిస్ సుల్తాన్ విషయానికి సంబంధించి, డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌ను ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయవలసిందిగా జిల్లా కలెక్టరు కూడ కోరడం జరిగింది. అందుకే సమాధానంలో లేదండీ అని చెప్పాను. అయితే ప్రాజెక్టు రిపోర్టు రాగానే దానిని ప్రభుత్వం పరిశీలించి, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలియచేస్తున్నాను.

నాగేందర్‌గారు చెప్పింది కూడ చాల ఇంపార్టెంట్ ఇష్యూ. గౌ.ముఖ్యమంత్రిగారు మూసీ నది ప్రక్షాళన పథకం గురించి ప్రధాన మంత్రితో చాలసార్లు మాట్లాడి , ఒప్పించడం జరిగింది. 295 కోట్ల ఖర్చు కాగల పథకాన్ని తయారుచేయడం అయింది. దీనిని 2001వ సంవత్సరంలో కేంద్రానికి పంపించడం జరిగింది. అందుకు అనుగుణంగానే ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిగారు ఈ పథకానికి 2-12-2001 న శంఖుస్థాపన చయడం జరిగింది. అంబర్‌పేటలో మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయడమయింది. అదే విధంగా నాగోలు, జియాగూడ, నల్ల చెరువు, నంది ముసాయిగూడ వంటి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ అయిదు ప్రాంతాల్లో దాదాపు 592 ఎం .ఎల్.డి.ల మురుగు నీటిని శుద్ధి చేయబడి, మూసి నదిలోకి వదలబడుతుంది.

ఉ. 8.50

అంతేకాకుండా మొత్తం డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ ప్రాజెక్టులో మళ్లీ కొంత సవరించారు. ముఖ్యమంత్రి గారు అనేకసార్లు ఢిల్లీకి పోయి మాట్లాడటం, దీనిని ఇంకా బాగా చేయాలని, హైదరాబాదుకే కాకుండా, రంగారెడ్డి జిల్లాకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడాలని రూ.304.8 కోట్లతో తయారు చేశారు. కేంద్ర

ప్రభుత్వం 70 శాతం అంటే రూ.204 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రప్రభుత్వం రూ.103.22 కోట్లు ఖర్చు చేసిందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ కూడా ఈ మధ్యనే ఆమోదం తెలిపింది. వారి నుంచి రాగానే ఈప్రాజెక్టు చేపట్టడానికి ప్రభుత్వం తయారుగా ఉంది.

## విద్యార్థుల కోసం డిజిటల్ గ్రంథాలయాన్ని నెలకొల్పుట

ప్రశ్న నెం. 243(7069)

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ప్రభుత్వం విద్యార్థుల కోసం డిజిటల్ గ్రంథాలయాన్ని నెలకొల్పాలని ప్రతిపాదిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వరరావు):-**

అ) రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రజల వినియోగం కోసం ''డిజిటల్ గ్రంథాలయాన్ని'' ఏర్పాటు చేస్తున్నది.
ఆ) కేంద్ర ప్రభుత్వం, యు.ఎస్.ఎ.లోని కార్నేజ్ మెల్లాన్ యూనివర్శిటీ మద్దతుతో ఈ ప్రాజెక్టును స్పాన్సరు చేసింది. ఈ ప్రాజెక్టు భాగస్వాములలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

ఒక మిలియను పుస్తకాలను డిజిటైజు చేసి, వాటిని ఇంటర్నెట్‌లో లభ్యంగా వుంచాలని ఉద్దేశించడమయింది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు :– అధ్యక్షా, చాలా సంతోషం, రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రజల వినియోగం కోసం డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దానిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, అమెరికా యూనివర్సిటీల పాత్ర ఎంత? ఎవరెవరు ఎంత ఖర్చు చేస్తున్నారు? ఆల్‌రెడీ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి స్కూల్సులో కంప్యూటర్సు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు ఈ డిజిటల్ లైబ్రరీ వినియోగించుకోడానికి ఇంటర్నెట్ ఫెసిలిటీ స్కూల్సులో ఏర్పాటు చేస్తున్నారా? మండల కేంద్రాల గ్రంథాలయాల్లో ఇంటర్నెట్, కంప్యూటర్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తే, దాని ద్వారా డిజిటల్ గ్రంథాలయాన్ని సాధారణ ప్రజలు వినియోగించుకుంటారు. దానిని ఆలోచన చేస్తారా? 10 లక్షల పుస్తకాలను డిజిటైజ్ చేస్తామన్నారు. ఇంతవరకూ ఎన్ని పుస్తకాలు చేశారు? దానికి ఎంత ఖర్చు చేశారు? ఒక పుస్తకం డిజిటైజు చేయడానికి ఎంత ఖర్చు చేస్తారు? చాలా విలువైన పుస్తకాలు సంస్కృతం, పర్షియన్,అరేబియన్ భాషలలోను, విలువైన తెలుగు పుస్తకాలు నిజాం కాలం నుంచి ఉన్నాయి. వీటిని గుర్తించడానికి కమిటీని దేనినైనా వేశారా? దాని ద్వారా 10 లక్షల పుస్తకాలను గుర్తిస్తారా?

డా. (శ్రీమతి) జి. ఉమ :– అధ్యక్షా, డిజిటల్ లైబ్రరీ విద్యార్థులకు ఏంతో అవసరం. వారి పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి దోహద పడుతుంది. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న మండల స్థాయిలోఉన్న విద్యార్థులకు ఇటువంటి లైబ్రరీస్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందా? మనకున్న లైబ్రరీస్ చాలా పురాతనమైనవి. వాటిల్లో బుక్స్ చిరిగిపోయాయి. వాటిని డిజిటైజ్ చేస్తే, వీటిలో ఉన్న విషయాలు రానున్న రోజులలో, రానున్న కాలంలో వారికి అందించే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటన్నింటినీ డిజిటైజు చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- నమస్కారం. అధ్యక్షా, ఇది చిన్న విషయం కాదు. చాలా పుస్తకాలు, అంటే ఒక మిలియన్ పుస్తకాలను డిజిటల్ డైరీ ద్వారా ఇవ్వడం అనేది చాలా మంచిది. దీనిని స్పాన్సర్ చేసిన వారిని నిజంగా అభినందించాలి. ఎంతో కాలం నుంచి ఉన్న పుస్తకాలను ఈ విధంగా డిజిటల్ డైరీ ద్వారా ఇవ్వడం బాగుంది. ఈ విధానాన్ని డిస్ట్రిక్ట్ లైబ్రరీస్‌లో పెడతారా? స్కూల్సులో కూడా ఇంటర్నెట్ ద్వారా ఇస్తామని మంత్రి గారు చెప్పినట్టున్నారు. ఒక విధంగా చెప్పాలంటే, మనం కనీసం ఎన్ని స్కూల్సులో లైబ్రరీలు ఉన్నాయో వాటికి కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయా? మా నెల్లూరు విషయానికి వస్తే, దాదాపు 63 ప్రాథమిక లేక ప్రాథమికోన్నత లేక ఉన్నత పాఠశాలలున్నాయి. నెల్లూరు జిల్లాకు వస్తే ప్రైమరీ స్కూల్సు దాదాపు 3,060 ఉంటే వాటిలో 2,51,226 మంది స్టూడెంట్సున్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్సు 288 ఉంటే, వాటిలో 59,960 మంది స్టూడెంట్సున్నారు. హైస్కూల్సు 385 ఉండగా వాటిలో 1,19,924 బాలబాలికలున్నారు. హయ్యర్ సెకండరీ, జూనియర్ కాలేజీలు 74 ఉన్నాయి. వాటిలో 1,975 మంది స్టూడెంట్సు ఉన్నారు. ఏదో విధంగా దాదాపు రాష్ట్రప్రభుత్వం అన్ని పాఠశాలలకు ఆడియో వీడియో ఎడ్యుకేషను అందించారు. కాని ఈ రోజు మునిసిపల్ స్కూల్సులో గాని, పంచాయతీరాజ్ స్కూల్సులో గాని పవర్ సౌకర్యం లేనివి ఉన్నాయి. అటువంటివి ఎన్ని ఉన్నాయి? వాటిలో టీవీలున్నాయా? ఎవరైనా తీసుకుపోయారా? ఈ సదుపాయాలుంటే ఖచ్చితంగా ఈ స్పాన్సరు చేసిన వారికి న్యాయం చేయగలుగుతాము.

శ్రీ అయ్యాజీ వేమ, మాసేపల్లి (నగరం):- అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నెట్ లైబ్రరీస్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 23 జిల్లాలలో చేస్తామన్నారు. ఈ రకంగా ఎన్ని జిల్లాలలో ఏర్పాటు చేశారు? ఈ డిజిటల్ లైబ్రరీలు విశ్వవిద్యాలయ పరిధిలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదన ఉందా? ఆ విధంగా ప్రతిపాదిస్తారా? ఎప్పుడు వీటిని తీసుకుని అభివృద్ధి చేస్తారు?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ఇది చాలా పెద్ద ప్రోగ్రాము. విశ్వవ్యాప్తంగా ఉపయోగపడే ప్రోగ్రాము. ఎప్పటి నుంచో, ఎన్నో తరాల నుంచి పుస్తకాలు మన దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. ఇవన్నీ పాడైపోయి, శిథిలావస్థలో ఉన్నందున వాటిని వెబ్‌సైటులో ఆన్‌లైనులో పెట్టి, అందరకూ అందుబాటులోకి తేవాలనే మహోద్దేశంతో ఈ కార్యక్రమాన్ని స్టార్టు చేశారు. దానిని ఆ యూనివర్సిటీ వారితో కేంద్ర ప్రభుత్వం పాలుపంచుకుని, మన దేశంలో బెంగుళూరులో బేస్ చేసుకుని, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ వారు ఈ కార్యక్రమాన్ని పైలట్ చేస్తున్నారు. దానిలో హైదరాబాదులోని ఐఐఐటి, తిరుమల తిరుపతి దేవస్థానం, మహారాష్ట్రలోని పూనా విశ్వవిద్యాలయంతో బాటు చాలా యూనివర్సిటీలు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. దీనిలో మనమే కాకుండా మిగతా వారు కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారు. కార్నేజ్ మెల్లాన్ యూనివర్సిటీ వారు దాదాపు ఒక కోటి రూపాయల విలువైన 12 స్కానర్స్ ను ఉచితంగా ఇచ్చారు. దానికి కావలసిన సాఫ్ట్‌వేర్ కూడా ఉచితంగా ఇస్తున్నారు. అలాగే మన కేంద్ర ప్రభుత్వం వారు దానికి కావలసిన సదుపాయాలతో బాటు రూ.20 లక్షలు ఇప్పటికే ఇచ్చారు. ఎప్పటికప్పుడు సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసుకోడానికి బెంగుళూరులో ఉన్న యూనివర్సిటీ వారు సహకరిస్తున్నారు. మిగతా సంస్థలు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నారు. కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు , మిగతా యూనివర్సిటీ గ్రంథాలయాల వారు తమ పుస్తకాలను ఇచ్చి సహకరిస్తున్నారు. దీనికి ఇప్పటి వరకు అయిన ఖర్చు మన దగ్గరున్న స్టేట్ లైబ్రరీలో గాని, హైదరాబాదులోని సెంట్రల్ లైబ్రరీలో గాని దాదాపు రూ.56,79,000 ఖర్చు చేశాము. ఇందులో ఎక్కువ భాగం 30 కంప్యూటర్సుకు ఖర్చు చేయడం జరిగింది. ఎలక్ట్రిసిటీకి ఖర్చు చేశాము. ఈ పుస్తకాలు తయారు చేయడానికి ప్రతి పేజీకి 8 నయాపైసలు తీసుకోడానికి కాంట్రాక్టర్సు ముందుకొచ్చారు. ఇది పెద్ద పని కాబట్టి వారంతా ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. మన వద్ద భజరంగ్ ఇనిస్టిట్యూట్ కాని, ఇన్‌ఫోసిస్ ఇన్ఫర్మేటిక్స్ గాని ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేస్తామన్నారు. మన వద్ద ఉన్న పుస్తకాలు దాదాపు 6 లక్షలు ఈ రెండు లైబ్రరీలలోనూ ఉన్నాయి. దీనిలో ఇంపార్టెంటు పుస్తకాలను , అంటే 1920 కి ముందు కాపీరైట్ ఉన్నవి ముందుగా కమిటీ ద్వారా సెలక్టు చేసి తీసుకుంటున్నాము. ఆ విధంగా ఇంపార్టెంటు పుస్తకాలను మాత్రమే సెలక్టు చేయడం జరుగుతోంది.

ఉ 9 .00

దీనికి కావలసిన స్కానింగ్ చాలావరకు రడీగా ఉంది . సాధ్యమయినంతవరకు బుక్స్ అన్నీ చేయడం జరుగుతుంది . వచ్చేరోజులలో జిల్లా గ్రంథాలయాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఎక్స్‌టెండ్ చేస్తున్నాము . మిగతా గ్రంథాలయాలలో కూడా చేసే అవకాశం ఉంది . 1000 స్కూల్స్‌లోనే కాకుండా చాలా హైస్కూల్స్‌లో కంప్యూటర్ పెట్టాలని అనుకుంటున్నాము, ఎక్కువ ఖర్చయేది కాదు, రు 40, 50 వేలలో వస్తుంది . దానికి చాలామంది డోనర్స్ వస్తున్నారు . ఆ విధంగా ప్యాకేజి కుడా పెరుగుతుంది కాబట్టి ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుంది . దీనిపై ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉంది . ఏదయితే యూనివర్సిటీలలో చేస్తున్నారో, రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలు డిజిటలైజ్ చేసి అందరికీ అందుబాటులోకి తేవాలనేది ఈ ప్రభుత్వం విజన్ అని తెలియజేస్తున్నాను . మంచి కార్యక్రమం, యూనివర్సిటీలకు ఇబ్బంది రాదు . ఆన్‌లైన్ యాక్సెస్ చేసుకోవచ్చు . ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి చెప్పారు . కంప్యూటర్ ఉంటే పవర్‌కు ఎటువంటి ఇబ్బంది ఉండదు . ఇవి ఏ స్కూల్‌కు శాంక్షన్ చేశామో అక్కడే వున్నా యి . లోకల్‌గా డబ్బులు పెట్టుకుంటామంటే ఇవ్వండి, అప్ డేట్ చేసి ఇస్తామని చెప్పాము . ఫర్‌దర్‌గా ఆ సంస్థలకు కరంటు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

## పోతులగడ్డ వద్ద వంతెన నిర్మాణం

ప్రశ్న నెం . 244(7676)

శ్రీమతి పి జె అమృతకుమారి (పాలకొండ)– గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) పోతులగడ్డపై ఒక వంతెనను నిర్మించేందుకు సి ఆర్ ఎఫ్ నుండి నిధులను కేటాయించిన మాట వాస్తవమేనా ?

ఆ) అయితే దీనికి కేటాయించిన మొత్తం ఎంత ?

ఇ) సదరు వంతెన నిర్మాణాన్ని ఎప్పటిలోగా చేపడుతారు ?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు) ః**

అ) అవునండీ

ఆ) మరియు ఇ) కేంద్ర రోడ్ల నిధి ( సి ఆర్ ఎఫ్ ) క్రింద రు . 80 .00 లక్షల విలువతో వంతెన నిర్మాణం కోసం మంజూరు నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడమయింది . కేంద్రప్రభుత్వం ఆమోదం పొందిన తరువాత సదరు పనిని ప్రారంభించడమవుతుంది .

శ్రీమతి పి.జె. అమృత కుమారి ః అధ్యక్షా, ఇంతకుముందు అసెంబ్లీలో ఈ ప్రాజెక్టు విషయం ప్రస్తావించాము . అప్పట్లో మంత్రిగారు సమాధానం చెబుతూ, ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపడతామని అన్నారు . ఇంతవరకు దీనిపై ఎటువంటి చర్య చేపట్టలేదు . ఇది పాలకొండ పట్టణం ఎంట్రెన్స్‌లో మెయిన్‌రోడ్ మీద ఉంది . ఇది 100 సంవత్సరాలకు పూర్వం బ్రిటిష్ హయాంలో నిర్మించినది పూర్తిగా శిథిలం అయింది . దీనిమీద పాలకొండ, విశాఖపట్టణం, పాలకొండ పార్వతీపురం మధ్య అనునిత్యం బస్సులు, ట్రాన్స్‌పోర్టు ప్రజల రాకపోకలు దీనిమీద కొనసాగుతుంటాయి . ఇది ఇలాగే కొనసాగితే, పూర్తిగా శిథిలం ఐ పోయి, అక్కడ ఉన్న గ్రామాలతో మాకు పూరింగా సంబంధాలు తెగిపోయే ప్రమాదం ఉంది . యుద్ధప్రాతిపదిక మీద ఈ ప్రాజెక్టు నిర్మించాలనీ, ఎప్పటిలోగా నిర్మిస్తారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కె. గణపతి రావు (ఉనుకూరు)ః మేడమ్, ఈ ప్రాజెక్టు విజయనగరం పాలకొండ రోడ్ వస్తుంది . కళింగపట్నం శ్రీకాకుళం పార్వతీపురం పాలకొండరోడ్‌లో క్రాస్ అవుతుంది . ఈ ప్రాజెక్టు అవసరం ఎంతైనా ఉంది . మినిస్టరుగారు ఇప్పటికి రెండుసార్లు హామీ ఇచ్చారు . సిఎస్‌పి నిధులు సెటర్ నుండి రావాలి . నాబార్డు నుండి టేకప్‌చేసే అవకాశం ఉందేమో పరిశీలించాలని కోరుతున్నాను . విజయనగరం పాలకొండ రోడ్ 70 కిలోమీటర్లలో మొదటి 33 కిలోమీటర్లు రెండుమూడు సార్లు రెన్యువల్ చేయడం వలన బాగా ఉంది . 33/0 నుండి 70/0 వరకు రోడ్ బాగాలేదు . దీనిని ఇదే రకంగా వదిలివేశారు . దీనికి ఇంపార్టెన్స్ ఇచ్చి టేకప్ చేస్తున్నారా ? దీని రెన్యువల్ కోసం తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ గోపాల రావు (కొత్తూరు)ః అధ్యక్షా, ఈ పోతులగడ్డ వంతెన రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రాజెక్టు . ఇది చాలా రహదారి సౌకర్యం ఉండే ప్రాజెక్టు . శ్రీకాకుళం పార్వతీపురం స్టేట్ హైవేలో మధ్యలో వున్న ప్రాజెక్టు . గతంలో టెండర్లు కూడా వచ్చాయని తెలిసింది . దయచేసి వెంటనే దీనికి ప్రాధాన్యత ఇచ్చి నిర్మించాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, ఈ ప్రాజెక్టు అవసరం ఉందని సి ఆర్ ఎఫ్‌తో ప్రపోజ్ చేశాము . ఈ సంవత్సరం టేకప్ చేసేప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని తెలియజేస్తున్నాను .

## ఎస్.పి.ఎఫ్. కానిస్టేబుళ్ల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 245(6346)

సర్వశ్రీ ఎం వి మైసూరా రెడ్డి(కమవలాపురం), పోడెం వీరయ్య(ములుగు), బి సారయ్య(వరంగల్) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) 1999 సంవత్సరంలో దాదాపు 787 మంది వ్యక్తులను హోంశాఖ నియంత్రణ క్రింద పనిచేస్తున్నట్టి ఆంధ్రప్రదేశ్ ప్రత్యే రక్షకదళం ( ఎస్ పి ఎఫ్ ) లో కానిస్టేబుళ్లుగా నియమించిన విషయం వాస్తవమేనా ?

ఆ) శిక్షణ పూర్తయిన ఒక సంవత్సరం తరువాత కూడా వారి సర్వీసులను క్రమబద్ధీకరించని విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి ? ఎప్పటిలోగా వారి సర్వీసులను క్రమబద్ధీకరిస్తారు ?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి దేవేందర్ గౌడ్)ః**

అ మరియు ఆ) శారీరక పరీక్ష, వ్రాతపరీక్షలను అనుసరించి, 1999 లో ఎస్ పి ఎఫ్ కానిస్టేబుళ్ల నియామకాలను జరిపిన విషయం వాస్తవమే . శిక్షణపొందినవారిని నియమించవలసి ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షకదళం సంస్థను ఏర్పాటుచేయడానికి సంబంధించిన ప్రతిపాదనపై గౌరవ హైకోరు స్టే ఉత్తరువుల మూలంగా రెగ్యులరు నియామకాలలో జాప్యం జరిగింది .

ఇ) గౌరవ కోర్టు 10 . 1 . 2003 తేదీన రిట్ పిటీషన్లను పరిష్కరించిన దరిమిలా, రెగ్యులరు ఖాళీలు ప్రత్యేక రక్షక దళంలో రెగ్యులరు ఎస్ పి ఎఫ్ కానిస్టేబుళ్లుగా శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల నియామకం చేసేందుకు 11 . 2 . 2003 తేదీన ఉత్తరువులు జారీ చేయడమయింది .

డా ఎం వి మైసూరా రెడ్డి ః స్పీకర్ మేడమ్, మంత్రిగారు ఎ, బి లకు సమాధానం చెబుతూ హైకోర్టు స్టే ఆర్డరు ఉన్నందున మేము వీరిని రెగ్యులర్‌గా నియమించలేక పోయామని అన్నారు . నేను మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . ఇది గతంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అనేది కేవలం ఎక్కడయినా, ఫ్యాక్టరీలలోగానీ, మిగతా సంస్థలకు శాంతిభద్రతల కొరత

వచ్చినపుడు వారి రక్షణ కోసం పోలీసు సిబ్బంది కావాలని ప్రభుత్వం వద్దకు రావడం వలన సిబ్బంది కొరత ఏర్పడుతుందని ప్రత్యేకంగా వాచ్ అండ్ వార్డ్ డ్యూటీకి సంస్థ ఉంటే బాగుంటుందని నేను మంత్రిగా వున్నప్పుడు చట్టం చేయడం జరిగింది . ఇది వక్రమార్గం పట్టినట్లు ఉంది . ఎస్‌పి ఎఫ్ సంస్థ చివరకు ఖాళీగా పోస్టింగులు లేని అధికారులకు పునరావాస కేంద్రంగా పెట్టారు . ఎక్కువమంది సీనియర్ అధికారులను వేయడం వలన ఫ్యాక్టరీలకు రక్షణ కావాలని కోరుకునే సంస్థల ఓవర్ హెడ్ చార్జీలు పెరిగి వీరిని తీసుకోవాలంటే భారం అవుతుంది కాబట్టి దీనిని ఏ ఉద్దేశ్యంతోపెట్టామో అది డిఫీట్ అయింది . ఎందుకంటే సెక్యూరిటీ ఏజెన్సీలు నిరుద్యోగులను మోసం చేస్తునారు, సిబ్బంది కొరత ఉంటుందని ఈ ఫోర్స్ పెట్టాము . ఇది పెట్టిన తరువాత సీనియర్ పోలీసు అధికారులను ఏదయితే వేశారో తప్పుదారి పట్టిస్తున్నట్లు వున్నారు . మంత్రిగారు ఒకసారి నియమాకాలను పరిశీలించితే ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఖాళీలు పెరగవచ్చు, తరగవచ్చు అని అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు . ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటుంది ? పెరగడానికి, తరగడానికి దానికి సంబంధం లేదు . ఏదయితే రక్షణ కావాలని కోరిన పరిశ్రమలు, సంస్థలు, బ్యాంకింగ్ గానీ మాకు ఇంతమంది సిబ్బంది కావాలని సెక్యూరిటీ ఏజెన్సీని అడుగుతారు . సీనియర్ ఐపిఎస్ అధికారులను ఎక్కడయినా ఇస్తామని చెప్పవచ్చు . ఓవర్‌హెడ్ చార్జీలు పెరిగి జీతాలు పెరిగేప్పటికి రు 8 వేలు పే చేయాల్సి వస్తున్నది . రు 3 వేలు స్టైఫండ్ కానిస్టేబుల్‌కు ఇస్తే రు 5 వేలు వారు అదనంగా ఎవరినయితే సిబ్బందిని పంపుతారో వారికి రు 8 వేలు పే చేసేప్పుడు మీదగ్గరకు ఎందుకు వస్తారు ? మంత్రిగారికి కూడా గుర్తు ఉండి ఉంటుంది . పేటెంట్ పాస్ అయ్యేప్పుడు మీరు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు . నేర ప్రవృత్తిలో రోజు రోజుకు మార్పులు వస్తున్న తరుణంలో శిక్షణ అత్యవసరం అని స్పష్టం చేశారు . బిల్ మూవ్ చేసినపుడు నేను అక్కడ వున్నాను . మంత్రిగారు ఈ పక్కన వున్నారు . అరెస్ట్ అనే సెక్షన్ పెట్టడానికి వారు వ్యతిరేకించారు . అరెస్ట్ పెట్టవద్దు .. ఇన్వెస్టిగేషన్ చేసే బాధ్యత ఇవ్వాలి అన్నారు . కేవలం వాచ్ అండ్ వార్డ్ డ్యూటీస్ చేసే బాధ్యత ఆ రోజు బిల్‌లో కల్పించబడింది . ఇన్వెస్టిగేషన్ చేసే హక్కు లేదు . ఏ బాధ్యతలు కల్పించనపుడు రెండు సంవత్సరాల పాటు ట్రెనింగ్ ఇవ్వాల్సిన అవసరం లేదు . మంత్రిగారు సభను తప్పుదారి పట్టిస్తూ, హైకోర్టు స్టే ఇచ్చారు అన్నారు .

ఉ.9.10

హైకోర్ట్‌కు ఎందుకు వెళ్లారంటే, మీరు 'కార్పొరెటరైజ్' చేస్తామని అన్నారు కాబట్టి, దానిని 'కార్పొరెటరైజ్' చేయవద్దని కొంతమంది సిబ్బంది కోర్టుకు వెళ్లడం జరిగింది. కాని ఈ రిక్రూట్‌మెంట్‌కూ, 'కార్పొరెటరైజేషన్'కూ సంబంధమే లేదు. మీరు స్టైపెండ్ అన్నారు. మీకు ఎంతమంది సిబ్బంది అవసరం వున్నారో అంతమందినే తీసుకోకుండా ఎందుకు ఎక్కువ మందిని తీసుకున్నారు ? దీనికి కారణం ఏమిటంటే, అక్కడ వున్న ఎస్.పి.ఎఫ్. అధికారి రామచంద్రయ్య గారే కారణం. ఆయన మీద జడ్జిమెంట్స్‌లో కామెంట్స్ కూడా వచ్చాయి. కామెంట్స్ వచ్చిన తరువాత ఆయన మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు ? ఆయన రిటైర్ అయ్యారని ఊరుకున్నారా ?

ఈ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలకు పాల్పడినందుకు, సిబ్బందిని నానా ఇబ్బందులకూ గురి చేసినందుకు, సంస్థలో కరప్షన్‌కు పాల్పడినందుకూ ఏమి యాక్షన్ తీసుకున్నారు ? ఈ రిక్రూట్‌మెంట్స్‌కు సంబంధించీ స్టే ఆర్డర్ లేదు. ట్రైనింగ్ ఇచ్చిన తరువాత రిక్రూట్‌మెంట్ ఇవ్వడానికి ఎటువంటి స్టే ఆర్డర్ లేనపుడు ఎందుకు సిబ్బందిని చేర్చుకోలేకపోయారో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు ఎస్.పి.ఎఫ్. సంస్థ గురించి చెప్పారు. It is a very good organisation. వారు మంత్రిగా వున్నపుడు ఆలోచన చేసి ప్రారంభించిన సంస్థ అని చెప్పారు. I totally support it as it is one of the best organisations in my department. ఇది చక్కగా పనిచేస్తున్న ఆర్గనైజేషన్. ఇది ఒక్కటే ఆర్గనైజేషన్, గవర్నమెంట్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వారు ఇచ్చే డబ్బులతో మెయిన్టెయిన్ చేయబడుతున్నది. పైగా కొంత

సేవింగ్ కూడా వస్తోంది. తరువాత, వారు ఇంకొక మాట కూడా చెప్పారు. ఓవర్‌హెడ్స్ పెరిగిపోయిన మూలంగా వారి సర్వీసెస్‌ను ఎక్స్‌టెండ్ చేయలేకపోతున్నామని కూడా చెప్పారు. ఓవర్‌హెడ్స్ విషయంలో నేను కూడా అగ్రీ అవుతాను. But, there is a very good demand for Special Protection Force (SPF). మనకు వున్న ఇండస్ట్రీస్ కాని, సెంట్రల్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ కాని, ఈ విధంగా చాలా మంది మాకు ఎస్.పి.ఎఫ్. కావాలని రిక్వస్ట్ చేస్తున్నారు. అయితే మనం డిమాండ్‌కు తగినట్లుగా విపరీతంగా పెంచుకుంటూ పోతే, కొంత అన్‌వయబుల్‌గా పోతుంది కనుక దీనిని ఒక సిస్టమేటిక్‌గా బ్రాడ్‌గా ఎక్స్‌పాండ్ చేయాలని అనుకుంటున్నాము. దానికి డిపార్ట్‌మెంట్ నుంచి ప్రపోజల్ కూడా వచ్చింది. మీరే చూస్తున్నారు, మనకు 85,000 మంది పోలీసులు వున్నారు. కాని మనకు ఇక్కడ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

ప్రతి ఆర్గనైజేషన్‌కూ నార్మల్ పోలీసులను మనం ఇచ్చే పరిస్థితులలో లేము. కాబట్టి పెద్దఎత్తున ఈ డిమాండ్‌ను మీట్ అవడానికి చక్కగా ఒక ట్రైనింగ్ ఇవ్వడం అనేది అవసరం. ఎందుకంటే ప్రైవేట్ సెక్యూరిటీ ఏజన్సీస్ కూడా ఎక్కడ చూసినా రోజూ ఇష్టం వచ్చినట్లుగా పుట్టుకు వస్తున్నాయి. వారికి ట్రైనింగ్ వుందా లేదా, మంచివారా చెడ్డవారా అనేది చూడడానికి ఎవరూ లేరు కాబట్టి ఒక ఆర్గనైజేషన్‌ను క్రియేట్ చేసి, ప్రైవేటుగా వచ్చే ఆర్గనైజేన్స్ ఏవైతే వున్నాయో, వాటిని కూడా రెగ్యులరైజ్ చేయడానికి, రికగ్నైజ్ చేయడానికి కూడా కొన్ని స్టాండర్డ్స్‌ను ప్రిస్క్రైబ్ చేసి, ఆ స్టాండర్డ్స్ వున్న ఆర్గనైజేన్స్‌ను రికగ్నైజ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా కావాలని అందరూ అడుగుతున్నారు. మీరు ఎటూ పోలీసులను ఇవ్వలేకపోతున్నారు, so that we require force. కనుక దీని బేస్ ఎక్స్‌పాండ్ చేయాలనే ఉద్దేశ్యమే తప్ప, బాగోలేదని కాదు.

దీనిని ఇంకా పెంచాలని, గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా టోటల్‌గా ఓవర్‌హెడ్స్ పెంచుకోకుండా 'కార్పొరెటరైజ్' చేస్తే బాగుంటుందని ఈ ఆలోచన చేసాము. ఈ లోపల 'కార్పొరెటరైజేషన్'కు ముందర నోటిఫికేషన్ వచ్చింది, నోటిఫికేషన్ ప్రకారం అపాయింట్‌మెంట్స్ చేసారు. మీన్‌వైల్, కార్పొరెటరైజేషన్ అవుతోంది కనుక దీనికీ అపాయింట్‌మెంట్స్ చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. దానిపైన సిబ్బంది కోర్టుకు వెళ్లారు, ఆ విధంగా కోర్టుకు వెళ్లడంవల్ల ఈ డిలే జరిగింది. కోర్ట్ ఫైనల్‌గా 'కార్పొరెటరైజేషన్'ను మీరు ఎప్పుడైనా చేయండి, వీరికి మాత్రం నోటిఫికేషన్‌ను కేవలం ఎస్.పి.ఎఫ్. క్రింద ఇచ్చారు కాబట్టి you appoint them as SPF constables. అని డైరక్షన్ ఇవ్వడంతో మేము కోర్ట్ డైరక్షన్‌ను పాటిస్తూ వారికి రెగ్యులర్ అపాయింట్‌మెంట్స్ ఇచ్చాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేను అడిగింది, ఈ రిక్రూటమెంట్‌లో అవకతవకలకు పాల్పడడంవల్ల, ఆ అవకతవకలను సరిదిద్దుకోలేక దానికి 'కార్పొరెటరైజేషన్' అని ముద్దు పేరు పెట్టడంవల్ల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. జడ్జిమెంట్‌లో కామెంట్స్ చేసారు. స్టే ఆర్డర్ ఇస్తే, దాని వెకేషన్‌కు పోలేదు. జడ్జిమెంట్‌లో కామెంట్స్ కూడా చేసారు. అయినా వారి మీద ఎటువంటి చర్యా లేదు. అంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఎక్కడ వుంటుంది ? మంత్రిగారు ఎక్స్‌పాండ్ చేయాలని అంటున్నారు. ఎక్స్‌పాండ్ చేసినపుడు 500 మందిని రిక్రూట్ చేసుకోలేకపోతున్నారా ? రిక్రూట్‌మెంట్ చేసుకున్న తరువాత కూడా ఆర్డర్స్ ఇవ్వలేకపోతున్నారా ?

వీరు ఇన్‌వెస్టిగేషన్ చేసేది ఏమీ లేదు, కేవలం వాచ్ అండ్ వార్డ్ డ్యూటీస్ మాత్రమే చేస్తారు. అటువంటప్పుడు అంతమంది సీనియర్ ఐ.పి.ఎస్. అధికారులు ఎందుకు ? అవకతవకలకు పాల్పడిన ఐ.జి. రామచంద్రయ్య గారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : 787 మంది కాన్‌స్టేబుల్స్‌కు అపాయింట్ ఇచ్చేసాము. They are regularly working. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక ఎలిగేషన్ చేసారు. దానిపైన right now I don't have any information, but I will definitely look into it and will take necessary action. దానిపైన కూడా సరియైన విధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కోర్ట్ ఆర్డర్స్ వచ్చినందువల్లే చర్యలు తీసుకోలేకపోయామని, సిబ్బందికి ఆర్డర్స్ ఇవ్వలేకపోయారని మీ ముందరే సభ దృష్టికి తీసుకొచ్చారు. కోర్ట్ ఆర్డర్స్‌ను వారు ఉటంకించారు. స్టే ఆర్డర్స్ వున్నాయి, అందుకనే చేయలేకపోయామని చెప్పారు. ఆ జడ్జ్‌మెంట్ కాపీ కూడా నా దగ్గర వుంది. అందులోనే ఐ.జి. రామచంద్రయ్య గారి మీద కామెంట్స్ పాస్ చేసారు. కావాలనే గవర్నమెంట్ విధులలోకి తీసుకోలేదని చెప్పారు. సప్లిమెంటరీస్‌లో టైమ్ ఎక్కువ వుండదు కాబట్టి నేను జడ్జ్‌మెంట్‌ను చదవడం లేదు. సమస్య వుందని చెప్పి సభను తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. కోర్ట్ జడ్జ్‌మెంట్‌లో కామెంట్స్ పాస్ చేసిన నేపధ్యంలో ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు ?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, క్వశ్చన్ అపాయింట్‌మెంట్స్ గురించి అడిగారు. వారికి సకాలంలో అపాయింట్‌మెంట్స్ ఎందుకు ఇవ్వలేకపోయారని అడిగారు, దానికి తగినట్లుగా నేను నా దగ్గర వున్న ఇన్‌ఫర్మేషన్ అంతా చెప్పాను. He is telling about the Court's judgment. కోర్ట్ జడ్జ్‌మెంట్ గురించి మెన్షన్ చేస్తున్నారు. నేను టోటల్‌గా ఆ కోర్ట్ జడ్జ్‌మెంట్‌ను ఇంతవరకూ చూడలేదు. స్టే వెకేట్ అయింది కనుక మీరు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఫైల్ పంపించారు. There is a legal point in it. ఆ విధంగా చెప్పారు కాబట్టి, ఆ విధంగా చెయ్యమని ఆర్డర్ ఇచ్చాము. అందులో ఏమైనా వుంటే, definitely I will look into it. అవసరమైతే చర్యలు తీసుకుంటాము.

## సమగ్ర పంటల భీమా పాలసీ ప్రీమియంలో సబ్సిడీ

ప్రశ్న నెం.246(6388)

శ్రీమతి పి.వరలక్ష్మి(విశాఖపట్నం), శ్రీ కె.హరిబాబు(విశాఖపట్నం) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర పంటల బీమా విధానానికి చిన్నకారు, సన్నకారు రైతులు చెల్లించాల్సిన ప్రీమియంపై 50 శాతం సబ్సిడీని ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందా ?

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి ?

**శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు :**

అ) అవునండీ.

ఆ)	11-12-2002 తేదీన ఢిల్లీలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ మంత్రుల జాతీయ సదస్సులో ఈ పథకం గడువు పూర్తి అయ్యేంతవరకూ ప్రీమియంపై 50 శాతం సబ్సిడీని కొనసాగించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రిగారు కోరారు.

శ్రీమతి పి.వరలక్ష్మి : అధ్యక్షా, ఈ పథకం గడువు పూర్తయ్యేంత వరకూ ప్రీమియంపై 50 శాతం సబ్సిడీని కొనసాగించాలని మంత్రిగారు కోరడం హర్షణీయం. అయితే మీ ద్వారా మంత్రిగారిని రెండు విషయాలను అడగదలచాను. ఒకటి, ఈ ప్రీమియంపై 50 శాతం సబ్సిడీని పొందుతున్న రైతులు మన రాష్ట్రంలో ఎంతమంది వున్నారు ? అలాగే బ్యాంకులు లేక అగ్రికల్చర్ మార్కెట్ సొసైటీలలో అప్పులు తీసుకున్న చిన్న, సన్నకారు రైతులకే ఈ పథకం వర్తిస్తుందా లేక అప్పులు తీసుకోని వారికి కూడా ఈ సబ్సిడీని అందజేస్తారా అని అడుగుతున్నాను.

డా. కె.హరిబాబు : అధ్యక్షా, చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం లభించే సబ్సిడీని కొనసాగించవలసిందిగా కోరడం చాలా సంతోషం. నేను మీ ద్వారా మంత్రిగారిని రెండు విషయాలను అడుగుతున్నాను. పంటల బీమా పథకంలో ప్రీమియం చెల్లించిన చిన్న, సన్నకారు రైతులకు, ఈ రోజు రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితుల దృష్ట్యా పంటల దిగుబడి తగ్గిపోయి, నష్టపోయిన రైతులకు ఇన్‌సూరెన్స్ కంపెనీల నుంచి నష్ట పరిహారాన్ని ఇప్పించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందా?

ఇక రెండోది, ఈ ఇన్‌సూరెన్స్ పరిహారాన్ని ఇన్‌సూరెన్స్ కంపెనీల నుంచి పొందాలంటే, రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారు ఆయా మండలాలలో గత 3 సంవత్సరాల సరాసరి దిగుబడి లెక్కలను ఇన్‌సూరెన్స్ కంపెనీలకి ఇస్తేనే ఆ దిగుబడి కంటె తక్కువ వచ్చినపుడు రైతులకు పరిహారం వస్తుంది కాబట్టి అటువంటి లెక్కలను ఇన్‌సూరెన్స్ కంపెనీకి ఇచ్చి, రైతులకు నష్ట పరిహారం కంపెనీ నుంచి వచ్చే విధంగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా ?
ఉ.9.20

అటువంటి లెక్కలు సమర్ధించకుండా, రైతులు అన్వారి సర్టిఫికేట్లు తీసుకొని ఇన్సూరెన్స్ కంపెనీ దగ్గర వెళితే అన్వారి సర్టిఫికేట్లతో నష్టపరిహారం చెల్లించము అని ఇన్సూరెన్స్ కంపెనీలు చెబుతున్నాయి. కాబట్టి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిపక్ అండ్ స్టాటిస్టిక్స్ ద్వారా దిగుబడి సరాసరి లెక్కలు ఇచ్చే అవకాశం ప్రభుత్వం చేస్తుందా?

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి(నర్సపూర్): రైతులు బ్యాంకులద్వారా లోన్లు తీసుకుంటున్నారు. అయితే ప్రీమియం కట్ చేసుకొని లోన్ ఇవ్వడం జరుగుతోంది. ఒక్కో పంటకు సంబంధించి కొంత కొంత ప్రీమియమ్ కట్ చేస్తున్నారు. వరి, జొన్న మొక్కలకు 2.50, పల్లీ, పొద్దుతిరుగుడుకు 3.50, చెఱకు మొదటి సంవత్సరానికి 1.10, చెఱకు రెండవ సంవత్సరానికి 1.950 ఈ పర్సంటేజ్ చొప్పున ప్రీమియమ్ కట్ చేసుకున్నప్పటికీ అతివృష్టి, అనావృష్టివల్ల రైతులకు నష్టం జరిగినా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం లేదు. ఇది వ్యవసాయశాఖవారి ఫాల్ట్‌అని బ్యాంకర్స్ చెబుతున్నారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నష్టం జరుగుతోందిని చెబితే మాకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. వారు ఇవ్వడం లేదు కాబట్టి తగిన చర్య తీసుకొని వారికి ఇన్సూరెన్స్ అందే విధంగా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): తమ ద్వారా మంత్రిగారిని పంటల భీమా పథకానికి సంబంధించి ఒక విషయం క్లియర్ చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొన్నప్పుడు, ఏ గ్రామంలో ఏ పంట ఎంత నష్టపోయిందనేది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడంవల్ల రైతుకు లాభం కలుగుతుంది. మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడంవల్ల ఏ ఒక్క గ్రామంలో పంట పండినా అది ఎవరికి రాకుండా పోతుంది. ఆ మండలం మొత్తంలో లేదు. దీనివల్ల నష్టం జరుగుతుంది. ఇది

పూరాతనమయిన పద్ధతి. దీనిని సరిచేయడానికి ప్రతిపాదన ఉందా. ఇప్పటికి కూడా కరువు, అనేక రకాల వడగండ్లతో నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి తీసుకునే చర్యల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఏమయినా తెలియచేసారా? పంట భీమా అంటే ఒంటె పెదాలు వేలాడబెడుతుంటే అక్కడ కూర్చున్న నక్క రాలితే తింటాననే ఆశపడితే ఎలా? ఇది కూడా అలా ఉంది. మంత్రిగారు వ్యవసాయంలో మహా మేధావి. వారుఏదయినా ప్రతిపాదన పెట్టినట్లయితే చెప్పమనండి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: ఈ పంటల భీమా పథకం మన రాష్ట్రంలో, జిల్లాలో మండలం యూనిట్‌గా ఉంది. కానీ నిజామాబాద్ జిల్లాని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద విలేజ్ యునిట్‌గా తీసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడకపోవడంవల్ల పంట నష్టం ఒకటయితే, కాస్త బోరుబావుల క్రింద, లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద తీసుకున్న పంటలకు ఈ వడగండ్లవాన వల్ల విపరీతమయిన నష్టం జరిగింది. ఈ నష్టంతో రైతులు చాలా వ్యవసాయ సంక్షోభానికి గురి అయ్యారు. విలేజ్ యూనిట్ అయిన మా నిజామాబాద్ జిల్లాలో ఆయా గ్రామాలలో వచ్చిన నష్ట పరిహారాన్ని రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా ఇప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్రంలో రైతులు అనేక కష్టనష్టాలకు ఓర్చి పంట పండిస్తున్నారు. ఇతర అనేక ఇబ్బందులకుతోడు ప్రకృతి వైపరీత్యం చాలా సంధర్భాలలో కరుణించకపోవడంవల్ల కరువు, వరదలు, అధిక వర్షాలు మొదలైన వాటివల్ల నష్టం జరుగుతోంది. అటువంటి సంధర్భంలో వాస్తవానికి ప్రభుత్వం అందించే రిలీఫ్ న్యాయంగా రాదు. జరిగిన నష్టానికి ఏ మాత్రమూ పెద్దగా కాంపెన్‌సేట్ చేసేది కాదు. కాబట్టి సరయిన మెరుగైన పంటల భీమా పథకం ఒక్కటి మాత్రం రైతుకు పంట విపత్కర పరిస్థితిలో ఆదుకునే పరిస్థితి వస్తుంది. 1985 సంవత్సరంలో పంటలభీమా పథకం ప్రారంభమయింది. దానిలో కొన్ని లోపాలను గుర్తించి జాతీయ వ్యవసాయ భీమా పథకం ఖరీఫ్ 2000 సంవత్సరం నుండి ప్రారంభించడం, మన రాష్ట్రంలో కూడా అమలుచేయడం జరుగుతోంది. దానిలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. దానిపైన కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో సమావేశానికి పిలిచినప్పుడు దానిలో కొన్ని ముఖ్యమయిన సూచనలు చేయడం జరిగింది. దీనిలో లోనింగ్ ఫార్మర్స్‌కే కాకుండా నాన్ లోనింగ్ ఫార్మర్స్‌కి అవకాశం కలిగింది. ఆ సీలింగ్ ప్రీమియం రేటు ఎక్కువ అనిపిస్తుంది. ముఖ్యంగా కమర్షియల్ పంటల విషయంలో ఎక్కువ అనిపిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ ఆలోచన ఏమంటే, 2000లో ప్రారంభమయిన ఈ స్కీమ్‌లో ప్రీమియం సబ్సిడి 50 శాతంమొదటి సంవత్సరానికి ఉంది. క్రమేపి 10 శాతం చొప్పున తగ్గుతూ 2005 సంవత్సరం తరువాత ప్రీమియం సబ్సిడి లేకుండా స్కీమ్ కొనసాగే పరిస్థితి ఉండాలనేది వారి ఉద్దేశ్యం. అప్పుడు రైతుల మీద ప్రీమియం భారం పెరుగుతుంది. దీని మీద కేంద్ర ప్రభుత్వంతో మన డబ్ల్యు.టి.వొలో కూడా గ్రీన్ బాక్స్‌లో అవకాశం ఉంది. ఇన్సూరెన్స్ మీద ఖర్చుపెట్టే డబ్బు మనం తగ్గించవలసిన అవసరం లేదని ఎగ్జెంప్షన్ క్యాటగిరిలో ఉంది కాబట్టి సన్‌సెట్ క్లాజ్ అనేది న్యాయం కాబట్టి తప్పకుండా 50శాతం సబ్సిడి కొనసాగించే విధంగా రైతాంగాన్ని ఆదుకోవాలి. చాలా అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్ లాంటి దేశాల్లో 50 శాతం కూడా ఫెడరల్ గవర్నమెంట్ సబ్సిడి ఇస్తూ ఉంటే, నూటికి 80 శాతం సన్నకారు రైతులు ఉన్న మన దేశంలో మన ప్రభుత్వం సబ్‌స్క్రైబ్ చేయకపోవడం న్యాయం కాదని చెప్పడం జరిగింది. దానికి కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖామంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ ఫైల్ ఫైనాన్స్‌వారి దగ్గర పరిశీలనలో ఉంది. అక్కడ నుండి క్యాబినెట్‌కి వెళ్లిన తరువాత తుది నిర్ణయం వస్తుంది.అందులో గ్రామం యూనిట్‌గా ఉండాలి, మండలం యూనిట్‌గా ఉండే రైతులకు సరయిన న్యాయం జరగడం లేదని చెప్పడం జరిగింది. ఇప్పటికి మన రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలోఇంతకుముందు శ్రీనివాసరెడ్డిగారు చెప్పినట్లు గ్రామం యూనిట్‌గా పైలెట్ స్కీమ్ కొనసాగుతోంది.

దీనిని మొత్తం రాష్ట్రం అంతా విస్తరింప చేయాలని అడగడం జరిగింది. దీనిలో కార్పస్ ఫండ్ మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. మన రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడడం సరికాదని చెప్పడం జరిగింది. మరొక ముఖ్యమయిన విషయం ఇండెమ్నిటి

లెవెల్‌లో లో రిస్క్, మీడియం రిస్క్, హై రిస్క్అని 60,80,90 శాతం వరకూ ఇండిమ్నెటి పెట్టారు. అంటే, నష్టం జరిగింది ఇంత ఇవ్వాలని లెక్క తేల్చిన తరువాత కూడా అందులో 60 శాతం ఇస్తారు. దాని వల్ల రైతులకు చాలా అన్యాయం జరుగుతుంది. కాబట్టి కొన్ని రాష్ట్రాలు ఈ స్కీమ్‌లో చేరని పరిస్థితులు వచ్చాయి. కాబట్టి 60,80,90 కాకుండా 60 తీసి 80,90 మాత్రమే ఉండాలని కేంద్ర ప్రభుత్వం కోరడం జరిగింది. ఇదివరకు లోనింగ్ ఫార్మర్స్‌కి కంపల్షన్‌గా బ్యాంకుల్లో లోన్ అనుకున్న ప్రీమియం డిడక్ట్ చేశారు.

కొన్ని సంధర్భాల్లో రైతులు ఇది అన్యాయం, మా దగ్గర నుండి బలవంతంగా చేస్తున్నారనే మాట ఉంది కాబట్టి నాన్ లోనింగ్ ఫార్మర్స్‌కి వాలంటరీ బేసిస్‌గా చేస్తున్నారు. లోనింగ్ ఫార్మర్స్‌కి వాలంటరీ బేసిస్ వద్దు అంటే వారి దగ్గర నుండి నిర్బంధంగా ప్రీమియం కట్ చేసే విధానం వద్దుఅని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన విషయాలు ముఖ్యంగా వరలక్ష్మిగారు మెన్షన్ చేసిన నంబర్ ఆఫ్ స్మాల్ ఫార్మర్స్ వివరాలు తెలియచేస్తాము. మన రాష్ట్రంలో ఖరీఫ్ 2000 సంవత్సరంలో 15,71,000 మంది రైతులు లబ్ధిపొందారు. దాదాపు రు.29,26,00,000 కాంపెన్‌సేషన్ పే చేయడం జరిగింది. రబీ 2000-01లో రు.5,64,00,000, ఖరీఫ్ 2001లో రు.87,23,00,000, రబీ 2001-02లో రు.1,16,00,000 ఇవ్వడం జరిగింది. గ్రైన్ స్టార్మ్‌కి సంబంధించి కూడా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రింద కవర్ అవుతుంది తప్పకుండా దానికి సంబంధించిన సహకారం వివరాలు తీసుకొని వారికి ఇస్తాను. ఇప్పుడు హరిబాబుగారు చెప్పారు. ప్రస్తుత సంవత్సరం ఎస్టిమేట్ తయారుచేస్తున్నారు. దాని ప్రకారంగా రాగానే ఇస్తాము. క్రోప్‌హోల్డ్ ఈల్డ్స్‌కి సంబంధించి ప్రతిసంవత్సరం డిటేల్స్ స్టాటిస్టిక్స్ అండ్ ఎకనామిక్ డిపార్ట్‌మెంట్ దగ్గర ఉంది. దాని ప్రకారంగా క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేసి ఫార్ములా ప్రకారంగా ఎంత పే చేయాలనేది లెక్క తేలుస్తారని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.9.30

## జాతీయ రహదారిపై అనకాపల్లి వద్ద ఓపెన్ కల్వర్టుల నిర్మాణం

ప్రశ్న నెం.247(7263)

శ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి) - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) అనకాపల్లిలోని జాతీయ రహదారిపై ఓపెన్ కల్వర్టులను నిర్మించనట్లైతే, సుమారు 20,000 ఎకరాల భూమి పాడైపోతుందనే విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**చిన్న తరహా నీటి పారుదల, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్ ):**

అ) లేదండి, పైపు కల్వర్టులు మూసుకుపోయినప్పుడు సుమారు 6,000 ఎకరాల భూమి నష్టానికి గురవుతుంది.

ఆ) కాలువ క్రాసింగుల వద్దపైపు కల్వర్టులకు బదులుగా శ్లాబ్ కల్వర్టులను నిర్మించాల్సినదిగా విశాఖపట్టణం జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు? డైరెక్టరుకు లేఖ వ్రాయడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు :- అద్యక్షా, ఇది అనకాల్లి పట్టణానికి, మరో 20 గ్రామాలకు సంబంధించిన సమస్య. బైపాస్ రోడ్డు ఎత్తుగా ఉండడం వల్ల, పది వేల ఎకరాలు రోడ్డుకి అటువైపు, మరో పది వేల ఎకరాలు రోడ్డుకి ఇటువైపు పూర్తిగా మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. 1990వ సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు 15 గ్రామాలతోబాటు, అనకాపల్లి పట్టణం కూడా

మునిగిపోయింది. అక్కడ ఉన్న బైపాస్ జంక్షన్‌లో 20 కాలువలు ఉన్నాయి. అక్కడ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాల్సిన అవసరం ఉంది. కానీ అది ప్రపోజ్ చేయలేదు. 20 కాలువలపై శ్లాబ్ కల్వర్టులను వేయకుండా , పైప్ కల్వర్టులను వేశారు. రెండు వందల అడుగులు మెయింటెనెన్స్ చేయడం కష్టమౌతోంది. ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తిగా జరిగితే మరో 20 గ్రామాలు, పట్టణం కూడా వరదకు గురయ్యే పరిస్థితి ఉంది. తప్పనిసరిగా 20 కాలువలపై స్లాబ్ కల్వర్టులుగా నిర్మించాలని కోరుతున్నాను. దీనిపై చర్య తీసుకోడానికి ఆర్ అండ్ బి వారు, ఇరిగేషన్ శాఖ వారు ఇన్స్‌పెక్షన్ చేశారు. దీని విషయంలో ఏ విధమైన చర్యలు గైకొంటున్నారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్ష, తుని అనకాపల్లి బై పాస్ సెక్షన్‌లో 300-319 మధ్య లో ఈ కల్వర్టులు ఉన్నాయి. వర్షాకాలమందు మునిసిపల్ చెత్తా, చెదారం పైపుల్లో అడ్డుకోవడం వల్ల, చెత్తా చెదారం తీయడానికి కూడా ఇబ్బందిగా ఉంది. ఈ విషయాన్ని గమనించి స్థానిక శాసనసభ్యులు, ప్రజలు, రైతులు అనేక పర్యాయాలు రెక్వెస్ట్ చేసి ఆర్‌సిసి స్లాబ్ కల్వర్ట్ నిర్మాణం చేయాలని కోరారు. ఆర్ అండ్ బి మరియు నీటిపారుదల శాఖ వారు జాయింట్‌గా 2003వ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన ఇన్స్‌పెక్షన్ చేయడం జరిగింది. ఈ 5 స్లాబ్ కల్వర్ట్ నిర్మాణం చేయడానికి రికమండ్ చేయడం జరిగింది. 354 కి.మీ నుండి 375కి.మీ వరకు నాగులపల్లి కాలువ, 355 కి.మీ. నుండి 453 కి.మీ. గొట్టు కాలువ , 356 కి.మీ. నుండి 275 కి.మీ వరకు తాతాల కాలువ, 357 కి.మీ. నుండి 374 కి.మీ వరకు శ్రీపతివారిదోని కాలువని రికమండ్ చేయడం జరిగింది. ఇవన్నీ ఫైనల్ సాంక్షన్ నిమిత్తం, నేషనల్ హై వే అథారిటీ ఆఫ్ ఇండియా వారికి పంపించడం జరిగింది. వారు అనుమతి ఇచ్చిన వెంటనే ఈ పనులన్నీ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎం.సి.హెచ్.లో బ్లూ ప్రింట్ యంత్రము పనిచేయకుండుట

ప్రశ్న నెం.248(6986)

శ్రీ డి. నాగేందర్ – గౌ.మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను లో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో గల బ్లూ ప్రింట్ యంత్రం అనేక సంవత్సరాలుగా పని చేయని విషయం వాస్తవమేనా ?

ఆ) అట్టి బ్లూ ప్రింట్ యంత్రం పని చేయని విషయాన్ని అనువుగా చేసుకొని, అధికారులు గృహనిర్మాణాల ప్లానులను మంజూరు చేయడంలో భారీ స్థాయిలో అవినీతికి పాలుపడుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి.మోహనరెడ్డి)ః**

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) తగు కార్యవిధానాన్ని పాటించి, మునిసిపలు కార్పోరేషన్ కొత్త బ్లూ ప్రింట్ యంత్రాన్ని కొనుగోలు చేస్తున్నది.

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, నేను ఈ ప్రశ్నను వేసి ఆరు మాసాలైనప్పటికీ ఇంత వరకు ఈ బ్లూ ప్రింట్ యంత్రాన్ని కొనుగోలు చేయలేదు. వెనుకబడిన కుటుంబాల వారు, బిలో పావర్టీలైన్ లో ఉన్న వారు, చిన్న చిన్న ఇళ్లు కట్టుకొనే వారిని ఈ శాఖ

వారు అనేక ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఈ బ్లూ ప్రింట్ యంత్రంతో పాటు 5 అమోనియా ప్రింట్ యంత్రాలు కూడా కావాల్సి ఉంది. ఏదైనా పర్మిషన్ కావాలంటే, 5సెట్లలో అప్లయిచేసుకోవాల్సి ఉంటుంది. వీటి విషయంలో లిబరల్‌గా ఉండాలని, వంద, రెండు వందల స్క్వేర్ యార్డ్స్‌లో ఇల్లు నిర్మించుకొనే సందర్భంలో ఎన్.ఓ.సి. విషయంలో ఇబ్బందులు లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. నోటిఫైడ్ ఆర్కిటెక్ట్స్ ద్వారా పర్మిషన్ పొందితే చాలని చెప్పారు. మొన్న మునిసిపల్ బిల్‌పై చర్చ జరిగిన సందర్భంలో కూడా నేను ఈ విషయాలు చెప్పడం జరిగింది. బ్లూ ప్రింట్ మిషన్ ఎక్కువ ఖరీదు కూడా ఉండదు. వీకర్ సెక్షన్స్‌కి , చిన్న చిన్న కుటుంబాల వారు ఇళ్లు కట్టుకొనేప్పుడు వారికి ఎన్.ఓ.సి. మునిసపల్ వారు అడగకుండా చూడాలని తెలియజేస్తున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన బ్లూ ప్రింట్ మిషన్ పాతది. తరచుగా రీపేర్స్ చేయిస్తున్నారు. ఈ బ్లూ ప్రింట్ ద్వారా రోడ్డు డెవలప్‌మెంట్, junction of the plans, మంజూరైన సర్టిఫైడ్ కాపీస్ అవి జరుగుతున్నాయి. సామాన్య ప్రజానీకానికి ఈ బ్లూ ప్రింట్ అవసరం ఉండదు. ఆఫీసు పర్పస్‌కే వాడుకొంటారు. బిల్డింగ్ ప్లాన్ ధరఖాస్తు చేసుకొనే వారే డాక్యుమెంట్స్‌ని 5 సెట్లలో మునిసిపలు ఆఫీసుకి తెచ్చి ఇవ్వాలి. ఈ బ్లూ ప్రింట్ మిషన్‌తో వీరికి అవసరం ఉండదు. ఈ మిషన్ నిమిత్తం కొటేషన్స్ కాల్‌ఫర్ చేశాము. కొత్త మిషన్ కొంటున్నాము.

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, మా రెక్వెస్ట్ ఏమంటే, ఎవరైతే వంద, రెండు వందల స్క్వేర్ యార్డుల్లో ఇల్లు కట్టుకొంటుంటారో వారికి ఈ ఎన్.ఓ.సి. నిమిత్తం ఇన్‌సిస్ట్ చేయవద్దు. మంత్రి గారు ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో పరిశీలిస్తామని చెప్పారు. అందుకే ఆ రోజు ఆ బిల్‌ని ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- అది పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు బిల్‌ని ప్రవేశపట్టినప్పుడు చెప్పాను. దానిని పరిశిలిస్తాము.

MADAM SPEAKER : Nagendar, I have already given you opportunity. You have mentioned. క్వశ్చన్ డీవియేట్ కాకండి.

శ్రీ డి.నాగేందర్ :- ఈ ఎన్.ఓ.సి. గురించి దయచేసి ఇన్‌సిస్ట్ చేయవద్దు. దీని వల్ల సెక్షన్ ఆఫీసర్స్ అవినీతికి పాల్పడుతున్నారు. Why don't they try to understand?

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పారు. దానిని పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

## కారాగారవారము పాటించుట

ప్రశ్న నెం.249(6062)

శ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర), శ్రీమతి ఆర్.శోభ, శ్రీమతి పి. సాయికల్పన(గిద్దలూరు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) జైళ్లను సందర్శించడానికి ప్రజలను అనుమతిస్తూ జైళ్ల వారోత్సవాన్ని పాటించాలని జైళ్ల శాఖ ప్రతిపాదిస్తున్న విషయం ఏమిటి?
ఆ) అయితే, అట్టి ప్రతిపాదనలకు గల కారణాలు ఏమిటి?
ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః

అ) అవునండి. రాజమండ్రి, వైజాగ్‌లలోని రెండు సెంట్రల్ జైళ్లలో 25.10.02 తేదీ నుండి 31.10.02 వరకు జైళ్ల వారోత్సవాన్ని పాటించడమయింది.
ఆ) జైళ్ల పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడంలోను, జైళ్ల సంస్కరణల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంలోను జైళ్ల వారోత్సవాన్ని నిర్వహించడం ప్రయోజనకరంగా ఉంటుంది.
ఇ) ఈ జైళ్ల వారోత్సవాన్ని ప్రభుత్వం ఆమోదించింది.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు :- అధ్యక్షా, రాజమండ్రి, వైజాగ్‌లలోని రెండు సెంట్రల్ జైళ్లలో 25.10.02 తేదీ నుండి 31.10.02 వరకు జైళ్ల వారోత్సవాన్ని పాటించడమయిందని మంత్రిగారు చెప్పారు. పరిపాలనలో సంస్కరణలను తీసుకు వచ్చిన ప్రభుత్వం జైళ్ల శాఖలో కూడా అనేక సంస్కరణలను తీసుకురావాల్సి ఉంది. ఈ జైళ్ల వారోత్సవానికి ప్రజల నుంచి రెస్పాన్స్ వచ్చిందా. I want to know from the Hon'ble Minister for Home as to the response that the Government got from the people. అన్ని సెంట్రల్ జైళ్లలో ఈ వారోత్సవాలను నిర్వహించే కార్యక్రమాన్ని కంటిన్యూ చేయడానికి చర్యలు తీసుకొంటున్నారా? To keep open to the public ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రభుత్వ పరంగా చర్యలేమైనా తీసుకొంటున్నారా? చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, రాజమండ్రి, వైజాగ్‌లలోని రెండు సెంట్రల్ జైళ్లలో 25.10.02 తేదీ నుండి 31.10.02 వరకు జైళ్ల వారోత్సవాన్ని పాటించి ప్రజలను అనుమతించడం జరిగింది. దీనికి మంచి రెస్పాన్స్ ప్రజల నుండి వచ్చింది. 50,787 మంది రాజమండ్రి సెంట్రల్ జైలుని వారం రోజుల్లో సందర్శించారు. 1229 మొదటి రోజున వాచ్చారు. చివరి రోజున 11,773 మంది వచ్చారు. విశాఖపట్టణంలో 29,119 మంది విజిట్ చేశారు. జైళ్ల రిఫామ్స్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేశాము. జైళ్ల విషయమై ప్రజలకు అనేక రకాలైన అభిప్రాయాలు ఉంటాయి. అన్ని సెంట్రల్ జైళ్లలో ఒక వారం రోజుల పాటు ఈ విధంగా జైళ్ల వారోత్సవం జరపాలని అనుకొంటున్నాము. హాలిడేస్ పిరియడ్‌లో పెడితే సమాజంలో అందరితో వారు కలవడానికి చూస్తున్నారనే సంస్కర ణను తీసుకు వచ్చి అనేక కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది. అవి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఫిక్స్‌డ్‌గా వారం రోజుల పాటు ఈ జైళ్ల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకొంటున్నాము.

ఉ.9.40

## జన్మభూమికి నిధుల కేటాయింపు

ప్రశ్న నెం . 250(6938)

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వ శాఖ బడ్జెటు నుండి జన్మ **భూమికి నిధులను కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?**
ఆ) అయితే, ప్రభుత్వం జన్మ భూమికి ప్రత్యేక నిధులను కేటాయించే విషయాన్ని పరిశీలిస్తున్నారా?

**ఆర్థిక ప్రణాళిక, శాసన వ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ వై. రామకృష్ణుడు):**

అ) అవునండీ, ప్రణాళికా శాఖ బడ్జెటు నుండి కేటాయించడమవుతున్నది.
ఆ) లేదండీ.

డా. కె. లక్ష్మణ్ :– మేడమ్ స్పీకర్, జన్మభూమి ప్రోగ్రాం కాన్సెప్ట్ చాలా మంచిది. ప్రజల యొక్క భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఇది దోహద పడుతున్నది. అయితే కేవలం వ్యక్తిగతమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలు మాత్రమే ఈ జన్మభూమి కార్యక్రమంలో అమలు చేయడం జరుగుతున్నది. అభివృద్ధి పనులు చేపట్టాలంటే ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేకంగా ఎటువంటి బడ్జెటు కేటాయించక పోవడం వల్ల అది కుంటుపడుతున్నది. గత 18 వ విడత జన్మ భూమి కార్యక్రమం సందర్భంగా సంక్షేమ శాఖల నుంచి దాదాపుగా రూ. 94 కోట్లను మనం వెచ్చించిన విషయం వాస్తవమేనా? అది కేవలం వృద్ధాప్యపు పెన్షన్స్, వికలాంగుల కోసం వారికి పరికరాలను ఇచ్చే కార్యక్రమాలకు దోహదపడడానికి చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నారు. ఆ విధంగా కాకుండా ప్రత్యేకంగా ప్రభుత్వం కూడా ఈ అభివృద్ధి పనులు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టడానికి ఏదైనా మళ్లీ పునరాలోచన చేసి, దానికి బడ్జెటును కేటాయించే ఆలోచన ఉందా? తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, జన్మ భూమి సందర్భంగా ఒకటవ రౌండు నుంచి 18 వ రౌండు వరకు వ్యక్తి గత లాభాలు ఇవ్వడమే కాకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఇవ్వడం జరిగింది. వీకర్ సెక్షన్స్‌కు డిస్ట్రిబ్యూషన్, వృద్ధాప్య పింఛనుల డిస్ట్రిబ్యూషన్, అదే విధంగా రైతులకు ఇచ్చే ఆర్థికపరమైన సహాయం అన్నీ ఇవ్వడం జరిగింది. వాటితోబాటు వర్క్సు కాంపొనెంట్ పెట్టడం జరిగింది. వర్క్స్‌కు ప్రతి సందర్భంలో డబ్బులు రిలీజ్ చేస్తున్నాము. ఏ రౌండు చూసుకున్నప్పటికీ ఒక్క 17 వ రౌండు తప్ప మిగిలిన వాటిలో వర్క్సు కాంపొనెంట్ ఇవ్వడం జరిగింది. 18 వ విడత రౌండులో నియోజక వర్గానికి రూ. 35 లక్షల చొప్పున రిలీజ్ చేయడం జరిగింది. 16 వ రౌండులో కూడా రిలీజ్ చేశాము. ఆ విధంగా ఒక వైపు వర్క్సు కాంపొనెంట్, మరొక వైపు బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఆర్థిక పరమైన సహాయం ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా జన్మభూమికి కావలసిన బడ్జెట్ ఎలొకేషన్ మన బడ్జెట్‌లో పెట్టుకుంటున్నాము. ఆ విధంగా ప్రజల దగ్గర నుంచి వచ్చిన అన్ని ప్రపోజల్సు తీసుకోవడం జరుగుతోంది. ఎక్కడైతే పబ్లిక్ నుంచి కాంట్రిబ్యూషను వస్తుందో వాటిని కన్సిడర్ చేయడం, అలాగే ఈ సమస్య ప్రత్యేకంగా ఎస్‌సి, ఎస్‌టి లొకాలిటీస్‌లో మాత్రమే వాళ్లకు ఇంత శాతం వర్క్సు చేయాలని నిర్ణయించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి డెవలప్‌మెంటుకు ఏమీ ఖర్చు పెట్టడం లేదన్నది వాస్తవం కాదు.

## కళింగదల డ్యాం నుండి నీటిని పొందుటకు ప్రభుత్వం తీసుకున్న చర్య

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.250–ఎ(7629–జె)

సర్వశ్రీ ఎమ్. వి . కృష్ణారావు(ఇచ్ఛాపురం), కె. గణపతి రావు – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఒరిస్సా ప్రభుత్వం, శ్రీకాకుళం జిల్లాలోని బహుదానది విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల మధ్య కుదిరిన అంతర్ రాష్ట్ర ఒప్పందం ప్రకారం, కళింగదళ డ్యాం నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రతి ఖరీఫ్ సీజనులో 1.5 టిఎమ్‌సిల నీటిని విడుదల చేయవలసిన మాట వాస్తవమేనా?

ఆ) ఆంధ్ర ప్రదేశ్‌లోకి సదరు పరిమాణంగల నీటిని విడుదల చేయడానికి అవసరమైన త్రోవను ఒరిస్సా ప్రభుత్వం ఏర్పాటు చేయని మాట వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు పరిమాణం గల నీటిని పొందేందుకు ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి )ః**

అ) అవునండీ.

ఆ) కళింగదళ వద్ద ఒకే ఒక అనకట్ట ఉన్నందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) 1.5 టిఎమ్‌సిల నీటిని నిల్వచేసి , వినియోగించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు దర్యాప్తులో ఉన్నాయి.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :– అధ్యక్షా, బహుదా రివర్ మీద ఆంధ్ర, ఒరిస్సా గవర్నమెంట్సులో ఒక ఇంటర్ స్టేట్ ఎగ్రిమెంట్ ఉంది. దాని ప్రకారం 1.50 టిఎంసి నీరు ఖరీఫ్ సీజనులో ఆంధ్ర ఏరియాలోకి కళింగదళ డ్యాం నుంచి వాళ్లు రిలీజు చేయాలి. ఆ డ్యాం కట్టి దాదాపు 35 సంవత్సరాలైంది. ఇప్పటి వరకూ ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రకు ఒక్క చుక్క కూడా నీరు రిలీజు చేయలేదు. పైగా విశేషం ఆ డ్యాంలో వెంట్ కూడా లేదు. వాళ్లు నీళ్లు వదలాలనుకుంటే వదలడానికి వీలు లేని పరిస్థితి ఉంది. దాదాపు 30 సంవత్సరాల నుంచి మనం వాళ్లతో నెగోసియేషను జరుపుతున్నాము. అయినా ఫలితం లేకుండా పోయింది. కనీసం కోర్టులనైనా ఆశ్రయించి, ఒక డైరెక్షను తీసుకుంటారా? రెండవది, ఇంటర్‌స్టేట్ ఎగ్రిమెంటులో అరకమందల అనే గ్రామం వద్ద ఆంధ్రప్రదేశ్‌లో ఒక రిజర్వాయరు నిర్మించడానికి కావలసిన 250 ఎకరాల భూమిని ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించడానికి ఒక కండిషన్ కూడా ఉన్నది. ఆ భూమిని కూడా వాళ్లు ఎక్వయిర్ చేయలేదు. ఈ మధ్యకాలంలో ఈ ప్రాజెక్టు కాస్టు ఎస్కలేట్ అవుతూ రూ.40 కోట్ల నుంచి 180 కోట్ల వరకూ పెరిగింది. పరిష్కార మార్గం మాత్రం కనుచూపు మేరలో లేదు. అందువల్ల మంత్రి గారిని నేను రిక్వెస్టు చేసేది, ఈ గ్రామంలో రిజర్వాయరు స్కీములో ఒకటి రెండు ఐటెమ్సు –ఒకటి, సిడబ్ల్యుసి క్లియరెన్సు గానీ లేక ఒరిస్సా గవర్నమెంటు యొక్క కాంకరెన్సు గానీ లేకుండా కంప్లీట్ చేసుకుని, సుమారు 4 వేల ఎకరాలకు స్టెబిలైజు చేయడానికి, నీరు అందించడానికి, కొత్తగా ఒక వెయ్యి ఎకరాల ఆయకట్టు క్రియేట్ చేయడానికి అవసరమయ్యే పనులు చేసుకోడానికి వీలవుతుంది. కనీసం వాటినైనా చేసి, ఉదాహరణకు సిద్ధి ట్యాంక్ ఇచ్ఛాపురం పక్కన ఉంది. దానిని మనం రిజర్వాయరు కింద కన్వర్టు చేయడానికి ఒక ప్రపోజల్ కూడా గవర్నమెంటు వద్ద ఉంది. దానిని కంప్లీట్ చేసి, అక్కడున్న రైతాంగానికి సహాయం చేకూర్చాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :– అధ్యక్షా, ప్రస్తుతం కళింగదళ వద్ద ఏ విధమైన రిజర్వాయరు నిర్మాణం జరగలేదు. వాళ్లు ఒక 'వే' మాత్రమే కట్టుకున్నారు. అనకట్ట టైపులోకట్టుకున్నారు. అదే విధంగా మనకు సంబంధించినంత వరకూ 1.5 టిఎంసి నీటి ఎలొకేషన్‌కు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. 1978లో బహుదా రివర్ ద్వారా 1.5 టిఎంసి నీరు వాడుకోడానికి మనకు

ఒప్పందం ఒరిస్సా ప్రభుత్వంతో కుదిరింది. ఆ మేరకు మనం అనేక పర్యాయాలు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరపడం, రెండు రాష్ట్రాలకు చెందిన ఇరిగేషను శాఖ మంత్రుల సమావేశం జరపడం, రెండు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీల సమావేశం జరపడం, ఇరిగేషను డిపార్టుమెంటు అధికారుల సమావేశం కూడా చేయడం జరిగింది. అయితే ఒరిస్సా బౌండరీలో మనకు ఈ హెడ్ వర్క్స్, అదే విధంగా ఫ్లడ్‌ఫ్లో కెనాల్ రెగ్యులేటరీస్ ల్యాండ్ ఎక్విజిషను ఉండటం వల్ల ఒరిస్సా ప్రభుత్వం నుంచి అనుకున్న మేరకు మనకు సహాయం లభించకపోవడంతో మనం ఆల్టర్నేట్ ప్రపోజల్సు తీసుకోవడం జరిగింది. దానిని రివైజ్డ్ ప్రాజెక్టుకు సంబంధించినంత వరకూ అరకపదుల గ్రామం వద్ద ఒక హెడ్ వర్క్స్ నిర్మాణం చేయాలని, దానిని సిద్ది రిజర్వాయరుకు డైవర్టు చేయడం ద్వారా మనం ఒరిస్సా బార్డరులో ఏ విధమైన ల్యాండ్ ఎక్విజిషను, ఇతర సమస్యలు ఉత్పన్నం కాకుండా 1.5 టిఎంసి నీటిని ఉపయోగించుకోడానికి వీలవుతుందని ఎస్టిమేట్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్టు తయారవుతోంది. 2001-02కి సంబంధించి రిజిస్టర్డు రేట్సు ప్రకారం ఈ ప్రాజెక్టుకు రూ.123 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. వెట్, డ్రై కలుపుకుని, 10 వేల ఎకరాల వరకూ ఎగ్జిస్టింగ్ ఆయకట్టు గానీ మనం నీరందించే అవకాశం ఉందని మన ప్రిలిమినరీ రిపోర్టులో వచ్చింది. ఆ రిపోర్టు వెంటనే తెప్పించుకుని, డీటెయిల్సు తెప్పించుకుని, వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును టేకప్ చేస్తామని తమ ద్వారా గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ఒరిస్సా గవర్నమెంటుకు, మన గవర్న మెంటుకు మధ్యల్లో ఉన్న నదులు, చిన్న చిన్న ల్యాండు అక్విజిషన్ గాని, బ్రిడ్జిలు కట్టే విషయాలు గాని ఏవయితే న్నాయో వాటన్నింటిని టోటల్‌గా ఒక స్కీము కింద అన్ని రివర్స్ ఇష్యూలు దానినిలో టాకిల్ చేయడానికి గత 20, 25 సంవత్సరాల నుండి డ్రాగాన్ చేస్తున్నారన్న విషయం ఉంది. అది కూడా మన వా ళ్లు చెప్పినటువంటి వాళ్లకు ఇచ్చిన కమిట్‌మెంట్సు కొన్ని ఆనర్ చేయనందువల్ల వాళ్లు వెనుకకు పోతున్నారని వారు చెప్పారు. కాబట్టి వెంటనే మీటింగును ఒక దానిని కండక్టు చేసి వీటిని సాల్వ్ చేయడానికి మంత్రుల లెవెల్‌లో కూర్చుని ఏమైనా చర్చలు చేస్తారా?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఒరిస్సాకు, అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన నదీ జలాల వినియోగానికి సంబంధించిన సమస్యలు దాదాపు 20, 25 సంవత్సరాల నుంచి పరిష్కారం కాకుండా ఉన్న విషయం వాస్తవమే. జంఝావతి ప్రాజెక్టు విషయంలో మనకు అదే విధమైన సమస్యలను మనం ఎదుర్కొంటున్నాము. నేను స్వయంగా భువనేశ్వర్ వెళ్లి ఇరిగేషన్ మినిష్టరుతో, అధికారులతో, ముఖ్యమంత్రి గారితో కూడా సమావేశం జరపడం జరిగింది. ముఖ్యంగా జంఝావతికి సంబంధించిన , బహుదాకు సంబంధించిన వారితో మాట్లాడటం జరిగింది. అయితే ఆ వైపు నుంచి ఏ విధమైన సానుకూల స్పందన రావడం లేదు. వాళ్లు మనకు ఏ విధమైన ప్రపోసల్స్ కూడా ఇంతవరకు ఇవ్వలేదు.
ఉ.9.50

మన ముఖ్యమంత్రిగారు ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌తో స్వయంగా 2,3 సార్లు మాట్లాడారు. వారు వెంటనే పరిష్కారం చేస్తామని చెబుతున్నారు తప్ప things are not moving properly in Orissa. The Government of Orissa is not coming forward with a positive approach. జంఝావతి ఆల్‌రెడీ పనులు ప్రారంబించుకున్నాము. ఒరిస్సా ప్రభుత్వం యొక్క రెస్పాన్సు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. బహుదా విషయంలో కూడా ఒరిస్సాతో మనకు ఆల్‌రెడీ ఎగ్రిమెంటు కుదిరింది. ఆ ప్రభుత్వంయొక్క అనుమతి లేకుండానే మన రాష్ట్ర బౌండరీలోనే 1.5 టిఎంసి వాటర్ ఉపయోగించుకోడానికి హెడ్ రెగ్యులేటరీ వ్యవహారం చేసుకోనే అవకాశాలు ఉన్నాయి. డిటేల్ ప్రాజెక్టు రిపోర్టు రాగానే వెంటనే టేకప్ చేస్తామని చెప్పి ఈ సందర్బంగా నేను సవినయంగా తెలియచేసుకుంటున్నాను. వంశధారకు సంబంధించి కూడా మనకు డిస్‌ప్యూట్ వుంది . వంశధార బ్యాంక్స్ వెంబడే డ్రైన్సు పెట్టుకోడానికి మేము నిర్ణయం తీసుకున్నాము. అది కూడా వాళ్ల పరిశీనలో

వుంది . మనకు ఆ ప్రభుత్వం నుంచి కన్‌సెంటు రావలసిన అవసరం వుంది. ప్రభుత్వ పరంగా వీటి అన్ని టిని క్లియర్‌చేయడానికి అన్ని ఎఫర్ట్సు చేస్తామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

## జగిత్యాల నియోజక వర్గంలోని, కోడిమ్యాల మండలాలలోని గ్రామాలకు సి.పి.డబ్ల్యు.ఎస్.పథకం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .250-బి (7619-ఓ )

సర్వశ్రీ టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల), జె.రత్నాకరరావు(బుగ్గారం), డి.శ్రీధర్‌బాబు(మంథని), బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), కె.సత్యనారాయణగౌడ్(చొప్పదండి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 1994 సంవత్సరంలో, కరీంనగర్ జిల్లా, జగిత్యాల నియోగజకవర్గం, మలియాల్ మండలం, కొడిమ్యాల్ మండలాల్లోని అనేక గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఒక సామాజిక త్రాగునీటి పథకం (సి.పి.డబ్ల్యు.ఎస్)ను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా,

ఆ) సదరు పథకం నిర్మాణం పనిని దశాబ్దం క్రితం చేపట్టనప్పటికి, ఇంకా పూర్తి కాని విషయం వాస్తవమేనా,

ఇ) అయితే, జాప్యానికి గల కారణాలు ఏమిటి?

ఈ) సదరు పథకాన్ని ఎప్పటిలోగా పూర్తిచేయడం జరుగుతుంది?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి( డా. ఎస్.జనార్ధన్‌రెడ్డి):**

అ) మలియాల్, మరో 10 జనవాసాలకు 1995 సంవత్సరంలో సి.పి.డబ్ల్యు.ఎస్. పథకాన్ని మంజూరు చేయడం జరిగింది.

ఆ) చిట్ట చివరి గ్రామాలకు వేసిన పైపులైన్లలోవున్న ఖాళీలలో పైపులు వేయడం మినహా, పని చాలామటుకు పూర్తయింది.

ఇ) 1.స్థలం విషయంలో వివాదం, డిజైన్లలో మార్పు వల్ల.

2. మొదటిసారి అందిన అధిక ప్రీమియం టెండర్లను రద్దుచేసినందువల్ల .

3. అంచనాలను సవరించినందువల్ల .

ఈ) ప్రస్తుతం పథకం క్రింద 6 జనవాసాలకు నాలుగు నెలల నుండి త్రాగు నీటిని సమకూర్చడమవుతున్నది. మిగిని 5 జనవాసాలకు సంబంధించి, ఖాళీలలో పైపులను వేయడం, పైపులైన్లను పరీక్షించే పని జరుగుతున్నది . దీనిని 2003, మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం అసంపూర్తి వివరాలతో వుంది. ఒకసారి మా ప్రశ్న చూస్తే జగిత్యాల నియాజకవర్గం, మలియాల్ మండలం, కొడిమ్యాల్ మండలాల్లోని అనేక గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న దృష్ట్యా, కేవలం మలియాల్ మండలానికి సంబంధించి 6 గ్రామాలకు ఈ పథకం గురించి ఉద్దేశించబడింది. 6 గ్రామాలకు నీరు త్రాగిస్తున్నామన్నారు. ఇంకొక 5 గ్రామాలల్లో వివిధ కారణాలవల్ల జాప్యం జరిగింది, 31.3.03 నాటికి ఈస్కీమ్ పూర్తి చేస్తామని చెప్పినట్టు అనిపిస్తున్నది. మలియాల్ మండలంలోని 10 గ్రామాలతో బాటుగా కొడిమ్యాల్ మండలంలోని 6 గ్రామాలకు ఈపథకం ద్వారా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశించిబడింది. 1996లో అగ్రిమెంటు అయినది, అంటే దాదాపు 8 సంవత్సరాలు కాలం గడిచిపోయింది. కేవలం మండలంలోని 6 గ్రామాలకు మాత్రమే నీరు త్రాగిస్తామన్నారు. ఇంకొక 5 గ్రామాలకు నీరు త్రాగించాలి. కొడిమ్యాల్ మండలంలో 6 గ్రామాలకు మీరు పూర్తిగా అసలు సమాధానంలోనే దాని గురించి చెప్పలేకపోయారు.

ప్రభుత్వంచే బ్యాన్ చేయబడిన ఎసి పైప్పు వాడటంవల్లనే దాదాపు గత సంవత్సరంకాలం నుంచి టెస్టింగ్ కొరకు మొత్తం కాలం గడిచిపోయింది. దీనికి జాప్యం జరగడానికి నాణ్యత లోపించి ఎసి పైపులు వాడడమే కారణం . రాష్ట్రంలో వివిధ గ్రామాల్లో మంచినీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో మలియాల్ మండలం, కొడిమ్యాల్ మండలాల్లో తీవ్రంగా నీటి ఎద్దడి వున్నది. అగ్రిమెంటు డేట్ చెప్పండి, ఎన్ని సంవత్సరాలు పట్టిందోతెలిసిపోతుంది. ఈ ఎసి పైప్పును ప్రభుత్వం బ్యాన్ చేసిందా,చేయలేదా? చెప్పండి. మార్చి 31 ఈ స్కీమ్ పూర్తి చేస్తామని చెప్పారు. తెలుగు ప్రజలందరికి ఉగాది పర్వదినం ఏప్రియల్ 2వ తేదీన వచ్చి మంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభం చేయమని అంటున్నాను. కొడిమ్యాల్ మండలంలో 6 గ్రామాలకు పైపులైన్ టెస్టింగ్ కూడా కాలేదు. వాస్తవంగా గ్రావిటితోనే నీటిసరఫరా జరగవలసి వుంది. ఇప్పటికే 2 సంపులు నిర్మాణం చేసి వాటికి కరెంటు మోటార్లు పెట్టారు. మంచినీటి పథకాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని ముఖ్యమంత్రిగారి ప్రకటన ఈ రోజు పత్రికల్లో చూశాను. మా దగ్గర బిల్లుల కట్టడం లేదని చెప్పి సిపిడబ్ల్యు పథకానికి మధ్యలో కరెంటు డిస్‌కనక్టు చేస్తున్నారు. ఈ స్కీమ్ ఎప్పుడు హ్యాండ్‌ఓవర్ చేయబోతున్నారు. నాణ్యత లోపించిన ఎసి పైప్పు సరఫరా చేయడానికి బాధ్యులు ఎవరు? వాళ్లపై ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు:అధ్యక్షా, సారంగపూర్ మండలంలో బీజపూర్ గ్రామంలో 1992-93 లో కోటి 58 లక్షల రూపాయలతో వాటర్ స్కీమ్‌కు 10 సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా పూర్తి కాలేదు. సంవత్సరం క్రిందట 60 లక్షల రూపాయలతో రివైజ్డు ఎస్టిమేట్సు తయారు చేశారు. నేను 1980లో సమితి ప్రెసిడెంటుగా ఉన్నపుడు ఉన్న అధికారులు ఇప్పటికి ఉన్నారు, వాళ్లు పోలేదు, పనులు మాత్రము జరగడం లేదు, 7 గ్రామాలకు సంబంధించి సౌకర్యాలు అన్నీ ఏర్పాటు చేసినా పైప్పు లీక్ అవుతున్నాయి, పైపులు నాసిరకమైనవి అనే మాట చెబుతున్నారు. ఈ 7 గ్రామాలకు నీరు త్రాగించే డేట్ చెప్పవలసిదింగా మీ ద్వారా మంత్రగారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి:అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు కోరిన విధంగానే కొడిమ్యాల్ మండలంలోని 6 గ్రామాల గురించి చెప్పారు. ఒరిజనల్‌గా ఈ స్కీమ్ సి.పి.డబ్ల్యు. స్కీమ్ టెండర్లను 26.5.1997 రోజు పిలవడం జరిగింది. వారు రిప్రజంటు చేస్తున్నారు. దాంట్లో ఇన్‌క్లూడ్ చేయాలని చెప్పారు, దానిని పరిశీలిస్తామని చెప్పి ...

SRI T. JEEVAN REDDY: Pipelines are already there.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: 6 గ్రామాల లోపల ఒకవేళ పైపులు నాణ్యత లోపించి వుంటే వెంటనే ఇక్కడ నుంచి ఇ ఇన్ సి గారిని పంపించి దీని మీద ఇనస్పెక్షన్ చేయించి రిపోర్టు తీసుకొని దాని మీద చర్య తీసుకుంటాము. ఎసి పైప్పు ప్రభుత్వం సామాన్యంగా వాడటం లేదు. ఎసి పైప్పు టెండర్ల ఎస్టిమేట్సులో వుంటే నాసిరకమైనవి అయితే దాని మీద ఎంక్వైరీ చేయించి వారి పైన చర్య తీసుకుంటాము. నీటి ఎద్దడి కారణంగా ఎక్కడ వీలుంటే అక్కడ సబ్ స్టేషన్‌లో కరెంటు వుంటే మంచినీటి కోసం సపరేట్‌గా ఫీడరు వేసి 24 గంటలు కరెంటు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు తయారు చేయమన్నారు. నేను నిన్న వీడియో కాన్ఫరెన్సు తీసుకోవడం జరిగింది. దాని మీద ప్రభుత్వం చ ర్యలు తీసుకుంటుందని చెప్పి మనవిచేస్తున్నాను. రత్నాకరరావుగారు చెప్పింది కూడా నేను వారితో మాట్లాడి 6 గ్రామాలకు మంచినీరు ఇచ్చే విధంగా అన్ని చర్యలు చేపడతామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

ఉ. 10 .00

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధక్షా, గౌరవ మంత్రి గారి జవాబులో వారు 31 మార్చికి షెడ్యూల్డ్ టు బి కమెన్స్‌డ్ అని చెప్పారు. ఈరోజు 25 వ తారీఖు. నేను ఏమంటున్నానంటే 31 మార్చికి మీరు షెడ్యూల్డ్ టు బి కమెన్స్‌డ్ అన్నప్పుడు సెకండ్ ఏప్రిల్‌కి

మీరు ఛార్జ్ చేయండి, స్కీమ్ హ్యాండ్ ఓవర్ చేసుకోండి. please announce some day. గౌరవ మంత్రి గారిని నేను కోరేది ఏమిటంటే By what time the scheme would be taken. ఎప్పుడు మీరు హ్యాండ్ ఓవర్ చేసుకుంటారో దయ చేసి స్పెసిఫిక్ టైం చెప్పండి. మీరు విచారణ కోసం ఇ.ఎన్.సి ని పంపిస్తామన్నారు, ఎన్ని రోజులలో మీరు రిపోర్ట్ తెప్పించుకొని చర్యలు చేపడతారు? దయచేసి సెసిఫిక్ టైం చెప్పండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, as per the programme 31 మార్చికి కంప్లీట్ చేయకపోవడంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఏప్రిల్ నెల లోపు దీనిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. జీవన్‌డ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు తలచుకుంటే పదిహేను రోజులలో పూర్తి చేస్తారు. మీరు దయచేసి కరీంనగర్‌కి చెందిన సంబంధిత అధికారులను పిలిపించి మీటింగ్ పెట్టించండి. From the last one year, we are pursuing it. ఇది కేవలం అధికార నిర్లక్ష్యం వల్ల మాత్రమే అవుతుంది.

Dr. N. Janardhana Reddy: Madam, I will review personally, I will also call all the concerned officers and I will give instructions to them. As quickly as possible we want to complete the scheme.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ అయిపోయింది, ఇప్పుడు జీరో అవర్

## జీరో అవర్

శ్రీ యం . మారెప్ప(ఆలూరు) : అధ్యక్షా, నేను అడగబోయే ప్రశ్న గౌరవనీయ హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కి సంబంధించినది. ముఖ్యంగా కర్నూల్‌లో ఎస్.కె యూనివర్సిటీకి అనబంధంగా వున్న పీ.జి సెంటర్‌కు ప్రభుత్వం కేటాయించిన స్థలం ఎంత, ఇప్పుడు ఎన్ని ఎకరాలలో వుంది? అక్కడ అక్రమంగా మైనింగ్ ...

మేడమ్ స్పీకర్ : ఇది జీరో అవర్ అండి, ప్రశ్న అడిగితే సమాధానం ఎక్కడ నుండి వస్తుంది.

శ్రీ యం . మారెప్ప : అధ్యక్షా, 27 సంవత్సరాల క్రింద కర్నూల్‌లో పీ.జి సెంటర్ ఏర్పాటు చేశారు. దీనికి అటానమస్ ఎందుకు కల్పించలేదు? దాదాపుగా 600 విద్యార్థులు వున్నారు, సౌకర్యాలు లేవు, కాంపౌండ్ వాల్స్ లేవు. పీ.జి సెంటర్‌కి సాంకేతిక విద్యా శాఖనుండి రావలసిన ముప్పై లక్షలు ఇంతవరకు మంజూరు కాలేదు. గతంలో తమరు విద్యాశాఖ మంత్రిగా వున్నప్పుడు దీనిని సందర్శించారు. మహిళలకు పట్టణాలలో హాస్టళ్లు ఏర్పాటు చేశారు. దీనికి ౖ 8 కి.మీ దూరంలో పీ.జి సెంటర్ వుంది. హాస్టల్ ఒక చోట, కాలేజ్ ఒక చోట వుంది. దీని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడు 27 సంవత్సరాలు అయినప్పటికీ అటానమస్ స్వయంప్రతిపత్తి కల్పించలేదు, ముప్పై లక్షలు బాకాయలు కూడా ఇవ్వలేదు. అక్కడ కేటాయించిన స్థలాలలో కొంత మంది రౌడీలు, ఫ్యాక్షనిస్టులు కబ్జా చేసుకున్నారని దీని మీద చర్య ఏమిటని గౌరవ విద్యాశాఖా మంత్రి గారిని అడుగుతున్నాను. అక్కడ ఎంతో మంది ప్రధాన మంత్రులు అయ్యారు, ఎంతో మంది ముఖ్యమంత్రులయ్యారు, అయినప్పటికి ఇంతవరకు పీ.జి సెంటర్ అనేది ఏర్పాటు చేయలేదు. కర్నూలు జిల్లాకు సంబంధించిన మంత్రిగారు దయచేసి దీనికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.యండి. ఫరూఖ్ : అధ్యక్షా, వారు చెప్పింది నాకు ఒక్క ముక్క కూడా అర్ధం కాలేదు, వారు ఒక లెటర్ వాసి ఇస్తే నాకు అర్థం అవుతుంది. దయచేసి ఒక లెటర్ వ్రాసి పంపండి. ఆ లెటర్ మీద నేను రియాక్ట్ అవుతాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లె) : అధ్యక్షా, నేను అడగబోయేది దేవాదాయ శాఖ మంత్రి గారికి సంబంధించిన సబ్జెక్ట్. కరీంనగర్ జిల్లాలో తెలంగాణా ప్రాంతంలో రాజరాజేశ్వర స్వామి టెంపుల్ వేములవాడ లో వుంది. అక్కడ వున్నటువంటి గుడిలో భుక్తులు వాళ్ల యొక్క మొక్కలను సమర్పించడం కొరకు కన్న బిడ్డల కంటే ఎక్కువగా కోడెలను పెంచుకొని వాటిని తీసుకొచ్చి ఆలయంలో మొక్కుగా సమర్పించి అక్కడ కట్టేస్తున్నారు. వారి యొక్క మొక్కులను ముక్కలు చేస్తూ వెంటనే వాటిని అక్కడ నుండి గోశాలలు ఏర్పాటుచేయకుండా, వాటికి గడ్డి కాని చొప్ప కాని ఏర్పాటుచేయకుండా, వాటిని పోషించకుండా కబేళాలకు తరలిస్తున్నారు. ఇలా చేస్తుంటే, గతంలో దీని మీద ఒకసారి ఒక ఇష్యూ రేగినప్పుడు అక్కడ వున్నటువంటి దేవాదాయశాఖ వారు ఏ పరిస్థితులలో కూడా కబేళాలకు తరలించవద్దు అనే ఆలోచనతో ఆదేశాలు జారీ చేశారు. జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను తుంగలో దొక్కి. అక్కడ వున్నటువంటి ఇ.ఓ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. పేదవారైన భక్తులు కూలీనాలీ చేసుకొని వారి మొక్కుల అనుసారం కోడెలను సమర్పించుకుంటుంటే వారి కళ్ల ముందరే వాటిని కబేళాలకు తరలించడం, ఎంత అద్వానమైన పరిస్థితో మనం ఆలోచన చేయాలి. దీనికి సంబంధించి ఒక ఆసక్తికరమైన కథ కూడా వుంది. ఇంద్రుడు తన పాపపరిహార నిమిత్తం కృష్ణుడు జాంబవతి ద్వారా సంతానం పొందేందుకు, సూర్యుడు తన బావులను తిరిగి పొందేందుకు, ధర్మ గుండంలో స్నానం ఆచరించి కోడెలను కట్టినట్లు పురాణ గాదలున్నాయి. ఈ కథనం ఎలా వున్నా ఈ యొక్క కోడెలు మొత్తం కూడా కబేళాలకు అమ్మేసి అక్కడ వున్నటువంటి భక్తి సాంప్రదాయాలను అన్నీ తుంగలో తొక్కి వాటిని నాశనం చేసారు. వేములవాడ ఆలయంలో పది కోట్ల రూపాయల ఆదాయం వస్తే అందులో 5 కోట్లు ఈ నిజకోడెలను సమర్పిస్తున్న దాని మీదే వస్తున్నాయి. ఇంత ఆదాయం వచ్చినప్పటికి కేవలం 70 వేల రూపాయలు మాత్రమే గడ్డికి, గోశాలను నిర్వహించడానికి కేటాయిస్తున్నారు. 0.1 శాతం మాత్రమే చేస్తున్నారు. ఆ కోడెలన్నిటికి కూడా దానికి సంబంధించిన ఎస్.సి, బి.సి కార్పరేషన్ల ద్వారా ఎడ్లబండ్లు కొనిస్తున్నారు. ఏ కోడెలైతే వేములవాడ టెంపుల్‌కు వస్తున్నాయో, వాటిని మాత్రమే రైతులకు అమ్మాలన్న నిబంధనలు వున్న, ఆ నిబంధనలు తిరస్కరిస్తున్న ఇ.ఓ మీద చర్య తీసుకోవాలి. ఆయను వెంటనే సస్పెండ్ చేయాలి. హిందువుల యొక్క భక్తి సాంప్రదాయాలను భంగం కలుగనివ్వకుండా వాటిని కాపాడవలసిందిగా ఈ ప్రభుత్వం పైన వుందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శివరామ రాజు : అధ్యక్షా, వారు చెప్పింది చాలా జాగ్రత్తగా నోట్ చేసుకున్నాను. వారికి ఇన్నాళ్లకు గుర్తు వచ్చినట్లు వుంది, అసెంబ్లీ మొదలైనప్పుడు చెబితే ఈపాటికి చేసి వుండే వాళ్లము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పేపర్లలో ఏదైనా వస్తే, వెంటనే మంత్రులను దాని మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎక్స్‌ప్లనేషన్ అడుగుతారు, ఇవి మనం చూస్తు వుంటాము. పేపర్లలో తాటికాయ అంత అక్షరాలతో వాళ్లు ఏమి యాక్షన్ తీసుకోలేదు.

మేడమ్ స్పీకర్ : జీరో అవర్‌లో ఒకళ్లకి ఇంకొకళ్ల సపోర్ట్ ఎందుకండి?

శ్రీ డి. శివరామరాజు : అధ్యక్షా, వాటికి సంబంధించి నేను ఎప్పుడో రిమార్క్స్ అడిగాను, ఈయన అడిగారు కదా అని దానికి సమాధానం చెప్పాను.

ఉ.10.10 Syed Sajjad

جناب سید سجاد- میں جو مسئلہ اٹھا رہا ہوں وہ ایک انمول مسئلہ ہے انمول ہوٹل جو وقف کی جائیداد پر موجودہ چیرمین وقف بورڈ مسٹر محمد سلیم نے بنایا ہے یہ جائیداد "مقبرہ حسن لقہ بائی" کے نام سے مشہور ہے - یہ وقف کی جائیداد 1967ء میں فضل النساء بیگم کے پاس سے مسٹر دیانند نے خریدا تھا اس کے بعد 1996ء میں مسٹر دیانند کے پاس سے 322مربع گز زمین محمد سلیم موجودہ چیرمین وقف بورڈ نے خریدا تھا- میں حکومت کو یہ بتانا چاہتا ہوں کہ اس جائیداد کے 1967ء سے پہلے کے کوئی لنک ڈاکومینٹ نہیں ہے - Door No. ہمیشہ بلدیہ کے قانون کے تحت Boundaries کے نمبر پر بلدیہ کے Number حاوی ہوتے ہیں- اس لیئے وقف سروے کمیشنر کی رپورٹ میں لکڑی کی ٹال کا نمبر نہیں ہے، جھونپڑیوں پر بلدیہ کے نمبر نہیں ہے اور مسافر خانہ پر بلدیہ کا نمبر نہیں ہے اور نہ ہی مسجد کا بلدیہ نمبر ہے- یہ شہر حیدرآباد کی واحد وقف جائیدادوں میں سے ایک جائیداد ہے جس کے حدود وقف گزٹ میں واضح طور پر بتائے گئے ہیں- محمد سلیم موجودہ چیرمین وقف بورڈ نے نظام ٹرسٹ سے بتاریخ 10 - 2- 1998 کو ایک Declaration Deed حاصل کیا جسمیں نظام ٹرسٹ نے یہ کہا کہ محمد سلیم اس جائیداد کے جس کے بلدیہ نمبر 5 - 5 295 to 5 - 5 - 301 کے مالک ہے ۔ انھوں نے پھر ایک لیٹر نظام ٹرسٹ سے بتاریخ 15 - 12 - 1998 کو N.O.C. حاصل کیا ہے- یہاں یہ سوال پیدا ہوتا ہے کہ جب یہ جائیداد نظام ٹرسٹ کی نہیں ہوتی تو وہ لوگ قانون کے کس طریہ کے اعتبار سے محمد سلیم کو مقبرہ حسن لقہ بائی کی جائیداد کا مالک قرار دے رہے ہیں- نظام ٹرسٹ کو کسی بھی جائیداد کا مالک قرار دینے کا کیا اختیار حاصل ہے جب کہ یہ جائیداد نظام ٹرسٹ کی نہیں ہے- بتاریخ 12-1-2000 کو ایک لیٹر چیف ایکزیکٹو آفیسر وقف بورڈ نے نظام ٹرسٹ کو لکھا کہ مقبرہ حسن لقہ بائی کی جائیداد کو محمد سلیم کو کرایہ پر دیا گیا اور کیا اس سے کرایہ حاصل کیا جارہا ہے - اس کے جواب میں نظام ٹرسٹ نے یہ لکھا کہ نہ ہی مقبرہ حسن لقہ بائی کی جائیداد میں سے 322مربع گز زمین محمد سلیم کو کرایہ پر دیا گیا اور نہ ہی اس جائیداد پر محمد سلیم کا قبضہ ہے- اس جواب کو مد نظر رکھتے ہوئے وقف بورڈ نے بتاریخ 13-3-2000 کو Section 54 کے تحت محمد سلیم مالک انمول ہوٹل کو نوٹس جاری کی گئی- Section 54 کا مطلب یہ ہے کہ جو بھی لوگ وقف کی جائیداد پر ناجائز قابض رہتے ہیں ان لوگوں کو ایسی نوٹس دی جاتی ہے کہ اس جائیداد کو فوری خالی کردیں- اس تاریخ سے آج تک یہ نوٹس برقرار ہے- محمد سلیم نے اپنا اثرورسوخ استعمال کرتے ہوئے اس کو زیر التوا میں رکھا- آج سے تقریباً 20دن پہلے ایک شخص نے وقف ٹریبنل کورٹ سے رجوع ہو کر ایک آرڈر حاصل کیا اس آرڈر میں اس جائیداد کو نہ فروخت کرنے اور اس جائیداد کی ساری مثلیں مہر بند کر کے کورٹ میں داخل کرنے کا حکم دیا- میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ کورٹ کا جب یہ آرڈر آیا ہے کہ محمد سلیم چیرمین وقف بورڈ جو وقف کی جائیداد پر ناجائز طریقہ سے ایک ہوٹل بنایا ہے جب کہ وہ خود وقف کی جائیداد پر قابض ہے- حکومت کو فوراً ایک آئی اے ایس آفیسر کے ذریعہ اس کی تحقیقات کروائیں- منسٹر صاحب فوری وقف بورڈ کے ممبرس کے ساتھ ایک اجلاس طلب کریں کیونکہ محمد سلیم کو حکومت کی جانب سے وقف بورڈ کا رکن نامزد کیا گیا- وہ وقف بورڈ کی جائیدادوں کا کس طریقہ سے حفاظت کریگا جبکہ وہ خود وقف بورڈ کی جائیداد پر ناجائز قابض ہے- منسٹر صاحب اپنے جواب میں یہ بھی بتائیں کہ وقف بورڈ کے ایک اجلاس میں جس کی صدارت خود منسٹر صاحب کر رہے تھے ان کی موجودگی میں محمد سلیم چیرمین وقف بورڈ نے ایک شعیہ ممبر کو گالی گلوج کی-

جناب این محمد فاروق - رکن سید سجاد صاحب نے وقف بورڈ کے چیرمن پر جو الزامات لگائے ہیں......

---

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్‌: మేడమ్ స్పీకర్, రెస్పెక్టెడ్ మెంబర్ సజ్జాద్ గారు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గారి యొక్క అక్రమాలపై అలిగేషన్స్ చేశారు. తప్పకుండా వక్ఫ్ బోర్డు ఆస్థులను కాపాడ వలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కాబట్టి వారు చెప్పిన విషయాలకు సంబంధించి వక్ఫ్ బోర్డు మెంబర్స్ అందరితోనూ మీటింగ్ జరిపి అందులో ఆ విషయాలుచర్చించి అవి రుజువైతే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. ఎవరినీ వదిలిపెట్టేది లేదని వారికి తెలియజేస్తున్నాను.

جناب سید سجاد- اس کی انکوائری کروائیے-

جنابہ اسپیکر صاحبہ - زیرواوور میں اس سے بڑھ کر جواب نہیں آسکتا-

جناب سید سجاد- آپ منسٹر صاحب کو بولئے انکوائری کروانے کیلئے-

جنابہ اسپیکر صاحبہ - میں کیسا بول سکتی ہوں آپ بیٹھ جائیے

جناب سید سجاد - آپ بولیئے منسٹر صاحب کو انکوائری کروانے کیلئے - ( Mr. Syed Sajjad entered in the well )

جناب این محمد فاروق- اس تعلق سے میں انکوائری کرواؤنگا -

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఆ విషయాలపై ఎంక్వయిరీ కూడా చేయిస్తానని చెప్పాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా,ఈ రోజు తమరి ద్వారా ప్రస్తావించే అంశం గౌ.రెవిన్యూ మంత్రి అశోక్ గజపతి రాజు గారికి సంబంధించింది. రెవిన్యూ మంత్రి గారు , ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలందరూ ఆలోచించవలసిన అంశమిది. కరవుకు సంబంధించి ఇక్కడ మనందరం చాలా సంతృప్తికరంగా చర్చ చేశాము. కాని ఆ కరవు నివారణకు చేపట్టవలసిన పనుల గురించి ఒకసారి వార్తాపత్రికలలో వస్తున్న వార్తల గురించి చూసినట్లయితే 20వ తారీఖున ఆంధ్రభూమి తదితర వార్తా పత్రికలలో అనేక వార్తలు వచ్చాయి. ఈ కరువు పనులను చేపట్టడంలో యంత్రాలను ఉపయోగిస్తే సహించేది లేదని కలెక్టర్లు హెచ్చరిస్తున్నా అన్ని చోట్లా యంత్రాలను వుపయోగిస్తున్నట్లు పేపర్లలో వచ్చింది. ముఖ్యంగా పాలమూరు జిల్లాలో కూడా యంత్రాలను పెట్టి రోడ్డు పనులు చేయిస్తున్నారని వార్తలు తెలియజేస్తున్నాయి. ఒకవైపు కరవు పనులను చేపట్టడంలో యంత్రాలను ఉపయోగించకుండా కేవలం కూలీలతోనే చేయించాలని తొమ్మిది వామపక్ష పార్టీలు మరోవైపు వ్యవసాయ కార్మికులు,రైతు కూలీలు మొదలైన వారు ఆందోళన చేస్తుంటే దీని గురించి ప్రభుత్వం ఆలోచించే పరిస్థితి కనపడడం లేదు. కరువుకు సంబంధించి పది కేజీల బియ్యం ఇస్తామని, మా గంజి అక్కరలేదన్నారు.కాని ఆ బియ్యంఇంతవరకు ఏ గ్రామం యొక్క దరిదాపులకూ రాలేదు. ఎప్పటిలోగా ఈ బియ్యాన్ని ఇస్తారు? గవర్నమెంటు కరవుకు సంబంధించి వరాలు ప్రకటించి పది రోజులు దాటిపోయింది. మీరు ప్రకటించిన ఈ వరాలను ఎప్పటి లోగా అమలు చేస్తారు?ఈ కరువు పనులను ఎప్పుడు మొదలుపెడతారు? మరో పక్క రైతుల రుణాలకు సంబంధించి కోఆపరేటివ్ బ్యాంకులు నోటీసులు పంపిస్తున్నారు. బలవంతపు వసూళ్లకు దిగుతూ రైతుల దగ్గర దొరికిన కాడికి గుంజుకుపోతుంటే దాన్ని ఆపే పరిస్థితి లేదు.అదేవిధంగా విద్యుత్ బిల్లులకు సంబంధించి కూడా అదే పరిస్థితి వుంది. రైతులు ఈ కరువు పరిస్థితుల నుండి ఇంకా గట్టెక్కక ముందే నిన్నా, మొన్నా కురిసిన వడగళ్ల వాన భీభత్సంవల్ల కలిగిన నష్టం గురించి చెప్పనక్కర లేదు. ఇలాంటి పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఇక కరువు పరిస్థితులలో గ్రామాలలోని చేనేత కార్మికులను, ఇంకా ఇతర చేతి వృత్తుల వారిని ఆదుకోవడానికి మనం కరువు పెన్షన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. వాటికి సంబంధించి అతీ గతీ లేదు. ఈ కరువు పెన్షన్స్ ఎప్పుడిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః నరసింహయ్య గారూ, జీరో అవర్‌లో ఒ క్క విషయాన్నే ప్రస్తావించాలి. మీరు అనేక విషయాలు ప్రస్తావించి మంత్రి గారి నుండి రిప్లైస్ కావాలంటే ఎలా? మీరు ఒక పార్టీకి ఫ్లోర్ లీడరన్న విషయం గుర్తుంచుకోండి.ఐ డోంట్ వాంట్ టు సే మోర్ దేన్ దట్.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రి గారు నోట్ చేసుకున్నానని చెప్పినా సరే రెవ్యూ చేయాలని చెప్పండి. ఎందుకంటే సెట్ కాన్ఫరెన్స్ అని, వీడియో కాన్ఫరెన్స్ అని ఇలా వారంలో మూడు రకాల మీటింగ్‌లు జరపడం వల్ల అధికారులు ఆ మీటింగులకు, ఆ మీటింగు ఏర్పాట్లకు మాత్రమే పరిమితమౌతున్నారు. ఇక వాళ్లు పని చేయడానికి సమయం ఎక్కడ దొరుకుతుంది మేడమ్? అందుకే కరువుకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన పనులు కాని రాయితీలు కాని వెంటనే అమలు చేయవలసిన అవసరముంది. అవి సరిగా అమలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాలను కూడా రెవ్యూ చేయవలసిన అవసరముందని తమరి ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు అకౌంటబిలిటీ వద్దన్నా ఈ ప్రభుత్వం ఒప్పుకోదని తెలియజేస్తూ సభ్యులు ప్రస్తావించిన ఇతర అంశాలు నోట్ చేసుకోవడం జరిగింది. వాటిపై తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.గణపతి రావుః అధ్యక్షా, నేను చెప్పే విషయాన్ని మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు దయచేసి పరిశీలించాలని కోరుతున్నాను. మడ్డువలస ప్రాజెక్టుకు సంబంధించినిర్వాసితులైన ఆరు గ్రామాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నిర్వాసిత కాలనీలలో అప్రోచ్ రోడ్లు, కరెంటు సప్లయ్ లేదు. కాబట్టి వారి కాలనీలో వెంటనే అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి, కరెంట్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకొక ఆరు గ్రామాలలోని భూములన్నీ సగం నీటిలో మునిగిపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు బ్రతుకుతెరువు కోల్పోయారు. కాబట్టి ఆ ఆరు గ్రామాలలో హౌసెస్ వున్న వారికి ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలు ఇస్తున్నారు. ఇళ్లు లేని వారికి ఆ చార్జీలు ఇవ్వడం లేదు. అందుచేత ఇళ్లు లేని వారికి కూడా ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలు ఇవ్వాలని అదేవిధంగా వాళ్లకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఆ ఆరు గ్రామాలప్రజలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా వారికిట్రాన్‌పోర్టేషన్ చార్జీలు, ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను.
ఉ.10.20

ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అక్కడ వున్న రైతులు, ప్రజలందరూ ఎజిటేషన్ చేస్తే కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా రైతులు, ప్రజలు తమ కోర్కెలను ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. కాబట్టి మినిస్టర్‌గారు వారి కోర్కెలను దయతో పరిశీలించి, వారికి న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటే చేసుకున్నాం, తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ గారపాటి సాంబశివరావుః అధ్యక్షా, నేను చెప్పబోయే సబ్జెక్ట్ పవర్ మినిస్టర్‌గార్కి సంబంధించినది. మా పెద్దవేగి మండలంలో హార్టికల్చర్, సెరికల్చర్, కోకోనట్, పామాయిల్ తదితర వాటికి సంబంధించిన రీసెర్చ్ స్టేషన్స్ వున్నాయి. అక్కడి రైతులందరూ లో ఓల్టేజీ సమస్య వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. పవర్ మినిస్టర్‌గారు అక్కడ 132/33 కెవి సబ్‌స్టేషన్‌ను శాంక్షన్ చేశారు, దానికి ఫౌండేషన్ స్టోన్ కూడా వేశారు. కాని ఇప్పటికీ దాన్ని స్టార్ట్ చేయలేదు, బహుశా మరచిపోయారేమో. కనీసం ఈ కరవు సమయంలోనైనా దానికి సంబంధించిన పనులు మొదలుపెట్టి వారిని ఆదుకుంటారా?

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తొందరలోనే ఆ పనులు మొదలుపెడతామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now, Petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర)ః మేడమ్, ఈ పిటిషన్ నాన్– ఫార్మల్ ఎడ్యుకేషనల్ సూపర్‌వైజర్స్‌ను విలేజ్ అసిస్టెంట్స్‌గా నియమించే విషయానికి సంబంధించినది. పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, నల్లమడ ప్రాంతంలో మంచినీటి కోసం ధర్నా చేస్తున్న వారి మీద ఐపిసి 307 క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఆ కేసులను ఎత్తివేయాలని కోరుతున్నారు. దానికి సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను, దయచేసి పరిశీలించగలరని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రద్దుటూరు)ః అధ్యక్షా, 25.9.2002 నాడు మహబూబ్‌నగర్ జిల్లా, ఇటిక్యాల దగ్గర జరిగిన బస్సు ఫైర్ యాక్సిడెంట్‌లో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇంతవరకు మృతులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ దానికి సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లిః అధ్యక్షా, గుంటూరు జిల్లా దూళిపూడి విలేజ్‌లో వీరమ్మ పేరంటాలకు సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను. దయచేసి దీన్ని పిటిషన్ కమిటీకి రెఫర్ చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న జూనియర్, డిగ్రీ కాలేజీలు అదే విధంగా యూనివర్శిటీలలో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేసే విషయానికి సంబంధించిన పిటిషన్ ఇది. దీన్ని మీకు పంపిస్తున్నాను. దయచేసి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ ఇ. తిరుపతి నాయుడు(కనిగిరి)ః అధ్యక్షా, ప్రకాశం జిల్లాపరిషత్‌లో కోట్ల రూపాయల స్కామ్ జరిగింది. దానికి సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను. దయచేసి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతి అర్జీని సమర్పించారు.)

డా.(శ్రీమతి) జి. కుతూహలమ్మ(వేపంజేరి)ః అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖా మంత్రిగార్కి సంబంధించినది. తలారీలకు జీతాలు పెంచమని, గ్రాట్యుటీ లక్ష రూపాయలు ఇవ్వాలనే విషయానికి సంబంధించి పిటిషన్‌ను పంపిస్తున్నాను. దయచేసి దీన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతి అర్జీని సమర్పించారు.)

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **XXXIX (39)** | – | ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. **XXIX (29)** | – | అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానములు, పర్యావరణం |
| అభ్యర్థన నెం. **XXVI (26)** | – | మత సబంధ దేవాదాయముల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXXVII (37)** | – | పర్యాటన, కళాసంస్కృతులు |
| అభ్యర్థన నెం. **XXXVI (36)** | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. **XL (40)** | – | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. **XX (20)** | – | కార్మిక, ఉపాధి కల్పన |

SRI K.VIDYADHAR RAO, MINISTER FOR MAJOR INDUSTRIES, COMMERCE AND EXPOLRT PROMOTION (ON BEHALF OF CHIEF MINISTER): Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.136,13,79,000/- under Demand No.XXXIX (39) - Information Technology and Communications."

SRI CH.AYYANNA PATRUDU, MINISTER FOR FORESTS, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.355,27,33,000/- under Demand No.XXIX (29) - Forest, Science, Technology and Environment."

SRI D.SIVARAMA RAJU, MINISTER FOR ENDOWMENTS: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.16,16,20,000/- under Demand No.XXVI (26) - Administration of Religious Endowments."

SRI T.SRINIVASA YADAV, MINISTER FOR TOURISM AND CULTURE: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.59,89,03,000/- under Demand No.XXXVII (37) - Tourism, Art and Culture."

SRI K.VIDYADHAR RAO, MINISTER FOR MAJOR INDUSTRIES, COMMERCE AND EXPORT PROMOTION: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.323,74,38,000/- under Demand No.XXXVI (36) - Industries and Commerce," and

"That the Government be granted a sum not exceeding Rs.92,67,89,000/- under Demand No.XL (40) - Public Enterprises."

SRI P.BABU MOHAN, MINISTER FOR LABOUR AND FACTORIES: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.77,26,63,000/- under Demand No.XX (20) - Labour and Employment."

MADAM SPEAKER: Demands moved.

Cut motion No.815 to 868 are deemed to have been moved.

All the papers are deemed to have been laid on the Table of the House.

The report of the Committee on Welfare of Backward Classes is deemed to have been presented.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms.No.1, General Administration (Ser.A) Department, dated 1.1.2003, as required under Art.320(5) of Constitution of India, and

2. A copy of the 26th Annual Report of Andhra Pradesh Fisheries Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619-A of the Companies Act, 1956 together with reasons for the delay.

## కమిటీ నివేదిక సమర్పణ

### వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ నివేదిక

SRI G.APPALA SURYANARAYANA, CHAIRMAN, COMMITTEE ON WELFARE OF BACKWARD CLASSES: Madam Speaker, I beg to present:

"A copy of the First Report of Committee on Welfare of Backward Classes (2002-2003) on implementation of rule of reservation in Government Offices and review of welfare schemes for Backward Classes."

MADAM SPEAKER: Report presented.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, భూపాలపల్లిలో పవర్ స్టేషన్ ఏర్పాటు చేసే విషయాన్ని రూల్-74 క్రింద కాల్ అటెన్షన్ మోషన్‌ను టేకప్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాం గాని అది రావడం లేదు. ఈరోజైనా దానికి ప్రయారిటీ ఇచ్చి టేకప్ చేస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః అందరూ సహకరిస్తే 304లు, 74 లు వస్తాయి. ఒకే 304 ను పట్టుకుని కూర్చుంటే మిగతావి రావు. రెండు 304లు, 74 రావాలి. మీరందరూ సహకరిస్తే అన్నీ అయిపోతాయి. ప్లీజ్, కోఆపరేట్ విత్ ది ఛైర్ . ఈరోజైనా సహకరించండి. నేను అన్నీ ముగిస్తాను. Now, Special Mention.

## స్పెషల్ మెన్షన్

శ్రీ ఆర్. చంగారెడ్డి(నగరి)ః మేడమ్ స్పీకర్, స్పెషల్ మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చిన మీకు ముందుగా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టిని ఆకర్షించాలని నేను ప్రయత్నం చేస్తున్నాను గాని వారు హౌస్‌లో లేనందున మంత్రిగారు ఎవరైనా నేను చెబుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాను. మేడమ్, వ్యవసాయం తర్వాత చేనేతకు ఎంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత వుందో మీకు తెలియంది కాదు. ఈనాడు చేనేత మగ్గాల కార్మికులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. లక్షలాదిమంది చేనేత కార్మికులు జీవనోపాధిని పోగొట్టుకుని వీధిలో పడుతున్న విషయాన్ని నేను వేరేగా చెప్పవలసిన అవసరం లేదు. ఇంత సంక్షోభంలో వుండి, రోడ్డు న పడిన వారిని పట్టించుకోకుండా 2002-2003 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నూలు వస్త్రాల తయారీలో ఉపయోగించే చిలప నూలు(హ్యాంకీ యార్న్)పై 8శాతం సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్, 9.2శాతం సర్‌ఛార్జ్ మొత్తం దాదాపు ఇరభై శాతం ట్యాక్స్ వేయడం జరిగింది. ఆరోజే ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాం, ఈ హౌస్‌లో కూడా రెయిజ్ చేయడం జరిగింది. కాని మళ్లీ 2003-2004 వ సంవత్సరంలో మళ్లీ పది శాతం సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ వేశారు. ఈరోజు చాలా మంది వీధుల్లో పడి ధర్నాలు చేయడం, నిరాహార దీక్షలు చేసే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకరావడం నిజంగా దురదృష్టకరం . చేనేత కార్మికులను ఆదుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద కూడా వుంది. మీకు తెలుసు, ఇప్పటికే చేనేత కార్మికులు కేంద్ర సహకార బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు చెల్లించలేకపోతున్నారు. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ ఎక్కువై కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా ఈ స్పెషల్ మెన్షన్ చేయడంలో ముఖ్యోద్దేశ్యమేమంటే, మన ముఖ్యమంత్రిగారికి కేంద్రంలో చాలా పలుకుబడి వుంది కాబట్టి అటువంటి వారిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి వేసినటువంటి ట్యాక్స్‌ను రద్దు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన స్పెషల్ మెన్షన్ ను నోట్ చేసుకున్నాను. దానికి సంబంధించిన పిటిషన్‌ను కూడా ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రగారి దృష్టికి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ భద్రయ్య శ్రీరామ్(మహబూబాబాద్)ః అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ మంత్రిగారికి సంబంధించిన అతి ముఖ్యమైన విషయం . రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మా నియోజకవర్గంలో గల రోడ్ల పరిస్థితి అభివృద్ధికి ఆమడ దూరంలో వుంది. నేటికి నా నియోజకవర్గంలో 42 గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం లేక ఆ గ్రామ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం .

ఉ 10.30

అధ్యక్షా, గౌరవ మాజీ పంచాయితీ శాఖామాత్యులు శ్రీనివాస రెడ్డి గారు స్వయంగా మా బాధలన్నిటినీ ఆలోచించి మా నియోజకవర్గంలో వున్నటువంటి గ్రామాలన్నింటిని సందర్శించి ఆశ్చర్యపోయారు. నేటికి మా నియోజకవర్గంలో 42 గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడం విచారకరంగా భావించి, శాంక్షన్ చేస్తానని ఆ రోజున సభలో వాగ్దానం చేశారు. వారు ఇప్పుడు లేరు. ఈ 42 గ్రామాలు మెయిన్ రోడ్డుకు 2,3 కిలోమీటర్ల దూరంలో వుంటాయి. ఈ 42 గ్రామాల పరిధి అంతా కలిపి 60,70 కిలోమీటర్ల కంటే ఎక్కువ కాదు. ఎన్నో గ్రామాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి ఈ ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుంది . కాని మా జిల్లాకు, నేను ఎన్నికైన దగ్గర నుంచి నాబార్డ్‌లో చాలా రోడ్లు వచ్చినా, మా నియోజకవర్గానికి మంజూరు చేయకపోవడం విచారకరం .

మేడమ్ స్పీకర్ : నోట్ చేసుకున్నారు. చెప్పండి . మినిస్టరు ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా ఆ సమస్యను మంత్రిగారి ద్వారా పరిష్కారానికి పంపిస్తున్నాను.

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి(అల్లవరం) : అధ్యక్షా, ఇది హెల్త్ డిపార్టుమెంట్ మినిస్టరుగారికి సంబంధించిన ప్రశ్న. నా నియోజకవర్గంలో ఉప్పలగుప్ప మండలంలో పి.హెచ్.సి. సెంటర్ వుంది. చుట్టు పక్కల దాదాపు 15 గ్రామాలు ఆ సెంటరుపై ఆధారపడి వుంటారు. కాని సరైనటువంటి స్టాఫ్ లేక, ఓ.పి. ఎక్కువగా వుండడం వల్ల, సరైన వైద్య సదుపాయం అందక రోగులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ఆపరేషన్స్‌లో అధికారులకు సరైన పరికరాలు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల అక్కడ వైద్య సదుపాయం సరిగా అందడం లేదు. గతసారి కూడా గౌరవ మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. కాని ఇంతవరకు అక్కడ ఎటువంటి స్టాఫ్ వేయలేదు. దయయుంచి మీ ద్వారా గౌరవ మంత్రిగారిని ఈ విషయంలో తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : మినిస్టరు ఫర్ హెల్త్, నోట్ చేసుకోండి.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: మేడం స్పీకర్, మీ ద్వారా గిరిజన శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో జరిగినటువంటి ఇంటర్మీడియట్ పరీక్షలలో నిజామాబాద్ జిల్లాకు సంబంధించి నిర్మల్ హృదయ్ జూనియర్ కాలేజీలో చదువుతున్నటువంటి ఇంటర్మీడియట్ విద్యార్థిని, ప్రిన్సిపాల్ హాల్ టిక్కెట్టు యివ్వకపోవడం వల్ల నాగమణి అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది. అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము చదువుతున్న లవంచ అచ్చన్నదొర అనే విద్యార్థికి హాల్ టిక్కెట్టు యివ్వకపోవడం వల్ల ఈ విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. వీరిద్దరూ, ప్రిన్సిపాల్ హాల్ టిక్కెట్స్ యివ్వకపోవడం వల్ల పరీక్షలు రాయడానికి భయపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ రెండు కుటుంబాలు పేద కుటుంబాలు. గిరిజన తెగకు చెందిన కుటుంబాలు. ఎ.పి.పి. వారు ఈ రాష్ట్ర మంత్రిగారిని, రాష్ట్ర విద్యాధికారిని కూడా కలవడం జరిగింది. ఈ రెండు కుటుంబాలకు 4 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా యివ్వమని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రెండు కుటుంబాలను ఆదుకోవాలని చెప్పి కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్, ప్లీజ్ నోట్ డౌన్.

శ్రీమతి ఎం. మణికుమారి ః అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. గోపాల రావు ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా భావని పరిధిలో వున్నటువంటి నులకచూడు గ్రామంలో 13.3.2003 తేదీన వడగళ్ల వర్షం కురిసినందున సుమారుగా 75 మేకలు చనిపోయినవి. అలాగే చాలా గ్రామాలలో వున్నటువంటి మామిడి, జీడి తోటలలో కూడా పిందెలు రాలిపోయినవి. ఇవన్నీ పూతలు కూడా రాలిపోయిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి భావని మండలం గత 5 సంవత్సరాలుగా వున్నటువంటి కరువుకు గుర్తైన పరిస్థితి తెలుసు. కరువు మండలంగా వున్నటువంటి భావని మండలంలో మరలా ఈ విపత్తు సంభవించడం చాలా బాధాకరం . కాబట్టి ఈ ప్రాంతాలలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ఒకే కుటుంబానికి చెందిన సుమారు 75 మేకలు వడగళ్ల వర్షాల మూలంగా చనిపోయినందున, ఆ యజమానికి నష్టపరిహారం యివ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ప్రభుత్వం వెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలి.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు ః Special mention has been noted.

శ్రీ డి. నాగేందర్ ః మేడం స్పీకర్, ఇది ఎడ్యుకేషన్ మినిష్టరు గారికి సంబంధించినది. మినిష్టరు గారు, ఇది చాలా ముఖ్యమైన విషయము. నిన్న యస్.యల్.సి. ఎగ్జామినేషన్స్ మొదలైనప్పుడు బోర్డు వారు యిచ్చినటువంటి హాల్ టిక్కెట్ల మీద ఫోటోలు సరిగా అంటించకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఫస్ట్ ఎగ్జామినేషన్‌కు నిన్న అటెండ్ కాలేకపోయారు. నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. Kindly note down, please see this as it is the most urgent ఎందుకంటే నిన్న చాలా మంది విద్యార్థులు ఎగ్జామినేషన్‌లో హాల్ టిక్కెట్లు యిచ్చిన తరువాత కూడా రాయలేకపోయారు. వారు ఈ రోజు ఉదయం నా వద్దకు వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మీరు బోర్డు వారికి వెంటనే డైరెక్షన్స్ యివ్వండి. ఎగ్జాంపుల్‌కి నేను ఒకటి పంపిస్తున్నాను. ఖైరతాబాద్‌లో ప్రభాత్ హిందీ స్కూల్‌లో వున్నటువంటి చాలా మంది విద్యార్థులు పార్టిసిపేట్ చేయలేకపోయారు. శ్రవణ్ కుమార్ అనే పిల్లవాడు ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేశాడు. నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. Please see this as most urgent and direct the officials to allow that candidates to write the examination.

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః నాగేందర్ గారు చెప్పిన దానిని తీసుకోవడమే కాదు, ఈ రోజు దాని గురించి పరిశీలిస్తాను.

శ్రీ బి. రాజయ్య (పర్‌కాల్)ః అధ్యక్షా, ఇది ఉన్నత శాఖకు సంబంధించినటువంటిది . మా నియోజక వర్గం మొదటి నుండి యస్.సిలకు ప్రాధాన్యత యిచ్చేటటువంటిది. మా నియోజక వర్గంలో ఆరు తాలూకాలు వున్నవి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 5 తాలూకాలలో మంజూరు యివ్వడం జరిగింది. ఈ నియోజక వర్గములో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 8 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు వున్నవి. మా నియోజక వర్గము బడుగు, బలహీన, హరిజన, గిరిజన కులాలకు చెందినటువంటిది. ఉన్నతవిద్యకు సంబంధించినటువంటి విషయమునకు వచ్చినప్పుడు విద్యార్థులు ఇంటర్మీడియట్ వరకు చదివి ఉన్నత విద్యను అభ్యసించలేక అక్కడే గ్రామాలలో వుండడం జరుగుతుంది. మా నియోజకవర్గములో వున్నటువంటి పేద విద్యార్థులు డిగ్రీ చదువుకొని, ఉన్నత విద్యను అభ్యసించేటటువంటి అవకాశమును కల్పించడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని తప్పకుండా ఈసారి డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ ః Minister for Higher Education, please note down for taking necessary action.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః గౌరవసభ్యులు మాకు ఆల్‌రెడీ ఒక లెటరు యిచ్చారు. దానిని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీమతి హైమవతీ దేవి, శోభా (శృంగవరపుకోట)ః అధ్యక్షా, ఇది టూరిజం మినిష్టరు గారికి సంబంధించినటువంటి ప్రశ్న. నా నియోజకవర్గములో శృంగవరపుకోట మండలానికి రెండు కిలోమీటర్ల దూరంలో పుణ్యగిరి దేవస్థానం వుంది. అక్కడికి ప్రతి సంవత్సరము కూడా కేవలం దేవుడిని సందర్శించుకోడానికే కాకుండా , నాచురల్‌గా హిల్ ఏరియాలో వుంది కాబట్టి చాలా మంది టూరిస్టులు కూడా వస్తున్నారు. ఆ ప్రాంతాన్ని టూరిజంగా డెవలప్ చేయడానికి ఈ మధ్య కాలంలో జిల్లా కలెక్టరు గారు కూడా పది లక్షల రూపాయలు యిచ్చి మెట్లు మరియు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. శివరాత్రికి సుమారు లక్షపైన యాత్రికులు వస్తున్నారు. ఆ ప్రాంతంలో కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లయితే టూరిజంగా ఆ ఏరియాను డెవలప్ చేయడానికి అవకాశాం వుంటుంది.

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా టూరిజంలో భాగంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

MADAM SPEAKER: Tea break for 10 minutes.

( సభ టీ విరామం కోసం ఉదయం గం.10.39 ని.లకు వాయిదా పడినది.)

( సభ తిరిగి గం . 11. 01 ని.లకు సమావేశమైనది)
( డిప్యూటీ స్పీకరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మా 304 అంశం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మీరందరూ సహకరిస్తే మనం అన్నీ కంప్లీట్ చేయవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, జస్టిస్ పున్నయ్య గారు ఎంతో శ్రమ చేసి ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి అనేక సమస్యలను క్రోడీకరించి ఒక రిపోర్ట్ ఇచ్చారు. కమీషన్‌కి సంబంధించిన అనేక అంశాలను కుల వ్యవస్థ పోరాట కమిటీ కూడా అనేక సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి కమీషన్‌కి సంబంధించి మనం బిల్లును ఇక్కడ నుండి పంపించిన తరువాత ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కొన్ని సూచనలతో పంపించారు. దానిని మనం ఎంత త్వరగా మన సభ నుండి పాస్ చేసి దానిని చట్ట రూపంగా తీసుకొస్తే పేదలకు, అణగారిన వారికి లాభం జరుగుతుంది. దీని కోసం మంత్రి గారు కూడా శ్రమ పడ్డారు. శ్రమతో చేస్తున్నప్పటికీ కొన్ని హర్డిల్స్ వచ్చాయి. వాటిని తొలగించి ఎఫెక్టీవ్‌గా అమలు చేయడం కోసం తగిన శ్రమ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, ఈ ఎస్.సి, ఎస్.టి కమీషన్ బిల్లుకు సంబంధించి రాష్ట్ర శాసనసభ ఆమోదించే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిశోధనలకు పంపడం జరిగింది. వారు కొన్ని సూచనలు చేస్తే, దానిని అమెండ్‌మెంట్ రూపంలో ఈ సభ ముందు ఉంచడానికి ఆల్‌రెడీ Governor of Andhra Pradesh recommendation for consideration letter కూడా ఇవ్వడం జరిగింది. అది గౌరవ స్పీకరు గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు దయతో అంగీకరించి ఈ సమావేశంలో దానిని పరిశీలనల కోసం పెడతామన్నారు. దీని మీద చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, I will take up the first 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో వివిధ రకాల వైట్‌కాలర్ నేరాలను అదుపు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం గురించి

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రోజురోజుకీ పెరుగుతున్నటువంటి ఈ వైట్ కాలర్ అఫెన్సెస్ మీద మా పార్టీ నుండి పోయిన సంవత్సరం 304 నోటీస్ ఇచ్చి మేము దాని మీద డిస్కస్ చేసినప్పుడు, మంత్రి గారు ఆ రోజు ఒక రిప్లై ఇచ్చారు. దానిలో the Government of Andhra Pradesh is taking the most stringent action against those attempting to cheat innocent people for monetary gain. ఇదే, సంవత్సరం క్రింద ఇచ్చారు. ఇవాళ మళ్లీ అదే అంశం మీద చెప్పడం చాలా దురదృష్టకరం . దాని మీద మళ్లీ 304 నోటీస్ ఇవ్వవలసిన అవసరం వచ్చింది. మంత్రి గారు ఎంత కన్‌ఫ్యూజన్‌లో వున్నారో దీనిని బట్టి మనకు అర్థం అవుతుంది. ఏ విధంగా దీనికి సమాధానం చెప్పుకోవాలో ఆయనకు తెలియడం లేదని మనకు అర్థం అవుతుంది. దీనికి కారణం కేవలం రాష్ట్రప్రభుత్వమే కాదు కేంద్రప్రభుత్వం కూడా వుందని ఆయన సమాధానంలో అంటున్నారు. అది వాస్తవం అయితే కేంద్రప్రభుత్వం కూడా మీ కనుసైగల్లో వుందని దయచేసి మరచిపోవద్దు. మంత్రి గారు ఇవాళ ఇచ్చినటువంటి రిప్లైలో there has been a study increase in economic offences. ఇంకొక సెంటెన్స్‌లో -- it must be understood that there is a steep decrease in bodily crime in the last two decades which is a natural consequence of development of technology, where criminals find it easy to commit crime అని అంటున్నారు. మీకు తెలుసు బాడీలీ క్రైం తగ్గుతుంటే , ఇది పెరుగుతుంది. ఈ విషయాన్ని మీరే ఒప్పుకున్నారు. మీకు తెలిసిన తరువాత కూడా వీటిని కంట్రోల్ చేయండంలో మీకు వున్నటువంటి ఇబ్బందులు ఏమిటి?

అధ్యక్షా, వీళ్లకు ఇది ప్రయారిటీ కాదేమో అని నాకు అనిపిస్తుంది. ఈరోజు వైట్ కాలర్డ్ అఫెన్స్ దాదాపు 40 రకాలగా వున్నాయి. అంటే, 40 హెడ్స్‌గా మనం చెప్పుకోవచ్చు. మీరు ఇందాక లోపల పది నిమిషాలలో పూర్తి చేయాలన్నారు. ఆ 40 హెడ్స్ గురించి చెబుతూ పోతే ఈ గవర్నమెంట్ హెడ్ ఎగిరిపోతుంది. మీరెమో, నాకు పది నిమిషాలు కన్‌ఫైన్ చేశారు. నేను చెప్పేది కూడా వాళ్లే చెప్పారు. There is an increase అనేటువంటిది కూడా మంత్రి గారు ఒప్పుకోవడం జరిగింది. కొన్ని మాత్రం చెప్పవలసి వస్తే, Non-Banking Financial Companies, Plantation Companies, Cyber Crimes, Money

Circulation Schemes, Chit Fund Companies, Instalment Companies, Urban Co-operative Banks, Fake Currency, Fake Stamps, Fake Certificates, Voluntary Organisations A…sôý Non-Government Organisations, Kidney Transplantation Centres, Corporate Hospitals -- ఈ విధంగా చెబుతూ వుంటే దాదాపు 40 వరకు ఉన్నాయి. Anyway ఇవాళ ఒక ముఖ్యమైన అంశాన్ని మనం తీసుకున్నప్పుడు కోపరేటివ్ బ్యాంక్స్ ఈ రాష్ట్రంలో 140 అర్బన్ బ్యాంక్స్ ఉంటే 3600 కోట్ల రూపాయలు సామాన్య ప్రజల నుండి డిపాజిట్లుగా కలెక్ట్ చేస్తున్నారు. ఈ 140 బ్యాంక్స్‌లో 21 బ్యాంక్స్ దివాళా తీసాయి. ఇంకొక 41 బ్యాంకులు రేపో మాపో అన్నట్టుగా వున్నాయి. కొన్ని బ్యాంకులను మనం చెప్పుకోవలసి వస్తే, భాగ్యనగర్ బ్యాంక్, లక్ష్మీ మహిళా బ్యాంక్, ఆర్యన్ బ్యాంక్, సితార్ బ్యాంక్, కృషి బ్యాంక్, శ్రావ్యా బ్యాంక్, ఛార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్ ఇవ్వాళ ప్రుడెన్షియల్ బ్యాంక్. ఇవ్వాళ అసెంబ్లీ కోజ్ అయిన తరువాత ఒకొక్కటి క్లోజ్ అవుతూ వుంటాయి. నేను వ్యక్తిగతంగా పేర్లు తీసుకురావడానికి తయారుగా లేను.

మ.11.10

చాలా అర్బన్ బ్యాంకులలో వారి బంధువర్గమే చేరి డైరెక్టర్లుగా ఉండి, కొద్ది కొద్దిగా షేర్‌క్యాపిటల్ పెట్టి పబ్లిక్‌కి ఎక్కువ వడ్డీ ఆశ చూపించి కోట్లాది రూపాయలు డిపాజిట్ తీసుకుంటున్నారు. అప్పులు ఎవరికి ఇస్తున్నారంటే డైరెక్టర్లకి, వారి బంధువులకి, అనేక సంధర్భాలలో బినామి పేర్లతో అప్పులు ఇస్తున్నారు. చివరకు ప్రభుత్వంకన్నా చాలా స్పీడుగా రుణాలు మాఫీ చేయడం, వన్ టైమ్ సెటిల్‌మెంట్ చివరకు అన్నీ జరుగుతున్నాయి. సామాన్య మానవులు సొమ్ము పెడుతున్నారు. అది గోల్‌మాల్ అవుతోంది. ఈనాడు ప్రభుత్వం నుండి చాలా స్పష్టంగా హోమ్ మినిస్టర్ చెప్పారు. ఈ హైదరాబాద్ నగరాన్ని ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా చేస్తామన్నారు. ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా చేస్తారో లేదో మాకు తెలియదుకాని ఫైనాన్షియల్ మోసాలకు మాత్రం రాజధానిగా హైదరాబాదు నగరాన్ని చేస్తారా లేక వైట్ కాలర్ క్రైమ్స్‌కి క్యాపిటల్‌గా ఈ రాజధానిని చేస్తారా అని తమ ద్వారా వారిని అడుగుతున్నాను. ఈ ఆంధ్రరాష్ట్రానికి ఘరానా మోసగాళ్లకు ప్రయోగశాలగా తయారు చేస్తున్నారు, దీనిని మోసాలకు ల్యాబరేటరీగా తరూరుచేస్తున్నారా? ఇదొక రీసర్చ్ సెంటర్‌లాగా ఉంది. దయచేసి ఈ విషయంలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు నవ్వుతున్నారు.

ఈనాడు మేము మాటలతో ఈ అంశాన్ని ఫోకస్ చేస్తున్నాము. డిపాజిట్‌దార్లు మూకుమ్మడిగా దాడి చేసే ప్రమాదం ఉంది. ఈనాడు ప్రభుత్వ ప్రకటనను ఒకసారి గుర్తు చేస్తున్నాను. డిపాజిట్‌దార్లను మోసం చేసే సంస్థల భరతం పడతాము. డిపాజట్‌దార్ల ప్రయోజనాలను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాము. దోషులు ఎంతటివారయినా వదిలేది లేదు. వారు ఎక్కడ ఉన్నా పట్టుకుంటాము. వారి ఆస్థులు జప్తు చేస్తాము. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అవసరమయితే రిజర్వ్‌బ్యాంక్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తాము. ఇవి ప్రకటనలా, ప్రగల్భాలా? వీటిని ఆలోచించాలని కోరుతున్నాను.

కృషి బ్యాంక్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు ఏమయ్యారు. వారి కస్టడీలో భద్రంగా ఉన్నారా, వారి ఆచూకి దొరకలేదు. ఎన్ని రోజులో అయింది. ఇంత స్ట్రింగ్తెన్‌గా యాక్షన్ తీసుకుంటున్నారు. వారు ఏమయ్యారో దయచేసి చెప్పమనండి. ఈనాడు ఆ కృషి బ్యాంక్‌కు సంబంధించి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లకు సంబంధించిన ఆస్థులు ఎంతవరకూ జప్తు చేశారు? ఈనాడు లక్షలాది మంది పేదవారు,మధ్యతరగతి వారు రోడ్లపాలయినారు. ప్రొడెన్షియల్ బ్యాంక్‌కి సంబంధించి ఒకావిడ అంటున్న మాటలు టి.విలో చూశాను. ఇంట్లో డబ్బులుపెడితే దొంగలు, బ్యాంకులో డబ్బులు పెడితే ఈ ఘరానా మోసగాళ్లు, అసలు మేము ఎక్కడ పెట్టాలి, ఏమి చెయ్యాలి, మా పరిస్థితి ఏమిటని ఆమె తన ఆవేదనను వ్యక్తపరచింది. కూతురు పెండ్లి కోసం దాచుకున్న డబ్బు ఈరోజు రాలేదు. ఆమె కూతురు ఆత్మహత్యకు పాల్పడిందనే విషయం ఆమె చెప్పడం మేమంతా చూశాము. ఈనాడు చాలా వదంతులు ఉన్నాయి. అది ఫ్యాక్ట్. ప్రొడన్షియల్ బ్యాంకే కాదు. చాలా బ్యాంకులు మూతపడుతున్నాయి. వాటిలో అధికార పార్టీవారి ప్రమేయం ఎక్కువగా ఉంది. దోషులను రక్షించడానికి అధికార పార్టీల వారు చాలా ప్రయత్నం చేస్తున్నారు. పై స్థాయి అధికారులు దీనిలో ఇన్‌వాల్వ్ అయిఉన్నారు.

అందువల్లనే వీరికి సామాన్య ప్రజలను రక్షించడంకన్నా ఈ వైట్‌కాలర్ అఫెన్సెస్‌ని రక్షించడానికి ఎక్కువ ప్రయత్నాలు చేస్తున్నారు. రెండవ విషయం రియల్ ఎస్టేట్స్. ఇదొక పెద్ద ఇండస్ట్రీ. ఈనాడు మనందరం ఎంకరేజ్ చేయవలసిన ఇండస్ట్రీ ఇది. ఈనాడు 1,000 రియల్ ఎస్టేట్ కంపెనీలు ఉన్నాయి. 10 లక్షల మంది నిరుద్యోగులు ఈనాడు అందులో ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రధాన పట్టణాలలో ఇదొక ప్రధానమయిన వ్యాపకంగా మారింది. ప్రభుత్వం దీని గురించి ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదు. ఇందులో కూడా కొన్ని మోసాలు చేయబడ్డాయి. సదరన్ రియల్ ఎస్టేట్, లక్ష్మీప్రియ, అనంతమాధవ, జనచైతన్య ఇటువంటి వాటి వల్ల ఈ రోజు ఎవరయితే ప్లాట్లు కొన్నారో వారి పాట్లు పడరానివి. ఇదంతా ఎందువల్ల జరుగుతోంది. ఈ రోజు హుడా టౌన్ ప్లానింగ్ రెడ్ టేపిజం వల్ల, ఈ ప్రభుత్వం పెయిల్యూర్‌వల్ల ఇది జరుగుతోంది. రిజిస్ట్రేషన్ వారి ద్వారానే అవుతుంది. దాని వల్ల డబ్బు వస్తుంది ఈ రోజు హుడా డెవలప్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు, కన్వర్షన్‌కి వసూలు చేస్తున్నారు. ఎక్స్‌టర్నల్ బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ టీ.డి.యస్ వస్తుంది. ఇంత రాబడి వస్తున్నప్పుడు దీని గురించి ఏమి ఆలోచిస్తున్నారు.

చదువుకొన్నవారు, సంస్కారవంతులు కంపెనీలను నడుపుతున్నారు. ఏమయితే పనికిమాలిన కంపెనీలు మోసం చేయాలనే ఏకైక లక్ష్యంతో చేశారో, అ నీలి నీడల్లో ప్రభుత్వం పోతోంది. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌వారు తమకు చట్టభద్రతను కల్పించండని, ఒక ఓపెన్ హౌజ్ మీటింగ్ పెట్టండని, మా సమస్యలు చర్చించండని, మా సభ్యులను ఇన్‌వాల్వ్ చేయండని వారి సమస్యలకు పరిష్కారం అడిగారు. వారికి వినతిపత్రాలు ఇచ్చినా ఇంతవరకూ చట్టభద్రత తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి? ఈనాడు అన్నీ ఖచ్చితంగా చేయాలి లేఅవుట్ చేయకుండా క్రయవిక్రయాలు జరగకూడదు. అమ్మకాలు జరగకూడదు. ఇలా అయితే చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. లేఅవుట్ లేకుండా కొంత మంది అమ్ముతున్నారు. ఛేంజ్ ఆఫ్ య్యూజ్ ఆఫ్ ల్యాండ్అన్నీ జరుగుతున్నాయి. ఈ మాస్టర్ ప్లాన్ హైదరాబాద్‌లో తయారుచేశారు. దానిలో ఏ మాత్రమూ సైంటిఫిక్ అప్రోచ్ లేదు. అవగాహన లేనివారితో తయారుచేయడంవల్ల ఈనాడు చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వారు రిప్రజెంటేషన్స్ హోమ్ మినిస్టర్‌కి, ముఖ్యమంత్రికి ఇచ్చారు. ఈనాడు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా ఉంది. తమ ద్వారా మంత్రిగారికి ఇది పంపిస్తున్నాను.

(పత్రాలను గౌ.వ ఉప సభాపతిగారికి పంపించడం జరిగింది ).

శంషాబాద్ దగ్గర 1998లో కొన్నవారి పరిస్థితి గురించి చెప్పదలచాను. సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు లక్ష సైట్స్ కొన్నారు. కాబట్టి " హుడా" అనేదానితో, వీరి పరిస్థితి ఏమిటి? క్యాచ్‌మెంట్ ఏరియా క్రింద వస్తుంది. ఎయిర్‌పోర్ట్ వస్తుందని అంటున్నారు. మరి ఆ రోజు నిద్ర పోతున్నారా? ఈ లక్షలాది మంది ప్రజల పరిస్థితి ఏమిటి? రెగ్యులరైజ్ చేయవలసిన బాధ్యత లేదా? దయచేసి ఈ రియల్ ఎస్టేట్ పరిస్థితిని గమనించాలి. కొంత మంది మోసగాళ్లు చేసేదానికన్నా ప్రభుత్వ ల్యాప్సెస్ ఎక్కువగా ఉన్నాయి. దీనికి చట్టభద్రత తీసుకొని వస్తేనే ఇది మనగలుగుతుంది. ఇదొక పరిశ్రమగా వెంటనే గుర్తించవలసిన అవసరం ఉంది. ఈరోజు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలున్నాయి. నాగార్జున ఫైనాన్స్, మాడల్ ఫైనాన్స్, విజేతఫైనాన్స్, పెన్నా సెక్యూరిటి ఫైనాన్స్, పరదేశి ఫైనాన్స్, కోరుట్ల ఫైనాన్స్, ఆశ్రా ఫైనాన్స్ ఇవన్నీ ప్రజలకు మోసం చేశాయి. అన్ అఫీషియల్‌గా నడుస్తున్న చిట్ కంపెనీలు ఉన్నాయి.

వాటికి సంబంధించిన స్టాటిస్టిక్స్ఏమయినా ఉన్నాయా? అన్ అఫీషియల్ చిట్ కంపెనీస్ చాలా ఉన్నాయి. వాటి గురించి ఏమి చేస్తున్నారు. ఆశ్రా ఇండియా ఒకటి ఉంది. ముఖ్యమంత్రిగారు అప్రిసియేషన్ సర్టిఫికేట్ కూడా ఇచ్చారు.
ఉ. 11.20

వారు ప్రశంసిస్తూ, ఈ ఆశ్రా ఇండియా చాలా గొప్పది, సహకరించండి అని సర్టిఫై చేశారు. గుంతకుల్, అనంతపూర్ జిల్లా, ఉరవ కొండలో రాష్ట్రం మొత్తం మీద రు. 25 కోట్లు వసూలు చేశారు. వీడెక్కడి వాడో అడ్రస్ తెలియదు. నిరుద్యోగ యువకులను ఏజెంట్లుగా పెట్టి, డబ్బు వసూలు చేసిన తరువాత, జనం తిరగబడితే, పోలీసులు అమాయకులైన చిన్న ఉద్యోగస్థుల మీద కేసులు పెడుతున్నారు. ఈ ఆశ్రా ఇండియా ఘరానా మోసగాడిని అరెస్టు చెయ్యలేదు. కేసు పెట్టలేదు. వారికి ముఖ్యమంత్రిగారు ప్రశంసా పత్రం ఇచ్చారు. ఇది హోం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, లేదా? ఇందుకు సంబంధించిన పత్రాలను మీ ద్వారా వారికి పంపుతున్నాను.

(గౌ. ఉప సభాపతి గారికి పత్రాలను పంపడం జరిగింది.)

ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. హోం మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఇంత వరకూ తీసుకున్న చర్య పూజ్యం. ఏం తీసుకోలేదు.

ఇక బోగస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలున్నాయి. వారేం చేస్తారంటే, కొంత మంది నిరుద్యోగుల వద్ద రు. 1 లక్ష నుంచి రు 5 లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. రు. 50 లక్షలు కూడా వసూలు చేస్తారు. రు. 70 వేల వర్క్ ఎలాట్ చేస్తున్నాము, విదేశాల నుంచి తెచ్చుకుని, ఇస్తున్నాము అంటారు. ఉదాహరణకు సికింద్రాబాదులో విన్‌ప్రా అనే కంపెనీ ఒకటి ఉంది. 1100 మంది ఎన్‌రోల్ చేసుకున్నారు. ఈ కంపెనీ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారిది. వారు చాలా క్లోజ్ కిత్ అండ్ కిన్. వారి మీద ఐ.టి రెయిడ్ జరిగితే, రు. 3 కోట్లు అతని మీద పెనాల్టీ కూడా వేశారు. సి.బి.ఐకి ఈ కేసు అప్పగించారు. కానీ ఈ రోజుకీ వారి వ్యాపారం యధేచ్ఛగా జరుగుతోంది. ఈ రోజుకీ మోసం జరుగుతోంది. ఇటువంటి బోగస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఇంకా ఎన్ని ఉన్నాయి? దయచేసి వివరాలు చెప్పండి. నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ కొన్ని వేలు రాష్ట్రంలో ఉన్నాయి? వారికి డబ్బు ఎక్కడ నుంచి వస్తోంది? ఎవరిస్తున్నారు? గవర్నమెంట్ వద్ద లిస్ట్ ఏమయినా ఉందా? వాటిపై ఏదయినా చెక్ ఉందా? ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ఎంత ఉందా, దాని కంటే ఎక్కువ డబ్బు వాటికి వస్తోంది. వారు ఎవరికీ ఆన్సరబుల్ కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి వారు ఆన్సరబుల్ కాదు. కలెక్టర్స్‌కు కాదు. ఎవరికీ ఆన్సరబుల్ కాదు. పేద కుటుంబాల పేరుతో, వేల కోట్ల రూపాయలు ఈ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ దోచుకుంటున్నాయి. కొందరికే కైంకర్యం అవుతోంది. ' సేవ్స్' పేరిట ఒకటి నడుస్తోంది. తెలుగుదేశం పార్టీ నాయకుడు. కోట్ల డబ్బు దుర్వినియోగం అవుతోంది. ఏం చేస్తున్నారో ఏమో? ఒక మాజీ శాసన సభ్యుడు పేరు రాజేశ్వర రావు గారు. తెలుగుదేశం పార్టీలో రీసెంట్‌గా చేరారు. పర్సనల్‌గా పోడానికి నేను జనరల్‌గా ఇష్టపడను. రీసెంట్‌గా చేరారు. ఎందుకు దీని మీద చర్య తీసుకోవడం లేదు? అసలు ఏదయినా మెకానిజం ఉందా? నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ మీద గవర్నమెంట్ వద్ద గల మెకానిజం ఏమిటి? గతంలో అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినా, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో మాకు అర్థం కావడం లేదు. ఆలోచించాలి.

ఫేక్ సర్టిఫికేట్స్ మొన్ననే రద్దు చేశారు. పేరా మెడికల్ పోస్టులకు సంబంధించి వేల సర్టిఫికేట్స్ వచ్చాయి. ఒక్కొక్క సర్టిఫికేట్ మీద రు. 10 వేల నుండి రు. 20 వేల వరకూ వసూలు చేశారు. ఫేక్ సర్టిఫికేట్స్ అని కొందరు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ సర్టిఫికేట్స్ ఎవరిచ్చారో బయటకు వచ్చిందా? ట్రేసవుట్ చెయ్యగలిగారా? పేద వారికి ఉరి వేస్తున్నారు కానీ ఇచ్చిన వారిని కనుక్కోలేకపోతున్నారే. ఇదెంత వరకూ భావ్యమో ఆలోచించాలని కోరుతున్నాను. ఫేక్ కరెన్సీ రామకృష్ణా గౌడ్‌తో మొదలయింది. తరువాత తగ్గిందనుకుంటే, మొన్ననే వారం క్రితం గుంటూరులో ఈ వ్యవహారం జరుగుతున్నట్లు వచ్చింది. ఎప్పుడు వీటికి ఫుల్‌స్టాప్ పెడతారు? ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? హోం శాఖ కంట్రోల్ తప్పుతోందా? లేక ఏదయినా మతలబు ఉందా అనేది దయచేసి చెప్పాలి.

కార్పొరేట్ హాస్పటల్స్‌లో ఎంత అవినీతి జరుగుతోందో, ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో చెప్పడానికి సాధ్యం కాదు. ట్రాన్స్‌కో ఉన్నతాధికారి ఈ మధ్య నాతో బాధగా చెప్పారు. ట్రాన్స్‌కోలో పని చేస్తున్న ఒక లైన్‌మ్యాన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ చిట్లి, 60 శాతం బర్న్ అయితే, ఒక కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకువెడితే, నాలుగు నెలలు వెంటిలేటర్ మీద పెట్టారు. బతకడానికి అవకాశం ఉందా, లేదా అనేది చూడకుండా చేశారు. దాని వల్ల నాలుగున్నర లక్ష రూపాయలు ట్రాన్స్‌కో వారు కట్టవలసి వచ్చింది. ఈ విధంగా కార్పొరేట్ హాస్పటల్స్ ఉన్నాయి, నిమ్స్ మేలు అని వారు అన్నారు. కిడ్నీలు అమాయకులైన పేషెంట్స్ నుండి చోరీ చేసిన సందర్భాలున్నాయి. కార్పొరేట్ హాసటల్స్ మీద నియంత్రణ ఏమయినా ఉందా? ఎప్పుడయినా దీని గురించి ఆలోచించారా? ఎప్పుడయినా రెవ్యూ చేశారా? మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

(బెల్)

కంక్లూడ్ చేస్తున్నాను. దీని గురించి డిస్కస్ చెయ్యాలంటే నాలుగు రోజులు పడుతుంది. ఇవన్నీ జరగడానికి కారణం ప్రభుత్వం వద్ద ఒక మెకానిజం అంటూ లేకపోవడం. అయిపోయిన తరువాత పోస్ట్‌మార్టం పని చేస్తున్నారు కానీ అరికట్టడానికి చర్యలు తీసుకోవడం లేదు. బ్యాంకు మూత పడితే, ఫేక్ కరెన్సీ దొరికితే, వార్తా పత్రికలలో రాస్తే, అప్పుడు కానీ కళ్లు తెరవడం లేదు. మెకానిజం అంటూ లేదు. దీని వలనే ఇవన్నీ జరుగుతున్నాయి. దీనిపై తీసుకునే చర్యలేమిటి? మంత్రిగారే ఒప్పుకున్నారు. వైట్ కాలర్ అఫెన్స్‌లు ఇంక్రీజింగ్‌లో ఉన్నాయని అన్నారు. చర్యలు తీసుకునే భాగంలో, ఒక ఐ.జిని పెట్టారు. ఎకనమిక్ అఫెన్స్‌లను కంట్రోల్ చెయ్యడానికని పెట్టారు. కనీసం అతనికి కానిస్టేబుల్ అసిస్టెన్స్ అయినా లేదు. ఎట్లా సాధ్యం? ఏ రకంగా చేస్తారు? ఒక ఐ.జిని పెడుతున్నామంటే ఎవరిని మోసం చెయ్యడానికి ఆ పని చేస్తున్నారు? తమిళనాడులో 500 మందితో వెల్ ట్రెయిన్డ్ వారితో ఏర్పా టు చేశారు. వారు డేటా కలెక్ట్ చెయ్యాలి. మంత్రిగారు రిప్లయ్‌లోచెప్పారు. డేటా కలెక్ట్ చెయ్యాలన్నారు. ఎవరు చేస్తారు? కానిస్టేబుల్‌కు చేసే పరిజ్ఞానం ఉంటుందా? పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అంత ట్రెయినింగ్ అయిన వారున్నారా? వైట్ కాలర్ అఫెన్స్‌లు ఒక ప్రత్యేకమయిన విభాగాన్ని పెట్టవలసిన అవసరం ఉంది. కేవలం ఒక ఐ.జితో కాదు. హోం మంత్రిగారు ఈ రోజున రాష్ట్రంలో జరుగుతున్న నేరాలను తగ్గించడానికి కనీసం వెయ్యి మందికి తక్కువ లేకుండా ఐ.జితో మెకానిజం ఏర్పాటు చెయ్యాలి. ట్రెయినింగ్ పొందిన వారుండాలి. వారు రెగ్యులర్‌గా పని జరిగేలా చెయ్యాలి. అంతే కానీ క్రైమ్ స్టేషన్స్ మీదనో, సి.ఐ.డి మీదనో పెట్టడం సరైనది కాదు. It is high time. You have to take action. ప్రత్యేకించి, దీని కోసం కోర్టు పెట్టడానికి ఆలోచిస్తున్నామన్నారు. మొద్దు నిద్ర నుంచి లేవలేదా? మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. ఇంకా ఆలోచనలోనే ఉంటారా? హైదరాబాదులో, అయిదారు ప్రాంతాలలో డిస్ట్రిక్ట్ జడ్జి కేడర్‌లో గల కోర్టులను పెట్టవలసిన అవసరం ఉంది.
ఉ.11.30

ఒక్కటి మాత్రం మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు ప్రతి దానికి---

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు చాలా చక్కగా చెబుతున్నారు. చెప్పనివ్వండి. కానీ స్కూల్‌లో మాట్లాడుతున్నట్లు ఈ మొద్దు నిద్రా ఇవన్ని అన్‌ఎడ్యుకేటెడ్ మాట్లాడినట్టుగా ఏమిటి? అది మంచిది కాదు. అలాంటి మాటలు మాట్లాడవద్దని చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, వారు 10 నిముషాలు అన్నారు. 20 నిముషాల పైన అయిపోయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- నేను కన్‌క్లూడ్ చేస్తున్నాను. మీరు ఇచ్చిన టైమ్ కంటే ఎక్కువ తీసుకోను. లా మినిస్టర్ గారికి అవకాశం రావడం లేదు. రిప్లయ్స్ చెప్పడానికిఆ అవకాశం ఇలా తీసుకున్నారు. అతను మాట్లాడిన దానిలో ఇది ఏమీ లేదు. మీరు మా దగ్గరకు రండి. ఎమ్.పి లాడ్స్ ఇచ్చారు. కుంభకర్ణున్ని పండపెట్టారు. విగ్రహం మాదిరి నిద్రపోతున్నాడు. మొద్దు నిద్ర అంటే మీకు అభ్యంతరం అయితే అన్‌పార్లమెంటరీ అయితే కుంభకర్ణుని నిద్ర అంటాను. ముఖ్యమంత్రి గారికి సింగపూర్ ఆదర్శం. అక్కడ బ్యారింక్స్ బ్యాంక్‌లో ఎవరైతే డిపాజిట్స్ పెట్టారో అక్కడ వారిని మోసం చేశారు. అక్కడ కల్‌ప్రిట్స్‌ను ట్రేసౌట్ చేయడమే కాకుండా విథిన్ సిక్స్ మంత్స్‌లో ఎకనమిక్ అఫెన్స్ చేసిన వారి మీద విచారణ జరిపి వారిని జైలులో వేశారు. రెండు సంవత్సరాలుగా వారు జైలులో ఉన్నారు. కృషి బ్యాంక్ ఇన్సిడెంట్ జరిగి రెండు సంవత్సరాలయింది. నిందితుడిని పట్టుకోలేదు. మన ఎఫీషియన్సీ బయటపడుతున్నది. ఇటువంటి వారిని నియంత్రించడంలో గవర్నమెంట్ ఇనెఫిషియంట్ అయి ఉండాలి. లేదా నిందితులతో ఈ ప్రభుత్వం కుమ్మక్కయినా అయి ఉండాలి. ఈ రెండూ లేకపోతే ఏ విధంగా ఇన్‌క్రీజ్ కావడానికి అవకాశం ఉన్నదో దయచేసి మంత్రి గారు వివరణ ఇవ్వాలి. ఈ రోజు దాని ద్వారా నష్టపోతున్న వారు, జీవితాలు నాశనం అవుతున్న వారు సామాన్య ప్రజలు, బీదవారు, మధ్య తరగతి వారు లక్షలాది మంది కుటుంబాలతో వీధిన పడుతున్నారు. దీనికి మీరు ఇర్రెస్పాన్సిబుల్‌గా లేకుండా రెస్పాన్సిబుల్‌గా ఉండాలి.

చివరగా నేను ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. ఈ రోజు ప్రుడెన్షియల్ బ్యాంకు గురించి పేపర్లలో రాస్తున్నారు. ఎందుకంటే మీరు ఖండన కూడా ఇవ్వలేదు. అదే మా బాధ. ఎక్కడా కూడా ఖండన ఇవ్వలేదు కాబట్టి మేము అడుగుతున్నాము. అశోక్ కుమార్ గౌడ్ అన్నతను మీకు బంధువు. బంధువు ఔనో కాదో మాకు తెలియదు. పేపర్లలో వచ్చింది కాబట్టి మీరు ఖండించకపోతే వేరే అర్థం పోతుంది. బంధువు ఔనో కాదో తెలియజేయండి. ఈ ఫెయిల్యూర్స్‌కి అన్నిటికీ కారణం ఏమిటి? దానికి మీరు బాధ్యత తీసుకుంటారా? ఎవరైతే నష్టపోయారో ఆ విక్టిమ్స్ అందరికీ ప్రభుత్వ పరంగా క్షమాపణ చెబుతారా? లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ 304 ఒకసారి చూసినట్లయితే ఒక వైడ్ 304 ఇది. వైట్ కాలర్ క్రైమ్స్ చాలా వెరైటీ ఆఫ్ సబ్జెక్ట్స్ ఒకే ఒక 304 ఇవ్వడంతో వారు కూడా చాలా కవర్ చేశారు. న్యాయంగా 304 అంటే ఒక సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయితే ఇన్‌ఫర్మేషన్ అన్నది మాకు తీసుకు రావడానికి అవకాశం ఉంటుంది. దీనిలో రకరకాల క్రైమ్స్ ఇన్వాల్వ్ కావడం జరిగింది. కరెన్సీ, బ్యాంకింగ్, ఎన్.బి.ఎఫ్.సీస్ , ల్యాండ్ స్కామ్స్, ఇండివిడ్యుయల్ కేసెస్ ఈ విధంగా వెరైటీ ఆఫ్ క్రైమ్స్ రావడం వల్ల ఇది వైడ్ డిబేట్ క్రింద రావడానికి అవకాశం ఉంది. ఈ రోజున ఉన్న బిజినెస్ వల్ల స్పీకర్ గారు కొన్ని లిమిటేషన్స్, టైమింగ్స్ ఫిక్స్ చేశారు. కాబట్టి రఘువీరా రెడ్డి గారికి, ఇంకా మిగతా సభ్యుల డౌట్స్‌ను క్లారిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాను. వైట్ కాలర్ క్రైమ్స్ టోటల్‌గా డిఫరెంట్ మోడాలిటీస్‌లో వెళుతున్నారు. అది మన రాష్ట్రంలోనే కాదు కంట్రీవైడ్ ఈ మధ్య కాలంలో రకరకాలైన పేర్లతో, రకరకాలైన స్కామ్స్‌తో ఈ వైట్ కాలర్ క్రైమ్స్ పెరుగుతున్న మాట వాస్తవం. రియాలిటీ నా స్టేట్‌మెంట్‌లో కూడా నేను ఒప్పుకున్నాను. ఇది ఆంధ్ర ప్రదేశ్‌కు మాత్రమే కన్‌ఫైన్ కాలేదు. కంట్రీవైడ్ డేటా ఇప్పుడు నా దగ్గర లేదు కాని అక్కడ కూడా ఈ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎకనామికల్‌గా రకరకాల మార్పులు వస్తున్నాయి. అందులో మిడిల్ క్లాస్ పీపుల్ సేవింగ్స్ కెపాసిటీ, పర్చేజింగ్ కెపాసిటీ పెరుగుతున్నది. దానితో ఆటోమ్యాటిక్‌గా కొత్త కొత్త స్వరూపాల రూపంలో కొత్త యాక్టివిటీస్ వస్తున్నాయి. దానిలో క్రైమ్ తప్పనిసరిగా ఒక పార్ట్ క్రింద గ్రో అవుతున్నది. అందులో ఒకసారి చూస్తే నేను ఇంతకు ముందే చెప్పినట్లు బాడిలీ అఫెన్స్ ఏదైనా పొరపాటు చేస్తే ఏదో ఒక క్రైమ్ ఎదుర్కోవడానికి దారిదోపిడీ చేయడం, ఇంకా ఏదైనా చేయడం ఎక్కువగా జరుగుతున్నది. చాలా వరకు డెకాయిటీ తగ్గించగలిగాము. వైట్ కాలర్ క్రైమ్ డిఫరెంట్ క్రైమ్. టోటల్లీ దానికి ఉన్న అప్రోచ్ వేరు. ఎకనామిక్ యాక్టివిటీస్‌తో లింకప్ అయిన క్రైమ్. దాని మూలంగా మొత్తం ఒక్కసారి ఎక్స్‌పోజ్ అయ్యేంతవరకు ఎవరి దృష్టినీ ఆకర్షించలేకపోతున్నారు. ఇన్‌బిల్ట్ ప్రాబ్లమ్స్ దీనిలో ఉన్నాయని గౌరవ సభ్యులకు విన్నవించుకుంటున్నాను. పాత డేటా నా దగ్గర లేదు కానీ, నేను లాస్ట్ త్రీ ఇయర్స్ నుంచి ఇన్‌ఫర్మేషన్ కలక్ట్ చేయడం జరిగింది. 2885 కేసులు 2000 సంవత్సరం

లోపల వచ్చాయి. దానిలో 1250 ఇండివిడ్యుయల్ ఛీటింగ్ కేసెస్ ఇవన్ని కూడా ఎక్కువగా వస్తున్నాయని తెలియజేస్తున్నాను. 2001 సంవత్సరం వచ్చేసరికి 3513 కి పెరిగింది. అందులో కూడా ఇండివిడ్యుయల్ కేసెస్ 1000 కి పైన ఉన్నాయి. 2002 వచ్చేసరికి 4156 ఈ విధంగా ఇన్‌క్రీజింగ్ ట్రెండ్ లోపల వైట్ కాలర్ క్రైమ్ ఉంది అన్నది వాస్తవం. దాని ప్రకారంగా కూడా మనకు ఉన్నటువంటి ఇండివిడ్యుయల్‌గా డిపార్ట్‌మెంట్ లలో స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్స్‌లో రిజిస్ట్రేషన్ కాకున్నా లోకల్‌గానే పరిష్కారం చేస్తున్నారు. అన్ రిజిస్టర్డ్‌గా చాలా ఉండి ఉండవచ్చు. కాదనను. పోలీసు దృష్టికి వచ్చినవి మీ ముందు పెట్టాను. రిజిస్టర్ చేసిన కేసెస్ మాత్రం మీ ముందు పెట్టాను. మనం అందరం కూడా చూస్తున్నాము. ప్రతి రోజు నా దగ్గరకు 200 మంది విజిటర్స్ పొద్దున్నే వస్తుంటారు. రకరకాల రిప్రజెంటేషన్స్ వస్తాయి. అందులో మాక్జిమమ్ రిప్రజెంటేషన్స్ ఇండివిడ్యుయల్ ఛీటింగ్ చేశారని, చిట్‌ఫండ్‌లో పెట్టామని, ఫైనాన్స్‌లో పెట్టామని, వారు డబ్బులు ఇవ్వడం లేదని , రిజిస్ట్రేషన్ చేయించుకున్నాము కాని బోగస్ అంటున్నారని ఇలా రకరకాల ఛీటింగ్ కేసులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా వస్తున్నాయి. As an individual వారు జాగ్రత తీసుకునే దానికి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ పెద్ద ఎత్తున తీసుకోమని చెప్పాము. మన డబ్బులు ఇన్వెస్ట్ చేసినప్పుడు, ఒకరికి ఇచ్చేటప్పుడు, ఒక వస్తువు కొనేటప్పుడు first of all individual himself is a careful person గా కొద్దిగా జాగ్రత తీసుకోవలసిన అవసరం ఉంది. మేము ఆ విధంగా మైత్రీ సంఘాలలో, అవకాశం దొరికినప్పుడల్లా అవేర్‌నెస్ ప్రోగ్రామ్ తీసుకురావడం, సో దట్ అది ప్రివెంటివ్ టైప్ గా అంటే ఎక్కువ మనం కేర్ తీసుకోవడానికి ఆ ప్రయత్నం కూడా డిపార్టుమెంట్ తరఫున తీసుకోవడం జరుగుతన్నది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

ఆవిధంగా చూసినట్లయితే యన్‌బియఫ్‌సిస్ మేజర్ రోల్ ప్లే చేశాయి. ఆవిధంగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీస్ విపరీతంగా పుట్టగొడుగుల్లాగా పుట్టాయి. ఐదారు సంవత్సరాల క్రితం చూసినట్లయితే కరీంనగర్, ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి మొదలైన జిల్లాలలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీస్ వచ్చాయి. మామూలుగా సొసైటీస్ పేరుమీద చేసుకోవడం, కంపెనీస్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవడం, ఆ తరువాత యాక్టివిటీ మొదలుపెట్టడం ఈ విధంగా జరుగుతోంది. పరిస్థితి నియంత్రించే విషయంలో అయోమయ పరిస్థితి వుండేది. యాక్ట్ ప్రకారం చూస్తే ఐపిసి 420 క్రింద కేసు పెట్టడం తప్ప, ఎఫెక్టివ్‌గా చేయలేకపోయినాము. నేను రెవిన్యూ మినిస్టర్‌గా వున్నప్పుడు ఈ విషయంలో డిబేట్ చేయడం జరిగింది. హోం ఆర్ రెవిన్యూ ఎవరు ముందు ఫర్వార్డ్ చేయాలనే కన్‌ఫ్యూజన్ వుండేది. ఎందుకంటే రెవిన్యూ రెగ్యులేటరీ అథారిటీ. ముందు రెవిన్యూ వైపు నుండి మూవ్ చేయించి యాక్ట్ తెచ్చాము. ఆ తరువాత కొంత కంట్రోల్ అయింది. ఇప్పుడు ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటరీస్ యాక్ట్ వచ్చిన తరువాత కొంతవరకు క్లారిటీ రావడమే కాకుండా పోలీస్‌కు పవర్ వచ్చి ంది. వీరు కోర్టుకు వెళ్లినా ప్రొటెక్షన్ వుంది కనుక అండర్ దిస్ యాక్ట్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీస్ తగ్గుముఖం పట్టాయి. అధ్యక్షా, గౌరవసభ్యులకు తెలుసు. ఎక్కడ పడితే అక్కడ ఫైనాన్స్ కంపెనీస్‌ను ప్రతి రోజు ఓపెన్ చేయడం తగ్గుముఖం పట్టింది. ఈ యాక్ట్ వచ్చిన తరువాత కొంత వెరిఫికేషన్ చేయడం వలన, ఫైనాన్స్ కంపెనీస్ హడావిడి పూర్తిగా తగ్గిందని చెప్పలేను కాని కొంతవరకు తగ్గింది. కంపెనీస్ యాక్ట్‌లోకి వెళ్లడానికి వీలు లేదు. యాక్ట్ పెట్టిన తరువాత you cannot demand under this act. ఏకంపెనీలోకి పడితే ఆ కంపెనీలోకి పోలీసులు పోతారు. వారు కంపెనీస్ యాక్ట్‌లో యింటర్‌ఫియర్ కావడానికి వీలులేదని, కంపెనీస్ యాక్ట్‌లో చేయలేకపోయారు. అందువల్ల కంపెనీస్ యాక్ట్‌లో ఫైనాన్స్ కంపెనీస్ పెట్టుకోవడం జరుగుతోంది. మాకున్న లిమిటేషన్స్ ఆవిధంగా వున్నాయి. ఫేక్ కరెన్సీ నోట్ల విషయానికి వచ్చినప్పుడు ఈ సమస్య కొంత కంట్రోల్‌లో వుంది. టెక్నాలజీఅభివృద్ధి చెంది శ్కానింగ్ మిషన్స్ రావడం వల్ల ఎంతో పర్‌ఫెక్ట్‌గా శ్కానింగ్‌చేస్తున్నారు. రెండు, మూడు పెద్ద మెషిన్స్ తెచ్చి తయారు చేయడం, కరెన్సీ సర్క్యులేషన్‌లో ఎక్కడో ఒకచోట పట్టుపడిన తరువాత కానీ తెలియడంలేదు. టెక్నాలజీలో వచ్చిన ఎడ్వాన్స్‌మెంట్ మూలంగా , క్రిమినల్స్ ఎక్కువ కావడంవల్ల ఈ పరిస్థితులు వచ్చాయి. బ్యాంక్ యాక్టివిటీస్‌ను ఒకసారి చూసినట్లయితే కొన్ని విషయాలు విశదం అవుతాయి. అధ్యక్షా, నేను కోఆపరేటివ్ మినిస్టర్‌గా కూడా వున్నాను. I was so happy about the activities of the Co-operative Department at that time. అప్పుడు 51 కోఆపరేటివ్ బ్యాంక్స్ వుండేవి. ఆ 51 కోఆపరేటివ్ బ్యాంకులు బెస్ట్‌గా

రన్ అయినాయి. There was absolutely no problem with any co-operative bank during those days. చక్కగా నడుస్తూ వున్నాయి. మ్యాక్స్ యాక్ట్ – యంఎసియస్– ఆనాడు తెచ్చాము. బ్యాంకింగ్‌కు సంబంధించి మాత్రమే కాకుండా వోవరాల్‌గా కోఆపరేటివ్ సెక్టార్‌లో కూడా మ్యాక్స్ యాక్ట్ ఇంట్రడ్యూస్ చేయడానికి అవకాశం ఏర్పడింది. బెస్ట్ యాక్ట్ అని కంట్రీవైడ్ అన్ని స్టేట్స్ ఎడాప్ట్ చేశాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఎడాప్ట్ చేసింది. తరువాత ఆర్‌బిఐ వారు లిబరలైజేషన్ పాలసీ అవలంబించడం వల్ల వోవర్ ఆల్ ఎకానమీలో లిబరలైజేషన్ స్టార్ట్ అయింది. ఈ లిబరలైజేషన్ ప్రాసెస్ మూలంగా చాలావరకు కోఆపరేటివ్ బ్యాంక్స్ ఎవరు పడితే వారు మొదలుపెట్టడం జరిగింది. వారు ప్రొఫెషనల్స్ కారు. వారి యాంటిసిడెంట్స్ సరిగా లేవు. బ్యాంక్ అనే వర్డ్ మూలంగా నేచురల్‌గా ఎక్కువ వడ్డీ వస్తుందని ప్రజలు యిక్కడ డిపాజిట్ చేయడం మొదలు పెట్టారు. ఇక్కడా సమస్యలు వచ్చాయి. లిబరలైజేషన్ విషయంలో ఒకవైపు మనం యునానిమస్‌గా వున్నాము. వోవరాల్ ఎకనమిక్ యాక్టివిటీ పెరగడం ముఖ్యం . డెవలపింగ్ ఎకానమీలో క్రెడిట్ స్ట్రక్చర్ యింపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది. That was the best Act through-out the country and all the States are adopting that Act. మనకు కావలసిన పరపతి యిమీడియేట్‌గా , కావలసిన టైమ్‌కు, తక్కువ ఇంటరెస్ట్ రేట్‌కు ఎప్పుడైతే దొరుకుతుందో, ఎకానమీ కూడా పెరుగుతుంది. బ్రాడ్ వ్యూతో బ్యాంకింగ్ స్ట్రక్చర్‌లో లిబరలైజేషన్ దృష్టితో వెళ్లిపోయారు. కోఆపరేటివ్ బ్యాంక్స్ విషయానికి వచ్చినప్పుడు ఒకవైపు స్టేట్ గవర్నమెంట్ రెగ్యులేషన్, మరొకవైపు రిజర్వ్ బ్యాంక్ రెగ్యులేషన్ వున్నాయి. రిజర్వ్ బ్యాంక్ నుండి లిమిటెడ్ సూపర్‌విజన్ వున్నది. ఎక్స్‌పాన్షన్ ఎంత పెరిగిందంటే విపరీతంగా ఎక్స్‌పాన్షన్ జరిగింది. బ్యాంక్స్‌లో డిపాజిట్స్ విపరీతంగా రావడం మొదలైంది. నేషనలైజ్డ్ బ్యాంక్స్‌లో, అదర్ బ్యాంక్స్‌లో ఇంటరెస్ట్ రేట్స్ ఎక్కువ లేకపోవడం, వీరు ఎక్కువ యింటరెస్ట్ యివ్వడం, లిబరల్‌గా సర్వీసెస్ ఎక్స్‌టెండ్ చేయడం మూలంగా విపరీతంగా డిపాజిట్స్ పెరిగాయి. కానీ ఫండ్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ యింప్రూవ్ చేయలేకపోయారు. దానిపై మనం శ్రద్ధతీసుకోలేకపోయినాము. ప్రుడెన్షియల్ బ్యాంక్ విషయం చెప్పారు. 1000 కోట్ల రూపాయల టర్నోవర్ వున్నట్లుగా రిపోర్టులో చూశాను. కానీ ప్రాపర్ ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ లేదు. స్కిల్డ్ మేనేజ్‌మెంట్ లేనప్పుడు , 82 యియర్స్ ఓల్డ్ బ్యాంకింగ్ సిస్టం వున్నప్పుడు, డిపాజిటర్స్ ఎక్కువగా వున్నప్పుడు వారికి హై రేట్ ఆఫ్ యింటరెస్ట్ యివ్వవలసివున్నప్పుడు , ఫండ్ మేనేజ్‌మెంట్ ప్రాపర్‌గా లేకపోతే ఇటువంటి సమస్యలు వస్తాయని తెలియజేస్తున్నాను. ఇతర బ్యాంకింగ్ సిస్టంలో ఆదే జరుగుతోంది. కోఆపరేటివ్ బ్యాంక్స్ విషయంలో రిజర్వ్ బ్యాంక్‌ను రిక్వెస్ట్ చేశాము. వారు కూడా ఫాస్ట్‌గా యాక్ట్ అవుతున్నారు. కొన్ని బ్యాంక్సులో రికవరీకి సంబంధించి మనం ఏమాత్రం సపోర్ట్ చేయలేకపోయినాము. కోఆపరేటివ్ స్ట్రక్చర్ క్రింద కొందరు వెళ్లాలి. ప్రూడెన్షియల్ బ్యాంక్ వాళ్లు మ్యాక్స్ యాక్ట్ క్రింద మారిపోయాక నార్మల్ కోఆపరేటివ్ సెక్టార్‌కు రికవరీ సపోర్ట్ లేకపోయింది. Therefore, they have to go for civil procedure, which will take a lot of time. రికవరీ కాలేకపోయింది. మీన్‌వైల్ రిజర్వ్ బ్యాంక్ వారు కంట్రీవైడ్ యాక్టివిటీస్ తీసుకొని, వారి దృష్టికి వచ్చాక యిప్పుడు సెక్రటరైజేషన్ యాక్ట్ క్రింద పర్మిట్ చేయడం అనేది జరుగుతోంది. కొంతవరకు మొదటే ఈ రకంగా చేసి వుంటే బ్యాంకులకు సంబంధించి యిన్ని సమస్యలు వచ్చేవి కాదు. సెక్రటరైజేషన్ యాక్ట్ యిప్పుడు వచ్చింది కాబట్టి యిమీడియేట్‌గా, ప్రాపర్టీస్ విథిన్ 60 డేస్ ఆక్షన్ చేసే అధికారం వచ్చింది కనుక కొంత యింప్రూవ్‌మెంట్ వుంటుందేమో చూడాలని తెలియజేస్తున్నాను. ఎకనమిక్ యాక్టివిటీస్‌లో ఎప్పుడైతే ఛేంజెస్ వస్తున్నాయో, అప్పుడే వాటికి తగినట్లు యింకా బెస్ట్‌గా వూహించి యాక్ట్ చేయలేకపోవడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఆవిధంగా మనకొచ్చే క్రైమ్ నేచర్‌ను బట్టి మనం అన్నీ వూహించడం సాధ్యం కాదు. గవర్నమెంట్‌కు, యిండివిడ్యువల్‌కు కూడా సాధ్యం కాదు. నేచర్ ఆఫ్ క్రైమ్‌ను బట్టి చూస్తే యింకా చట్టంలో మార్పులు తీసుకురావలసిన అవసరం వుంది. ఆవిధంగా చేస్తే తప్ప ఛేంజ్డ్ సిట్యుయేషన్స్‌లో మీట్ కాలేమని తమ ద్వారా తెలియజేస్తున్నాను. రఘువీరారెడ్డిగారు కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశారు. కోఆపరేటివ్ బ్యాంక్స్ గురించి యింతకుముందు చెప్పాను. ఐ విల్ కంబ్యాక్. హుడా గురించి , రియల్ ఎస్టేట్ గురించి మెన్షన్ చేశారు. మేజర్‌గా మా జిల్లాలో ఈ సమస్యలు వున్నాయి. సరియగు అవగాహన లేక, డిపార్ట్‌మెంట్స్ మధ్య కోఆర్డినేషన్ లేక కూడా కొన్ని సమస్యలు వస్తున్నాయి. ల్యాండ్ వోనర్ ల్యాండ్ అమ్ముతున్నాడు. కొన్నవారు ఫ్లాట్స్ చేసి అమ్ముతున్నారు. కానీ రెవిన్యూ రికార్డ్స్‌లో ల్యాండ్ వోనర్ అమ్మినట్లుగా రికార్డ్స్ అప్ టు డేట్ కావడంలేదు. అతను అమ్మనట్లుగా ఆతనిపేరే వుంటోంది.

రెండవసారి మరలా రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి. Now, they can go for any action against any property for auctioning. హుడా వారితో మీటింగ్ పెట్టి మాట్లాడాము. కాంప్రెహెన్సివ్‌గా మాస్టర్ ప్లాన్ అయిపోయింది. మొత్తం నోటిఫై చేయడం కూడా జరిగింది. హుడా పర్మిషన్స్‌లో కూడా డిలేస్ వున్నాయి. దాన్ని స్ట్రీమ్‌లైన్ చేయండని చెప్పాము. డిలేస్ మూలంగా బ్యాక్ డోర్ మెథడ్‌లో పోతున్నారు. మనం పత్రికల్లో చూస్తున్నాము. ఒక 1000 ప్లాట్స్ 5000 మందికి అమ్ముతున్నారు. మధ్యలో కొందరు వెళ్లిపోతారని, 1000 మంది మాత్రమే మిగులుతారనేది ఆర్గ్యుమెంట్. ఏ సెక్షన్ క్రింద పెట్టాలనే విషయంలో ఛీటింగ్ క్రింద బుక్ చేస్తున్నారు. ఏయాక్ట్ క్రింద , ఏ నార్మ్స్ క్రింద తీసుకురావాలో పర్స్యూట్ చేయవలసిందిగా చెప్పాము. అదేవిధంగా షంషాబాద్ గురించి మెన్షన్ చేశారు. మొత్తం క్యాచ్‌మెంట్ ఏరియా. హిమాయత్‌సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా కావడం వల్ల నేచురల్‌గా గొడవ వుంది. క్యాచ్‌మెంట్ ఏరియాలో ప్లాట్స్ ఎలా ఎలౌ చేశారని అంటున్నారు.
ఉ.11.50

శ్రీ డి. నాగేందర్: వారు క్యాచ్‌మెంట్ ఏరియా గురించి చెప్పారు. మన సరౌండింగ్స్‌లో వున్న షంషాబాద్ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎక్కువ భాగం క్యాచ్‌మెంట్ ఏరియాలో కవర్ అయినాయి. ఇక్కడ పర్మిషన్స్ యివ్వడం జరిగింది. ఈ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఏవయితే పర్మిషన్స్ యిచ్చారో, వాటిని యిప్పటికైనా క్యాన్సిల్ చేస్తారా? హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ ఇందువల్ల డ్రై అవుతున్న విషయం మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఇది టోటల్‌గా డిఫరెంట్ సబ్జెక్ట్. వారు రెయిజ్ చేశారు కనుక చెప్పాను. హుడావారు, అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ వారు చూస్తున్నారు. టోటల్‌గా డిఫరెంట్ సబ్జెక్ట్. ఇందులోకి వెడితే యింకా లేట్ అవుతుంది. అటువంటి కొన్ని సమస్యలు వున్నాయి. ఎంఎల్ఏలు రిపీటెడ్‌గా రిప్రజెంట్ చేస్తున్నారు. రైతులు ఆందోళనగా వున్నారు. మేము అమ్మినా వారు డబ్బు యివ్వడం లేదని చెప్పారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్, మేము కూర్చొని ఏవిధంగా రిజోల్వ్ చేస్తే బాగుంటుందో, ఆవిధంగా చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. యన్‌బియఫ్‌సిస్ గురించి ఆల్‌రెడీ చెప్పాను. కొన్ని పర్సనల్‌గా యిచ్చారు. కొందరు ముఖ్యమంత్రిగారి ఫోటోస్, మీ అందరి ఫోటోస్ వేశారని యిచ్చారు. ఇండివిడ్యువల్ కేసెస్ కేస్ బై కేస్ చూస్తాము. నార్మల్‌గా ఒక ఫంక్షన్ పెడతారు. ఫంక్షన్‌లో ఏదో బ్రోచర్ రిలీజ్ అంటారు. సాధారణంగా ఎవరూ పోవడంలేదు. ఎవరినీ పోవద్దని చెప్పాము. ఈవెన్ ఎంఎల్ఏలు కూడా ఎక్కడికీ పోవడం లేదు. ఫంక్షన్‌లో వున్నప్పుడు పక్కన నిలబడి ఫోటో తీసుకొని, బ్రోచర్‌లో ప్రింట్ చేసుకొని మనందరి సపోర్ట్ వున్నట్లుగా చెప్పుకుంటూ వుంటారు. పబ్లిక్ లైఫ్‌లో యిది ఒక సమస్య. అయినా పోలీస్‌తో అవన్నీ పట్టించుకోవద్దని, ఫోటోస్‌లో ఎవరున్నా పక్కకు పెట్టి nothing to do. Concentrate on their activity అని స్పష్టమైన ఆదేశాలున్నాయి. ఆవిధంగా యాక్షన్ తీసుకుంటూ వున్నారు. ఫోటోస్ పెట్టినా, ఏమి పెట్టినా ఎవరినీ వొదిలిపెట్టలేదని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఆస్రా ఇండియా గురించి చెప్పారు. అది నేను చూస్తాను. దానికి సంబంధించిన పేపర్లు పంపించారు. అదేవిధంగా ఐటి కంపెనీస్ గురించి కూడా వారు యివ్వడం జరిగింది. స్పెసిఫిక్ ఐటి కంపెనీస్ గురించి చెప్పారు. వాటి గురించి సిఐడి వారిని వెరిఫై చేయండని చెప్పిన విషయం తెలియజేస్తున్నాను. యన్‌జీవోస్ లిస్ట్ అడిగారు. ఇది పెద్ద శ్కాండల్. మా జిల్లాలో వెరిఫై చేయిస్తే చాలా యన్‌జీవోస్ బోగస్ అని తేలింది. వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్ట్ ఫండింగ్ యిస్తోంది. ఎవరుపడితే వారు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ పెట్టి డబ్బు క్లెయిమ్ చేయడం జరుగుతోంది. ఢిల్లీ లెవెల్‌లో క్లెయిమ్ చేయడానికి యిబ్బందులు వున్నాయి. అక్కడ ఎక్కడో అధికారులు వుంటారు. ఈమధ్య కాలంలో మనం ఆబ్జెక్షన్ రెయిజ్‌చేసి, కనీసం జిల్లా కలెక్టర్ రికగ్నయిజ్ చేసి పంపించిన తరువాత , యన్‌జీవోస్‌ను రికగ్నయిజ్ చేయవలసిందిగా కోరితే, ఆ రకంగా రికగ్నయిజ్ చేస్తున్నారు. నూటికి నూరు శాతం ఎట్లా రెగ్యులరైజ్ చేయగలమో చూడాలి. వారు చెప్పిన దానిలో వాస్తవం వుంది. యన్‌జీవోస్‌లో కొంత ప్రాబ్లమ్ వుంది. ఇవన్నీ ఫండింగ్ ఏజన్సీ చూడాలి. అదే విధంగా ఎక్స్‌టర్నల్ ఎయిడ్ వస్తున్న యన్‌జీవోస్ విషయంలో అక్కడి హోమ్ డిపార్ట్‌మెంట్, అక్కడి స్టాఫ్ చూసుకోవాలి. ఆడిట్ రిపోర్ట్ అన్నీ సక్రమంగా వస్తున్నాయా, లేదా అనేది జాగ్రత్తగా చూడాలే తప్ప వున్న పోలీస్ అన్ని కార్యక్రమాలు చేయడం సాధ్యం

కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఐజిని పెట్టారు, స్టాఫ్ పెట్టలేదని అన్నారు. సఫిషియంట్ స్టాఫ్ యిచ్చాము. మీరన్నట్లుగా వైట్ కాలర్ అఫెన్సెస్‌కు సపరేట్‌గా పెట్టడం కాకుండా , సైబర్ క్రైమ్స్ పైన సపరేట్ పోలీస్ స్టేషన్ కర్నాటకలో పెట్టారు. సైబర్ క్రైమ్స్‌కు సంబంధించి మనం యిమీడియేట్‌గా పెట్టాము. స్టాఫ్‌ను యింకా పెంచాలి. ప్రెజర్ పెరుగుతున్నది కనుక స్ట్రీమ్‌లైన్ చేయడానికి, స్ట్రెంగ్తెన్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. కేసులు పెరుగుతున్నాయి కనుక కోర్టులు సెపరేట్‌గా పెట్టాలని , యిమీడియేట్‌గా పెడుతున్నాము. కోర్టులు సపరేట్‌గా వుంటే ట్రయల్ యిమీడియేట్‌గా జరిగి, పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడుతుంది. సింగపూర్ గురించి మెన్షన్ చేశారు. because their legal system permits it. But ours is different. అందువల్ల యిబ్బందులు వస్తున్నాయి. ఒక ఎనాక్ట్‌మెంట్‌ను తీసుకువస్తే దాని ప్రకారం జరుగుతుందని తెలియజేస్తున్నాను. చివరిగా ప్రుడెన్షియల్ బ్యాంక్ గురించి అడిగారు. అశోక్ కుమార్ గౌడ్ గురించి కూడా అడిగారు. Yes. He is my relative. He is like any other normal borrower. He is paying regularly without any default. ఇతర నార్మల్ బారోయర్స్ లాగా అతను కూడా బారోయర్ అధ్యక్షా. వితవుట్ ఎనీ ప్రాబ్లమ్ నార్మల్ బారోయర్ క్రింద వున్నారు తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఎలాంటి చిన్న పొరబాటు ఎవరు చేసినా ఈ ప్రభుత్వం వొదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఎటువంటి పొరబాట్లు జరగవు. నాకు తెలిసి యిట్లాంటి ప్రాబ్లమ్స్ వుండకూడదు. వుంటే we are not going to spare any one. ఆ విధంగా నాలుగైదు వేల కోట్ల రూపాయల డిపాజిట్స్ వున్నప్పుడు కొన్ని వేలమంది బారోయర్స్ కూడా వుంటారు. ప్రతి బారోయర్ తప్పు చేసినట్లు అనడానికి వీలులేదు. ఇందులో రకరకాల అనుమానాలు రావడానికి స్కోప్ వుంటుందని తెలియజేస్తున్నాను. అటువంటి స్కోప్ లేకుండా తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో ఎలాంటి స్కోప్ వుండదని మీ అందరికీ హామీ యిస్తున్నాను. They are paying regularly. ఏదయినా వుంటే
they are prepared to pay immediately. అంతమాత్రాన మనం ఒకరిని తప్పుపట్టడానికి వీలులేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. Once again I want to repeat that the nature of crime రకరకాలుగా పెరుగుతోంది. దీనికే పరిమితం కాదు. ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతున్నంతవరకు రకరకాల స్వరూపాల్లో క్రైమ్ పెరుగుతూ వుంటుంది. ఇప్పుడు దానికి తగినట్లుగా మనం సపరేట్ సెల్ క్రియేట్ చేస్తున్నాము. అందుకే మా డిపార్ట్‌మెంట్‌లో Research Cell క్రియేట్ చేస్తున్నాము. Their job is to find out the cause of certain important issues. నేచర్ ఆఫ్ క్రైమ్‌లో వస్తున్న మార్పులను ఎనలైజ్ చేయడం, అడ్వాన్స్‌గా యింటిమేట్ చేయడం వారి జాబ్‌లో ఒక భాగం . హోం డిపార్ట్‌మెంట్ చేతిలో కూడా లేదు. హోం డిపార్ట్‌మెంట్ ఒకటే యివన్నీ చేయడం కూడా సాధ్యం కాదు. ఎన్నో డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన నేచర్ ఆఫ్ క్రైమ్ వివిధ రకాలుగా వుంటుంది కనుక ఆయా డిపార్ట్‌మెంట్స్‌ను బలోపేతం చేయడమే కాకుండా , ప్రివెంటివ్ యాక్షన్ తీసుకోవడం కోసం ఎనలైజ్ చేయవలసి వుంటుంది కనుక, అందుకోసం రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ ఏర్పాటు చేస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ను దొంగిలించడం , మిగతా వాటికి సంబంధించి వాటిని సపరేట్‌గా చూడాలి. ఆ రకంగా కాకుండా పోలీస్ వాళ్లతో కలపడం వల్ల ఆ కేసులు సక్రమంగా రావడం లేదు. అదేరకంగా రిజిస్టర్డ్ ఫైనాన్స్ కంపెనీలు , అన్ రిజిస్టర్డ్ ఛిట్ ఫండ్ కంపెనీలు ఏవయితే వున్నాయో ఇవి బోర్డులు ఎత్తివేస్తున్నాయి. రిజిస్ట్రార్ దగ్గర డిపాజిట్స్ ప్రాపర్‌గా చేయకపోవడం వల్ల చిట్ వేసిన తరువాత , షూరిటీస్ సరిగా లేవని, చెక్ లిస్ట్ ప్రకారం సరిగా లేదని డబ్బు యివ్వకుండా డిలే చేసి డబ్బు కాజేస్తున్నారు. చిట్ డబ్బుప్రాపర్‌గా యివ్వకపోతే కంప్లయింట్ యివ్వాలని ప్రతి చిట్ ఫండ్ ఆఫీస్‌లో ఒక బోర్డ్ పెట్టాలి. అంతే కాకుండా చిట్ పాడి, ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తరువాత యింత పీరియడ్ లోపల డబ్బు యివ్వకపోతే ఫలానా పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ యివ్వాలనేది కూడా పెడితే , ఛిట్ ఫండ్ కంపెనీల వారు భయపడతారు. ఆ రకంగా చేయవలసిందిగా సూచిస్తున్నాను. ల్యాండ్ రిజిస్ట్రేషన్స్‌లో జరిగేఫ్రాడ్స్‌కు సంబంధించి వైట్ కాలర్ అఫెన్సెస్ అంటున్నారు. కానీ వాటిని కూడా రెండు, మూడు రకాలుగా డివైడ్ చేసి చేస్తే బాగుంటుంది. అన్నీ ఒకే క్రైమ్ క్రింద కాకుండా డివైడ్ చేసి చేయవలసిన అవసరం వుంది. అన్నీ ఒకే కేటగిరీ క్రిందికి వస్తే కొన్ని యింపార్టెంట్ యిస్యూస్ ఎగిరిపోయే అవకాశం వుంది. సాఫ్ట్ వేర్‌కి

సంబంధించిన యిస్యూస్, మరి కొన్ని యిస్యూస్‌కి సంబంధించి తప్పు మిగతా వాటి మీద కేసులు పెట్టరు. ఆ విధంగా కాకుండా చూడవలసిన అవసరం వుంది.

మ.12.00

అధ్యక్షా, కొన్నిసార్లు గవర్నమెంటే ప్రజలను మోసం చేస్తున్నట్లు కనిపిస్తోంది. గవర్నమెంటు భూములకు హుడా వాళ్ల క్లియెరెన్సు ఇస్తారు. హుడా క్లియరెన్సు ఇచ్చేక అన్నీ తెచ్చుకున్నాక ఇదెప్పుడో 18వ శతాబ్దం నాటిది అనో 19వ శతాబ్దం నాటిది అనో కాగితాలు తెచ్చి, ఇది ప్రభుత్వ భూమి అని, బ్లాక్‌మెయిల్ చేయడం, కనస్ట్రక్షన్సు ఆపడం చేస్తున్నారు. ఇటువంటిది లేకుండా చేయాలి. బ్లాక్‌మెయిల్ చేస్తే ఆఫీసర్సునైనా బుక్ చేయాలి. ఇప్పుడు మాస్టర్ ప్లాను వచ్చింది. డ్రాఫ్ట్ అని మీరంటున్నారు. కొన్ని ప్లేసెస్‌లో రాళ్లు పెట్టి, ఇక్కడకు వస్తుంది, పక్కకు తీసుకువెడతామని బ్లాక్‌మెయిల్ చేయడం స్టార్టయింది. దీని మీద కేసులు బుక్ చేయాలి.

కొంతమంది వాళ్ల కార్యక్రమాలకు పబ్లిక్ లీడర్సు ఫొటోలు వేసుకుంటున్నారు. ఎవరైనా ఇన్విటేషను కార్డులో ఎవరిపైనా ఫొటోలు వేస్తే, అందుకు రిటెన్ పర్మిషన్ తీసుకోమని చెప్పండి . లేకపోతే కేసు బుక్ చేయండి. ఇంద్రసేనారెడ్డి గారు వచ్చి ఇనాగరేషన్ చేశారని అంటారు. అక్కడ నా పార్టు ఉండదు. కానీ అక్కడ బోర్డు మీద, ఇన్విటేషను కార్డు మీద నాకు తెలియకుండానే పేరు, ఫొటో వేసుకుంటారు. పబ్లిక్ ఏమనుకుంటారంటే ఆయన ఏదో అత్యవసర పని మీద వెళ్లి ఉంటాడు అనుకుంటారు. ఆ విధంగా బద్నాం చేస్తూ ఉంటారు. ఇటువంటి వారు రిటెన్‌గా పర్మిషను తీసుకోవాలని కండిషన్ పెట్టాలి. Otherwise, you book a case against those people who are using public figures.

కోర్టు స్టే తో పోలీసులు కొన్ని ప్లేసుల్లో చర్య తీసుకోవడం లేదు. ముఖ్యంగా ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ మీద వాళ్లకు జనరల్‌గా స్టే వస్తే అన్నిటికీ అప్లయ్ చేయనక్కర లేదు. ఇండివిడ్యువల్‌గా తీసుకోవాలి. ఇలా అన్నామని పోలీసులు ప్రతి సివిల్ కేసులోనూ ఇంటర్‌ఫియర్ అయ్యే ప్రమాదం ఉంది. సివిల్ పోలీసు స్టేషన్‌లో లావాదేవీలలో ఇన్వాల్వు కాకుండా ఏ పర్టిక్యులర్ కేసును ఆ పర్టిక్యులర్ పోలీసు స్టేషనుకు పంపించడం సరైనది.

అదేరకంగా డూప్లికేటు వస్తువుల గురించి కూడా చర్యలు తీసుకోవాలి. వీటన్నింటికీ విడివిడిగా సమాధానం చెప్పాలి. మూస పోసినట్టు కాకుండా ప్రత్యేకంగా అన్నింటికీ కారణాలు చెప్పాలి.

SRI ASADUDDIN OWAISI(Charminar): Sir, I would like to invite the attention of the Hon'ble Minister for Home to the second paragraph of the Statement. It has been stated that "there has been a steady increase in economic offences in the last two decades in the country and Andhra Pradesh is no exception. It would be incorrect to view such a universal phenomenon purely in terms of the efficacy or otherwise of law enforcement agencies". I just fail to understand as to whether there is any legal justification for the Hon'ble Home Minister to put in such sentences over here. It is really absurd. Is this some kind of saving grace? Families' earnings have been completely wiped out and he is trying to divert the attention from the main problem. I would like to know from the Hon'ble Minister for Home as to the definition of White Collar Offence. Is there a definition? Let the Government introduce a Bill in this august House and define the white collar offences. When we were in the Chambers of the Hon'ble

Speaker, the Hon'ble Minister for Home stated that this issue covers wide range of topics. Then what is the definition of White Collar Offences? There is no definition of White Collar Offences? It has to be defined.

I would like to bring to your kind attention with regard to criminality rate. The National average is 166.6 whereas the criminality rate in Andhra Pradesh is 165.3. We are only one point less when compared to national average. About cheating cases, in Andhra Pradesh, in the year 2001, the number of cheating cases was 4,193. In the year 2002, it has gone up. It is 65,327. Deputy Speaker Sir, with regard to economic offences, there has been a whooping increase of 27.4%. In the year 2001, it was 4,123 and in the year it was 5,327. In Hyderabad city, the number of cheating cases registered is 1,264 and in Vijayawada the number of cheating cases is 545. In Ranga Reddy District, the number of cheating cases is 387. There has been an increase in the number of white collar offences. But the Hon'ble Minister is talking about the problems pertaining to land. This is the main crux of the problem. On Page 2 of the Statement, it has been stated that greater awareness among the people by way of sensitizing them through the Maitri Committees. Maitri Committees are full of anti social elements. Does it mean that they are going to control white collar offences through Maitri Committees. How can they control the white collar offences through Maitri Committees? In fact, the members of the Maitri Committees are aiding, abetting and conniving with these white collar offenders. Let the records be produced. The officers who are writing answers, may be they are living in an Eutopian land.

Another point I would like to mention is about the close liaison with the Reserve Bank of India. I would like to know from the Hon'ble Minister for Home that how many officials of Registrar, Cooperative Societies have been arrested so far. The Directors and Chairmen have been arrested. But we would like to know as to how many officials from RCS are arrested? How many officials of RBI have been arrested. Deputy Speaker Sir, in the collapse of Krushi Bank and Charminar Bank, I have been telling this day in and day out that there is a direct link between an IPS Officer and the officials. The IPS Officer has taken a loan for his son. Out of Rs.30 crores, Rs.12 crores was taken as a loan. But the amount has not been paid to Charminar Bank. We would like to know the opinion of the Hon'ble Minister for Home on this. We would also like to know the reasons as to why the Hon'ble Minister is trying to save his own officers. Yes, he can tell openly that the IPS Officer has taken a loan. There is a link between the collapse of Krushi Bank and Charminar Bank.

Lastly, regarding the Cooperative Societies, *suo motu* action could have been initiated by the Hon'ble Minister for Home because he will be getting reports regularly from the Intelligence Department and the S.B.Department. We would like to know as to what is stopping them from taking action. We request for immediate action against the officials of the Cooperative Societies. As has been rightly mentioned by the Member belonging to the Congress Party, we would like to know as to the number of cases registered. What about ASRA India? Pardesi has gone to Pardes. Asan Zubi has fled. Of course, a case has been filed. Whenever a fraud comes to light, the Government announces that they are establishing Special Courts to deal with economic offences. 250 cases have been handed over to C.I.D. We would like to know about the stage of the cases. We would also like to know that in how mnay cases charge sheets have been filed. Let the Hon'ble Minister for Home be specific in his reply.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు కొన్ని విషయాలు చెప్పినప్పటికీ సోదరుడు ఒవైసీ చెప్పినట్లు రెండు మూడు క్లారిఫికేషన్సు ఇంకా చెప్పాలి. వారి దృష్టికి రానటువంటివి ఉంటాయి, వచ్చినవి మిత్రులు 250 కేసుల అంటున్నారు. ప్రత్యేకంగా సదర్ ఉదయన్స్ గురించి 27.12.01న రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది. డి.సి.పి.కి ఎండార్సు చేయడం జరిగింది. కనీసం దానికి ఏమయిందో చెప్పాలి. వాళ్లు మోసం చేసిన దానికి చెప్పాలి. పరదేశి కేసులో ఆయనొక్కడే దేశం విడిచి పోయాడు మిగతా కుటుంబం అంతా ఇక్కడే ఉన్నారు. ఆస్తులు అనుభవిస్తున్నారు. వాళ్లగోల చెప్పడానికి వీలు లేదు. వండర్ వరల్డ్, వండర్ గ్యాస్ ఇవన్ని పేర్లు చూస్తూవుంటే వండర్ అవుతున్నాం.

మ 12 . 10

రోజురోజుకు ఇవి పెరిగిపోతున్నాయి . నేను హోంమినిస్టరు గారిని ఒక్కరిదే బాధ్యత అనడంలేదు . కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వారిదే . దానికి సంబంధించి – ముందు సెషన్లో కృషిబ్యాంకు గురించి మాట్లాడుకున్నాము . అంతకుముందు చిన్న చిన్న పరదేశి పోతుంటే మనం చూశాము . చార్మినార్ పోయింది . ఇప్పుడు వాసవి పోయింది . రేపు ప్రుడెన్షియల్ పోతుందో ఎవరు పోతారో తెలియని పరిస్థితి . రాత్రి టివిలో చూపించిన ప్రకారం ప్రుడెన్షియల్ దాదాపు పోయినట్లే . మనం జరిగే నేరాలను కంట్రోల్ చేయడానికి ఉన్నాము . ఎవరికి వారు ముందే దీపం ఉండగానే ఇల్లు సర్దుకోమని మనం చెబుతున్నాము . ఒకదాని తరువాత ఒకటి పోతున్నాయి . ఎందుకు చర్య తీసుకోవడంలేదు రిజర్వుబ్యాంకు, సహకార శాఖలో గానీ లోపాలు ఎక్కడ వున్నాయి, ఎందుకు పోతున్నాయి చర్య తీసుకోవడంలో ఎందుకు విఫలం అవుతున్నాము అని చూడకపోవడంతో ఇది జరుగుతున్నది . మంత్రిగారు ఏమీ జరగదు అని ప్రయత్నం చేస్తున్నాము , తగ్గిస్తాము అని స్టేట్మెంట్లో అన్నారు . ఏమి తగ్గింది ? చూడడానికి కాగితాలు తగ్గింది తప్ప మోసపోయే వారు, రోదించేవారి సంఖ్య తగ్గలేదు . రోజు రోజుకు ఇది పెరుగుతున్నది . మంత్రిగారు మీరు చెప్పిన ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు ? దివాళా తీస్తున్న బ్యాంకులు – మీకంటే అత్యున్నత సమాచారం ఉంటుంది . మాకు ఉండదు . మాకు ఉండే సమాచారం మేము క్వశ్చన్ చేసేవిధంగా ఉండదు . వారు ఆ విషయాలు మీకు చెబుతున్నారా లేదా ? దివాళా తీసిన తరువాత చెబుతారా ? ఎప్పటివరకు బ్రతుకుతారు అంటే చచ్చిపోయే వరకు బ్రతుకుతారు అని జ్యోతిష్యుడు చెబుతాడు . మీ వాళ్లు అట్లాగే చెబుతున్నారా ? పోయేవి పోతున్నాయి, ఇంకా లైన్లో ఏవి ఉన్నాయో చూడండి . ప్రతిసారి కరువు మీద చర్చ మొదలు, మోసపోయిన వాళ్ల మీద చర్చ . వైట్ కాలర్స్ అని ఎంత ఘరానాపేరు పెట్టారు ? మిత్రుడు డెఫినిషన్ అడిగారు . దానికి చెప్పండి . అందులో అన్ని ఇమిడి ఉన్నాయి . ఈ సముద్రంలో మీకు మాకు ఏమీ దొరకదు , మోసపోయిన వాళ్లకు కూడా దొరకదు . వీటిని కంట్రోల్ చేయడానికి తగినవిధంగా చూడండి . ఇంటికి బంధువులు వస్తే ఏదన్నాచేసి బంధువులను వెళ్లగొట్టాలి కాబట్టి భర్త భార్యను నేను కొట్టినట్లే కొడతాను, నువ్వు ఏడ్చినట్లే ఏడువు ఇంటికి వచ్చిన బంధువు వెళ్లిపోతాడు, మనకు బెడద ఉండదు అన్నాడు . అదే పనిచేసింది . బంధువు వెళ్లిపోయిన తరువాత, తెలివికలవాళ్లం కాబట్టి మనం మంచి యాక్షన్ చేశామని వాళ్లు అనుకుంటుంటే వాడు తిరిగివచ్చాడు . రోజు రోజు చేస్తున్న కొద్దీ మళ్లీ వస్తునారు, దీనిమీద మీ యాక్షన్, వాళ్ల యాక్షన్ చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ జి అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : వైట్ కాలర్ అఫెన్స్ అంటే వినియోగదారుడు, చేసేవాడు ఇద్దరికీ లాభం వస్తుంది అనుకుంటే మోసం చేశారని అనుకున్న తరువాత క్రైం చేయడం వలన డెటెక్ట్ చేయడం కష్టం . మనవాళ్లు 40 రకాల అఫెన్స్ అని పెట్టారు . వైట్ కాలర్ క్రైమ్స్ నాగరికత పెరుగుతున్న కొద్దీ పెరుగుతున్నాయి . వీటికి డెఫినిషన్ ఇవ్వడం కష్టం . డెఫినిషన్ మనం తీసుకుని మళ్లీ యాక్ట్ చేస్తూ ఉండాలి . ఒక డెఫినిషన్ ద్వారా ఇవి కవర్ అవుతాయని అనడం కష్టం . యాక్టివ్ సైలెంట్ అంటే ఆయన మీద యాక్షన్ ఉండదు . అటువంటప్పుడు ఒక్కొక్క చోట అఫెన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తారు . లూప్హోల్స్ చూచి అఫెన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తారు . అటువంటివారు యాక్ట్ పరిధిలోకి రారు . పనిష్మెంట్ షో అఫెన్స్ చేశారనుకున్నప్పుడు దానికి పనిష్మెంట్ విగరస్గా ఉండాలి . కామన్ పీపుల్ దీనివలన ఎఫెక్ట్ అవుతున్నారు . ఒక లే అవుట్ ఉంటే దానికి పూర్తిగా పర్మిషన్ వచ్చిన తరువాత అమ్మాలి తప్ప ముందుగా అమ్మితే వారిపై యాక్షన్ తీసుకునే విధంగా పెడితే ఆటోమ్యాటిక్గా ప్రజలు లేఅవుట్ శాంక్షన్ అయిందా లేదా అని తెలుసుకుంటారు . తెలుసుకోకుండా కొన్నప్పుడు కొన్నవాడు, అమ్మినవాడిపై యాక్షన్ తీసుకోడానికి అవకాశం ఉంటుంది . దీనికి సెంట్రల్ యాక్ట్ క్రింద ఉంటుంది . మన స్టేట్ యాక్ట్ క్రింద ఉంటుంది . రిజర్వుబ్యాంకు, కోపరేటివ్ డిపార్ట్మెంట్కు అనేక రకాల డిపార్ట్మెంట్లకు లింక్ ఉంటుంది కాబట్టి కాంప్రహెన్సివ్గా ఒక ఎనాక్ట్మెంట్ చేసి దానిపై ఎవరూ చేసినా విగరస్ పనిష్మెంట్ ఇస్తూ ముందుకు వెళితే తప్ప ఎకనామిక్ అఫెన్సెస్ తగ్గవు . గతంలో 1999 లో ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిట్ యాక్ట్ పెట్టారు . మళ్లీ ఈ అనుభవాలతో ఎమెండ్మెంట్

తెస్తామని చెబుతున్నారు . ఆ విధంగా తీసుకుని రావాలని తెలియజేస్తూ, సైలెంట్ యాక్ట్ ఉంటే చేస్తారు, లూప్ హోల్స్ ఉంటే చేస్తారు కన్సాలిడేషన్ కాంప్రహెన్సివ్ గా అని శాఖలతో డిస్కస్‌చేసి యాక్ట్ తెస్తే, అందరినీ కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

డా ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, 304 లో ఎలా ఉందంటే పిత్రు అమావాస్యకు, పీర్ల పండుగకు సంబంధం ఎలా ఉంటుంది ? ఇందులో క్రిస్మస్ కూడా కలిసింది . కాబట్టి జనరలైజ్ చేస్తే చాలా ఇబ్బందిగా ఉంటుంది . వైట్‌కాలర్ క్రైం, ఇందులో ఇన్‌వాల్వ్ అవుతున్న వాళ్లు చాలా ఘరానా పెద్దమనుషులు, ఈ బ్యాంకులలో అప్పు తీసుకున్న వాళ్లు ఎక్కువగా సిటీలో ఉండేవాళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే చాలా పెద్దమనుషులు కంచే చేను మేసిన విధంగా ఈ దొంగలను పట్టుకోవలసిన ఆ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పెద్దలు ఇటువంటి వాటిలో ఇన్‌వాల్వ్ అవుతున్నారు . మిత్రుడు చెప్పినట్లు చేసేవాడు, చేయించుకునే వాడు ఇద్దరూ కలిసి మోసం చేయాలనుకుని పొరబాటు పడితే వేరే విషయం గానీ ప్రస్తుతం జరుగుతున్న కోపరేటివ అర్బన్ బ్యాంకు విషయంలో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్, చిట్స్ డిపాజిటర్లను ఎట్రాక్ట్ చేసి వారిని మోసం చేస్తున్నారు.తానుడబ్బు పెట్టాడు కాబట్టి డిపాజిటర్ ఆశించుకుని పోవడంలేదు . కృషి బ్యాంకుకు సంబంధించిన వెంకటేశ్వర రావు మీద రిలయన్స్ డూప్లికేట్ చేశారని రాజశేఖర రెడ్డి అనే స్టాక్ ఎక్స్చేంజ్ అతను కంప్లయింట్ చేశాడు . హైకోర్టుకు పోతే కూడా సి ఐ డి ఎంక్వయిరీ చేయాలని కంప్లయింట్ ఇచ్చారు . గత శాసనసభలో అడిగాము . ఇందులో ఆర్ పి సింగ్, ఐ ఏ ఎస్ స్టాక్ ఎక్స్చేంజ్ ప్రభుత్వ డైరెక్టర్ . ఇంత పెద్ద ఎత్తున ట్రేడ్ జరిగితే ఆయన ఆ విధంగా ఎందుకు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదు ? మళ్లీ శాసనసభ వచ్చినా అది అలాగే ఉంటుంది . గత శాసనసభలో వచ్చింది కాబట్టి కృషి బ్యాంకు అనేది ఉన్నపళాన వస్తే కష్టం అని హోమినిస్టరుగారు అనవచ్చు . అందరూ ఏమయ్యారో తెలియదు గానీ అందులో రాష్ట్రానికి మాజీ డిజిపిగా ఉన్న వారి కుమారుడు ఇన్‌వాల్వ్ అయ్యాడు . అందువల్లనే అతను దేశం నుండి తప్పించుకుని పోగలగడానికి కారణం పోలీసుశాఖ అనే అపవాదు ఉంది . ప్రభుత్వ ం ఎందుకు ముందుకు రాలేకుండా ఉంది . నాగార్జునా ఫైనాన్స్ అంటే ఫైనాన్స్‌తో మాకు సంబంధం లేదని అంటారు . ఇంతవరకు పెద్ద ఇండస్ట్రియలిస్ట్, మంత్రుల దగ్గర తిరుగుతున్నారు, అందరి దగ్గరకూ తిరుగుతున్నాడు, చీటింగ్ కేసు ఎందుకు పెట్టలేదు . బౌన్స్ చెక్ కేసులు ఉన్నాయి . విజేత కూడా పోలీసు శాఖ పిలిపించారు, కేసు పెట్టారు, బత్తాయి తోట రు 20 లక్షలకు అమ్మారు, ఫర్నిచర్ అమ్మారు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . డిపాజిటర్లకు ఇవ్వలేదు . మిమ్ములను తెచ్చిపెడితే, మీరు అదే పని చేస్తుంటే ఏమిచేయాలి ? రక్షించాల్సినాడు భక్షిస్తున్నాడు అని డిపాజిటర్లు గోల పెడుతున్నారు . కూలీ చేసుకున్న వాళ్లు, రిటైర్డ్ ఎంప్లాయీస్ వారి సంపాదన తెచ్చి అక్కడపెడితే పూర్తిగా తిని కూర్చున్న ఈ పెద్ద మనుషులను ఏం చేశారు . మోసపోతున్న వాళ్లను రక్షించలేకపోతే ప్రభుత్వం ఎందుకు సార్ ?

మ.12.20

చట్టం లేదు, రూల్ లేదు. ఇవన్నీ జరుగుతున్నాయి, వైట్ కాలర్ అఫెన్సెస్ జరుగుతున్నాయని రాష్ట్ర హోమ్ మంత్రిగారే అంగీకరించినపుడు ప్రజలు ఎందులో దూకాలి ? ఎందుకు ప్రజలు పన్నులు కట్టడం, ఇంత పెద్ద పోలీసు వ్యవస్థను పెట్టుకొని, పోలీసు శాఖకు జీతాలు ఎందుకు ఇస్తున్నారు ? ఈ 5 కేసులలో దోషులను ఎందుకు పట్టుకోలేకపోతున్నారు ? ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితులలో మీ శాఖ వుందా ? నిద్ర పోతున్నారా ?

సరే, పోనీలెండి, ఇవన్నీ ఒప్పుకుంటాను. విజేతా గ్రూప్ కాని, నాగార్జున ఫైనాన్స్ కాని, కృషి బ్యాంక్ కాని, వాసవీ బ్యాంక్ కాని, ఈ బ్యాంకులలో జరిగే బాగోతం ఎవరు మేనేజ్ చేస్తున్నారంటే, కంచే చేను మేసినట్లుగా, వారు 15 శాతం కమీషన్ తీసుకుని సెక్యూరిటీ సక్రమంగా తీసుకోకపోవడం వల్ల ఈ అవకతవకలు జరిగి బ్యాంకులు కొలాప్స్ అయి డిపాజిటర్లు గగ్గోలు పెడుతున్నారు.

వాసవి బ్యాంక్ కాని, కృషి బ్యాంక్ కాని, చార్మినార్ బ్యాంక్ కాని, ప్రూడెన్షియల్ బ్యాంక్ కాని, ఈ అన్ని బ్యాంకులలో పరిస్థితి అంతే. అక్కడ మేనేజ్ చేసి, 15 శాతం కమీషన్ తీసుకుని, సెక్యూరిటీ లేకుండా లోన్స్ ఇచ్చారు. మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. యథాలాపంగా, అందరి మాదిరిగా లోన్స్ తీసుకున్నారని అంటున్నారు. లోన్స్ తీసుకున్నారు, ఏ విధంగా తీసుకున్నారు, రూల్స్‌కు విరుద్ధంగా తీసుకున్నారా అనే దానికి విచారణ లేదా ? మనం పేపర్లలో చూసాము. వారికి ఈ విధంగానే సంపాదన వుంది కాని, వేరే రకంగా వారికి సంపాదన వున్నట్లుగా లేదు. ఇంతకంటే అన్యాయం వుందా ?

పత్రికలలో పేర్కొన్న అశోక్ గౌడ్ గారు తనకు బంధువే అని మంత్రిగారు ఒప్పుకున్నారు. వట్టి బంధువు కాదు, ఆయనకు స్వయంగా తమ్ముడే. దండమూడి ఎన్‌క్లేవ్ అని ఒక ప్రాపర్టీ కొన్నారు. వాటర్ డెవలప్‌మెంట్ సొసైటీ అని పెట్టారు. సర్, నేను ఎందుకు అంటున్నానంటే, ఎవరైతే ప్రజలను రక్షించాలో, ఆ శాఖకు అధిపతిగా వున్న వారు, ఆ శాఖలో వున్న అధికారులు ఆ తప్పుకు మూల కారకులుగా వుంటే అంత అన్యాయం ఎక్కడైనా వుంటుందా ? అది లోన్స్ తీసుకోవడంలో అయితేనేమి, రియల్ ఎస్టేట్స్‌లో అయితేనేమి. వాటర్ డవలప్‌మెంట్ సొసైటీని పెట్టారు. అది ఎంత వివాదగ్రస్తంగా వుందంటే, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్‌కు రు.3 కోట్ల రూపాయల గ్యారంటీ ఇచ్చారు. నేను ఈ అసెంబ్లీని కొంటాను, బ్యాంక్ లోన్ ఇవ్వమంటే ఇస్తారా, నా ఆస్థి అయితే ఇస్తారా ? అదే విధంగా ఇక్కడ కూడా ఆస్థి కొనక ముందే, వివాదగ్రస్తంగా వున్న దానికి బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారు, రు.3 కోట్లు మంజూరు చేసారు.

మంజూరు చేయడమే కాదు, ఇది రియల్ ఎస్టేట్‌తో కూడా ఇన్‌వాల్వ్‌మెంట్ వున్నటువంటిది. వారికి బ్యాంకులతో నెక్సస్ వుంది. వారు అన్ని బ్యాంకుల నుంచీ లోన్స్ తీసుకునేవారు. నేను ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. ఈ రాష్ట్రానికి హోమ్ మంత్రిగా వున్న ఆయనకు బ్రదర్ కాబట్టి చెబుతున్నాను. ఇందులో ఇంకా చాలా పేర్లు వున్నాయి, అందరూ అటువంటి వ్యక్తులే. ఇక్కడ ఎన్‌క్లేవ్ మొదలు పెట్టారు కదా. Still, it is in Court. ఆ ల్యాండ్ కోర్ట్‌లో వుంది. కోర్ట్‌లో వున్న భూమిని కొన్న వారికి ఏమి చెబుతారు ? ఒక్కొక్క వ్యక్తి ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్‌లో పెడుతున్నారు, దానినే వాసవీ బ్యాంక్‌లో పెడుతున్నారు. ఒకటే ప్రాపర్టీని రిజిస్టర్ చేసి ఫొటోస్టాట్ కాపీస్ తీసుకొచ్చి రెండు బ్యాంకులలో పెడుతున్నారు. ఈ పర్టిక్యులర్ కేస్‌కు వచ్చేసరికి ఆస్థి కొనక ముందు డ్రాఫ్ట్ ఏ విధంగా ఇచ్చారు, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్ గ్యారంటీ ఏ విధంగా ఇచ్చారు, లోన్ ఏ విధంగా ఇచ్చారు ? How can it be proper security for this loan? It cannot be proper security for this loan.

ప్రాపర్ సెక్యూరిటీ లేకుండా లోన్ ఇవ్వడం విరుద్ధం కాదా ? ఇక్కడే వారు ఓమ్ సాయి చిట్‌ఫండ్స్‌కు మేనేజింగ్ డైరక్టర్. తడ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్, మా తమ్ముడు వ్యాపారం చేసుకోవద్దా, రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసుకోవద్దా, చిట్‌ఫండ్స్ పెట్టుకోవద్దా అంటే, ఈ రోజు వైట్ కాలర్డ్ క్రైమ్స్ అన్నీ చిట్‌ఫండ్ కంపెనీలు, రియల్ ఎస్టేట్ కంపెనీలలోనే జరుగుతున్నది. తమ్ముడు ఈ వ్యాపారం చేస్తూ వుంటే, ఇది మోసం కాదని ఎట్లా నమ్మగలుగుతారు ? అర్బన్ బ్యాంకులనుంచి ఎవరెవరు ఎక్కడెక్కడ లోన్స్ తీసుకున్నారో ఆ లిస్ట్ సభలో పెట్టండి. ఛార్మినార్ బ్యాంక్ నుంచి కాని, కృషి బ్యాంక్ నుంచి కాని, వాసవీ బ్యాంక్ నుంచి కాని, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్ నుంచి కాని, ఎవరు ఏ మేరకు లోన్స్ తీసుకున్నారు, ఎవరు రీపేమెంట్ చేసారు, ఖచ్చితంగా అన్ని వివరాలనూ పెట్టమనండి.

పెద్దపెద్ద వారూ, కోట్లు తీసుకున్న వారూ చాలా తక్కువ మంది వుంటారు. బినామీ పేర్లతో తీసుకుంటున్నారు. దండమూడి ఎన్‌క్లేవ్ నాకో, మరొకరికో లభ్యమవుతుందో లేదో తెలియదు కాని కొనబోతున్న ప్రాపర్టీకి డ్రాఫ్ట్ ఇచ్చారు. పోలీసులను పెట్టి వేలంలో పెట్టారు. అందరికీ సాధ్యం కాదు కదా. భూమిని తీసుకున్నారు. దీనికి అప్రోచ్ రోడ్ గవర్నమెంట్ ల్యాండ్‌లో వేసారు. మంచినీరు విషయంలో మంజీరా వాటర్ సప్లయ్ ఇచ్చుకున్నారు. సిటీకి వాటర్ కావాలని రు.5 కోట్లతో దండమూడికి

తీసుకుంటున్నారు. అందరికీ వస్తుందా ఈ ఫెసిలిటీ, మీ తమ్ముడు కాబట్టి ఆ ఫెసిలిటీస్ వచ్చాయి. మీరు మంత్రిగా వుండి, మీ తమ్ముడు మీద విచారణ చేస్తే, ఆ విచారణ న్యాయంగా జరుగుతుందా ? ఏ విధంగా జరిపిస్తారు విచారణను ?

దీని మీద సభాసంఘం వేస్తారా ఈ విషయాలను విచారించడానికి ? దొంగనోట్లు వంటి వాటిలో మనం తేల్చలేము కాబట్టి కనీసం రియల్ ఎస్టేట్ రంగంలో వున్న వారికి అర్బన్ బ్యాంకుల వారితో సంబంధాలు వుంటున్నాయి, అర్బన్ బ్యాంకులు కొలాప్స్ అవుతున్నాయి కాబట్టి దీనిని పూర్తి స్థాయిలో విచారించేందుకు ఒక సభా సంఘాన్ని వేయండి. చార్మినార్ బ్యాంక్‌లోను, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్‌లోను, వాసవీ బ్యాంకులోనూ – అన్నిటిలోనూ అదే పరిస్థితి వుంది. ఎక్కడైతే రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారో, వారు కోట్లాది రూపాయల లోన్స్‌ను రూల్స్‌కు విరుద్ధంగా తీసుకున్నారు. యాజ్ ఎ నార్మల్ లోనీ లోన్ తీసుకున్నానని అంటారు. చార్మినార్ బ్యాంక్‌లో లోన్స్ తీసుకున్న వారు, బ్యాంక్ డైరక్టర్లకు 15% కమీషన్ ఇచ్చాము, ఇప్పుడు లోన్ అమౌంట్ మేము ఎందుకు కట్టాలని అడుగుతున్నారు. అటువంటప్పుడు అధికారులు కూడా నేను ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్‌ని అని వారు తీసుకుంటున్నారు. చార్మినార్ బ్యాంక్‌లో రియల్‌గా చేసారు కాబట్టి ఎంత ఎమౌంట్ రికవర్ చేసారు, లోనీస్ నుంచి ? వాసవీ బ్యాంక్ లోనీస్ నుంచి ఎంత రికవర్ చేయబోతున్నారు ? ఈ వివరాలన్నీ సభ ముందు పెట్టండి.

మంత్రిగారిని అడుగుతున్నాను, మీ పారదర్శకతను నిరూపించుకోండి. ఎవరైతే ఇన్‌వెస్టిగేషన్ చేయాలో, ఆ శాఖకు అధిపతి అయిన మంత్రిగారి మీదనే పేపర్లలో వచ్చాయి, కావాలంటే డాక్యుమెంట్స్ నా దగ్గర వున్నాయి. ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్ ఇచ్చిన లెటర్‌లో ఆయన తమ్ముడి పేరు, కిషన్ రెడ్డి పేరూ వున్నాయి కాబట్టి, మీరు చేస్తున్న శాఖ మీద కూడా ఆరోపణలు వచ్చాయి కాబట్టి, మీరు ఆ శాఖకు అధిపతిగా వున్నారు కాబట్టి, ఆ శాఖద్వారా సమగ్రమైన న్యాయ విచారణ జరగదు కాబట్టి ఒక సభా సంఘాన్ని నియమించండి. కృషి బ్యాంక్‌లో కాని, చార్మినార్ బ్యాంక్‌లో కాని రికవరీ చేసినపుడు పేపర్లలో చాలా వార్తలు వచ్చాయి, ప్రజలందరికీ తెలుసు. డిపాజిటర్లకు న్యాయం జరగడం లేదు.

ఇప్పుడు ఇన్‌సూరెన్స్ ఇస్తున్నామని అంటున్నారు. ఇన్‌సూరెన్స్ అమౌంట్ ఎవరిది ? ప్రజలది కాదా ? లోన్ తీసుకున్న వ్యక్తి ఆ లోన్ పే చేసాడా లేదా ? ఆ డబ్బు దుర్వినియోగమైందా లేదా ? ఆ డబ్బుకు ఎవరు జవాబుదారు ? దానికి ముందర జవాబు చెప్పాలి. అందువల్ల సభాసంఘాన్ని వేసి న్యాయాన్ని నిగ్గు తేల్చేటట్లు చేస్తారా ? సిటింగ్ హైకోర్ట్ జడ్జ్‌చేత విచారణ చేయిద్దామంటే, రు.10 కోట్లు, రు.20 కోట్లు అమౌంట్స్ వుంటున్నాయి కాబట్టి ఏ కోటి ఇస్తే, ఎవరైనా పోయేటట్లు వున్నారు కాబట్టి సభా సంఘాన్ని వేస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మా కర్నూలు జిల్లాకు సంబంధించి, సదర్న్ ఉద్యాన్స్ లిమిటెడ్‌లో డిపాజిటర్స్ చాలా మోసపోయిన విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మా కర్నూలు జిల్లాలో దాదాపుగా 8000 మంది సభ్యులు డిపాజిటర్లుగా చేరి రు.7 కోట్లు డిపాజిట్ చేసారు. డిపాజిట్ చేసిన వారిలో ఎక్కువ శాతం మంది మహిళలు, కూలి పని చేసుకుని బ్రతికేవారూ వున్నారు. వారందరూ కష్టపడి సంపాదించిన డబ్బును సదర్న్ ఉద్యాన్స్ లిమిటెడ్‌లో దాచుకుంటే ఆ సొమ్ము గల్లంతై డిపాజిటర్ల కుటుంబాలు రోడ్ల మీద పడే పరిస్థితి వచ్చింది. అయితే ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదని నేను అన డం లేదు. ఎందుకంటే దానికి సంబంధించి సి.ఎం.డి. రెడ్డి శేఖర్ గారిని అరెస్ట్ చేయడం జరిగింది.

మ.12.30

ప్రస్తుతం జైల్లో వున్నారు . మంత్రిగారిని అభినందిస్తున్నాను . దానికి సంబంధించిన డైరెక్టర్లును అరెస్టు చేయలేదు . మా ప్రాంతానికి సంబందించి రత్నపాల్ అనే వ్యక్తి స్కూలు పెట్టుకుని నడుపుతున్నాడు . ఆయన నేను

రెస్పాన్సిబుల్ మీకు , మా స్కూలు వుంది, అని చెప్పారు . దానిని చూసి డిపాజిట్లు చేయండని అందరిని మభ్యపెట్టి, దాదాపు 7 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయించి, అదృశ్యం అయ్యాడు . అతని భార్య మాత్రం స్కూలను నడుపుకుంటూ ప్రాపర్టీస్‌ను ఎంజాయ్ చేస్తున్నది . డిపాజిట్లు చేసినవారందరు కూడా రోడ్డు మీద పడ్డారు . కాబటి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . ఆ డైరెక్టర్సు అందరిని కూడా అరెస్టు చేసి, డిపాజిటు చేసిన పేద వారికి తిరిగి చెల్లించాలని కోరుతున్నాను . ప్రాపర్టీస్ కూడా ఎక్కడా పోలేదు . వారు పేరు మార్చుకుని మళ్లీ వారి ప్రాపర్టీస్‌ను కాపాడుకుంటున్నారు . వారిపై మంత్రిగారు వెంటనే చర్య తీసుకుని, అరెస్టు చేసి, తిరిగి డిపాజిట్లు చెల్లించాలని కోరుతున్నాను . ఈ విధంగా ప్రజలు మళ్లీ మోసపోకుండా, పబ్లిక్‌లో అవేర్‌నెస్ తీసుకువచ్చి చర్యలు తీసుకోవాలి . ఎవరు అయితే మోసం చేస్తున్నారో, వారి మీద కఠినమైన చర్య తీసుకుని పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని మంంతిగారిని కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్‌ః- అధ్యక్షా, శ్రీ అప్పల సూర్యనారాయణగారు మాట్లాడారు, శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఫైనాన్సు కంపెనిలు, చిట్‌ఫండు కంపెనిలలో డిపాజిట్లు చెల్లించడం గాని, రిపేమెంటు డిలే చేసినట్లయితే ఎవరిని కాంటాక్టు చేయాలని జనానికి తెలియదు కనుక దానిపై ఒక బోర్డు పెట్టమని చెప్పారు . అన్ని కంపెనిలలో తప్పనిసరిగా పట్టడానికి చర్యలు తీసుకోవాలని చెప్పుతున్నాము . Since it is the Registration Department who are concerned.. వారు రెగ్యులేట్ చేస్తారు . అది మంచి సజెషన్. If anything goes wrong..మేము కూడా చెప్పాము . చాలా మందకి తెలియదు కనుక దానిపై కంప్లయింటు ఎవరికి ఇవ్వాలి అన్నప్పుడు పర్టికులర్స్ పెట్టడం జరుగుతుంది . హుడా యొక్క డ్రాఫ్టు ప్లాను గురించి చెప్పారు . దానిని మొన్న ప్రిపేర్ చేశారు . దానిపై ఇంకా డిస్కషన్ జరుగుతూ వుంది . కొంత మంది హుడాలో పోతుందని మోసాలు చేస్తున్నారు . డబ్బులు అడుగుతున్నారని చెప్పారు . అది డ్రాఫ్టు ప్లాను మాత్రమే . ఇంకా ఎన్నో ఆబ్జెక్షన్స్ వున్నాయి . అది ఫైనల్ ప్లాను కాదు . అప్పుడే డబ్బు తీసుకున్నారని అంటున్నారు . దానిని నమ్మి మోసపోవద్దు . ఇన్‌విటేషన్ కార్డుపై పేర్లు పెట్టాలని, మా పర్మిషన్ తీసుకోవాలని అంటున్నారు . I don't think it is practically possible. ఇది ఎట్లా సాధ్యం? గవర్నమెంటు రెగ్యులేట్ చేయలేదు . కంప్లయింటు ఇస్తే మీరు నా అనుమతి లేకుండా పేరు పెట్టుకున్నారని కంప్లయింటు చేస్తే కెసు రిజిస్టరు చేయాలని చెప్పుతాము . ఆ విధంగా వుంటుంది . కోర్టు స్టేలు వుంటాయి . లీగల్ సిస్టమ్‌లో ఏమి చేయలేము . How to come out అని చూసుకోవాలి . About the definition of the term white collar crime. It is almost used universally by everybody. ఒవైసిగారు వైట్ కాలర్ డిఫినిషన్ గురించి అడిగారు . It refers to a crime which does not lead to bodily injury-- అని వాడుతున్నారు . Normally it is defined as white collalr crime. But in Indian Penal Code there is nothing about it. అలా కాకుండా సహజంలో బయట కనిపించే వ్యక్తులు, నార్మల్‌గా కనిపిస్తుంటారు . తప్పుడు పనులు చేస్తారు . దీని గురించి ఐపిసిలో కూడా ఎక్కడా లేదు . It is only used in general terminology. దీనిని చాలాచోట్ల వాడుతున్నారు . మైత్రి కమిటి మెంబర్సు చాలా మంది వున్నారు . జనరల్ స్వీపింగు రిమార్కు బాగా వుండదు . 3 లక్షల మంది మైత్రి మెంబర్సు వున్నారు . చాలా కష్టపడుతున్నారు . ఎన్నో రకాలుగా సహకరిస్తున్నారు . కొద్ది మంది తప్పుడు వ్యక్తులు వుండవచ్చు . ....

(అంతరాయం )

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః- కేసులు, లావాదేవీలు మాట్లాడడానికి .....

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః- ఆ విధంగా అందరిని అనడం బాగా లేదు . కొద్ది మంది చేయవచ్చు . దానిపై మనం ఏక్షన్ తీసుకోవడం జరుగుతుంది తప్ప అసలు ఒక సిస్టమ్ లోనే ప్రాబ్లమ్స్ వున్నాయని అనుకోవడం తప్పు . అవేర్‌నెస్ ప్రొగ్రామ్ చేస్తున్నాము అని స్టేట్‌మెంటులో చెప్పాము . కోపరేటివ్ ఆఫీసర్సుపై ఏక్షన్ తీసుకున్నారాయని అన్నారు . 8 మందిపై ఏక్షన్

తీసుకున్నాము . వారిపై కేసులు పెట్టాము . న ర్సింహయ్యగారు వంట గ్యాసు గురించి, ఆర్ బిఐ గైడ్‌లైన్సు గురించి, చెప్పారు . స్పెసిఫిక్‌గా కొన్ని కెసులు వున్నాయి . బుక్ చేశారు . వండర్‌వరల్డు గ్యాస్‌పై కేసులు నడుస్తున్నాయి . శ్రీ అప్పల సూర్యనారాయణగారు ఏక్టు గురించి చెప్పారు . ఏక్టులో ఇంతకు ముందు చెప్పినట్లుగా, కొన్ని ప్రొవిజన్స్ మార్చాలి . కొత్తగా అవసరం వున్నచోట తీసుకురావలసిన అవసరం వుంది . మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, కొన్ని అర్బన్ బ్యాంక్సు, కృషి బ్యాంకు, 11.8న క్లోజ్ అయిన తరువాత కేసు 18.8. న రిజిస్టరు చేశాము . 17.7.న తిరిగారు . లోకల్‌గా ట్రేసు కాకుంటె, ఎండిగారు ఎక్కడ వున్నారు, కంట్రీలో వున్నారా? అవుట్‌సైడ్ వున్నారాయని ఫిజికల్‌గా చాలా మంది ఆఫీసర్సు కాడా దీనిని ట్రేస్ అవుట్ చేయడానికి ప్రయత్నంచేశారు . ఫైనల్‌గా లండన్‌కు 17.7.2001న వెళ్లినట్లుగా తెలిసింది .క్లోజర్ ఆఫ్ బ్యాంకు కంటె ముందు వెళ్లినట్లుగా డాక్యుమెంటులు బయటకు వచ్చాయి . రెడ్ కార్నర్ నొటిసు టు సిటిఐ, ఇంటర్‌పోల్‌కు ఇచ్చారు . ట్రేస్ అవుట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి . నాగార్జున ఫైనాన్సు గురించి అడిగారు . దీన్నిపై కూడా 17 కేసులు బుక్ చేశారు . వారు కూడా, కొన్ని పేమెంటు చేయడం, చేయకపోవడం అది చేస్తున్నారు . దాంటో, ఎవరు అయినా డిపాజిట్ చెల్లించలేదని పోలీసు స్టేషన్‌లో కంప్లయింటు వచ్చినప్పుడు ఆ కేసును కూడా రిజిస్టరు చేయడం జరుగుతున్నది .

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః- ప్రకటనలు ఇవ్వండి? చెక్కు బౌన్సు అవుతున్నాయి . కంప్లయింటు ఇవ్వమని ప్రకటన ఇస్తే వారు వచ్చి ఇస్తారు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః- నార్మల్‌గా చెక్ బౌన్సు అయితే , ఇట జీట్చ ఛిటజీర్ఝ్చ . లీగల్‌గా వెళ్లడానికి ఒక ప్రొవిజన్ వుంది .

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః- మంత్రిగారు సమాధానాలు దాటవేస్తున్నారు . కృషి బ్యాంకుకు ఆల్‌రెడి సిబిసిఐడి కి కొలాప్సు కాకముందు దాని గురించి కోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది . దానిని ఇన్‌వెస్టిగేషన్ చేయకుండా ఎందుకు మభ్యపెడుతున్నారు? ఏమైంది ఆ కేసు . ఆ కేసు ఇన్‌వెస్టిగేషన్ చేసి వుంటె, ఫెల్యూర్ అయ్యేది కాదు . పొలీసు స్లేషన్‌కు పోతే,ఎవరు వస్తారు? పల్లెటూరులో ఎక్కడెక్కడో వుంటారు . ప్రకటనలు ఇస్తే ఎవరికి ఇవ్వాలి అని , వాటిని చూసి వస్తారు . నీరు- మీరు దానికి ఒక అడ్వర్టయిజ్‌మెంటు రవీంద్రభారతి దగ్గర పెట్టారు . చీఫ్ మినిష్టరుగారి బొమ్మ పెట్టారు . దీనికి కూడా చీఫ్ మినిష్టరుగారి బొమ్మ పెట్టి, కంప్లయింటు ఇవ్వమని చెప్పండి?
మ. 12.40

ముఖ్యమంత్రి గారి బొమ్మ పెట్టి. ఇక్కడ కూడా ఒక సి.ఎం. బొమ్మ పెట్టి, నాగార్జున ఫైనాన్స్ ఇవ్వగా బౌన్స్ అయిన చెక్స్ విషయమై, ఫలానా పోలీసు స్టేషన్‌లో వచ్చి కంప్లయింట్ ఇవ్వవచ్చు అని బోర్డు పెడితే బాగుంటుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, చెక్ బౌన్స్ అన్నది it is a normal thing. చెక్ ఇస్తే బౌన్స్ అయితే .....

DR. M.V.MYSURA REDDY: You open a separate cell.

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– ఈ పర్టిక్యులర్ కేసులో, కొంత మంది హైకోర్టుకి వెళ్లి, మా దగ్గరకి పోలీసు వారు రాకూడదని, జనరల్ ఆర్డర్ తీసుకు వచ్చారు. ఈ జనరల్ ఆర్డర్‌ని మీరు కౌంటర్ చేయండి. దీనికి సంబంధం లేని మరో పోలీస్ స్టేషన్‌లోనైనా కేసు బుక్ చేయవచ్చు. మా దగ్గరకు పోలీసు వారు రాకూడదని జనరల్ ఆర్డర్ తెస్తే, ఇండివిడ్యువల్‌గా చెక్ బౌన్స్ అయిన వారు 15 రోజుల్లో కేసు పెట్టాలి. పెట్టక పోతే కోర్టు వారు ఎందుకు పెట్టలేదని డిజ్అలౌ చేస్తారు. దీని గురించి ఆలోచించండి. చెక్ బౌన్స్ అయిన తరువాత చిన్న చిన్న వారు ఏమి కావాలి. వీటి విషయమై చెప్పాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :– అధ్యక్షా, అక్కడ కోర్టు ఆర్డర్ ఒకటి వచ్చింది. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లు, దీంట్లో మరెవరూ ఇంటర్‌ఫీర్ కాకుడదని ఎవర్నీ అరెస్ట్ చేయకూడదని కోర్టు చెప్పింది. Through Court 17 కేసులు వచ్చాయి. ఆ విధంగా కొంత మంది కోర్టుకి వెళ్లి ఉంటారు. ఆ 17 కేసులను రిజిస్టర్ చేశాము. దీనిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ, మా బ్రదర్ గురించి చెప్పారు. ఒక పర్టిక్యులర్ వెంచర్‌లో పోలీసు వారిని పెట్టి తీసుకొన్నారని చెప్పారు. కొంత మంది కలిసి ప్రాపర్టీని తీసుకొన్న మాట వాస్తవం. ఎక్కడైనా పొరపాటు జరిగిందా చెప్పండి. You give it to me. వారు వాసవి బ్యాంకులో లోన్ తీసుకొన్నారని చెపుతున్నారు. If you can, you give the particulars. ఇక్కడ డాక్యుమెంట్స్ పెట్టి మరో దగ్గర లోన్ తీసుకొన్నారని చెప్పారు. ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. నేను గత 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాను. అదృష్టవశాత్తు 5 సంవత్సరాల పాటు నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నాను. 8 సంవత్సరాలుగా మంత్రిగా ఇక్కడ కంటిన్యూ అవుతున్నాను. ఎక్క డైనా, ఏ సందర్భంలోనైనా, ఏ చిన్న పొరపాటు జరిగిందా అని అడుగుతున్నాను. ఈ విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా I am prepared to take action irrespective of whoever it may be. వారు నార్మల్ డిపాజిట్ క్రింద , నార్మల్ లోనింగ్ ప్రకారంగా తీసుకొన్నారని నాకు సమాచారం ఉంది. ఆ సమాచారం ప్రకారం they are regularly paying loan. ఏదో ఒక విధంగా నాకు సంబంధించిన వ్యక్తి అయినంత మాత్రాన స్వీపింగ్‌గా చెప్పడం, రకరకాలైన కలర్స్ పెట్టడం ధర్మం కాదు. ఈ విధంగా మీరు మాట్లాడడం ధర్మం, న్యాయం కాదని, తెలియజేస్తున్నాను. ఆ విధంగా మీరు చెప్పడం, నాకు కొంత బాధగా ఉందని తెలియజేస్తున్నాను. ఒక చిట్‌ఫండ్ కంపెనీ అన్నారు. Yes, he is having it. ఒక్క చిన్న కేసు చెప్పమనండి. సాయి చిట్ ఫండ్‌లో ఒక్క చిన్న పొరపాటు జరిగిందని చెప్పమనండి. There is something called character and reputation of a person. It directly reflects a person's reputation. ఫలానా దగ్గర ఒక చిన్న పొరపాటు చేసినట్లు చెప్పండి. దాని పైన యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. జనరల్‌గా స్వీపింగ్‌గా మాట్లాడితే అనవసరమైన అపోహలు వస్తాయి.

శోభా నాగిరెడ్డి గారు సదరన్ వండర్ వరల్డ్ విషయాన్ని మా దృష్టికి తెచ్చారు. వెంటనే యాక్షన్ తీసుకొని, అరెస్టులు చేశాము. రికవరీ ప్రొసీజర్స్ పెట్టుకోవడం జరిగింది. వారు చాలా మోసము చేశారు. ఇంకో డైరెక్టరుపై రిప్రజంటేషన్ తీసుకు వచ్చి ఇచ్చారు. దీనిపైన కూడా తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము. It is a white collar crime. It is a wide subject. దీనిపైన ఏదైనా యాక్షన్ తీసుకోడానికి, case by case వచ్చినప్పుడు చర్యలుగైకొనడానికి, పోలీసు శాఖ లోనూ, సి.ఐ.డి.లో సపరేట్‌గా వింగ్స్ పెట్టారు. ఒకే చోట అన్నీ కలిపి చేయడం వల్ల వర్క్ పెరిగి సమస్యలు త్వరగా పరిష్కారం కావని ఇంద్రసేనారెడ్డి గారు చెప్పారు. దానికి తగినట్లుగా అక్కడ ఉన్న విభాగాల వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. Training is required. Even the police is not able to understand certain cases. సైబర్ క్రైమ్స్, వైట్ కాలర్ క్రైమ్స్ వస్తున్నాయి. అక్కడ వారికి అప్‌గ్రెడేషన్ అవసరం. ట్రెయినింగ్ పెంచడం, కన్‌సల్టేషన్స్ తీసుకొడానికి అవకాశం ఇవ్వడం కొంత ప్రొవిజన్ పెట్టడం ఇవన్నీ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎఫెక్టీవ్‌గా చేసి సాధ్యమైనంత వరకు ఎక్కడ ఏ విషయం మా దృష్టికి వచ్చినా పకడ్బందీగా చర్యలు తీసుకొవడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :–అధ్యక్షా, నేను అలిగేషన్స్ బాధ్యతా రాహిత్యంగా చేయడం లేదు. నేను రికార్డులను మీకు పంపిస్తాను. డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో వీరికి ఎప్పుడు ఇచ్చింది. ఎవరిదైనా ప్రాపర్టీ సక్రమమైనదైతే బ్యాంకు లోన్ తీసుకొంటే నేను ఒప్పుకొంటాను. ఈ ప్రాపర్టీని కొనకముందే బ్యాంక్ లోన్ ఇచ్చారు. అంటే ఇదేమి గ్యారెంటీ. It was agreed o confirm and execute sale in favour of Kishan Reddy and others. Ashok Goud was a successful bidder in the bid. Kishan Reddy approached the bank with a request to give bank guarantee for a sum of Rs.3 crores. ఇప్పుడు ఇక్కడ ఈ విషయాలన్ని చర్చిద్దామంటే సమయం లేదు. మీరు రెండవ 304 అంశాన్ని తీసుకొంటామని అంటున్నారు. మీరు రాజకీయ జీవితంలో పారదర్శకత, నిష్పక్షపాతంగా ఉండవచ్చు. కానీ మీ తమ్ముడిపై అలిగేషన్స్ ఉన్నాయి. ఈ బ్యాంకులో ప్రాపర్టీకి సెక్యూరిటీ లేకుండా ప్రుడెన్షియల్ బ్యాంకులో ఏ విధంగా డబ్బు ఇచ్చారని అడుగుతున్నాను. అలా ఇవ్వరాదు. కానీ ఇచ్చారు. అంటే అధికారం ఉపయోగించుకొన్నారా లేదా అనే విషయాల్లో సమస్య లేదు. మీరు సభా సంఘం వేయండి. ఇక్కడ ప్రతిపక్ష నాయకులు ఇతర సభ్యులు అందరూ ఉన్నారు. కాబట్టి మీరు పారదర్శకతని నిరూపించుకోండి. తప్పు ఉంటే యాక్షన్ తీసుకొండి. కృషి బ్యాంకులో తీసుకొన్న ఋణాలైతే నేమి, చార్మినార్ బ్యాంకులో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ట్రేస్ అవుట్ చేసే కార్యక్రమాలు చేసి డి.ఐ.జి.ని వేశారు. కానీ ఈ డి.ఐ.జి. ఎందుకు పట్టించుకోలేదు. చార్మినార్ బ్యాంకు 19వ తేదీ మార్చి 2000 నాడు మర్కంటైల్ బ్యాంకు నుండి రూ.20 కోట్లు డిపాజిట్ చేశారు. దండాగిరి సార్ ఇదంతా. ఆరు మాసాల్లో లోన్ రీపేంట్ చేయాలి. కానీ, 17 మార్చిన రెండు కోట్ల 10 లక్షలు withdrawn by CA. ఇది ఆర్.బి.ఐ. గైడ్‌లైన్స్‌కి విరుద్ధం. డిపాజిట్ చేసిన దానికి కమీషన్ ఇవ్వడానికి రెండు కోట్ల పది లక్షలు పోతే ఆ బ్యాంకు బ్రతుకుతుందా. ఆ డిపాజిటర్లకు ఏమైనా ఇస్తారా? డి.ఐ.జి.ని వేస్తే ఎందుకు కనుక్కోలేదు.

మ. 12.50

డిఐజి వెంటనే ఎందుకు ఇన్వెస్టిగేట్ చేయలేదు? రూ. 5 లక్షలు విత్‌డ్రా చేయాలంటే ఆర్‌బిఐ పర్మిషను తీసుకోవాలి. అందువల్ల రూ. 4.95 లక్షలు తీసుకుంటారు. అటువంటివి రూ . 2.10 కోట్లు ... ఇందులో ఇక్కడ అకౌంటు బుక్‌లో ఉన్నాయి చూసుకోండి. ఇవన్నీ మేము చూడాలా? ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు కావాలి. ఇవన్నీ ప్రూవ్ చేయాలి కాబట్టి కమిటీ వేయండి. కమిటీలో అన్నీ ప్రూవ్ అవుతాయి. చార్మినార్ బ్యాంక్, వాసవీ బ్యాంక్ విషయాలన్నీ ప్రూవ్ అవుతాయి. డిజిపితో కృషి బ్యాంకు పాత్ర ఇవన్నీ ప్రూవ్ అవుతాయి. కాదని కాదు. ప్రాపర్టీస్ ఈ బ్యాంకులో పెట్టారా? మీది ఒక్కటే కాదు , చాలా మంది లోన్ తీసుకుని వెళ్లారు. అది కూడా 2 బ్యాంకులలోనూ ప్రాపర్టీలు పెట్టారు.

SRI ASADUDDIN OWAISI: Sir, there is a very famous Chinese saying that you have to slaughter a chicken to teach the monkey a lesson. But unfortunately you are not taking the example of any one here. The Hon'ble Chief Minister says that Andhra Pradesh is first in every thing. So also the Andhra Pradesh is first in white-collar offences. The Government has to define white-collar offences. The Government should not rely on the police officers. They are not lawyers and they do not know the intricacies of jurisprudence. The Government should better consult the Law Department and bring out an Act that should define as to what is white-collar offence. This measure will really help the Government in not only catching the offenders but also in ensuring that they will be convicted.

Secondly, I would like to know whether there is any connection between the collapse of Krushi Bank and Charminar Bank. Who is that I.P.S. Officer, whose son has taken more than Rs.10-00 crores from Krushi Bank while pressurizing the then Chairman of the Charminar Bank to deposit Rs.30-00 crores? Why this Government has nominated that person as the Member of the Wakf Board? What is your connection in that?

Thirdly, I had given all the figures of criminality. The national average is 166 and Andhra Pradesh is standing at 165. Let the Government take pride about it. Let the Government call for the meeting of any Mythri Committee. I will show as to how many of them are rowdysheeters and criminals. In the state of banks' collapsing, how many of officials of Registrar of Cooperative Society and how

many officials of R.B.I., were arrested? The Government has arrested only the Directors of the Banks. But what about these officials? Let the Minister for Home reply about it.

Lastly, I totally support the demand for the constitution of a House Committee. It will not demean the status of Hon'ble Home Minister or this Government. The Members of this august House will debate it in the Committee and true facts will come out and the Government can implement the recommendations of the House Committee.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి(కదిరి) :- అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం అయితే ఈ బ్యాంకుల మీద అన్ని చర్యలూ తీసుకుంటున్నది. కానీ ఇది కేవలం అరెస్టుల వరకు మాత్రమే పరిమితమై ఉంది. కొంతమంది డైరెక్టర్లు మేము లోను కట్టేస్తామని అన్నారు. ఆ విధంగా లోను కట్టడానికి ఫెసిలిటీస్ వారికి కల్పించండి అంటే యంత్రాంగం దానికి సరైన స్పందన ఇవ్వడం లేదు. ముఖ్యంగా వాసవీ బ్యాంకులో రూ. 21 కోట్లు లోన్స్ ఉన్న విషయం వాళ్లు వాస్తవమని చెబుతున్నారు. అదనపు ఆస్తుల సెక్యూరిటీ మీద పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. టైము బౌండు ప్రోగ్రాం ద్వారా సిద్ధంగా ఉన్నామని వారు చెబుతున్నారు. ఆల్ రెడీ 21 శాతం వడ్డీ ఉంది. కేవలం దానిని 15 శాతం కింద వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయమని వారు అడుగుతున్నారు. నేను ఎందుకు అడుగుతున్నా□ంటే కేవలం వారిని అరెస్టు చేస్తే, వారికి పనిష్మెంట్ పడుతుందేమోగానీ, డిపాజిటర్స్‌కు మాత్రం రక్షణ రాదు. డిపాజిటర్స్‌కు వడ్డీ మొత్తం కట్టడానికి సిద్ధంగా ఉన్నామని వచ్చినపుడు , కేవలం ఇదేదో కేసు పెట్టి వాళ్లను అరెస్టు చేయడం, హ్యుమిలేట్ చేయడం ద్వారా మాత్రమే ప్రభుత్వం లాభం పొందాలనే పరిస్థితి కాకుండా డిపాజిటర్స్ లాభం పొందాలంటే తప్పనిసరిగా వాళ్లతో నెగోషియేట్ చేసి అక్రాస్ ది టేబుల్ సాల్వ్ చేయగలిగితే బాగుంటుంది. వెంటనే ఆ విధంగా చేయగలిగితే అలా వెళ్లవలసిందిగా కోరుతున్నాన.

దీనిలో ముఖ్యంగా ఎవరైతే ఉద్యోగులు ఉన్నారో వారు మేజర్ పోర్షన్ కలిగి ఉన్నారు. అలాంటిది ఇంతవరకూ ఒక్క ఎంప్లాయీ మీద కూడా కేసు బుక్ చేయబడలేదు. అరెస్టు చేయలేదు. ఎందుకంటే టోటల్ ప్రాసెస్ చేసేది ఎంప్లాయీసే. ఇంకో విచిత్రం ఏమంటే డైరెక్టర్స్ రూ. 21 కోట్లు 21 శాతం వడ్డీతో తీసుకుంటే, ఈ ఎంప్లాయీస్ కేవలం 6 శాతం వడ్డీతో తీసుకున్నారు. 6 శాతం వడ్డీ కట్టవలసిన ఎంప్లాయీస్ కూడా ఈ రోజు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఇంతవరకు ఒక్క పైసా కూడా రికవరీ కావడం లేదు. వాళ్ల యొక్క సెక్యూరిటీలలో కూడా అనేక రకాలుగా ఉన్నాయి. అనేక రకాల అవకతవకలు కూడా ఉన్నాయి. అలాంటి ఎంప్లాయీస్ మీద ఇంతవరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ముఖ్యంగా డిపాజిటర్స్ ముందుకు వచ్చి మేము డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అరెస్టులు చేయడం కాదు. మమ్ములను అక్రాస్ ది టేబుల్ కూర్చో పెట్టండి . మాట్లాడదాము అంటే ఈ ప్రభుత్వం దాని మీద తగిన చర్యలు తీసుకోలేదు. కాబట్టి అలాచేస్తే బాగుంటుంది. వాసవీ బ్యాంకులో ప్రత్యేకించి వారు కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏ వ్యక్తి అయినా రూ. లక్ష దాటిన తర్వాత లోను తీసుకోవాలి అనుకుంటే అతని ప్రాపర్టీ ఉంది అనుకున్నా, పాస్ బుక్‌లో అతని యొక్క ప్రాపర్టీ మీద ఏ లోను తీసున్నారో దాని ఎంట్రీ ఉండాలి. అలాంటి దానికి వాల్యూ ఉంటుంది. ఆ విధంగా ఒక చట్టాన్ని చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంకా రెండు 304 లు ఉన్నాయి. మీరు కోపరేట్ చేయాలి. స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఇది జనరలైజ్ చేస్తే బాగుండదు. మీరు ఒప్పుకున్నారు. రెండు 304 లు. 74 కావాలన్నారు . స్పెసిఫిక్‌గా క్వశ్చన్స్ వేయండి. జనరలైజ్‌లో కూడా ప్రత్యేకంగా అడిగితే వారు జవాబు ఎలా చెబుతారు?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇప్పుడు ఏ ఒక్క వ్యక్తికి సంబంధించిన ఎట్రిబ్యూషన్స్ లేవు. ఇవి రోజు రోజుకూ పెరుగుతున్నాయి. నా హంబుల్ రిక్వెస్ట్ ఏమంటే, ఒకదాని తర్వాత ఒకటి ఈ విధంగా కేసులు వస్తున్నాయి. కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకు అంటూ ఒక దాని తర్వాత ఒకటి పోతున్నాయి. వీటిపై ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏ విషయాలు బయటకు వచ్చాయి? పోలీసు విచారణలో గానీ, లేక పోతే ఇతర విచారణలలో గానీ ఏమి తెలిసింది? అలా విచారించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? రోజుకు ఒకటి పెరుగుతున్నది. ఇప్పుడు ప్రుడెన్షియల్ బ్యాంకు వచ్చింది. మాటి మాటికి ఏదో ఒకటి వస్తున్నాయి. మీకు బాగా తెలుసు. వీటన్నింటినీ హౌస్ కమిటీ ద్వారా చర్చించడం వల్ల మనం కనీసం ఆ విషయాలను గురించి హౌస్ కమిటీ ద్వారా అన్నా చెబుతాము. ఎందుకంటే రోజు రోజుకూ ఈ విధంగా అవకతవకలు పెరిగిపోతున్నాయి. ఇది ఎలా ఉందంటే ' జరాసంధుని తుంచి వేస్తే అతుక్కున్నట్లు ' గా ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయి. నేననేదేమంటే హౌస్ కమిటీ వేస్తే నష్టం లేదు. వ్యక్తులు ఎవరి మీదా ఎట్రిబ్యూట్ చేసుకోవలసిన అవసరం లేదు. తప్పు ఎవరి వైపు నుంచి జరిగిందో చూడాలి. ఇలాంటి విషయాలు పరిశీలించాలి. ఈ రోజు వాసవీ బ్యాంకు కావచ్చు. ప్రుడెన్షియల్ బ్యాంకు కావచ్చు, మరొకటి మరొకటి కావచ్చు. దీని వెనకాల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. వాస్తవంగా పని చేయడం లేదు. అందుచేత రోజురోజుకూ ఈ విధంగా అక్రమాలు పెరిగిపోతున్నాయి. తరగవలసింది పోయి పెరుగుతున్నాయంటే ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి ఉంది. అందువల్ల పెరుగుతున్న వాటి గురించి హౌస్ కమిటీ వేయండి. పరిశీలన చేసి ఇంకా ఏమైనా ఉంటే ఫ్యాక్ట్స్ మనం చెప్పడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రఘువీరా రెడ్డి గారూ మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి. జనరలైజ్ చేయకండి.

డా. ఎన్. రఘువీరా రెడ్డి :- అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్స్ మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. గత అసెంబ్లీలో మా గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు జపాన్ లైఫ్ హెల్త్ ప్రొడక్ట్స్ గురించి అడిగినప్పుడు మంత్రి గారు It is under consideration అన్నారు. ఇన్వెస్టిగేషన్ ప్రోగ్రెస్‌లో ఉంది అన్నారు. దీనిలో ఆర్‌బిఐ రిపోర్టు ఇచ్చింది. చాలా క్లియర్‌గా ఉంది. వీళ్ల మీద చీటింగ్ కేసు రిజిస్టర్ చేయమని, అంతే కాకుండా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 6 సెక్షన్స్ కింద వీళ్ల మీద కేసు పెట్టాలని చెప్పడం జరిగింది. మిగిలిన అన్ని రాష్ట్రాలలో కూడా ఇదే విధంగా వాళ్లు చీట్ చేస్తే ఈ మాగ్నెటిక్ హెల్త్ బెడ్స్ మీద అన్ని రాష్ట్రాలలో కూడా వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకున్నారు. అరెస్టు చేశారు. ఈ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే దాదాపు రూ. 100 కోట్లు వాళ్లు అమ్మి సొమ్ము చేసున్నారు. చాలా మంది అమాయకులను దోచుకున్నారు. అయినా ఈ మాగ్నెటిక్ బెడ్స్ మీద ఈ రోజు కూడా వాళ్ల బిజినెస్ కంటిన్యూ అవుతున్నది. మిగిలిన అన్ని రాష్ట్రాలలో వారిని అరెస్టు చేసి కేసులు పెట్టడం ఏమిటి? ఇక్కడ కొనసాగడం ఏమిటి? ఇతర రాష్ట్రాలలో టోటల్‌గా వారి వ్యవహారాలను స్టాప్ చేయడం జరిగింది. మీరు గత సంవత్సరం ప్రోగ్రెస్‌లో ఉంది అని చెప్పిన తర్వాత , ఈ సభలో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకూ వారిపై చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏమిటి? ఇంకా వాళ్లు వాళ్ల బిజినెస్ కంటిన్యూ చేస్తున్నారు. ఇల్లీగల్ యాక్టివిటీస్‌ను గురించి మీరు క్లారిఫై చేయాలి. రెండవ విషయం ఈ ప్రపంచంలో అమెరికన్ ప్రెసిడెంట్ జార్జి బుష్ గారి తర్వాత చాలా బాధపడుతున్న వారు ఎవరంటే దేవేంద్ర గౌడ్ గారే సార్.

మ.1.00

ఎందుకంటే బిల్‌లాడేన్ పట్టుకోడానికి జార్జీబుష్‌గారు చాలా కష్టపడ్డారు పాపం, దొరకడం లేదు, దేవేందర్‌గౌడ్‌గారు కూడా కృషి బ్యాంక్ చైర్మన్ వెంటకేశ్వరరావును పట్టుకోడానికి బాధపడుతున్నారు, కాని దొరకడంలేదు.వారి ఇద్దరిని ఎవరు కాపాడాలో నాకు అయితే అర్ధం కావాడం లేదు. మంత్రిగారి సమాధానం పేలవంగా వుంది. నేను ఏమి చేయగల్గుతాను, మీరు నామీద పెడుతున్నారు. వైట్‌కాలర్ అఫెన్సుకు అంతా నేనా, మా వాళ్లు చాలామంది మంత్రులు, శాఖలు ఉన్నాయి అంటున్నారు. వీళ్లలో సమన్వయం లేదని నాకు అనిపిస్తుంది. మాకు ఉన్న భావన ఏమంటె తెలుగుదేశం పార్టీలో ఏదైనా అవకాశం వస్తే

చంద్రబాబునాయుడుగారు తరువాత దేవేంద్రగౌడ్‌గారే ముఖ్యమంత్రి అవుతారు అని చాలా మంది అనుకుంటున్నారు. (కాగితం వెంకట్రావును ఉద్దేశించి, నీవు తొందర పడవద్దు, ఏదైనా అవకాశం వస్తే అన్నాను, కూర్చో, కూర్చో) ఈ విధంగా సమన్వయం లేకుండా, బాధ్యత లేకుండా, కలెక్టివ్ రెస్పాన్సుబులిటి మాకు లేనేలేదు అని మాట్లాడితే ఇది హైలీ ఎర్రరెస్పాన్సుబుల్, డిఫాల్టర్‌గా ఉన్న అతన్ని ప్రుడిన్షియల్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా వేశారు.

(అంతరాయం)

గౌరవ శాసన సభ్యులు మైసూరారెడ్డిగారు అడిగారు. ప్రుడిన్షియల్ బ్యాంక్‌కు సంబంధించి కిషన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంటు, వారు ఇన్‌వాల్వు అయినారు, మీ బ్రదర్ అశోక్‌కుమార్‌గౌడ్, ఇన్‌వాల్వు అయినారు, మీరు కూడా ఒప్పుకున్నారు, పేపర్లో కూడా వచ్చింది. లేని ఆస్థిని చూపించి డబ్బు తీసుకున్నారు, అది తప్పే. ఒక ప్రక్క మీరు పోలీసును పంపుతున్నారు, కాని అమాయకులకు న్యాయం జరగడం లేదు, కొన్ని కేసులు పెట్టినా, అందువల్ల నేను అడుగుతున్నాను . వీటి అన్నిటి మీద వాచ్‌డాగ్‌లాగా ఉండడానికి వాస్తవాలు బయటకు రావడానికి, దీనికి డిఫనిషన్ కూడా తెలియదన్నారు, ఒక డిఫనిషన్ తయారు చేయడంతో మొదలుకొని వైట్ కాలర్ అఫెన్సులు జరుగుతున్నాయి , దానికి ఒక పరిష్కారం మార్గాన్ని ఈ ప్రభుత్వానికి పకడ్బందిగా పరిష్కారం సూచించడానికి, ఈ రాష్ట్రంలో లక్షలాదిమంది అమాయకులు, పేదవాళ్లు, మధ్యతరగతి వాళ్లు , వాళ్ల జీవితాలు నాశనం అయిపోతున్నాయి. వాటిని పరిరక్షించడానికి ఒక హౌస్ కమిటి వేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, ఎంఐఎం సభ్యులు మాట్లాడుతూ దీనికి డెఫినిషన్ కోసం లా డిపార్టుమెంటును రెఫర్ చేయించాలని చెప్పారు. పోలీస్ కంటే కూడా Law Department can define fine అని చెప్పి వారు చెప్పారు. ఎందుకంటే పెరుగుతున్న రకరకాలైన నేచర్‌ను బట్టి, తప్పనిసరిగా మేము లా డిపార్టుమెంటును కన్సల్టు చేస్తాము అని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ అడ్వాన్సుమెంటు గురించి కొన్ని క్వొశ్చన్సు రైజ్ చేశారు. ఎసెట్సు లేకుండా ఎట్లా తీసుకున్నారని వారు చెప్పడం జరిగింది. The definition itself is not enough. It requires lot of changes in the Act and a new Act may be required. ఏమి జరిగింది? ఏమి జరుగుతావుంది అనేది సమాచారం కూడా సాధ్యం కాదు. ఇంతకుముందే పార్థసారధిగారు చెప్పినట్టు ఒక ఆఫీసరును అపాయింటు చేశారు, ఆఫీసర్‌ను అపాయింటు చేసిన వెంటనే ఆఫీసర్ దాంట్లో టోటల్‌గా టోటాల్టీకి వెళతారు. నిన్న ప్రెస్‌లో కూడా చూశాము. ఇంతకుముందు ఒకసారి ఆఫీసర్‌ను వేశారు మళ్లీ మార్చారు. ఇద్దరు ఆఫీసర్లను చేంజి చేశారు అనేది కూడా వాస్తవంకాదు. శ్రీ జగనాథ్ అనే ఆఫీసర్‌ను వేసినట్టు మంత్రిగారు చెబుతున్నారు. అధికారి వెళతారు. వివిధ బ్యాంక్‌లో ఏవిధంగా చేశారు ఏవిధమైన ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. అది కూడా వాట్ ఈజ్ రికవరీ, దీనికి బాధ్యులు ఎవరు ఎసెట్సు ఏ విధంగా ఉన్నాయి, these kinds of details -- ఆ డిటైల్సులోకి ఆఫీసర్ వెళతారని మీకు తెలియచేసుకుంటున్నాను. దీనికి సంవత్సరాలు కూడా అవసరం లేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. నరసింహయ్యగారు, మైసూరారెడ్డిగారు హౌస్‌కమిటి అడగడం జరిగింది. జపాన్‌లైఫ్ గురించి అడిగారు, అది కూడా 5 కేసులు బుక్ చేశారు because it is not only in our state దేశం మొత్తంలో వీళ్ల యాక్టివిటిస్ ఉన్నాయి, కనుక కొంత ఇన్‌వెస్టుగేషన్ డిలే అవుతుందని చెప్పి మీద్వారా తెలియచేసుకుంటున్నాను. వీటి పైన వారు హౌస్ కమిటి అంటున్నారు. స్పెసిఫిక్‌గా ఒకసారి చూస్తే రకరకాలైనటువంటి అనేక ఇష్యూస్ దీంట్లో ఇన్‌వాల్వు అవుతున్నాయి.సిఐడి ఎన్‌టైర్ పోలీస్ డిపార్టుమెంటు, ఇంతపెద్ద పోలీస్ డిపార్టుమెంటు ఉండి కొన్ని వందలాదిమంది పోలీస్ అధికారులు పనిచేస్తావున్నారు. It is a wide subject. ఆ విధంగా మొత్తం అన్నీ బ్యాంకులు, ఇంత పెద్ద యంత్రాంగం అది కూడా కంప్లీట్‌గా పని చేస్తే కేస్ బై కేస్ మొత్తం ఇన్‌వెస్టుగేషన్ చేస్తున్న సందర్భంలో I do not think that House Committee can do much about it.
ఆ విధంగా జనరల్ పాలసీలో జనరల్ పాలసీలో ఫ్రేమ్‌వర్కు చేయగల్గుతుంది. ఆ విధంగా మనం స్పెసిఫిక్ చేయగల్గుతాము తప్పా ఇలాంటి వైట్ కాలర్ క్రైమ్ -- where hundreds of people, అధికారులు ఇంత పెద్ద ఎత్తున ఇన్‌వెస్టుగేషన్ ప్రాసెస్

మిషనరీ ఉన్నప్పుడు I do not know what kind of contribution can a House Committee make చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. సజిషన్సు ఇవ్వండి ఆ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయడానికి మీయొక్క వ్యాల్యుబుల్ సజిషన్సు మేము తీసుకుంటాము మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఓవైసీగారు చెప్పినట్టు క్రైమ్స్ తగ్గిస్తున్నటు చెప్పానని మీరు చెబుతున్నారు. నేను చెప్పాను. It cannot be a void. చాలా గ్యాప్ వుందని నేను చెప్పాను. But there is a decreasing trend comparatively in all India. మనం దాంట్లో చాలా ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేస్తున్నాము. కనుకే దానియొక్క ట్రెండ్ తగ్గింది, తక్కువ ఉండవచ్చు, కానిఓవర్ ఆల్ మాత్రం తగ్గాయని మీ ద్వారా తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మ.1.10**

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, దాదాపుగా ఈ హౌస్‌లో వున్న ప్రతిపక్షాలన్నీ ఈ వైట్ కాలర్ నేరాలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి ప్రస్తుతమున్న చట్టాలు సరిపోవడం లేదని అందువల్ల వాటి స్థానంలో అవసరమైతే వున్న చట్టాలకు మార్పులు చేయడమో లేకపోతే కొత్త చట్టాలు చేయాలనో చెప్పడం జరిగింది. మంత్రి గారు కూడా ఈ వైట్ కాలర్డ్ ఆఫెన్సెస్ పెరిగాయని వారికి సంబంధించి డెఫినెషన్ సరిగా లేదనికూడా ఒప్పుకున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా లక్షలాది మంది డిపాజిటర్లుతమ డబ్బులను రియల్ ఎస్టేట్స్, కోఆపరేటివ్ బ్యాంకులు మొదలైన వాటిలో తమ ఉంచి వారు చేసే మోసాల వల్ల దానిని తిరిగి పొందలేక నష్టపోతున్నారు. ఈవెన్ కొన్ని ఐ.టి కంపెనీస్‌కి సంబంధించిన డిపాజిటర్స్ కూడా పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుంది. అసలు ఈ క్రైమ్స్ చేసే వారి సంఖ్య ఈ మధ్యకాలంలో బాడీ అఫెన్సెస్ చేసే వారిసంఖ్య కంటే కూడా ఇవి పెరిగిపోతున్నాయి. ఇటువంటి కేసులను పోలీస్ స్టేషన్లకు వెళ్లి కంప్లెయింట్ చేసినా సరిగ్గా పట్టించుకోవడం లేదు. అసలు ఎఫ్.ఐ.ఆర్‌ల లోనే కేసులను రిజిస్టర్ చేయడానికే లెక్కలేని పరిస్థితి ఉంది. వీటి సంఖ్య విపరీతంగా పెరగడం వల్ల ఇవి కోర్టులవరకూ వెళ్లడానికికూడా నోచుకోవడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల పెరుగుతున్న ఈ కేసుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని కనీసం రెవెన్యూ డివిజన్ స్థాయిలోనే ఇటువంటి కేసులను విచారించడానికి ప్రత్యేక కోర్టులను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. రోజురోజుకి విస్తరించుకుంటూ పోతున్న ఇటువంటి నేర ప్రవృత్తి గల వ్యక్తుల వలన సామాన్య ప్రజలు ఎన్నో విధాలుగా తమ ధనాన్ని విలువైన ప్రాణాలనుకూడా కోల్పోతున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. కాబట్టి ఇటువంటి విషయాలన్నింటిని కూలంకషంగా చర్చించడానికి హౌజ్ కమిటీ వేయవలసిన అవసరం చాలా ఉంది. ఆవిధంగా హౌజ్ కమిటీ వేసినట్లయితే ఇటువంటి క్రైమ్స్ పట్ల ఇతర రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అక్కడ ఉన్న లెజిస్లేషన్ ఏమిటి? మనం కూడా ఎటువంటి లెజిస్లేషన్ తీసుకురావాలి అన్న విషయాలను సమగ్రంగా చర్చించడానికి వీలు ఉంటుంది. ఈ క్రైమ్స్ ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నప్పటికీ, ఇదే హౌజ్‌లో ప్రతి సంవత్సరం ఈ వైట్ కాలర్డ్ అఫెన్సెస్ గురించి ఏదో సంధర్భంలో చర్చించుకోవడం జరుగుతున్నప్పటికీ దీని వలన ఎటువంటి ప్రయోజనం కలగడం లేదు కాబట్టి, ఇటువంటి నేరాలను కఠినంగా అణచివేయడానికి హౌజ్ కమిటీ వేయవలసిన అవసరం ఉందని చాలా మంది చాలా గట్టిగా చెబుతున్నారు. మేము కూడా చాలా గట్టిగా కోరుతున్నాము. దయచేసి మీరు హౌజ్ కమిటీకి ఒప్పుకోవాలని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ టి. దేవందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవప్రతిపక్ష నాయకులు ఇతర సభ్యులు ఒక విషయం గమనించాలి. ఇక్కడ హౌజ్ కమిటీ వేయడానికి మనం కొన్ని ఇష్యూస్ గమనించవలసి ఉంటుంది. ఇటువంటి కేసులకు సంబంధించి మేము ఎప్పటికప్పుడు బ్రాడర్‌గా మరియు ప్రాపర్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అధ్యక్షా, నాకు తెలియక అడుగుతాను. యాక్టును డిఫైన్ చేయడానికి హౌస్ కమిటీ కావాలా అధ్యక్షా, అటువంటి క్రైమ్‌కి సంబంధించిన విషయాలను ఇన్‌వెస్టిగేషన్ చేయాలనుకుంటే శాసనసభలో ఉన్న 294 మంది ప్రతిరోజూ కూర్చున్నా సమయం సరిపోదు. వీటికి సంబంధించి సి.ఐ.డి విభాగంలో కొన్ని వందల మంది ప్రత్యేకించి ఇవే కేసులకు సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్‌లో రాత్రిపగలు పని చేస్తున్నా వారికే టైం సరిపోవడం లేదు. హౌజ్‌కమిటీ వేస్తే శాసనసభ్యులకు ఆవిషయాలకు సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్ కు ఎక్కడ టైం సరిపోతుంది? ఇటువంటి

విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలో మీరు మాకు సలహాలు ఇవ్వండి. ఇటువంటి క్రైమ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల పై ఇమ్మీడియట్‌గా,ఎఫెక్టివ్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. ఇటువంటి కేసుల విషయంలోఏదైనా పొరపాటు జరిగినా వెంటనే దానిమీద స్పందించి చర్య తీసుకోవడం జరుగుతున్నది. ఇటువంటి అఫెన్సెస్‌కి సంబంధించి మీరు ప్రభుత్వానికి ఏ విధమైన సలహాలు ఇచ్చినప్పటికీ వాటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, మనకు రెంట్ కంట్రోల్ యాక్ట్ వున్నది. ఇళ్లు ఖాళీ చేయించడానికి పోలీసుల సహాయం తీసుకుంటున్నారు. అలాంటి సివిల్ కేసుల విషయంలో కూడా పోలీసులను వినియోగించవలసివస్తున్నది. అలాంటి యాక్ట్‌ల గురించి కూడా గౌ.సభ్యులు తగిన సలహాలను ఇచ్చినట్లయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు చేయడానికి మళ్లీ ఇదే హౌస్‌లో దాన్ని పెట్టడం జరుగుతుంది. అప్పుడు ఇదే సభ్యులు దాని గురించి చర్చించవలసివస్తుంది. దానిని సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నాను. అటువంటి యాక్ట్‌కి సంబంధించి గాని లేదా మరే ఇతరమైన ఇటువంటి ఘరానా నేరాలకు సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకొని వాటి ప్రకారం చట్టంలో తగిన మార్పు తీసుకురావడం జరుగుతుంది. అటువంటి సందర్భంలో ప్రభుత్వం శాసనసభ్యులందరినీ సలహాలు కోరుతుంది. వారిచ్చిన సలహాలను తప్పకుండా అందులో పొందుపరచడం జరుగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ వైట్ కాలర్డ్ అఫెన్స్‌కి సంబంధించి ప్రభుత్వం చాలా ప్రాంప్ట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. ఇందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారి మీద తప్పకుండా యాక్షన్ తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని ఈ శాసనసభకు నేను హామి ఇస్తున్నాను.

డా. యం .వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, కొన్ని వందల మంది ఈ వైట్ కాలర్డ్ నేరాలను అరికట్టడంలో పనిచేస్తున్నారని మంత్రి గారు చెబుతున్నారు. కనీసం ఒక కేసులోనైనా ఒకరినైనా అరెస్ట్ చేశారా? ఒక కేసులోనైనా డిపాజిటరుకు డబ్బు ఇప్పించారా? ఇటువంటి విషయాలలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఇటువంటి విషయాలలో పూర్తిగా రాజకీయ జోక్యం ఉందని మా ఆరోపణ. కాబట్టి ఇటువంటి విషయాలలో వైఫల్యం చెందడంలో అది అధికారుల లోపమా లేక ప్రభుత్వ లోపమా లేకపోతే రాజకీయ జోక్యమా అనే విషయాలు అందరికీ తెలియవలసిన అవసరం వుంది. కాబట్టి అలాంటివిషయాలను కూలంకషంగా చర్చించడానికిఇప్పుడు సభా సమయం సరిపోదు కాబట్టి వాటిని క్షుణ్ణంగా చర్చించాలంటే ఒక హౌజ్ కమిటీని వేయండి. అటువంటి విషయాలను చర్చించడానికి ఇక్కడ సమయం సరిపోదు. ఇప్పటికే, ఈ విషయం పై చర్చించడానికి గంటకు పైగా సమయం అయిపోయింది. ఇంకా 74 కూడా తీసుకోవలసి ఉందంటున్నారుకాబట్టి దీనిపై పూర్తిగా చర్చించడానికి సభ యొక్క సమయం సరిపోదు. అందువల్ల, అలాంటి విషయాలను కూలంకషంగా చర్చించడానికి హౌజ్ కమిటీ వేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవందర్ గౌడ్: స్పీకర్ సర్, మేము వీటి పైన సరైన యాక్షన్ తీసుకోలేదంటున్నారు, ఎవరిని అరెస్ట్ చేయలేదని అంటున్నారు. మేము ఎంతో మందిని అరెస్ట్ చేసి ఎంతో ప్రాపరిటీని కాన్ఫిస్‌కేషన్ చేయడం జరిగింది. ఎన్నో ప్రాపరిటీస్ సీజ్ చేయడం జరిగింది. ఎంతోమంది డిపాజిటర్లకు డబ్బు రిటన్ చేయించడం జరిగింది. అదే విధంగా ఎంతో మందికి ఇన్సూరెన్స్ అమౌంట్ ఇప్పించడం జరిగింది. ఎక్కడా ఏ గవర్నమెంట్‌లోనూ, చేయని విధంగా Very effective action తీసుకోవడం జరుగుతున్నది. ఇంత ప్రాంప్ట్‌గా మేము యాక్ట్ చేయడం జరుగుతున్నప్పటికీ మీరు ఏదో ప్రచారం కోసం మాట్లాడితే నేను జవాబు చెప్పలేను కాని దీనిని డిఫైన్ చేయడానికి హౌజ్ కమిటీ అవసరమా అధ్యక్షా? అసలు హౌస్ కమిటీ వేయడానికి ఏమని టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఇవ్వాలి? ఆ రెఫరెన్స్‌ను డిఫైన్ చేయడానికి హౌస్‌కమిటీ వేయాలనడం ఏమాత్రం సమంజసం కాదు. కాబట్టి దీనికి హౌజ్ కమిటీ అవసరం లేదని నేను తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇంత విషయం జరిగినా కూడా రాష్ట్రంలో లక్షలాది మంది అమాయకులైన మిడిల్ క్లాసు, లోయర్ క్లాసు వాళ్లు డిపాజిట్లు చేసి తమ డబ్బును తిరిగి పొందడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా, ఒక వైపు నేరాల సంఖ్య పెరుగుతున్నది కాబట్టి మేము హౌజ్ కమిటీ వేయమని కోరడం జరిగింది. అదేవిధంగా దానిని అరికట్టడానికి సంబంధించి తీసుకోవలసిన చర్యలను కూలంకషంగా చర్చించడానికి గాను హౌజ్ కమిటీ వేయమని గట్టిగా కోరినప్పటికీ ప్రభుత్వం ఒప్పుకోనందుకు నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నాది.

**( సభలో ఉన్న కాంగ్రెస్ శాసనసభ్యులందరూ వాకౌట్ చేశారు)**

SRI ASADUDDIN OWAISI: Sir, this august House had discussed these issues so many times. Many retired people have been duped by these financial institutions. Many Co-operative Banks have duped so many people, but it is unfortunate that not a single official of these banks has so far taken to task. No action has been initiated against them. My question is what is the use of having a mere discussion in this august House, when it is not supported by a concrete action. When so many people are duped of their hard-earned money, the Government is only confining its role as a mere spectator. Our party is dissatisfied with the attitude of the Government. Hence, we are registering our Protest and staging a walk out.

**( The MIM Party Members then staged a Walk-Out from the House)**

**మ.1.20**

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఆయిదారు వందల మంది ప్రతిరోజూ రాత్రింబగళ్లుపనిచేసి ఈ నేరాలను అరికట్టడం జరుగుతుందని చెబుతున్నారు. అదే విధంగా హౌజ్ కమిటీ వేసినట్లయితే హౌజ్ కమిటీ సూచనల మేరకు వారు కూడా తమ పనులను కో-ఆర్డినేట్ చేసుకొని మరింత బాగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని దానికి గాను హౌజ్ కమిటీ వేయమని అడుగుతున్నాము. ఈరోజు లక్షలాది మంది ప్రజలు తమ చిన్నచిన్న మొత్తాలను పొదుపు చేసుకొని దాచుకుంటుంటే వాటిని ఎక్కడికక్కడ భోంచేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని దానిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైనదని కాబట్టి ఆ విషయాలను కూలంకషంగా పరిశీలించడానికి హౌజ్ కమిటీ వేయాలని ప్రతిపక్షాలన్నీ కోరుకున్నప్పటికీ కొన్ని వందల మంది ఈ పనిలో నిమగ్నమైనా సాధించని దానిని సాధించడానికి హౌజ్ కమిటీకి ఏ విధంగా సాధ్యమవుతుందని మంత్రిగారు హౌజ్ కమిటీ వేయడానికి ఒప్పుకోకుండా ఉన్నందుకు, చిన్న చిన్న మొత్తాలు పొదుపు చేసుకునే బీద ప్రజానీకానికి దగా చేస్తున్న వారిని పట్టుకోవడంలో తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడం తప్ప మరొకటి కాదు. హౌజ్ కమిటీ వేయమని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరం . హౌజ్ కమిటీ వేస్తే ఎక్కడ తమ తప్పిదాలు బయట పడతాయో అని ఆపుతున్నట్లు కనబడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం హౌజ్ కమిటీ వేయనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

**( సి.పి.యం సభా పక్ష నాయకులు శ్రీ నోముల నర్సింహయ్య గౌరవ సభ్యులు శ్రీ సున్నం రాజయ్య సభ నుంచి వాకౌట్ చేశారు)**

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వారు అడిగినదానికి అన్నింటికీ కూడా నేను జవాబు చెప్పాను. వారు హౌజ్ కమిటీకి డిమాండ్ చేస్తే హౌజ్ కమిటీ వేయడానికి అవసరం లేదని ఆ విషయంలో ప్రభుత్వం ప్రాంప్ట్‌గా యాక్షన్ తీసుకుంటుందని చెప్పడం జరిగింది. ఈ రోజు ఈ బ్యాంకులకు సంబంధించి ఎన్నో విషయాలు బయటకు వస్తున్నాయి. వాటన్నింటి గురించి మాకు అందిన కంప్లయింట్ మేరకు ఎప్పటికప్పుడు స్పందించి ప్రాంప్ట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఇటువంటి విషయాలలో ఎవరు పాల్గొన్నా వాళ్లను వదిలేదు లేదు. అటువంటి వారిని ఎవరినీ కాపాడే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఇటువంటి విషయాలలో

వారిచ్చిన సలహాలన్నింటిని పాటించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా వారు చెప్పినట్లు చట్టానికి ఏ విధమైన మార్పులు తీసుకురావాలో అలాంటి మార్పులన్నీ తీసుకురావడం జరుగుతుంది. ఇలాంటి విషయాలలో నేను ఎప్పటికప్పుడు యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నప్పటికీ వారు ఏదో ప్రచారపు ఎత్తుగడగా వాకౌట్ చేయడం I strongly condemn this. వారు ఎలాంటి సూచనలిచ్చారో వాటినన్నింటిని పరిగణనలోకి తీసుకొని యాక్టులో అవసరమైన మార్పులు తీసుకొస్తామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. DEPUTY SPEAKER: The second 304 and Rule 74 posted in the agenda have been Postponed. Now, discussion on Demands.

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **XXX (30)** | – | సహకారం |
| అభ్యర్థన నెం. **XXVII (27)** | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. **XXXVIII (38)** | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXVIII(28)** | – | పశుసంవర్థన, మత్స్యాగారములు |

శ్రీ ఎమ్. వెంకట సుబ్బయ్య(రేపల్లె): అధ్యక్షా, ఈరోజున వ్యవసాయ డిమాండ్ల మీద చర్చించడానికి అవకాశం కల్పించినందుకు నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో గత నాలుగైదు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టితో రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రకృతి కలసిరాకపోవడం వల్ల వ్యవసాయరంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ఈరోజున మన వ్యవసాయ రంగంలో లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించి మన వ్యవసాయ శాస్త్రవేత్తలు కాని, అధికార యంత్రాంగం కాని ప్రతి మండలానికి సాంపుల్ ఆన్ ఫార్మ్ డెమాన్‌స్ట్రేషన్ చేసి ఆధునిక విజ్ఞానంతో రైతులను ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది. గతంలో రైతులు ఎక్కువ నీరు పెట్టి ఎక్కువ పంటలు పండించాలనే ఆలోచనతో నీటిని ఎక్కువగా వృధా చేయడం జరిగింది. కాని, గత సంవత్సరం మన రాష్ట్రంలో ఉన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు తక్కువగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితులలో తక్కువ నీటితోనే ఎక్కువ పంటలు, నాణ్యమైన ఉత్పత్తి చేయడం జరిగింది. వంద ఎకరాలకు వచ్చే నీటిని గత సంవత్సరం నూట డెబ్బై ఎకరాల దాకా వచ్చేలాగ వాడుకొని నీటిని ఆదా చేయడం జరిగింది. ఈ విధంగా రైతులకు తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించే విధంగా వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో పూర్తిగా అవగాహన కల్పించడం వల్ల తక్కువ వర్షాలు వచ్చిన ఎక్కువ ఏరియాలో పంటలు పండించే నేర్పు అలవడింది. అదే విధంగా ఈరోజున వెటర్నరీ మరియు అగ్రికల్చర్ డెమాన్‌స్ట్రేటర్ల ఉద్యోగాలు చాలా సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. వాటిని తక్షణమే భర్తీ చేసి రైతులకు సకాలంలో సరైన సలహాలు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రతి జిల్లాకు ఒక అగ్రికల్చర్ ఆఫీసరును అదే విధంగా కనీసం రెండు వందల హెక్టార్ల పరిధికి ఒక ఒక ఎం .ఎ.ఒ ను నియమించవలసిన అవసరం ఉన్నది. అలాగే, వ్యవసాయానికి సంబంధించి రైతులకు కేవలం గిట్టుబాటు కల్పించడం ద్వారా వారు టౌన్‌లకు వలస పోకుండా నివారించవలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా వారు టౌన్లకు వలస పోతే టౌన్లలో స్లమ్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. అప్పుడు ప్రభుత్వం ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది. అదే విధంగా ఇన్సూరెన్స్‌కి సంబంధించి విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకొని చేయాలి. కాని, ఈరోజున ఇన్సూరెన్స్ కంపెనీలు జనాభాలో 70 శాతం వరకు ఉన్నా రైతులకు ఇన్సూరెన్స్ చేసే విషయంలో తుఫానుల వల్ల వరదల వల్ల రైతుల పంటలకు నష్టం జరిగితే ఆ నష్టపరిహారం చెల్లించడం వల్ల తమ కంపెనీలకు నష్టం వాటిల్లుతుందన్న ఉద్దేశ్యంతో రైతులకు ఇన్సూరెన్స్ చేయడానికి ముందుకు రావడం లేదు. నాచురల్ కలామిటీ జరిగినప్పుడు రైతులను ఆదుకోవడానికి వేల కోట్ల రూపాయలు భరించడానికి రాష్ట్రప్రభుత్వం ఒక్కటే భరించజాలదు. అలాంటి సంధర్భాలలో దీనిని ఒక జాతీయ కార్యక్రమంగా తీసుకొని కేంద్రప్రభుత్వం కాని

రాష్ట్ర ప్రభుత్వం కాని ప్రతి రైతు ప్రీమియం కట్టేలాగ చర్యలు తీసుకున్నట్లయితే నాచురల్ కలామిటీ వచ్చినప్పుడు అది రైతులకు ఉపయోగపడుతుంది. ఈరోజున WTO పరిధిలోకి 146 దేశాలు చేరడం జరిగింది. అందువలన ఇంపోర్ట్ టాక్స్ ఎక్కువ వేసి మన రైతులను ఆదుకోడానికి గాను చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు అమెరికా లాంటి దేశాలు ఇంపోర్ట్ టాక్స్ ఎక్కువ వేయడం ద్వారా తమ రైతులను ఆదుకోవడం జరుగుతున్నది. కాబట్టి అలాంటి పద్ధతిలో మన దేశంలో కూడా వీలైనంత ఎక్కువగా టాక్స్ వేసి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా, మన రాష్ట్రంలో రొయ్యల సాగుకు సంబంధించి మూడు వేల కోట్ల పైచిలుకు విదేశీ మారకద్రవ్యం రొయ్యల సాగుపై వస్తున్నది. అయినప్పటికీ వారికి ప్రభుత్వం అస్యూర్డ్ వాటర్ కల్పించకపోయినా సముద్రం నీటితో వారు రొయ్యల సాగు చేస్తున్నారు. అయినప్పటికీ వారికి నీటి పన్ను వేయడం సమంజసం కాదు. కాబట్టి వారి నీటి పన్నులో రాయితీ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా రొయ్యల సాగుకు సంబంధించి కరెంటుకు సపరేట్‌గా ఒక స్లాబ్ పెట్టి వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. రొయ్యల సాగు మన రాష్ట్రంలో బాగా సాగుతున్నది కాబట్టి దానికి సంబంధించి నకిలీ విత్తనాలు, నకిలీ మందుల బెడద నుండి వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. ఈరోజున వాటికి సంబంధించిన మందు ఒక లీటరుకు వెయ్యి రూపాయల వరకు వుంది కాబట్టి నకిలీ మందుల వల్ల ఆ పరిశ్రమ తీవ్రంగా దెబ్బతింటుంది. దీనిని అరికట్టడంలో ప్రభుత్వం నామమాత్రమైన చర్యలు చేబడుతుంది. అలా కాకుండా దీనిని సీరియస్‌గా తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించిన విత్తనాలను ఎవరికి వారే సేకరించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులే ఆ విత్తనాలను జనరేట్ చేసుకోడానికి వీలుగా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. పాడిపరిశ్రమకు సంబంధించి ఈరోజు అనేక మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పాడి పరిశ్రమను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవలసిన అవసరం ఉంది. అలాగే, 70 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని గిట్టుబాటు చేసే విధంగా ప్రభుత్వం ప్లాన్ చేయాలి. వారు పండించిన పంటలను మార్కెట్ యార్డులో విక్రయించుకోడానికి వారికి గోడౌన్స్ సౌకర్యం తక్కువ ధరకే కల్పించాలి. అదే విధంగా ఈనాడు రైతులకు కో-ఆపరేటివ్ బ్యాంక్స్ గాని కమర్షియల్ బ్యాంక్స్ గాని ఇచ్చే లోన్స్ 11 శాతం మాత్రమే ఇవ్వడం వల్ల అది సరిపోక వారు ప్రయివేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు లోన్లు తీసుకుంటున్నారు. అలా కాకుండా వారికి ప్రస్తుతం ఉన్న 11 శాతం నుండి 22 శాతం వరకు లోన్లను పెంచవలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా పెంచినట్లయితే వారు ప్రయివేటు వ్యక్తుల వద్ద అధిక శాతం వడ్డీకి లోన్లు తీసుకోకుండా ఉండడానికి వీలు ఉంటుంది.

మ.1.30

ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోఆర్డినేట్ చేసుకుని రైతు సోదరులకు ఎక్కువ మొత్తంలో రుణాలు ఇచ్చేలా దాన్ని 22 శాతానికి పెంచడానికి ప్లాన్ చేయాలని కోరుతున్నాను. ఈరోజు మన రాష్ట్రంలో 23 లక్షల వ్యవసాయ మోటార్లున్నాయి. మహారాష్ట్ర తర్వాత మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఇవి వున్నాయి. వ్యవసాయానికి చెప్పిన విధంగా 9 గంటల పాటు కరెంటు ఇవ్వలేకపోయినా పంటలు నష్టపోకుండా, రైతులను ఆదుకోవడానికి ఏడు గంటల పాటు కరెంటు ఇవ్వడానికి ప్రభుత్వం తన శాయశక్తులా కృషి చేస్తోంది. ఈరోజు చాలా వరకు పవర్ జనరేషన్ తగ్గిపోయింది. ఎక్కడా నీళ్లు లేవు కాబట్టి హైడల్ పవర్ జనరేషన్ తగ్గిపోయింది. అయినా రైతులు నష్టపోకుండా పంటలను కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, అందుకు నేను ప్రభుత్వానికి మరొక సారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఏ రకంగానైనా సరే రైతు ఆధారిత పరిశ్రమలను ఎక్కువ చేయాలి. వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి, భవిష్యత్తులో వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగించవచ్చనే ఆశను కల్పించడానికి స్కూల్ ఎడ్యుకేషన్‌లో వ్యవసాయాన్ని ఒక ప్రధాన సబ్జెక్టుగా పెడితే బాగుంటుంది.

అధ్యక్షా, ఈరోజు ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 1200 కోట్లు వెచ్చిస్తోంది. కేవలం ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికే అంత పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నారు. నేచురల్ కెలామిటీస్ వచ్చినపుడు ప్రజలను ఆదుకోవడానికి ఆవిధంగా వెచ్చించి ఆహార ధాన్యాలను నిల్వ చేయవలసిన అవసరం వుంది. అయితే దాన్ని కొంతమేరకు తగ్గించి రైతులకు సబ్సిడీ రూపేణా ఇస్తే అది వారికి ఇమ్మీడియేట్ రిలీఫ్‌గా వుంటుంది. సార్, ఈ వ్యవసాయ డిమాండ్స్ మీద మాట్లాడాలని గత నాలుగు రోజులుగా ఎదురు చూస్తున్నాను. ఈరోజైనా వ్యవసాయం మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speakr: Now, the House is adjourned to meet again at 4.00 p.m. today i.e. 25th March, 2003.

**(The House then adjourned at 1.32 p.m. to meet again at 4.00 p.m. )**

(సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైనది)

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు

(ఎల్.ఎ.బిల్ నెం.4/2003)

CHAIRMAN: I request the Minister for Commercial Taxes to move the motion for taking into consideration of the Andhra Pradesh Value Added Sales Tax Bill, 2003.

SRI K. VIJAYA RAMA RAO: Mr. Chairman, Sir, I beg to move:

" that the Andhra Pradesh Value Added Sales Tax Bill, 2003 be taken into consideration".

CHAIRMAN: Motion moved. Now salient features of the bill.

శ్రీ కె. విజయ రామారావు : అధ్యక్షా, ఈ వాల్యూ యాడెడ్ టాక్స్ బిల్లు యొక్క ముఖ్యమైనటువంటి లక్ష్యాలు నేను వివరంగా Statement of Objects and Reasons లో యిచ్చాను. దీనికి బ్యాక్‌గ్రౌండ్ చూడాలంటే ఎకనమిక్ రిఫార్మ్స్ మొదలైన 1990లోకి మనం వెళ్లాలి. అప్పటి ఆర్థిక మంత్రి మన్‌మోహన్ సింగ్ గారు దీనికి మొదట్లో అంకురార్ప ణ చేశారు. ఇది కూడా one of the reforms క్రింద మొదలు పెట్టారు. ఆ తరువాత 1999లో చీఫ్ మినిస్టర్స్, రాష్ట్ర ముఖ్యమంత్రులు

అందరూ సమావేశమై వాల్యూ యాడెడ్ టాక్స్ ప్రవేశపెట్టినట్లయితే ఈ రిఫార్మ్స్ వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని, ఒక స్థిరత్వం తరువాత పారదర్శకత వస్తుందని వాళ్లందరూ కూడా కూర్చొని, అందరు ముఖ్యమంత్రులు కూడా దీనికి అంగీకారం తెలిపి ఒక Empowered Committee of the Finance Ministers with the West Bengal State Finance Minister Sri Hasin Dass Gupta as Chairman రెండు సంవత్సముల నుంచి దీని మీద చాలా ఎక్సర్‌సైజ్ చేసి ఒక డ్రాఫ్ట్ బిల్లును వాళ్ల తయారుచేశారు. ఒక మోడల్ బిల్లును తయారు చేశారు. ఆ మోడల్ బిల్లు అన్ని రాష్ట్రాల యొక్క నేషనల్ సెన్సస్ ప్రకారం తయారుచేసి పొందుపరచడం జరిగింది. ఈ విషయంలో వెస్ట్ బెంగాల్ గవర్నమెంటు గాని, మధ్య ప్రదేశ్ గవర్నమెంటు గాని, కర్నాటక గవర్నమెంటు గాని, మన గవర్నమెంటు గాని, మనందరమూ కూడా ఈ విషయంలో ఒక అభిప్రాయానికి రావడం జరిగింది. ఎందుకు ముఖ్యమంత్రులు, ఫైనాన్స్ మినిస్టర్లు అందరూ కలసి ఎక్సర్‌సైజ్ చేశారన్న దానికి కారణం వుంది. List of Constitution లో ఇది ముఖ్యమైనది. ఈ సబ్జెక్టు పూర్తిగా రాష్ట్రాలకు సంబంధించినది. It is an exclusive domain of the States. కాబట్టి రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ కలసి నిర్ణయం చేసిన తరువాత, దాని ప్రకారం ఒక ముసాయిదా బిల్లును, మోడల్ బిల్లును తయారుచేసి పంపడం జరిగింది. ఈ Empowered Committee గురించి ఇంతకు ముందే చెప్పాను. ఇది వెస్ట్ బెంగాల్ ఫైనాన్స్ మినిస్టరు గారి అధ్యక్షతన ఏర్పాటైంది. ఆ ముసాయిదా బిల్లు ప్రకారం మన బిల్లు కూడా ఆ మోడల్‌లోనే తయారుచేయడం జరిగింది. ఈ రోజున ఆ బిల్లును ఈ సభలో మీ ముందు ప్రతిపాదించడం జరిగింది. ఇది ఇంట్రడ్యూస్ చేసి ఏడు రోజులు అయింది. దీనిలో కొన్ని ముఖ్య అంశాలు పొందుపరచాము. అందులో మొదటిది రు.3 లక్షల టర్నోవర్ కంటె తక్కువ వుంటే రిజిస్ట్రేషన్ అవసరం లేదు. దీని వలన ఒక లక్షా యాభై వేల మంది డీలర్లు, ఎవరైతే రిజిస్ట్రేషన్ చేసుకొని వున్నారో, వాళ్లందరికి ఆ అవసరం తప్పుతుంది. వాళ్లందరూ టాక్స్ నెట్‌లో నుంచి బయటపడతారు. ఒక్క పైసా కూడా చెల్లించవలసిన అవసరం లేదు. అదే విధంగా రు .3 లక్షల నుంచి రు. 20 లక్షల వరకు కేవలం 1.5 శాతం మాత్రమే ట్యాక్సబుల్ టర్నోవర్ పైన ట్యాక్స్ కడతారు. ట్యాక్సబుల్ గూడ్స్ కాకుంటే వాటిపైన ట్యాక్స్ అక్కరలేదు. ట్యాక్సబుల్ గూడ్స్ కూడా అది 12.5 శాతం గాని, లేకుంటే 4 శాతం గాని అయినా వారు 1.5 శాతం మాత్రమే కడతారు. ఇది కేవలం చిన్న వర్తకుల కోసం ఏర్పాటు చేసినటువంటి ముఖ్య అంశమని చెప్పి తెలియజేస్తున్నాను. అదే విధంగా రు.20 లక్ష లకు పైన వున్నవాళ్లు అందరూ కూడా వ్యాట్ క్రింద వస్తారు. రఫ్‌లీ ఒక లక్ష మంది దీని క్రింద రావడం జరుగుతుంది. ఈ ట్యాక్స్ సిస్టంలో నూటికి నూరుపాళ్లు కంప్లీట్‌గా సెల్ఫ్-అసెస్‌మెంట్ వుంటుంది. ఇందులో ఏ అధికారి కూడా అసెస్‌మెంట్ చేసే ప్రమేయం వుండదు. ఏమైనా ఒకవేళ ఆడిట్ చేయవలసి వచ్చినప్పుడు కంప్యూటరైజ్‌డు రిస్క్ పారామీటర్స్ బేసిస్‌లో ఇన్‌స్పెక్ట్ చేయడం తప్ప వారంతట వారు ఎవరి అకౌంట్స్ చూసే పరిస్థితి లేదు. ఈ రిస్క్ పారామీటర్స్ ప్రకారం కంప్యూటర్ జనరేటెడ్ ఇన్‌ఫర్మేషన్ బేసిస్‌లో ఆడిట్ చేయడం, చెక్ చేయడం జరుగుతుంది. అనుమానం వచ్చినప్పుడు, లేకుంటే ఈ బేసిస్ పైన ఏదైనా పొరపాటున జరిగివుంటుంది అనుకున్నప్పుడు తప్ప సెల్ఫ్-అసెస్‌మెంట్ వాళ్లు యిచ్చినటువంటి మంత్‌లీ రిటర్న్స్ యాజ్ ఇటీజ్‌గా అసెస్‌మెంట్ క్రింద యాక్సెప్ట్ చేయడం జరుగుతుంది. ఆ తరువాత ఈ డిపార్టుమెంట్స్‌లో అవగాహన, దీనిలో computerisation, re-engineering of the department అవసరం. పాతవాటికి, దీనికి చాలా భేదం వుంది. మొత్తం ఆ డిపార్టుమెంటులో రీఆర్గనైజ్ చేయడం జరుగుతుంది. ఇప్పుడే కొన్ని ఇనీషియేటివ్స్ తీసుకోవడం జరిగింది. ఈ కృషి ఒకటిన్నర, రెండు సంవత్సరముల నుండి జరుగుతుంది. అది త్వరలోనే పూర్తయ్యే అవకాశం వుంది. అంతేకాకుండా రీఆర్గనైజేషన్ మొదలుపెట్టడం వల్ల కంప్యూటరైజేషన్ చాలావరకు వచ్చింది. ఇదికూడా త్వరలోనే పూర్తవుతుంది. ఇదే కాకుండా ఇందులో ముఖ్యమైన అంశం Tax compliance పైన ఎక్కువ emphasize వుంది. రెగ్యులరైజేషన్ కంటె కాంప్లియన్స్ పైన డిపార్టుమెంటు ఫెసిలిటేటర్‌గా వుండే విధంగా ఈ బిల్లు రూపొందించబడింది. దీనిలో ప్రతిపాదించినటువంటి షెడ్యూల్స్ గాని, టాక్స్ రేట్స్ గాని ఒక్క వస్తువు పైన కూడా National Consensus ప్రకారం సవరించడం జరిగింది తప్ప ఇది ట్యాక్స్ పెంచే పరిస్థితి లేదు. అటువంటిది ఏమీ ఇందులో ప్రతిపాదించడం లేదని చెప్పి నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇది నేషనల్ లెవెల్లో జరుగుతుంది. చాలా రాష్ట్రాలలో ఈ బిల్లును పాస్ చేశారు. చాలా రాష్ట్రాలలో ఈ బిల్లును నిన్న, మొన్న లేకుంటే మనలాగే 5 రోజుల క్రితం ప్రవేశపెట్టడం జరిగింది.

సా.4.10

దీంట్లో మొదటి సంవత్సరం సుమారుగా 550 కోట్లు మనకు ఆదాయం తగ్గుతుంది . రాష్ట్ర రెవిన్యూలో తగ్గుతుంది . ఈ 550 కోట్లలో ఒక 400 కోట్లు ఇన్‌పుట్స్‌కు రాయితీలు ఇవ్వడం వల్ల తగ్గే అవకాశం వుంది . అదేవిధంగా, రేట్లు సవరించడం వల్ల 200 కోట్లు మనకు తగ్గుతుంది . అయితే రేట్లు పెరగడం వల్ల అందులో 100 కోట్లు వస్తుంది . కొన్ని పెరిగాయి, చాలా తగ్గాయి . 200 కోట్లు తగ్గితే 100 కోట్లు వస్తుంది . మనకు ఆల్‌మోస్టు, 50 కోట్లు మనం ఎడ్జస్టు చేయడం వల్ల ఇది తగ్గింది . ఈ తిగ్గినటువంటి ఎమౌంటు కన్‌స్యూమర్‌కు పోతుంది . దీని వల్ల వస్తువుల ధరలు తగ్గే అవకాశం వుంది . మనకు తెలియని విషయం కాదు . ప్రైస్ మెకానిజం మార్కెట్ సోర్సెస్‌పై ఆధరపడి వుంటుంది . కొన్ని వస్తువుల ప్రైసెస్ మటుకు రెగ్యులెట్ చేయవచ్చు . కాని అన్నిచేయడానికి వీలు లేదు . కాబట్టి, ఈ రిఫామ్ మూలంగా ధరలు మాత్రం పెరగడానికి అవకాశం లేదు . ఉఛ్ఛిఙ్ఞౌఘ్చ జ్ఞురీ జ్ఞీర్ఘుట. అది కూడా మార్జినల్‌గా పెంచడం జరిగింది . అన్నిటిపైన తగ్గింపు ఎక్కువగా వుంది . నేషనల్ కాన్‌సెన్షియస్‌లో అందరు చేయాలి – అన్ని రాష్ట్రాల దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకుని చేయడం జరిగింది . ఈ ఇష్యూస్‌ను పరిశీలించవలసిందిగా , దీన్ని చర్చించవలసిందిగా కోరుతూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను .

డా . ఎం .వి.మైసూరారెడ్డి ః– సార్, వినియోగదారునికి ఇబ్బంధి లేకుండా ఇన్‌పుట్స్‌లో టాక్సు రాయితి ఇచ్చినాము సవరణలో కొన్ని పెంచడం, కొన్ని తగ్గించడం వల్ల దాదాపు రు . 600 కోట్లు లాభం కలుగుతుందని మంత్రిగారు అంటున్నారు . కాని, ఇప్పటికే ఈ రాష్ట్రంలో పన్నులు ఎక్కువగా వున్నాయి . కాబట్టి, వినియోగదారుకు పెద్దగా మేలు జరిగేది ఏమీ లేదు . ఎందుకంటె, ఇప్పటికే భారం అయింది . ప్రతినిత్యం కూడా ప్రజలు అనుకుంటున్నది . జీవనవ్యయంలో అయితేనేమి సామాన్యుడు మోయలేని భారం వుంది . ఆరుద్రగారు ఒక పదం చెప్పారు . ధరలు పెంచే పని, మన నోట్లో మన్ను, దున్నపోతుల దన్ను ఓ కూనలమ్మా .... ప్రజలు కోరుకుంటున్నది పన్నులు విధానం ఏ విధంగా వుండాలంటె, సరళీకృతంగా వుండాలని, పారదర్శకతగా వుండాలని, భారం లేకుండా వుండాలని . భారం లేకుండా వుండె విధానం ఇది, వాట్ ప్రవేశపెడితే బాగా వుంటుందని చాలామంది అనుకుంటున్నారు . ఇప్పుడు, ఈ వాట్‌వల్ల ఏమి జరుగుతుందోయని ప్రదలు చాలా అసౌకర్యంగా వున్నారు . నేను కూడా చూస్తున్నాను . మీరు ప్రవేశపెట్టడం వల్ల మీరు ఈ పక్కకు రావాలని, మేము ఆ ప్రక్కకు వస్తాము . దీని వల్ల ప్రజలకు నష్టం ఎక్కువగా వుంటుంది అధ్యక్షా . ఒకసారి ఈ బిల్లు షెడ్యూలు 2, 4, 5, 7 చూడండి . సార్, టాక్సు వదిలిపెట్టేది షెడ్యూలు 1లో వుంది . అవి గాంధి టోపి, చర్కా, జాతీయ జండా . చాలా థాంక్సు , దీని మీద పన్ను వేయకుండా వుండడానికి . ఇంకా వదిలిపెట్టారు అవి కూడా చూడండి సార్ ....

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు ః– సిమిలర్ బిల్లు , నేషనల్ కాన్‌సెన్సస్‌తో తయారు అయిన బిల్లు మహరాష్ట్ర అసెంబ్లిలో డిబేట్ జరుగుతా వుంది . పాసు కాబోతున్నది . కాంగ్రెసు పార్టీ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. నిన్న డిబేట్ స్టార్టు అయింది . ఇప్పుడు పాసు చేయబోతున్నారు . అక్కడ ఎమి అంటున్నారో ఒకసారి మైసూరారెడ్డిగారు తెలుసుకుంటె మంచిది . ఇక్కడ కూడా అదే మాట మాట్లాడవచ్చు . మైసూరారెడ్డిగారు ఈ మాటలు అక్కడ కూడా మాట్లాడవచ్చు .

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః– కనుక్కొంటాను అధ్యక్షా . గాలి, నీరు, సారాయి వదిలేశారు . సారాయి ఎక్కడ దొరుకదు . బాన్ చేశారు . అందుకు వదిలేశారు . ఎద్దు సేద్యం, జొన్నలు, కొర్రలు, మొదలైనవి వదిలేశారు . బియ్యం వదిలేసి జొన్నలకు పొమ్మని చెప్పారు . మట్టికుండలు, ఎవరు వాడడం లేదు .

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః– ఫైవ్ స్టార్ హొటల్లో వాడుతున్నారు .....

డా .ఎం .వి . మైసూరారెడ్డి :- ఫైవ్ స్టార్ హొటల్లో వారికి మేలు చేయాలి అనుకున్నారు ఏమో ....కండోమ్స్ వదిలిపెట్టారు . మాటనిలబెట్టుకున్నారు . గాజులు, కుంకుమ వదిలిపెట్టారు . పశువుల బొచ్చు వదిలిపెట్టారు . మనిషి బొచ్చు గురించి ఏమీ చెప్పలేదు . అటుకులు, పేలాలు, విస్తరాకులు వదిలివేశారు . తరువాత రైతుల గురించి చెప్పలేదు . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, కర్నాటక అసెంబ్లీలో ఇచ్చారు, ఇక్కడ ఇవ్వండని అంటె, మమ్మల్ని ఎత్తి బయటపడేశారు . ఈ రైతులు పడే విధానాల మీద కొత్తగా చేర్చి పన్ను వేస్తున్నారు . ఎంత ఘోరమో చెప్పండి? నేను బ్రతుకలేను అంటె, మొదలే గూని ...... అన్నట్లు కొత్తగా చేర్చారు . ఇప్పటికే 4 –5 సార్లు శాసనసభలో ఎయిడ్స్ గురించి ముఖ్యమంత్రిగారు రెండు గంటలు చెప్పుతున్నారు . ఏమి కోపం వచ్చిందో ఏమో గాని, యాంటి ఎయిడ్స్ డ్రగ్స్ మీద కూడా కొత్తగా పన్ను వేశారు .

శ్రీ కె . విజయరామారావు :- I have no objection . We respect Gandhi Topi . నాలుగు రాష్ట్రాలు పాసు చేసింది . We have provided . అక్వాసీడ్ విషయాన్ని కూడా ఫస్టు టైమ్ ఎగ్జంప్షన్ ఇచ్చాము . పౌల్ట్రీఫీడ్, ఫిష్, మీట్, అన్ని చదివితే బాగుంటుంది .

డా . ఎం .వి.మైసూరారెడ్డి :- సార్, అక్వాసీడ్స్, పౌల్ట్రీ ఫీడ్స్ చెప్పకుండా గెంటి వేశారు . ఆ వ్యాపారంలో నిష్ణాతులున్నారు . షావుకారులకు మేలు చేయడానికి ఇచ్చారు . అందుకని నేను చదువలేదు . ఇంకొకటికూడా వుంది . పాలు వదిలిపెట్టారు . ఎందుకు వదిలిపెట్టారు . స్కిమ్డ్ మిల్కుకు వేశారు. పిల్లలు పాలు త్రాగుతారని వద్దు అనుకుంటున్నారు . ఏమి చేశారు? వారికి హెరిటేజ్ ఫ్యాక్టరి వుంది . దానికోసం ఎగ్జంప్షన్ ఇచ్చారు సార్ .
సా. 4.20

అధ్యక్షా, ఈ పన్నుల విషయంలో మిగతావి చూస్తే పూర్వం, తుగ్లక్ జిజియా పన్ను వేశారు, దానిని మరిపించే లాగా వున్నాయి. బ్రాందీ, విస్కీ కి 70 శాతం విధించారు, విచిత్రం ఏమిటంటే సారాయికి పన్ను లేదు. అలాగే గాజులు, కుంకుమకు కూడా పన్ను లేదు. ఎందుకంటే మహిళామణులు, డ్వాక్రా మహిళలు అని గొప్పగా చెబుతున్నారు కదా. నేను కుంకుమ, గాజులకు పన్ను వేయలేదంటే మంచిదే అనుకున్నాను. కాని నేను అడుగుతున్నదేమిటంటే కాఫీ, టీ, పప్పు, చింతపండు, పేస్ట్, కొబ్బరి, ఎండు మిర్చి, ఉప్పు, పసుపు, బెల్లం, నూనె, సబ్బు, పౌడరు ఇవన్నీ మహిళల సంసారంలో భాగం కాదా? భాగం అయినప్పుడు ప్రతి నిత్యము కుంకుమ, గాజులు ఊరికే ఇస్తే సరిపోదు, మిగతావి కూడా ఇస్తే పేద వారికి, మధ్యతరగతి వారికి అందరికీ ఊరట కలుగుతుంది. అవన్నీ పన్నులలో చేర్చారు, ఒక్కటి కూడా వదిలి పెట్టలేదు.

శ్రీ కె. విజయ రామా రావు: అధ్యక్షా, కొత్తగా దేని మీద పన్నులు వేశామో వారిని చెప్పమనండి. We can confine our discussion to that. ఇవి ఎప్పటి నుండో ఉన్నాయి కదా. కొత్తగా దేని మీద వేశామో చెప్పమనండి.

(అంతరాయం)

డా. యం .వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, నేను మిమ్ములను కోరేది ఏమిటంటే మంత్రి గారిని పూర్తిగా వినమనండి. నేను చెప్పలేక పోతే మీరు అప్పుడు అడగండి. మంత్రి గారికి ఆఖరున అయినా మీరు ఒక గంట ఇస్తారు. ప్రజలు వున్నారు కదా చూస్తారు. నేను ఏమి వద్దు అనడం లేదు. బల్క్ డ్రగ్స్ మీద 4 శాతం వేస్తున్నారు. పేదవారిని కార్పొరేట్ హాస్పిటల్స్‌కి అప్పగిస్తున్నారు. గవర్నమెంటు ఆస్పత్రులు లేవు. మందులు వాడుకునే దాని మీద 8 నుండి 12.5 శాతానికి పెంచారు. వైద్యం అనేది చాలా ప్రాముఖ్యమైనది. ప్రభుత్వమే ప్రజలకు వైద్య సహాయం అందించాలి. ఉచిత వైద్య సహాయం అందించవలసింది

పోయి మందులు కొనేదాని మీద 12.5 తీసుకొని ప్రభుత్వం నడపాలనుకుంటున్నది. ఇది ఏమి బాగుంటుందండి? మంత్రి గారు చెప్పే దానికి వస్తాను. సిమెంటు మీద 16 నుండి 12.5 శాతం తగ్గించమంటున్నారు, కాని కేంద్రప్రభుత్వం మాత్రం ఎక్సైజ్ డ్యూటి పెంచారు. వీళ్లు తగ్గించారు, వాళ్లు పెంచారు. 50 రూపాయలు పర్ టన్ అనగా 2.50 పెంచారు. ఈ విధంగా చేస్తే వినియోగదారునికి ఏమి లాభం? పెట్రోలు మీద 30 శాతం, డీజిల్ మీద 22 శాతం పెంచారు. ఇవి మాత్రం వ్యాట్‌కి తీసుకొని రారంట. అన్ని వస్తువుల మీద వ్యాట్ పెడతారంట కాని, డీజిల్, పెట్రోల్, మద్యం మీద మాత్రం వ్యాట్ పెట్టరంట. ఇది చాలా ఘోరమని మనవిచేస్తున్నాను. ప్రజల జీవన విధానంలో ఇవన్నీ సర్వ సామాన్యం అయిపోతున్నాయి. ఈ విధంగా చేయడం వల్ల వినియోగదారునికి కాని జీవన ప్రమాణంలో కాని అధిక భారం పడుతుంది. ఇంత టాక్సేషన్ పెట్టడం చాలా ఘోరం. దీనిని కూడా వ్యాట్‌లోనికి తీసుకురావాలి. అప్పుడు వినియోగదారునికి మేలు జరుగుతుంది. ఇతర రాష్ట్రాలలో ఉందో, లేదో మంత్రి గారిని చెప్పమనండి. మధ్యం మీద 70 శాతం, పెట్రోల్ మీద 30 శాతం, డీజిల్ మీద 22 శాతం ఇవన్నీ అందరూ చూసే పెట్టామంటున్నారు. మేము ఖచ్చితంగా అధికారంలోకి వస్తే డీజిల్, పెట్రోల్‌ని కూడా వ్యాట్‌లోకి తెస్తామని మీకు మనవిచేస్తున్నాను.

అధ్యక్షా,.. ఈ లిస్ట్ అంతా చూస్తే సామాన్యుడు వాడనటువంటివి, ఉపయోగం లేనటువంటివి, వేసినా ఆదాయం రానటువంటివి మాత్రం వదలి పెట్టారు. వచ్చే వాటిలో మాత్రం మసాలా తగ్గించారు. మీకు ఒక ఉదాహరణ చెబుతున్నాను, ఉదయం లేచినప్పటినుండి పేస్ట్ వాడకం దగ్గర నుండి ఏ కార్యక్రమాలు చేస్తామో ఆ కార్యక్రమాలలో మనం వాడే వస్తువులు చాలా వున్నాయి. మనం వాడే వస్తువులు పప్పు, ఉప్పు, చింతపండు, నూనె, బెల్లం దగ్గర నుండి రాత్రి పుచ్చుకునే మద్యం వరకు పన్నులు ఉన్నాయి. మంత్రి గారు ఇంతకు ముందు మీరు కూడా పప్పు మీద, ఉప్పు మీద, బెల్లం మీద, చింతపండు మీద వేయలేదా అని అడుగుతున్నారు. 1957-1958 సంవత్సరం నుండి సేల్స్ టాక్స్ మీద రాష్ట్రానికి ప్రతి సంవత్సరం ఎంత ఆదాయం వస్తుందో నేను ఇచ్చాను. 1957-1958 నుండి 1982-1983 వరకు ప్రతి సంవత్సరం ఇచ్చాను. ఇవన్నీ నేను చదువుతూ వెళ్తుంటే టైం సరిపోదు. కాబట్టి 26 సంవత్సరాలలో అమ్మకం పన్ను మీద 2481 కోట్ల రూపాయలు వసూలు చేశారు. సెంట్రల్ షేర్ అంటే దానిలో ఇన్‌కం టాక్స్ కూడా వుంటుంది, అది నేను విడదీయలేను కాబట్టి అంతా కలిపే చూశాను,. 26 సంవత్సరాల నుండి గతంలో ఉప్పు, పప్పు, చింతపండు, బెల్లం మీద ఎంత వేశారో నాకు తెలియదు. 26 సంవత్సరాలు ఈ అమ్మకం పన్ను మీద నుండి వసూలు చేసింది 2481కోట్ల రూపాయలు. అదే 1983-1984 వ సంవత్సరం నుండి 1989-1990 వరకు వారే అధికారంలో ఉన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు 5,981 కోట్లు ఎ.పి సేల్స్ సెంట్రల్ టాక్స్ వచ్చి 4,542 కోట్లు. ఇరవై ఆరు సంవత్సరాల నుండి చేయవలసింది ఏడు సంవత్సరాలలో వసూలు చేశారు. మీరు కూడా వసూలు చేశారని మమ్మల్ని అంటున్నారు, అది మేము భరించవలసిందే. ఎందుకంటే 5 సంవత్సరాలు మేము అధికారంలో వున్నాము కదా. 1991 -92 నుండి1995 వరకు మేము అధికారంలో ఉన్నాము. 10 వేల 98 కోట్లు మేము కూడా పెంచాము. దాంట్లో ఉప్పు, పప్పు, చింతపండు, బెల్లం అన్ని వచ్చి ఉంటాయి. సెంట్రల్ షేర్ వచ్చి 7559 కోట్లు కాని, 1995-1996 నుండి 2004 బడ్జెట్ ఎస్టిమేట్ వరకు పోయిన సంవత్సరం రెవెన్యూ ఎస్టిమేట్స్ వరకు చూస్తే ఈ ఏడెనిమిది సంవత్సరాలలో 55,858 కోట్ల రూపాయల సేల్స్ టాక్స్ ఉప్పు, పప్పు, బెల్లం, పేస్ట్ రాత్రి మద్యం వరకు ఆ సరుకుల మీద 55,858 కోట్లు ఏ.పి షేర్ ఇన్ సెంట్రల్ టాక్సెస్ అందులో ఇన్‌కం టాక్స్ కూడా వుంది. నేను విడదీయలేను కాబట్టి కలిపి చెప్పాను, ఏదో నామినల్‌గా ఉంటుందని చెప్పాను. 33,284 కోట్ల రూపాయల ఆ వివరాలు మీకు పరిశీలనకు పంపిస్తున్నాను. ఇవన్నీ ప్రతి సంవత్సరం ఉన్నాయి కాబట్టి రికార్డులలో పెట్టించండని మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం ఎంత పెరిగిందని ఇవన్నీ చదువుతూ పోతుంటే టైం సరిపోదు. 1983 ఆ పీరియడ్‌లో 2480 కోట్లను భాగిస్తే 26 ఏళ్లకు చూసుకుంటే 2004 సవవత్సరంలో సేల్స్‌టాక్స్ ద్వారా దానిని సంవత్సరం ఆదాయం ని తీసుకొంటే 9740 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్. మంత్రి గారు 400-500 కోట్లు తగ్గుతుందని చెప్పారు, అది తీసివేసినా కూడా 900 కోట్లు ఉంది. అదే సామాన్యుడి సేల్స్‌టాక్స్ రూపంలో ఉప్పు, పప్పు, నూనె, చింతపండు, పౌడరు నుండి మద్యం దాకా కట్టేవి. ఒక వ్యక్తి 1200 రూపాయలు పర్ హెడ్, పర్ ఇయర్ కడుతున్నాడు. పేదవాడకి ఇది ఎంత బరువు

అవుతుందో ఆలోచన చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. అదే సెంట్రల్ టాక్సెస్ కూడా ఒకటే వస్తువు మీద పడుతుంది. దాదాపు రెండు వేల రూపాయలు మన ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఇస్తున్నారు. ఇది రాష్ట్రానికి వస్తున్న ఆదాయం . బడ్జెట్ లెక్కలలో వచ్చింది. ప్రభుత్వ ఆదాయానికి రాకుండా వ్యాపరస్తులు మిగతావారందరూ కలిసి మింగేది దాదాపు 4000 రూపాయలు. మనమేమో డబ్బు కట్టి తీసుకొనిరావలసిందే. వాళ్లందరూ పంచుకుంటారు. ఒక వ్యక్తి ఈ రోజు నాలుగు వేల రూపాయలు పన్ను చెలిస్తున్నాడు. ఇంట్లో నలుగురు వ్యక్తులుంటే పదహారు వేలు అన్నమాట. అదే పేదవాడికి, మధ్యతరగతి కుటుంబీకుడు, ఉద్యోగస్తుడు నాలుగు వేల రూపాయలు పన్నుల మీద భారం వేస్తే అతనికి ఎంత భారం అవుతుందో ఆలోచించమని అడుగుతున్నాను.

సా. 4.30

మంత్రిగారు గతంలో కూడా ఉన్నాయన్నారు. ఎన్ని వస్తువుల మీద, ఎంత పన్ను ఉందనేది కూడా వారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మీకు పంపుతున్నాను.

( పత్రాలను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

నేను డాక్టర్‌ను, మంత్రిగారు ఐ.పి.ఎస్ అధికారి. వారికీ, నాకూ అంతగా ఎకనమిక్స్ తెలియవచ్చు. తెలియకపోవచ్చు. కానీ ముఖ్యమంత్రిగారు ఎకనమిక్స్ స్టూడెంట్. రీసెర్చి కూడా చేసినట్లున్నారు. పూర్తి కాకపోవచ్చు. వారం రోజులకు ఒకసారి అయినా రెవ్యూ చేస్తుంటారు. ఆదాయం ఎంత, వ్యయం పెంచాలేదే, టార్గెట్ రీచ్ అయ్యామా, లేదా అనేది వారం వారం చూస్తారు. పాపం అధికారులు కూడా చెబుతూ ఉంటారు. పెరిగింది, పెరిగింది, ఇంత పెంచాం అంటారు. ఎంత పెంచారు? సామాన్యులు ఎక్కువగా వస్తువులు కొనుక్కోవడం వల్ల పెరిగిందా? లేక ట్యాక్స్‌ల మోత పెంచి, ఎక్కడ లేని వస్తువులకు ట్యాక్స్‌లు వెయ్యడం వల్ల ఆదాయం వచ్చిందా అనేది చూడాలి కదా? ఆదాయం ఒకటే కాదు. పన్నుల భారం కూడా చూడాలి కదా? ఇంత పన్నులు వేసినా, ఏ రోడ్డయినా వెయ్యాలంటే ప్రపంచ బ్యాంకునో, నాబార్డ్‌నో లేదా మరో బ్యాంకునో అడగాలంటారు. మంచి నీరు స్కీము కావాలన్నా బ్యాంకు కావాలి. ఏది అప్పు లేకుండా చేస్తున్నాము? నీటి పారుదల రంగంలో, రెవెన్యూ రిసీట్స్ చూస్తే, పన్నులు వేసి ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు? పన్నులు వేసి, పేదల మీద భారం వేసి , '' మీరూ వేశారు, మేమూ వేశాం'' అంటే ఎట్లా? నేను చెప్పేది కాదు, చాలా మంది చెబుతున్నారు. సేల్స్ ట్యాక్స్ బిల్లు చారిత్రాత్మకమైన బిల్లు. సేల్స్‌ట్యాక్స్ నుంచి వ్యాట్‌కు పోతున్నాము. వ్యాట్‌కి పోయినప్పుడు ఇన్‌ఫ్లేషన్ పెరుగుతుంది, ధరలు పెరుగుతాయి అనేది సర్వసాధారణంగా అందరూ చె ప్పేదే. డెవలప్డ్ కంట్రీస్ అయిన యురోపియన్ కంట్రీస్, డెవలపింగ్ కంట్రీస్ అయిన చిలీ,బ్రెజిల్ వంటి చిన్న దేశాలు 160 దేశాలు దీనిలోకి వచ్చాయి, మనమొక్కరమే మిగిలిపోయాము వ్యాట్ లేకుండా అన్నారు. కానీ ఏ దేశం చూసినా,

శ్రీ కె. విద్యాధర రావుః ఎప్పుడూ వ్యాట్, వోడ్కా ఇవే.

(ఇంటరప్షన్)

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః '' మీ బ్రతుకు తెరువు అదే కదా?''నేను అన్నది కాదు. ముఖ్యమంత్రిగారన్నారు. పొరపాటు పడుతున్నారు. మేమూ ఒప్పుకుంటాము. తప్పు లేదు. కరక్టే. ట్యాక్స్‌లు తగ్గించాలి, తగ్గిస్తే తప్ప అభివృద్ది సాధ్యం కాదు అన్నారు. చాలా సంతోషం అన్నారు. ఈ శాసన సభలోనే అన్నారు. మంత్రిగారు మరచిపోయినట్లున్నారు. నేను చెప్పింది కాదు. వారికి ఐ.ఎం.ఎఫ్,ప్రపంచ బ్యాంకు అంటే ముద్దు, మురిపెం, ప్రేమ, అభిమానం. వారి రిపోర్ట్ నుంచే డౌన్‌లోడ్ చేసిందే చెబుతున్నాను. చిలీలో మార్చి, 1975లో వ్యాట్ పెడితే మినిమం ఛేంజ్ ఇన్ ప్రైస్ 146.7 శాతం. ఇజ్రాయిల్ బాగా దేశ భక్తి గల దేశం. 1972,

జూలైలో పెట్టారు. 17.9 శాతం ప్రైసెస్ పెరిగాయి. మినిమిం ఛేంజ్ ఇది. యు.కె బాగా అభివృద్ధి చెందిన దేశం. కడుపు నిండి, అజీర్తి చేసిన దేశం. ఇప్పుడు పని చెయ్యకుండా సోమరులుగా కూర్చుంటున్న దేశం. అటువంటి దేశంలో వ్యాట్ 4.9 శాతం పెరిగింది. నేను చెప్పింది కాదు. పరిశోధన నేను చెయ్యలేదు. రీసెర్చ్ చేసే ఓపిక నాకు లేదు. ఐ.ఎం.ఎఫ్‌కు, ప్రపంచ బ్యాంకుకు పనీపాటా లేదు కన్సల్టెంట్స్‌ను పెట్టుకుని, రీసెర్చి చేసి, ప్రొడ్యూస్ చేసిన డాక్యుమెంట్స్. వారే వ్యాట్‌కు పొమ్మని ఆదేశించారు. వ్యాట్‌కు పోతామని మీరు ఒప్పుకున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కలబోసి అన్ని రాష్ట్రాలను భ్రష్టు పట్టించారు. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు దేన్నీ వదలలేదు. ఏ రాష్ట్రాన్ని కూడా ప్రపంచ బ్యాంకు వదలలేదు. ప్రపంచ బ్యాంకు వారు అన్ని రాష్ట్రాలను భ్రష్టు పట్టించారు. మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారు. వార్నీ, వీర్నీ కంపేర్ చేసుకుని బతుకు తెరువు చూసుకుంటున్నారు. కానీ మన ఆర్థిక విధానాన్ని ఆలోచించాలి. ప్రపంచ బ్యాంకు వారు చెప్పారు, ఏ రాష్ట్రంలో చెయ్యలేదు, అ రాష్ట్రం చెయ్యలేదా, ఈ రాష్ట్రం చెయ్యలేదా అంటే ఏం చెబుతాము? మనది ఫెడరల్ స్ట్రక్చర్ గల కంట్రీ. సెంటర్, స్టేట్స్ ఉన్నాయి. చిన్న దేశాలయితే సరే. ఇంగ్లండ్ ఎంత ఉంటుంది? మన రాష్ట్రంలోని విశాఖపట్నమో, విజయనగరమో, శ్రీకాకుళమో, గోదావరి జిల్లా అంతో ఉంటుంది. యూనిఫైడ్‌గా ఉంటుంది. ఫెడరల్ స్ట్రక్చర్ ఉండదు. కాబట్టి కొద్దిగా అక్కడ అతికి ఉండవచ్చును. ఒకటే ట్యాక్స్ ఉండవచ్చును. చిన్న దేశాలంటే యూనిఫైడ్ మార్కెట్ ఉంటే సక్సెస్ కావచ్చు. ఇది అంత సింపుల్ కాదు. కాంప్లికేటెడ్. ఇన్‌డైరెక్ట్‌గా ఇది మల్టిపుల్ ట్యాక్సేషన్. ఒకేసారి వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నాము అంటున్నారు. చూడడానికి అట్లాగే ఉంది. మోత పడుతూ వస్తుంది. అంచెలంచెలుగా చివరకు వినియోగదారుడే కట్టవలసి వస్తుంది. ఫ్యాక్టరీ వారు ఎందుకు కడతారు? వేరే ఎవరూ చెల్లించరు. ఇది ఇన్‌డైరెక్ట్‌గా మల్టిపుల్ ట్యాక్స్ అని నేను చెప్పగలను. అమెరికా మంటి అభివృద్ధి చెందిన దేశం ఎందుకు దీనికి పోలేదు? అది ఫెడరల్ దేశం. సెంట్రల్ సేల్స్ ఇక్కడ ఉంటాయి కనుక మీపు వాస్తుందని పోలేదు. మనకి ఉండాలి. థీరీ ప్రకారం కనపడవచ్చు కానీ వ్యాట్ వచ్చిన తరువాత ఒకే ట్యాక్స్ ఉంటాలి. ఒకటే ట్యాక్స్ విధానం ప్రకారం ఉందా మన దేశంలో ఆలోచించండి. వ్యాట్ ఇంట్రడ్యూస్ చేస్తారు. చేసిన తరువాత ఎక్సైజ్ డ్యూటీ తీస్తారా? ఇతర సెంట్రల్ ట్యాక్స్‌ల కింద కేంద్ర ప్రభుత్వం వారు మీన మేషాలు లెక్కపెడుతున్నారే. తీసి వేస్తారో లేదో తెలియదు. ఇతర చిన్న దేశాలలో వ్యాట్ ఇంట్రడ్యూస్ చేసిన చోట ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ ట్యాక్స్, లగ్జరీ ట్యాక్స్ తీసేసి, వ్యాట్ పెట్టారు. ఇక్కడ అన్నీ ఉంచారు. ఏం ప్రయోజనం? సేల్స్ ట్యాక్స్ కావాలా, వ్యాట్ కావాలా అంటే ముందు నుయ్యి, వెనుక గొయ్యిగా ఇద్దరూ పన్నులు వేస్తున్నారు, ఏ రాయి అయితేనేం పళ్లూడగొట్టుకోడానికి అంటున్నారు. ప్రజల మీద భారం పడితుందేమో అనేది ఆలోచించాలి. వ్యాట్ అయితేనేమి, సేల్స్‌ట్యాక్స్ అయితేనేమి, సేల్స్ ట్యాక్స్ అయితే ఇబ్బంది పడుతున్నారని వ్యాట్ అంటే తగ్గుతుందేమోనని, ధరలు తగ్గుతాయని అనుకున్నాము కానీ ఎక్కడ తగ్గేట్లు కనిపించడం లేదు. ఎన్. డి. ఎఫ్ రిపోర్ట్ చూడండి. చల్లయ్యగారి రిపోర్టు డిపార్ట్‌మెంట్‌లో ఉందా అంటే లేదన్నారు. ఏం చదువుతున్నారో, ఏం చూస్తున్నారో? బిల్లు పెట్టారు, ఎంత ఆదాయం వస్తుంది అనేది చూస్తున్నట్లు కనిపిస్తోంది. ఎన్.డి.ఎఫ్ ఒక ఒపీనియన్ ఇచ్చారు. ప్రభుత్వం వ్యాట్ మీద మూడు ఆప్షన్స్ ఇచ్చారు. నేషనల్ వ్యాట్, స్టేట్ వ్యాట్, డ్యూయల్ వ్యాట్. ఇన్ని రకాలున్నాయి. వోల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్. ఇంతకు ముందూ పన్నులు వేశారు. ఇప్పుడూ వేస్తున్నారు. పన్నుల విధానంలో మార్పులు తెస్తున్నారు. ఇంతకు ముందు ఎంత పన్ను ఉందో, అంతా ఉంది. The legislation of the Central VAT will require Central legislation and administered by the Centre. It will replace both Excise and Sales Tax. The State VAT on the other hand envisages withdrawal of the Centre from the taxation leaving to the State to levy tax in the domestic trade in the form of VAT replacing bolth Central Excise and Sales Tax. Under dual VAT system both the Centre and the States have to levy VAT independently converting their respective excise and ST into VAT System. ఇది అమలు చేస్తే, దేశంలో, ఇతర రాష్ట్రాలలో ప్రజలు బాగు పడతారు, ఆంధ్ర ప్రదేశ్‌లో బాగు పడతారు అంటారు. దీని వల్ల ఉపయోగం ఏముంది? ఓల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్ కాదా? విధానం మారుతుంది తప్ప ఉపయోగపడేది కనిపించడం లేదు.

సా.4.40

నాకు ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం, నేను పేపర్లలో చూసిన దాని ప్రకారం కేవలం మూడవ ప్రతిపాదనకు మొగ్గు చూపిస్తున్నట్లు కనపడుతున్నది. దీని వల్ల కన్‌ఫ్యూజన్, ప్రజలకు మరింత భారం పడడం అవినీతి పెరిగేందుకు ఆస్కారం ఉంది. ఇది ప్రజలకు ఏమాత్రం మేలు చేసే చట్టం కాదు. కడకు రెండు సంవత్సరాలు కష్టపడి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ప్రజలకు ఉపయోగపడేది కాని, ప్రజల సౌలభ్యం కాని, ప్రజల కోసం కాని ఏమీ లేదు.

(అంతరాయం)

వినండి. కామెంట్ ఎందుకు? (గద్దే బాబూరావు గారిని ఉద్దేశించి) అయినా నీకు ఎక్కడ అర్థం అవుతుందిలే. నీకు అర్థం అయ్యేది కాదు. నేను ఏదైనా చెబితే నీకు బాగుంటుందేమో. నీకు అర్థం కూడా కాదు. వారికి అర్థం అవుతుందేమో. అటు పక్క వారికి కూడా అర్థం అవుతుంది. నీకు అర్థం కాదు. నీ దగ్గరకే వస్తున్నాను. రోజుకో మాట, పూటకో మాట మాట్లాడేది నీవు కాని నేను కాదు. మళ్లీ మీ దగ్గరకే వస్తాను. గతంలో పాపం మిత్రులు అన్నారు కాబట్టి నేను చెబుతున్నాను. పాపం ఆయనకు తెలియదు. ఫైనాన్స్ మినిస్టర్ గారి పక్కన ఒకాయన రూల్స్ చెప్పే ఆయన కూర్చుంటారు. ఈ రోజు లేకుండా పోయారు. నేను అడుగుతాను అనుకుని లేకుండా పోయారేమో? 1993 లో టర్నోవర్ టాక్స్ అని బిల్ తెచ్చారు. ఆ బిల్ తెచ్చినప్పుడు, ఆ టర్నోవర్ టాక్స్ మీద అప్పటి ప్రతిపక్ష నాయకుడు ఎన్.టి. రామారావు గారు, అప్పటి తెలుగు దేశం నాయకుడు ఇప్పటి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇప్పటి రెవిన్యూ శాఖా మంత్రి అప్పటి తెలుగు దేశం నాయకుడు అశోక్‌గజపతి రాజు గారు ఏమి చెప్పారంటే The turnover tax was intended not only to harass the traders and take bribes from then but the turnover tax was in contravention of the provisions of the A.P. General Sales Tax Act which stipulated that commodities must be taxed either at the point of purchase or at the point of sale.అని గొప్పగా 93 లో సెలవిచ్చారు. అప్పుడు బిల్ పాస్ చేసినప్పుడు కూడా – అసెంబ్లీ రికార్డుల నుంచీ చెబుతున్నాను. ''చంద్రబాబు నాయుడు: వోటింగ్ పెట్టండి సర్. దీని వల, కామన్ మ్యాన్ సఫర్ అవుతారు'' అన్నారు. కడకు ఎంత దూరం తెచ్చుకున్నారంటే బిల్లును ఇంట్రడ్యూస్ చేయనివ్వం అని బహుశా సస్పెండ్ కూడా అయి వెళ్లారనుకుంటా. నాకు తెలియదు. మిత్రులకు బాగా తెలుసు పాత చరిత్ర అంతా. సస్పెండ్ అయ్యి మళ్లీ 93 లోనే ఈ బిల్లు పాస్ అయిందో, లేదో ఎందుకంటే రికార్డులలో లేదు. ఆర్డినెన్స్ చేసి ప్రమాల్గేట్ చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత 95 లో టి.ఓ.టి ని రద్దు చేస్తూ బిల్ ప్రవేశ పెట్టారు. అంటే అప్పటికి మేము విత్‌డ్రా చేసుకున్నాము. ఎలాంటి సందర్భమో, ప్రజలలో తెలిసో, తెలియకో, ప్రజల ఆందోళనో ఈ పార్టీ మిలాకత్ అయ్యి రెచ్చగొట్టిన దాని వల్లో ఇది ఏదో అని చెప్పి మన రాష్ట్రానికి ఆదాయం వస్తుంది కాబట్టి అభివృద్ధి చెందితే కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుంది, ఆదాయం రాకూడదు అనో ఎందుచేతనో వాణిజ్య వర్గాలను రెచ్చగొట్టారు. మనకు ఎందుకులే నాయనా అని చెప్పి మేము విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. 30.6.94 లో విత్‌డ్రా చేసుకున్నాము. అయినా బ్రహ్మాండంగా మేము చెప్పాము కదా అని చెప్పి మళ్లీ బిల్లు తెచ్చారు. ఆర్డినెన్స్‌కు బదులు బిల్లు తెచ్చారు. బిల్ ఎందుకు తేవాలి? ఆర్డినెన్స్ రిపీల్ చేసుకుంటూ తెచ్చుకుంటే సరిపోయేది. మీరు ఎందుకు బిల్లు తెచ్చారో తెలియదు. ఆ రోజు బిల్ ఇంట్రడ్యూస్ చేసినప్పుడు రిప్లయ్ చెబుతూ ఇప్పటి రెవిన్యూ శాఖా మంత్రి గజపతి రాజు గారు అప్పుడు ఆయన వాణిజ్య శాఖా మంత్రిగా ఉన్నారు. When the Congress Party was in power in the State of Andhra Pradesh they have converted the turnover tax into multi-point turnover tax which had a tremendous cascading effect on prices. The multi-point turnover tax which was in our State was enforced from 1973 to 1994. మేము ఉండగానే తీసివేశాము అని ఆయన సర్టిఫికేట్ కూడా ఇచ్చారు. మేము ఉన్నప్పుడు 11 మాసాల తరువాత చేశారు. మళ్లీ దానిని తీసవుకు వచ్చి ఈ మాట అంటూ గొప్పగా ఘనంగా చెప్పుకున్నారు. మంచిది. టర్నోవర్ టాక్స్ పోయినా కాని ప్రజలకు 1.5 శాతం ప్రజలకు మేలు జరుగుతుంది అనుకున్నాము. మళ్లీ అంతలోనే ఏమి వచ్చిందో 95 లో వారు చేసిన పని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. టర్నోవర్ టాక్స్ ఇంట్రడ్యూస్ చేస్తూ మళ్లీ ఈ బిల్లులో ఆబ్జెక్టివ్స్ అండ్ ఎయిమ్స్ లో 24 సెప్టెంబర్ 1996 న బిల్ ఇంట్రడ్యూస్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ---

శ్రీ పడాల భూమన్న(అదిలాబాద్):- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. రూల్ 190 ప్రకారం ఈ బిల్లులో ఏదైతే ఉన్నదో the debate shall be confined to the Bill అని కానీ వారు పాత వాటి గురించి మాట్లాడుతున్నారు. ఇది కాకుండా కూడా కాంగ్రెస్ పార్టీ నేషనల్ పార్టీ. నిన్ననే మహారాష్ట్రలో, మహారాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్ గారు 21.3.2003 న హిందూలో ఇచ్చింది చదువుతాను. Mr. Patil praised the introduction of VAT throughout the country and felt that it would have beneficial effect on the economy of the country and the States. నేను అనేది పక్కన మహారాష్ట్రలో ఏదైతే కాంగ్రెస్ పార్టీ ఉంటూ ఉన్నదో నేషనల్ పార్టీ వారు అక్కడ ప్రైజ్ చేస్తున్నారు. కర్నాటక కూడా ఈ ప్రకారమే అడాప్ట్ చేశారు. మీరు క్రిటిసైజ్ చేస్తున్నారు. ఏమిటి సంగతి?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మంచి పాయింటాఫ్ ఆర్డర్ లేవదీశారు. పాపం సగమే నేర్పించి పోయినట్లున్నారు వారికి. పూర్తిగా నేర్పించినట్లు లేదు. నేను వస్తున్నాను కదా? ఇక్కడ టర్నోవర్ టాక్స్ లేదా? మీరు లేదు అనుకుంటున్నారా?

(అంతరాయం)

శ్రీ పడాల భూమన్న:- ఎప్పుడైతే డిస్కషన్ చేస్తున్నామో రూల్ 190 ప్రకారం బిల్‌కు కన్‌ఫైన్ కావాలి. Either supporting or opposing.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఆ – అంత సులభంగా సమర్థిస్తాను అని ఎట్లా అనుకుంటారు? కొంచెం, కొంచెం ఈక ఈక పీకి హింసించాలి కదా?

(అంతరాయం)

నేను పాయింట్‌కు వస్తున్నాను. Let them talk in whatever manner they like or criticise - I will hear. నేను మూవ్ చేశాను కాబట్టి ఖచ్చితంగా వారు అందరూ చెప్పినవి కూడా నేను వింటాను. కావలసి ఉంటే క్లారిఫికేషన్స్ మళ్లీ అడుగుతాను. మంత్రి గారు ఉంటారో, ఉండరో నాకు తెలియదు కాని నేను ఇనీషియేట్ చేశాను కాబట్టి సభా సంప్రదాయాల ప్రకారం నేను కూర్చుంటాను. వారు చెబుతున్నారు It is the intention of the Government to progressively extend the method of VAT on all commodities over a period of time. అంటే వ్యాట్‌ను గురించి చెబుతూ However, after the systems are established, when the trade adapts to the new tax the VAT will progressively replace turnover tax. అని చెప్పారు. అందుకే వారికి తెలియదు. అది అందుకే నేను చెప్పాను ముందు చరిత్ర అంతా. నేను ఎందుకు వస్తున్నాను 1నే దానికి చెబుతున్నాను. మీరు ఒకసారి చూస్తే క్లాజ్-17, సబ్‌క్లాజ్ 7 టిఓటి ని చూడమనండి. పాత యాక్ట్ చూస్తే అప్పుడు ఏమన్నారు? ఇప్పుడు ఈ కొత్త యాక్ట్ ప్రకారం మూడు లక్షల పైన 20 లక్షల రూపాయల లోపు ఉన్న వారు వ్యాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అవసరం లేదు. కేవలం టి. ఓ. టి డీలర్‌గా రిజిస్టర్ చేసుకుంటారు. అంటే 3 లక్షల రూపాయల క్రింద ఆదాయం ఉన్న వారిని టి.ఓ.టి డీలర్‌గా కూడా రిజిస్టర్ చేసుకోకుండా ఎక్జంప్షన్ ఇస్తున్నాము అని గొప్పగా ఇన్ని వేల మంది, లక్షల మంది వ్యాపార వర్గాల వారికి అవసరం లేదని చెప్పారు. కనీసం రోజుకు రు.1000 లు తీసుకున్నా ఈ మూడు లక్షల లోకి వస్తారు. అంటే దీని ప్రకారం చూస్తే బడ్డీ కొట్టు వాడు, సోడా బడ్డీ వాడు టి.ఓ. టి టర్నోవర్‌లోకి వస్తారు. మీరు ఏమి మేలు చేసినట్లు? రు.3.00 లక్షల ఎక్జంప్షన్ అంటే ఎందరో పోతారు అనుకుని సరే అనుకుంటే ఈ సిగరెట్ బడ్డీ వాడు, సోడా బడ్డీ వాడు టి.ఓ.టి డీలర్‌గా రిజిస్టర్ చేసుకోవలసి ఉంటుంది. గతంలో ఏ.పి.జి.ఎస్.టి చూడండి. నేను ఏమీ పెంచను, ఎవరినీ తీసుకు రాలేదు. కేవలం నేషనల్ పాలసీగా తెచ్చాము అంటున్నారు. నేను నేషను పాలసీకి తరువాత వస్తాను కానీ, గతంలో ఏ.పి.జి.ఎస్.టి యాక్ట్‌లో 5 A 27 of 96 రు.10 లక్షల వరకు ఎక్జంప్షన్ ఇచ్చారు. నేను యాక్ట్ చదివాను. రు.10 లక్షల వరకు ఎక్జంప్షన్ ఇచ్చారు. ఇప్పుడు రు.3.00 లక్షల వరకు అన్నారు. రు.3.00 లక్షలు అంటే ప్రతి వ్యాపారస్థుడు కూడా వస్తాడు. చిన్న వ్యాపారస్థుడు అంటే సోడా

బడ్డీ వాడు, బడ్డీ కొట్టు వాడు కూడా ఉంటారు. వాడు రికార్డులు మెయిన్‌టెయిన్ చేయాలంటే అలివి అవుతుందా? వాడు ఆడిటర్‌ని పెట్టుకోవాలంటే అయ్యే పనా? వాడికే బ్రతుకు తెరువు లేకుండా ఉంటే ఆడిటర్‌ని ఎలా మెయిన్‌టెయిన్ చేస్తాడు? అయ్యకే లేకు అడుక్కు తిన్నట్లు ఉంటుంది. ఇది ప్రతి గ్రామంలో, ప్రతి టౌన్‌లో ఎక్కడైనా కానీ వ్యాట్ డీలర్, టి.ఓ. టి డీలర్ దర్శనం ఇస్తారు. ఇద్దరూ ఉంటారు. ఇప్పుడు మంత్రి గారు ఏదైతే ప్రవేశపెట్టారో దాని ప్రకారం వ్యాట్ డీలర్, టి.ఓ..టి డీలర్ ఉంటారు. అంటే మీరు ఒకసారి క్లాజ్-4, సబ్ క్లాజ్2 అండ్ 3 చూడండి. దీని ప్రకారం వ్యాట్ డీలర్ దగ్గరకు వెళ్లి ఒక మహిళ ఊరగాయ కొనుక్కోవాలంటే 12.5 శాతం యాజ్ పర్ వ్యాట్ పన్ను పే చేయవలసి ఉంటుంది. మరో పక్క టి. ఓ. టి డీలర్ ఉంటారు అనుకోండి.

సా.4.50

టిఓటి డీలర్ దగ్గరకు పోతే అదే ఊరగాయ కొంటే కేవలం 1.25 టిఓటి పే చేయవలసి వుంటుంది. అంటే ధరలో తేడా వుంటుంది కదా. ఈ డిఫరెన్స్ విషయం ఏమిటి? అన్ని రాష్ట్రాల్లో సూత్రప్రాయంగా మేము ఒకటే ప్రకారం నేషనల్ లెవెల్‌లో దృ ష్టిలో వుంచుకొని చేస్తున్నామని అంటున్నారు. ఈ డిఫరెన్స్ ఈ రాష్ట్రంలో మాత్రమే వుంది, ఇతర రాష్ట్రాల్లో లేదు. కావాలంటే కనుక్కోమనండి. తప్పువుతే నేను సరిదిద్దుకుంటాను. నేను ప్రతిపక్షంలో వున్నాను కనుక నా దగ్గర సమగ్ర సమాచారం లేకపోవచ్చు. ఈ రాష్ట్రంలోనే వుంది, ఇతర రాష్ట్రాలలో లేదు. ఒకే ఊరిలోని ఒక అంగడిలో కొంటే ఒక రకంగా, మరొక అంగడిలో కొంటే మరొక రకంగా రేటు వుంటోంది. దీన్ని ట్యాక్స్‌లో లొసుగు అనాలా లేక చంద్రజాలం అనాలా? వివిటి ం- వ్యాట్ - అంటే వేల్యూ యాడెడ్ ట్యాక్స్ అని అన్నారు. నాకు ఒక విషయం అర్థం కావడంలేదు. నేను ట్యాక్స్ విషయాల్లో ఎక్స్‌పర్ట్‌ను కాదు. మీరు యినిషియేషన్ చేయండంటే కొంచెం నేర్చుకున్నాను. Every dealelr shall be liable to pay tax on the goods sold in the State at the rates that are specified in the schedules of the act . The input tax shall be allowed to the VAT dealer for the tax charged in respect of purchase of taxable goods made by that dealer during the tax period.అంటున్నారు. నేను ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. మరొక ఒకటి రెండు నిముషాల టైమ్ మాత్రమే తీసుకుంటాను. కేస్కేడింగ్ ఎఫెక్ట్ వుండదని, ధరలు పెరగవని మంత్రిగారు చెప్పారు. ఒకరు రా మెటీరియల్ వెయ్యి రూపాయలకు కొన్నారనుకుందాము. ట్యాక్స్ పేయబుల్ 10 శాతం, అంటే వ్యాట్ ట్యాక్స్ రు. 100. ఆ వంద రూపాయలు రా మెటీరియల్ సప్లయర్ పే చేశారని అనుకుందాము. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ గూడ్స్ టు హోల్‌సేలర్ తీసుకుంటే ప్రాఫిట్, ట్రాన్స్‌పోర్ట్ ధర వేసుకుంటే రు. 1500 అయిందనుకుందాము. దానిమీద 10 పర్సెంట్ ట్యాక్స్ పేయబుల్ అవుతే రు. 150 అవుతుంది. రు. 150 వ్యాట్ ట్యాక్స్ కరెక్టే కదా. ఇంకొక ట్యాక్స్ రు. 100 పోతే రు. 50 మ్యాన్యుఫ్యాక్చరర్‌కు వస్తుంది. అదేవిధంగా ట్రాన్స్‌ఫర్ ఆఫ్ గూడ్స్ బై హోల్‌సేలర్ టు రిటెయిలర్ తీసుకుందాము. ఆయన ట్రాన్స్‌పోర్ట్, ప్రాఫిట్ వేసుకుంటే రు. 800 అనుకుందాము. దానిమీద 10 శాతం అంటే రు.180 వ్యాట్ ట్యాక్స్ యూనిఫార్మ్‌గా వస్తుంది. మరొక ట్యాక్స్ రు. 150 పోతే రు. 30 హోల్‌సేలర్‌కు పోతుంది. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ గూడ్స్ బై రిటెయిలర్ టు కంజూమర్, ట్రాన్స్‌పోర్టేషన్ , వారి రేటు వేసుకుంటే రు. 2000 అనుకుందాము. నేను ఉదాహరణకు చెబుతున్నాను. అధ్యక్షా, తమకు పంపుతాను, పరిశీలించండి. 10 శాతం అనుకుంటే వ్యాట్ ట్యాక్స్ రు. 200, అందులో యింకొక ట్యాక్స్ రు. 180 వుంది. రు. 20 రిటెయిలర్ మీద పడుతుంది. మొత్తం కలిపితే రు. 200 అవుతుంది. సరుకు రు. 6,800. ఎందుకు పెరిగింది? రేటు పెరగకుండా వుండే అవకాశం లేదు. రేటు పెరగకుండా పోతే సరళీకృత విధానం కదా మరి రేటు తగ్గిందా? రెవిన్యూ రిసీట్స్ ఆన్ సేల్స్ ట్యాక్స్ ఎందుకు తగ్గలేదని అడుగుతున్నాను. మరొకటి కూడా అడుగుతున్నాను. ఇందులో వేల్యూ యాడెడ్ ఏమి వుంది? ఒక మ్యాన్యుఫ్యాక్చరర్ దగ్గర వస్తువు తయారైన తరువాత వేల్యూ యాడ్ అవుతుంది. దానికి వేల్యూ యాడ్ చేసినా అర్థం వుంది. మ్యాన్యుఫ్యాక్చరర్ దగ్గర వస్తువు తయారైన తరువాత అవుట్‌పుట్ ట్యాక్స్, యిన్‌పుట్ ట్యాక్స్ వేసి రేట్ ఫిక్స్ చేస్తారు. తరువాత డీలర్స్‌కు సేల్ చేస్తారు.

ట్రాన్స్‌పోర్టేషన్, ప్రాఫిట్ యాడ్ చేస్తే అది వేల్యూ యాడెడ్ అవుతుంది. ఈ సిస్టంలో యిదెక్కడి అన్యాయం? ఇందులో లోపాలు వున్నాయి. ట్రాన్స్‌పోర్టేషన్‌కు కూడా వినియోగదారుడు ట్యాక్స్ పే చేయాలంటే ఎంత అన్యాయం? దానివల్ల రేటు పెరుగుతే ప్రాఫిట్‌కు, ట్రాన్స్‌పోర్టేషన్‌కు కూడా ట్యాక్స్ పే చేసినట్లు కాదా? కడపలో సిమెంట్ ఫ్యాక్టరీస్ వున్నాయి. కడపలో ఒక ధర వుంటుంది. ట్రాన్స్‌పోర్ట్, ప్రాఫిట్ తగ్గుతుంది కనుక కడపలో సిమెంట్ బ్యాగ్ మీద రేటు తగ్గుతుంది. అదే సిమెంట్ బ్యాగ్ వైజాగ్‌లో అమ్మితే ట్రాన్స్‌పోర్టేషన్, ప్రాఫిట్ పెరుగుతుంది కనుక ధర పెరగదా సర్? వైజాగ్‌లో ఒక ధర, కడపలో మరొక ధర వుంటుంది. ఈ ఎనామలీ ఎలా తొలగిస్తారు? క్లాజ్ 20, సబ్ క్లాజ్ 4 ఒకసారి చూడండి. Every dealer shall be deemed to have been assessed to tax based on the returns fileld by him; if no assessment is made within a period of four years from the date of filing of the return.అంటే ఎవరూ రిటర్న్ ఫైల్ చేయకపోతే చివరకు ప్రతి నెల ఎసెస్ చేసినట్లు కాదా అని అడుగుతున్నాను. అధ్యక్షా, క్లాజ్ 21 చూడమనండి. Where the authority prescribed is not satisfied with a return filed by the VAT dealer or TOT dealer or the return appears to be incorrect or incomplete; he shall assess to the best of his judgement within four years of due date of the return or within four years of the date of filing of the return whichever is applicable. The authority prescribed may, based on any information available or on any other basis, conduct a detailed scrutiny of the accounts of any VAT dealer or TOT dealer and where any assessment as a result of such scrutiy becomes necessary, such assessment shall be made within a period of four years from the end of the period for which the assessment is to be made. ఇదంతా యిచ్చారు. ఇది అవినీతికి వైకుంఠ ద్వారం తెరిచినట్లు కాదా? ఈనాడు వాణిజ్య వర్గాలలో భయాందోళనలకు కారణభూతమైన ఈ క్లాజెస్ 53 నుండి 64 వరకు ఒకసారి చూడండి. అన్ని క్లాజెస్‌లో యింప్రిజన్‌మెంట్ వుంది. క్లాజ్ 62, సబ్‌క్లాజ్ బి చూడండి. ఇది మరీదారుణంగా వుంది. ఇందులో సబ్ క్లాజ్ టు (బి)లో "An answer to a question asked of a person by any authority prescribed or a statement made to another person with the knowledtge that it would be conveyed to any authority prescribed under the act." ఒక వ్యక్తి ఒక అంగడికి పోయి ఏదో అడుగుతాడు. మామూలు యిస్తావా అంటాడు. అతను నేను అడుగుతే ఈ రకంగా కమిట్ అయి కూడా యివ్వలేదని రిటెన్‌గా కాకుండా ఓరల్‌గా కేస్ బుక్ చేయవచ్చు సర్. దానికి ఆధారం ఏముందని అడిగితే నాతో మాట్లాడాడు అని అంటే సరిపోతుంది. ఇటువంటిది సిఆర్‌పిసిలో నేను ఎక్కడా చూడలేదు. కొత్తగా సేల్స్ ట్యాక్స్‌లో పెట్టారు. ఎపిజిసిటిలో కూడా వున్నాయి కదా. మేము ఏమయినా కొత్తగా పెట్టామా అని వారంటున్నారు. అధ్యక్షా, తమకు పంపుతాను, చూడండి. వాటికి కొత్త దానికి తేడా ఏవిధంగా వుందో గమనించవలసిందిగా కోరుతున్నాను. Failure to get registered under Section 17 or cancellation under Section 19. దీనికి యింప్రిజన్‌మెంట్ పెట్టారు. పాత దానిలో ఎపిజిసిటికి సంబంధించి ఫైన్ వుంది. Failure of a VAT dealer to issue a tax invoice under Section 14 or a credit or debit note under Section 15 if such invoice or credit note is not issued as required by Section 14 or Section 15 in any other case.దీనికి యింప్రిజన్‌మెంట్ ఎందుకు పెట్టారు? పాత దానిలో ఫైన్ వుంది. 51లో Failure to comply with recovery provision under Section 29 (Third party) వ్యాట్‌లో యింప్రిజన్‌మెంట్ పెట్టారు. అట్లాగే Failure of the dealer to maintain true and complete accounts and other records. ఆరు నెలలట. పాత దానిలో సేమ్ వుంది. ఇక్కడ ఫెయిల్యూర్ ఆఫ్ రికవరీ ప్రొవిజన్స్‌లో యింప్రిజన్‌మెంట్ పెట్టారు, పాత దానిలో యింప్రిజన్‌మెంట్ లేదు.

సా.5.00

దీనికి ఇక్కడేమో ఇంప్రిజన్‌మెంట్ ఉంది, అక్కడ పెనాల్టీ ఉంది. ఎట్లా ఉందంటే, ఈ దినం వాణిజ్య వర్గాలు ఎంత భయాందోళనగా ఉన్నారంటే, ఏ చిన్న తప్పు జరిగినా ఏదో ఒక వేయి రూపాయిలు ముట్టచెప్పితే పోతుంది కదా జైలుకు వెళ్లే బదులు, జైలుకు పోవాలంటే ఇక వ్యాపారం ఎందుకు అని అనుకొంటున్నారు. మరి ప్రభుత్వానికి ఈ వాణిజ్య వర్గాల మీద ఏదైన కోపమో ఏమో . ఎందుకంటే పొట్టి శ్రీరాములు జిల్లా అడిగారని చెప్పి, వాళ్ల మీద ఇప్రిజన్‌మెంట్ క్లాజ్ పెడితే వారు మర్యాదగా పడి ఉంటారని అనుకొన్నారో ఏమో , ప్రతి సెక్షన్‌లో ఏ పొరపాటు జరిగినా జైలుకు పోవడమేనా? ఇంత అధ్వాన్నం ఏమిటి సార్? పన్నులు వసూలు చేసేటప్పుడు ఆ విధించిన పన్ను ఏదో సంఘానికి, సమాజానికి సేవలు చేయడానికి ఉపయోగపడుతుందనే

ఉద్దేశ్యంతో, ఏదో పేద వర్గాలకు ఉపయోగపడుతుందని కొంత పన్ను విధించవచ్చు. కాని ఈ దినం ఎట్లా ఉందంటే, ఇంత కర్కషంగా వసూలు చేస్తాం, లేకపోతే జైలుకు పంపిస్తాం ఇటువంటి తప్పులు చేస్తే అని చెప్పడం ఎంతవరకు న్యాయం అని అడుగుతున్నాను. పేరుకు మీరు సెల్ఫ్ ఎసెస్మెంట్ అని బయటకు ముద్దుగా చెపుతున్నారు. కాని లోపల చూస్తే ఇన్ని ఇంప్రిజన్మెంట్లు పెట్టారు. దాంతో వ్యాపార వర్గాలు చాల ఆందోళనకరంగా ఉన్నాయి. గతంలో ఇలా ఎవరూ పెట్టలేదు. ఇంతటి ఇంప్రిజన్మెంట్ పెట్టలేదు. ఈ పీనల్ సెక్షన్ పెట్టడం వల్ల ఇప్పటికే రైతులు వ్యవసాయం చేసుకోలేక వ్యవసాయాన్ని వదలిపెట్టి వెళ్లిపోతున్నారు. ఇక మీరు ఇప్పుడు పెట్టిన ఈ పీనల్ ప్రొవిజన్ వల్ల వ్యాపార వర్గాలు కూడ తమ వ్యాపారాలను వదలిపెట్టి పోతారామో సార్. అసలు మనం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నామా? అప్పుడు ఎప్పుడో పూర్వ కాలంలో అడవుల్లోనో, ఎక్కడో ప్రభువులు ఏదో పన్ను, కప్పం కట్టకపోతే కొరడా దెబ్బలు కొట్టేవారు. సరే ఆ కొరడా దెబ్బలు తిని వీపు వాయించుకొని, తిరిగి ఇంటికి చేరవచ్చునులే అనుకొనే వారు. కాని ఇక్కడ ఏకంగా జైలుకే వెళ్ల వలసిన పరిస్థితి వస్తుంది ఈ ప్రభుత్వం చేసే పనుల వల్ల. ఇంత నిరంకుశంగా, ఇంత కర్కషంగా వ్యాట్ను అమలు జరిపి ఎక్కడ అయినా పొరపాటు జరిగితే జైలుకు పంపించే విధానం ఏమిటి? ఇంత కన్నా ఘోరం ఏమి ఉంటుంది సార్? ఈ వాణిజ్య వర్గాలు ఏమైపోతాయి ? వ్యాపారం వదలిపెట్టి వెళ్లిపోతారు. మేము వ్యాపారం చేసి మీకు పన్నులు కడుతున్నప్పుడు ఇన్ని బాధలు అనుభవించాలా అని చెప్పి వ్యాపార వర్గాలు భయాందోళన చెందుతున్నారు. ఇంతకు ముందు రిగోరస్ ఇంప్రిజన్మెంట్ ఉంది. ఇప్పుడు ఈ బిల్లు తెచ్చిన తరువాత అది ఇంప్రిజన్మెంట్ అయింది. ఈ ఇంప్రిజన్మెంట్ క్లాజ్ను తీసేసి ఫైన్ పెడతారా? లేదా ఇంప్రిజన్మెంట్ అలాగే ఉంచుతారా? పెడితే పెట్టుకోండి, మీ ఖర్మకు మీరే అనుభవించుకొంటారు. మాకేమి సంబంధం లేదు. అట్లాగే సార్, క్లాజ్ 85, సెక్షన్ 1 అండ్ 2 చూస్తే ఎంత స్వీపింగ్ పవర్స్ ఉన్నాయో ఒకసారి చూడండి. ఈ సెక్షన్స్ ప్రకారం శాసనసభ అయిపోయిన తరువాత, ఎప్పుడైనా సబార్డినేట్ లెజిస్లేషన్ చేసుకోవచ్చు, రూల్స్ ఫ్రేమ్ చేసుకోవచ్చు అంటున్నారు. అంటే శాసనసభ అయిపోయిన తరువాత దొడ్డిదారిన మాకు చెప్పింది ఒకటి, మీరు మళ్లీ ఇంకొకటి చేసుకొంటారు. అంటే తరువాత జి.ఓ.ల ద్వారా తమ ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చును అన్నమాట. అధ్యక్షా, ఈ బిల్లు అన్నా, యాక్ట్ అన్నా, ఈ శాసనసభ అన్నా అధికారులకు, ప్రభుత్వానికి గౌరవమే లేదు. చెత్త జిఓలన్నింటిని ఆరునెలలకు ఒకతూరి కట్ట కట్టేసి మీ ఇంటికి పంపిస్తుంటారు, మీరు చూసుకోండి. అందులో ఏమి ఉంటుంది అధ్యక్షా, మంచి మంచి జిఓలు, లడ్డులాంటి జిఓలను మచ్చుకు అయినా పంపించరు. ఫోన్ చేసి అడిగినా పంపించనే పంపించారు, మంచి జిఓలను ఫైళ్లల్లో పెట్టుకుంటారు. ఇంత ఘోరమైన ప్రభుత్వం ఇంత పారదర్శకత్వం లేని ప్రభుత్వం ఈ విధంగా స్వీపింగ్ పవర్స్ పెట్టుకొంటూ రేపొద్దున ఎటువంటి ట్యాక్స్లు అయినా విధిస్తారు. ఈ రోజున 12 అన్న దానిని రేపు 15 శాతం చేసుకొంటారు. ఇప్పటికే విష బీజాలు మొలకెత్తుతున్నాయి. ఒక్కొక్క స్టేట్ ఒక్కొక్క విధానాన్ని అవలంభిస్తున్నాయి. రాష్ట్రాలన్నింటిలోనూ ఒకే విధంగా యూనిఫామ్గా ఉండాలి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉండాలని ఈ వ్యాట్ను తీసుకొని వస్తుంటే, అప్పుడే ఎవరి దారి వాళ్లు పడుతున్నారు. ఈ విధంగా శాసనసభను కాదని దొడ్డిదారిన పన్నులు వేసేటట్లు ఇటువంటి స్వీపింగ్ క్లాజెస్ పెట్టుకొన్నారని మనవి చేసుకొంటున్నాను. ఒక్కొక్క రాష్ట్ర ఒక్కొక్క రకంగా ఉందని ఎందుకు చెపుతున్నాను అంటే మన ప్రభుత్వంలో ఉన్నవారు దోహా, దుబాయి పోతారు, సింగపూర్ పోతారు, ఇక్కడేమో సిఐఐ మీటింగ్స్ పెడతారు, వారికి మంచి, మంచి భోజనాలు పెడతారు ఫైవ్ స్టార్ హోటల్స్లోనూ, ఫలక్నుమా ప్యాలెస్లోనూ రాత్రిపూట వారందరిని మంచి విందులతో అనుభవింప చేసి పంపిస్తారు. కాని పాపం పోయిన తరువాత మాత్రం ఇటువైపే చూడటం లేదు. ఏమయ్యా భోజనం పెట్టి, మద్యం తాగించి పంపిస్తే ఒక్కడైనా ఒక్క పరిశ్రమ అయినా ఇక్కడ పెట్టడం లేదేమిటి, ఎంఓయులు కుదుర్చుకుని మళ్లీ ఆంధ్రప్రదేశ్ దిక్కు చూడటం లేదు,అటు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ వైపు పోతున్నారు ఇక్కడకు రారేమి అనుకొంటున్నాం . ఈ ప్రభుత్వం సేల్స్ ట్యాక్స్ ఇన్సెంటివ్స్ ఇచ్చింది. డిఫర్మెంట్ పేమెంట్ అంటే........

(బెల్ )

విప్‌లకు అర్థం కాదులేండి, పెద్ద పెద్ద బిల్లులు అయితే మాత్రం తెచ్చిపెడతారు గాని, దాని గురించి చర్చించే అవగాహన వారికి లేదులేండి..

ఇండస్ట్రీస్‌కు సేల్స్ ట్యాక్స్ ఇన్‌సెంటివ్స్ ఇచ్చారు. దాదాపు మూడు వేల ఇండస్ట్రీస్ ఉన్నాయి. డిఫర్‌మెంట్ ఆఫ్ పేమెంట్ అయితే పరవాలేదు. కాని ఎగ్జంప్షన్ మాట ఏమిటి? ఇదే అభ్యంతరకరంగా ఉంది. ఇప్పుడు వ్యాట్ కింద ఎంగ్జంప్షన్ ఇవ్వరు. ఎందుకంటే మేము నేషన్ వైడ్ పాలసీలో ఉన్నామంటున్నారు. కాని నేను ఒక్కటి అడుగుతున్నాను, సి.ఎం.ల కాన్ఫరెన్స్ అన్నారు ఆన్ వాట్ ? 1999 లో జరిగింది. వ్యాట్ పెట్టాలని సూత్రప్రాయంగా అంగీకరించినపుడు Why the Government has introduced this Target 2000 Scheme ? There is no meaning in this. You are cheating the industrialists. 1999లో కేంద్ర ప్రభుత్వం నుండి సూత్రప్రాయంగా ఇక్కడకు వచ్చిన తరువాత , ఇక్కడేమో టార్గెట్ 2000 స్కీమ్ పెట్టి, ఇండస్ట్రీస్‌కు ఇన్‌సెంటివ్ ఇస్తున్నట్లుగా, సేల్స్ ట్యాక్స్ ఎంగ్జంప్షన్ ఇస్తున్నట్లుగా ఇక్కడ చెప్పి, పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. సరే కొందరు నమ్మలేదు, కొంత మంది నమ్మారు, కొందరు వచ్చి ఉండలేదు. మేము అయితే శృతి మించి ఇచ్చిన ఎంగ్జంప్షన్స్ గురించి విమర్శించాం . కాని ఒక పద్ధతి ప్రకారం, ఒకపాలసీ ప్రకారం ఇచ్చిన ఎగ్జంప్షన్ విమర్శించ లేదు. మీరు ఎగ్జంప్షన్ ఇచ్చిన దాంట్లో అవినీతికి పాల్పడ్డారు అని మాత్రమే విమర్శించాం తప్ప వేరే విధంగా విమర్శించలేదు. కాని ఇక్కడకు వచ్చేసరికి టార్గెట్ 2000 స్కీమ్ చేసిన తరువాత, ఈ ఇన్‌సెంటివ్ స్కీమ్ 31-3-2000న క్లోజ్ అయిపోయి ఉండాలి. కాని the pipeline was extended upto 2002 మరి దీనికి ప్రభుత్వం ఏమి సమాధానం చెపుతుంది? కొందరు మిమ్మల్ని నమ్మి ఇక్కడకు వచ్చారు. బ్యాంకుల నుండి గ్యారంటీ తీసుకొని ఇక్కడ పరిశ్రమలు స్థాపించారు. స్థాపించిన తరువాత ఉన్న పళాన వాళ్ల గొంతులు పిసికేస్తే, వాళ్లు బ్యాంకరులకు ఏమి జవాబు చెప్పుకొంటారు, వినియోగదార్లులకు ఏమి జవాబు చెప్పుకుంటారు? పరిశ్రమలు ఏ విధంగా నడవాలి? నువ్వు ఎగ్జంప్షన్ ఇస్తే ఇక్కడకు వచ్చారు. ఆనాడు 1999 లో సూత్రప్రాయంగా అంగీకరించారు. అయితే ఇన్‌సెంటివ్ 2000 స్కీమ్ ఇంటర్‌డ్యూస్ చేశాక కొంత మంది వచ్చారు, కొంత మంది పోయారు, మీరేమో నేషనల్ పాలసీలో ఉన్నాం అంటున్నారు. ఇప్పుడు పంజాబ్ స్టేట్ ఒక లెజిస్లేషన్ తీసుకొని వచ్చింది. "Where a registered person was enjoying the benefit of exemption and deferment of tax under the Panjab General Sales Tax Act, 1948, immediately before the appointed day and who would have continued to be so eligible on such appointed day, may be allowed such a benefit under this Act for the balance of unexpired period such per centage of gross value of fixed assets as may have been allowed to such person." సార్, మరి ఇటువంటి పరిస్థితి ఉంది. ఈ విధంగా ఇండస్ట్రీస్ ఇన్‌సెంటివ్ పరిస్థితి ఉంటే, టెక్స్‌టైల్ వాళ్లు ఆందోళనలో ఉన్నారు. షుగర్ వాళ్లు, వాళ్ల ఆందోళనలో వాళ్లు ఉన్నారు. తరువాత టొబాకో వాళ్లు వాళ్ల ఆందోళనలో వాళ్లు ఉన్నారు. ఎందుకంటే ఈ టొబాకో, షుగర్, టెక్స్‌టైల్ మీద గతంలో అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ వేస్తూ ఉండే వాళ్లు . దానిని కేంద్ర ప్రభుత్వం తీసుకొని, రాష్ట్రాలకు షేర్ చేస్తూ ఉండేంది. ఇప్పుడేమో వాటిని వ్యాట్‌లో ఇన్‌క్లూడ్ చేయాలా లేక సెకండ్ వ్యాట్ లో పెట్టుకోవాలా అనే దానిని కేంద్రం ఇంకా డిసైడ్ చేసినట్లుగా లేదు. ఆ సందేహం సందేహంగానే ఉంది మంత్రిగారు దానిని నివృత్తి చేయాలి. ఎందుకంటే ఇక్కడేమో కొందరు ఇందాక నా దగ్గరకు వచ్చి అన్నారు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే, వాణిజ్య వర్గాలను ఏదో బీ లిటిల్ చేయాలని కాదు .

సా.5.10

ఈ టాక్సులో కాకుండా, అడిషనల్ ఎక్సైజు డ్యూటీ సెంట్రల్ వాళ్లు వేసుకుంటున్నారు కాబట్టి, దానిలోనే అర శాతం పెరిగినా తప్పు లేదు అన్నారు. '' ఇదేంటయ్యా, అలా పెరిగితే వినియోగదారునికి నష్టం కదా? ప్రజాప్రతినిధిగా నేను టాక్సు పెంచమని ఎట్లా అడుగుతాను? తగ్గించమని అడుగుతాను. 5 శాతం అడిషనల్ టాక్సు డ్యూటీ అంటే ఎందుకు? '' అన్నాను. ఇది వ్యాట్‌లోకి తెచ్చి పెడితే అధికారుల హెరాస్‌మెంటుకి చచ్చిపోతాం అంటున్నారు. ఒక అర శాతం పోయినా ఫరవాలేదు, అక్కడ ఎక్సైజు డ్యూటీలో పెట్టమని అన్నారు. హెరాస్‌మెంటు ఉంటే దానిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేకపోతే సిగ్గు పడాలి. మీరు చెప్పినట్లు

చేస్తే ధరలు పెరుగుతాయి. అడిషనల్ ఎక్సైజు డ్యూటీలో పెట్టుకోమని చెబుతాను అన్నాను. అయితే అధికార యంత్రాంగం అంటే వాణిజ్య వర్గాలు గజగజ వణికి పోతున్నాయి. ఉదాహరణకు టెక్స్‌టైల్స్, షుగరు వాళ్ల బాధలు ఉన్నాయి.

అధ్యక్షా, ఇంకొక విషయం . దీనికి సంబంధించిన కాగితం మీకు పంపించాను. మనకు ఒక ఘన చరిత్ర ఉంది. సరుకు లేకుండానే వే బిల్సు, నకిలీ వే బిల్సు, సీ బిల్సు మీ ఎదురుగా చర్చించాము. లక్షలాది, కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి గండి పడింది. ఒకడు సరుకే తయారు చేయడు. కానీ బిల్లులు వేసి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుంటారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ఎవైల్ చేయడానికి అవకాశం ఉంది. చాలా పెద్ద మనుషులు, ఘరానా మనుషులు ఉన్నారు. పత్రికలలో చూస్తున్నాము. వైట్ కాలర్ క్రైమ్స్ వెనుక రాజకీయ నాయకులు ఉన్నారు. వారి జోక్యం ఉంది. బెంజ్ కార్లు, లార్సెన్ కార్లలో తిరుగుతూ మోసం చేస్తారు. అటువంటి వ్యక్తులు ఇక్కడ ఉన్నారు. మాన్యుఫ్యాక్చర్ చేయకుండా బిల్లు వేస్తారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ఎవైల్ చేసుకుంటారు. దీనికి చెక్ లేదు. అందువల్ల ఇది జరగడానికి అవకాశం ఉంది.

ఇప్పుడు ట్రాన్సిస్టరల్ టాక్సు ఉంది. జనవరి 2003 నుంచి మార్చి 31 వరకు ఇన్‌పుట్ టాక్స్‌కి సబ్సిడీ ఎలిజిబుల్ అన్నారు. అది కూడా ట్రాన్సిస్టరల్ స్టాక్ 3 రోజులలో చేయాలని అన్నారు. అది అంత సులభమా? కొంత టైము ఇవ్వండి . కొంత టైం పొడిగించండి. ఈ బిల్లు ఇంత త్వరగా చేయాల్సిన అవసరం ఏమిటి? మీరు అక్కడ వ్యాట్‌కి ఒప్పుకుని వచ్చారు. 2 సంవత్సరాలు అంటున్నారు. మరి ఏప్రిల్ 1 నుంచి అంటే ఇప్పుడు మార్చి 25 అయింది. ఇదేమి అన్యాయం? వాణిజ్య వర్గాల వారు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్ 1 నుంచి తెచ్చి పెట్టాల్సిన అవసరం ఏమిటి? గత అసెంబ్లీలో పెట్టవచ్చు కదా? లేకపోతే ఈ సెషను మొదట్లో పెట్టి ఉంటే చర్చించడానికి అవకాశం ఉండేది. సెలక్టు కమిటీకి పెట్టమంటే ఏప్రిల్ 1 నుంచి అని ఒప్పుకుని వచ్చామంటున్నారు. నేషనల్ పాలసీ అంటారు. ప్రభుత్వం హైటెక్, దూరదృష్టి అంటారు. విజన్ 2020 అంటారు. కనీసం ప్రజాప్రతినిధులు, వాణిజ్యవేత్తల అభిప్రాయాలు సేకరించడానికి, వినడానికి అవకాశం ఉండేది. కొంచెం టైం ఇచ్చి ఉంటే బాగుండేది. రెండు రోజులు చర్చించాలనుకున్నారు. మీరు అంగీకరించరేమోనని 7 రోజుల ముందు అయినా ఇచ్చారు.

ఎకౌంట్సు మెయింటెయిన్ చేయాలంటే, దీన్ని గురించి ముందే చెప్పాను. ఇది కంబర్సమ్ ప్రొసీజరు. వాళ్లు చేయలేరు. వాళ్లు వ్యాపారమే చేసుకుంటారా లేక ఎకౌంట్సే రాసుకుంటారా? పెద్ద పారిశ్రామిక వేత్తలు అంటే వాళ్లు ఆడిటర్సును పెట్టు కుంటారు. వాళ్లకి వ్యాట్లు, సూట్లు ఒకటే . చిన్న వ్యాపార వేత్తలకు ఆడిటర్ అంటే అదనపు ఖర్చు కాదా? వ్యాట్ షెడ్యూల్ 5 లో వర్క్స్ కాంట్రాక్టర్సు టోటల్ లీజు కాంట్రాక్ట్సు ఉన్నాయి. ఇప్పుడు 12.5 శాతం పెట్టారు. ఉదాహరణకు చెబుతాను. ఇప్పుడు ఇడ్లీ ఉంది. మామూలుగా దానికి టాక్సు లేకుండా రూ.5 అవుతుంది. ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలు కలుపుకుంటే 45 కి 5 కలిపితే రూ.50 అవుతుంది. దాని మీద టాక్సు 12.5 శాతం అంటే ఎంత అన్యాయం? ధరలు పెరగవు, పెరగవు అంటారు. ఇడ్లీ గురించే చెప్పాను. ఇప్పుడు హొటల్‌కు పోని వారెవరు? వాటి ధరలు మరి పెరగవా? కన్సెషనల్ రేటాఫ్ టాక్స్ ఆన్ ఇండస్ట్రీస్‌కి జి ఫారం కొనుక్కోవాలి. గూడ్స్ ఎక్కడైనా ఎపిజిఎస్ ప్రకారం అమ్ముకోవచ్చు. 4వ షెడ్యూల్ ఐటెమ్ 93. రామెటీరియల్ లేనివి కొనుక్కుంటే 12.5 శాతం వేస్తారు. ఇది పరిశ్రమలకు దెబ్బ. ఇన్‌పుట్ టాక్సు సబ్సిడీని ఈ రాష్ట్రంలో ఇస్తున్నాము. ఇతర రాష్ట్రాలలో ఇవ్వడం లేదు. కర్ణాటకలో ప్రొవిజన్ పెట్టారు. తేడాలు లేవు, యూనిఫామ్ పాలసీ అంటున్నారు. కర్ణాటకలో వారు ఇచ్చారు. ఇక్కడ ఇవ్వ లేదు. దాని వల్ల మన వద్ద ఉండే ఫ్యాక్టరీస్‌కు నష్టం కాదా? 5 శాతం టాక్సు కట్టి దేశం మొత్తం మీద అమ్ముకోడానికి? ఎవరెడీ బ్యాటరీస్ కథే ఉంది. ఇటువంటి ఇబ్బంది ఉంది కదా? ఎవరు వస్తారు?

ఇనెలిజిబుల్ ఫర్ ఇన్‌పుట్ టాక్స్ ఫర్ ఎక్సెంప్టెడ్ ఇండస్ట్రీస్‌కి ఇబ్బంది కలుగుతుంది. తర్వాత క్యాపిటల్ గూడ్స్ మీద సెటాఫ్ వచ్చే 3 సంవత్సరాలలో వాడటానికి వీలు లేదని అన్నారు. కాని ఇతర రాష్ట్రాలలో ప్రొడక్షన్ అవుతూనే వాడుకోవచ్చునంటున్నారు. మీరు ఇతర రాష్ట్రాలలో లేదంటున్నారు. ఇతర రాష్ట్రాలలో ఇచ్చారు. లేకుండా ఎట్లా ఉంది? నేషనల్

పాలసీ అంటున్నారు. రెస్ట్రిక్షన్స్ పెట్టారు. రిజిస్టర్ అయినాక ఎక్సెస్ క్రెడిట్ రిఫండ్ ఇస్తారట. ఇదేమి అన్యాయం? నువు కట్టాలి. కాని రిఫండ్ అయితే లేదు. ఇదేం దుర్మార్గం?

నేననేది, ఈ బిల్లులో మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. ఇన్ఫ్లేషన్ వస్తుంది. ధరలు పెరుగుతాయి. మీ భుజస్కందాల మీద ఎన్‌డిఏ గవర్నమెంటు ఉంది కాబట్టి, ఎక్సైజు డ్యూటీ ద్వారా వేస్తే బాగుంటుంది. ఒకటే టాక్సు విధానం పెడితే బాగుంటుంది. లేకుంటే ఒక వస్తువు మీద ఎక్సైజు డ్యూటీ పడుతుంది. ఇక్కడ మళ్లీ వ్యాట్ టాక్సు పడుతుంది. అక్కడ పెంచిన ఎక్సైజు డ్యూటీకి ఇక్కడ వ్యాట్ టాక్సు పడుతుంది. ఇది అన్యాయం. ధరలు, ఇన్ఫ్లేషను పెరిగే అవకాశం ఉంది. ప్రజలకు మోయలేని భారం అవుతుంది. ఈ బిల్లును మేము వ్యతిరేకించ నవసరం లేదు, అలాగని సపోర్టు చేయనవసరం లేదు. మీకు పులగన్నం పెట్టడానికి బిల్లును ఇంప్లిమెంటు చేసుకోండి. అప్పుడు టాక్సు రిఫారమ్సు జోలికి పోయి వాణిజ్య వర్గాలతో చేతులు కాల్చుకున్నారు. ఇప్పుడు వ్యాట్ ఒప్పుకుని వచ్చారు. ఇంప్లిమెంటు చేయండి. చేస్తే మా కుర్చీలు ఖాళీ చేస్తాము. మీరు వచ్చి కూర్చుందురు గాని.

శ్రీ పడాల భూమన్న :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు ఈ బిల్లును సపోర్టు చేస్తున్నారా? రిజెక్టు చేస్తున్నారా? వారు చెప్పలేదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- సార్. డిస్కషన్ ఇంకా ఉంది. చెబుతాము. నేను ప్రస్తుతం చెప్పాను, ఇంట్రడ్యూస్ చేయండి. మా కుర్చీలు ఖాళీ చేస్తాము, మీరు ఈ పక్కకు వచ్చి కూర్చుందురు గాని అన్నాను. మంత్రి గారికి అర్థం కాలేదనుకుంటాను. అటుపక్కకు పోవడానికి ఎవరు కోరుకోకుండా ఉంటారు సార్? మాకు సంతోషమే.

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు ఆ పక్కకు పోయేక డబుల్ వ్యాట్ పెడతారు. ఇప్పుడు సింగిల్ వ్యాటే ఉంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- డబుల్ వ్యాట్‌కు వాళ్లిప్పుడే ఒప్పుకున్నారు. నేను వస్తే చెప్పాను కదా, ఆయిల్, డీసిల్, పెట్రోలు వంటి రెండు మూడు ఐటెమ్సుకు రాయితీలు వస్తాయి.

**సా . 5 . 20**

డా. కె హరిబాబు ః అధ్యక్షా, ఈ రోజు ఒక ప్రత్యేకమయిన దినం . ఎందుకంటే 46 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో అమలులో వున్న ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్‌ట్యాక్స్ కు ఈరోజు చరమగీతం పాడుతూ, ఆంధ్రప్రదేశ్ వాల్యూ యాడెడ్ సేల్స్‌ట్యాక్స్ అనే కొత్తచట్టం ఆచరణలోకి వస్తున్నరోజు . ఈ చట్టం ఏమిటి ఎందుకు వస్తుంది అని పూర్వాపరాలు కొంత ఆలోచన చేసినపుడు 1999 లో ముఖ్యమంత్రుల సమావేశం ఈ దేశంలో కొన్ని విధానాలు అవలంబించాల్సిన ఆలోచనతో ఒక నిర్ణయం తీసుకుని 1 . 1 . 2002 నుండి యూనిఫాంగా ఫ్లోర్‌రేటు తేవాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను అన్ని రాష్ట్రాలకు సమతుల్యంతో ఆలోచించి చేయాలని, రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా వాల్యూ యాడెడ్ ట్యాక్స్ అమలులోకి తేవాలని నిర్ణయించారు . ఆ ముఖ్యమంత్రులలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వున్నారు, కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రులు ఉనారు, బిజెపి ముఖ్యమంత్రులు ఉన్నారు, ఎన్‌డిఎ మిత్రపక్షాల ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ మిత్రపక్షాల ముఖ్యమంత్రులు ఉన్నారు . ఈ నూతన విధానానికి అన్ని రాజకీయపార్టీలకు సంబంధించిన ముఖ్యమంత్రులు ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే, నేను అభిప్రాయపడుతున్నాను అన్ని రాజకీయపార్టీలు ఒక అభిప్రాయానికి వచ్చి ఈ వ్యాట్ సిస్టం ఈ దేశంలో ప్రవేశపెట్టాలని ఆలోచించి ఉంటారని నేను భావిస్తున్నాను . అందువలన నేను వ్యాట్ అవసరం, లేకపోతే అనవసరం అనేదానికి పోకుండా ఎప్పుడయినా ఒక కొత్తవిధానం

మన ఆలోచనలోకి, అమలులోకి వచ్చేప్పుడు దానికి కొంత ప్రతిఘటన రావడం సహజం . అనేక విషయాలు దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాలు అవలంబించి కొత్త మార్గంలో వెళ్లడానికి ప్రయత్నం చేయాలి . అప్పుడు ఆ బాటలో ఎదురయ్యే ముళ్ల ను తీసివేయడానికి ప్రయత్నం చేయాలి . ఈ వ్యాట్‌లో ఏ విధంగా ప్రజల మీద భారం పడబోతుంది ఏ విధమయిన ఇబ్బందులు ఎదురు కాబోతున్నాయి , ఏ విధంగా ప్రజలలో అత్యంత సులభతరమైన పన్నువిధానం అమలుచేయగలము , ఈ చట్టంలో ఏ విధమైన మార్పులు తేగలము అని సూచనల మేరకు మనం పరిమితం కావడం మంచిది అని అభిప్రాయపడుతున్నాను . ఈ కొత్తచట్టం క్రింద ఆలోచించినపుడు కొన్ని విషయాలు ఇందులో రూపొందించారు . వ్యాపారం చేసే ప్రతి వ్యాపారస్థుడు మూడు క్యాటగరీలలోకి వస్తారు . ఒకటి టిపి ఐ డీలరు, రెండు వ్యాట్ డీలరు, మూడు క్యాజువల్ డీలరు ఇందులో వారి ఆదాయం ట్యాక్స్ టర్నోవర్ లేకపోతే క్యాజువల్ ట్రేడర్‌గా ఉంటారు . టిటి, వ్యాట్ లకు వర్తించే ఏ విధమైన పన్నులు చెల్లించకుండా చిరువ్యాపారాలు చేసుకునే విధానం అమలులోకి వస్తుంది . రెండవది సంవత్సరానికి రు 20 లక్షల ట్యాక్సబుల్ టర్నోవర్ లోపు ఉండే అతను వ్యాట్ పరిధిలోకి రాకుండా 1 . 5 శాతం టర్నోవర్ ట్యాక్స్ కట్టుకుంటూ వ్యాపారం చేయవచ్చు అని చెబుతున్నారు . టిటి డీలరు జనరల్ రిజిస్ట్రేషన్ నంబరు తీసుకోవాలనీ, వ్యాట్ డీలరు టిపి ఐ ట్యాక్స్ పేయర్ ఐడెంటిఫికేషన్, టి ఐ ఎన్ ఈ విధంగా వ్యాపారం కొనసాగించుకోవాలనే అంశాలు ఇందులో పొందుపరిచారు . ఇంకొక విషయం స్పష్టం చేశారు . వ్యాట్ అనేది ఏదయినా వస్తువులను అమ్మడం గానీ , కొనడం గానీ మన రాష్ట్ర పరిధి వెలుపల చేస్తే గతంలో ఏ విధంగా సెంట్రల్ ట్యాక్స్ అమలులో ఉందో, ఆ విధమయిన 'సి ' ఫాం ద్వారా సెంట్రల్ సేల్స్‌ట్యాక్స్ యాక్ట్, 1956 పరిధిలో వ్యాట్ దానికి అమలు కాదని స్పష్టంగా చెప్పారు . రెండవ విషయం మీరు ఏదైనా ఎగుమతులు, దిగుమతులు చేసుకుంటే దేశంలోకి దిగుమతి చేసుకున్న తరువాత , వెలుపల ఎగుమతి చేసినా ఆ వ్యాపారస్థుడు వ్యాట్ పరిధిలోకి రారు . ఇంటర్‌స్టేట్ ట్రేడ్, అంతర్రాష్ట్ర వాణిజ్యం చేసినా వ్యాట్ పరిధిలోకి రాదు అనే విషయం ఇందులో పొందుపరిచారు . ఈ విధానంలో గతంలో ఉన్న సేల్స్‌ట్యాక్సే పరిధికి, ఈ వ్యాట్ పరిధికి పెద్ద ఇబ్బందులు లేవు . ఎగుమతులు, దిగుమతులు వీటికి వ్యాట్ విధానం కొంత ఉపయోగ పడుతుంది అనేది దీనివలన మనకు అర్థం అవుతున్నది . ఈ రోజు మన వ్యాట్ గురించి ఆలోచిస్తున్న వ్యాపారస్థులు, దగ్గర నుండి కొంత వ్యతిరేకత ఎదురవుతోంది . నేను చాలామంది వ్యాపారస్థులను అడిగాను, వ్యాట్ అనే మూల విధానానికి వ్యతిరేకమా ? వ్యాట్‌లో పొందుపరచిన కొన్ని నింబంధనలకు వ్యతిరేకమా ? చట్టంలో పొందుపరుస్తున్న ఈ విధానం ఏ విధంగా మార్పు చెందుతుంది, వ్యాపారాలు చేసుకోడానికి ఇబ్బంది లేకుండా ఉంటుందా, ఈ సూచనలు చేస్తారనే విషయం చర్చించాను . ఈ రోజు వ్యాట్ విధానం అనేది ప్రపంచంలో దాదాపు 115 దేశాలు ఈ విధానం అమలులో ఉంది . దీనివలన కొంత ఉపయోగం జరుగుతుంది అని ఆ దేశాలలో భావిస్తుంటే, మన దేశంలో ఈ విధానం ఏ విధంగా పని చేస్తున్నదో చూడడం లో ఏ విధమయిన తప్పు లేదు . అయితే ఒక విషయం స్పష్టంగా సభదృష్టికి తేదలచుకున్నాను . దీనివలన ఏ విధమైన కష్టాలు సంభవించబోతున్నాయో వ్యాపారస్థులకు స్పష్టమైన అవగాహన లేదు . ఏ విధమైన ఉపయోగాలు రాబోతున్నాయో కూడా వారికి అవగాహన లేదు . ప్రభుత్వపరంగా ప్రభుత్వాకారులకు కూడా ఈ చట్టం అమలుచేయడంలో ఏ విధమైన ఇబ్బందులు , కష్టాలు రాబోతున్నాయో, దీనిని అమలుచేయడానికి మార్పులు చేసుకోవాలి అనే విషయం మీద కొంత భయం, సందేహం ఉన్న మాట వాస్తవం . అధ్యక్షా, నేను ఏ విధంగా ఈ రోజు వ్యాపారస్థులకు అవగాహన లేదు, ప్రభుత్వాధికారులకు పూర్తిగా అవగాహన రావడానికి సమయం పడుతుంది అని చెబుతున్నానో, మన శాసనసభ్యులు కూడా ఇది అర్థం చేసుకోడానికి సమయం పడుతుంది . ఆసక్తి లేని అంశం మీద ఓపిక తగ్గుతూ ఉంటుంది కాబట్టి ఆ విధంగా మాట్లాడుకునే వారికి నా సానుభూతి ప్రకటిస్తున్నాను . ఇది ఒక కొత్త చట్టం . కొత్త ప్రయోగం చేస్తున్నాము . దేశవ్యాప్తంగా ప్రయోగం చేస్తున్నాము . ఇందులో రాబోయే ప్రమాదం, ఇబ్బంది, కష్టాలు, సుఖాలు అర్థం చేసుకోడానికి మనకు కొంత సమయం పడుతుంది . ఆ విధంగా ప్రభుత్వానికి మనవిచేసేది ఈ చట్టం అమలులో సానుభూతితో పరిశీలించాల్సిన అవసరం ఉంది .

సా.5.30

సులభతరమైన విధానాలను అవలంభించవలసిన అవసరం వుంది. చిన్న తప్పులను కూడా కొంత ఎక్స్‌క్యూజ్ చేసి ఇబ్బందులు లేకుండా వ్యాపారస్థులను ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం వుంది. తెలిసో, తెలియకో ఏదైనా తప్పు జరిగినప్పటికీ కూడా వ్యాపారుల పట్ల, వాణిజ్య సంస్థల పట్ల సానుభూతితో ఈ చట్టాన్ని అమలు చేస్తేనే ఈ చట్టం పట్ల సానుకూలత ప్రజలలోనూ, వ్యాపారస్తులలోనూ వస్తుంది కాబట్టి ఒక సంవత్సరం పాటు ఈ చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయండి, ఒక విధమైన ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌గా అమలు చేద్దాము, ఒక సంవత్సరం పాటు ఈ చట్టం అమలును సమీక్ష చేద్దాము. ఏ విధమైన మార్పులు చేస్తే ఎవరికి ఇబ్బందులు లేకుండా వుంటాయో మనం చర్చించుకుని మళ్లీ కొత్త మార్గంలో పోవడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా వ్యాపార వర్గాలకు కూడా భయం లేకుండా, సందేహం లేకుండా, నిర్భయంగా మీరు వ్యాపారం చేసుకునే పరిస్థితులు వున్నాయనే పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ రోజున వ్యాపారస్థులు భయపడే అంశాలు రెండే రెండు. ఒకటి, వారు అమ్మే వస్తువుల మీద 'వ్యాట్' విధానంలో పాత పద్ధతులలో కంటే ఈ పద్ధతులలో ఎక్కువ పన్ను పడితే, వారి వస్తువులకు ఎక్కువ వ్యాపారం జరగదు, వారి వ్యాపారం దెబ్బ తింటుందనేది వారి భయం. రెండోది, ఈ చట్టంలో రూపొందించబడిన పెనాల్టీ, తప్పు చేస్తే తీసుకునే చర్యలు ఎక్కువగా వున్నాయి కాబట్టి అధికారులు మనల్ని ఏదో ఒక రూపేణా ఇబ్బందులకు గురి చేసి, మమ్మల్ని జైల్‌లో పెడతామని బెదిరించి, ఇబ్బందులు పెట్టే అనేకమైన క్లాజెస్ వున్నాయి. దాని వల్ల వ్యాపారం చేసుకునే పరిస్థితి సరిగ్గా వుండదనే భయం వుంది.

కాబట్టి మనం ఈరెండు విషయాలలో వ్యాపారస్థుల యొక్క భయ సందేహాలను తీర్చవలసిన అవసరం వుంది. మరొక విషయాన్ని కూడా ఇందులో చెప్పారు, మనం పన్ను విధానాన్ని సులభతరం చేస్తున్నామని. బంగారం, ఆభరణాలు, వజ్రాలు వంటి వాటికి 1% మినహాయిస్తూ, మిగిలిన అనేక వస్తువులకు మేము 4 శాతం పన్ను విధిస్తున్నాము, మరి కొన్ని వస్తువులకు 12.5 శాతం విధిస్తున్నాము, మద్యం, పెట్రోల్ ఉత్పత్తుల వంటి వాటికి ఎక్కువ పన్నులను వేస్తున్నామని చెప్పారు. ఈ చట్టం పట్ల శాసన సభ్యులకు కూడా అవగాహన కలగడం కోసం కొన్ని వివరాలను సభ ముందు వుంచినట్లయితే బాగుండేది.

ఈ వాళ వ్యాపార వర్గాలు ఏ విధంగా భయపడుతున్నారో అనేక వస్తువుల యొక్క పన్ను తేడాలు ఈ కొత్త చట్టం ద్వారా వస్తున్నాయో, ఆ వివరాలను మీరు ఇచ్చి వున్నట్లయితే కొంత అవగాహన కలిగి వుండే అవకాశం వుండేది. గతంలో ఒక వస్తువు మీద ఎంత శాతం వుండేది, ఇప్పుడు ఎంత శాతం వుంది, ఎక్కువా, తక్కువా అనే అంశాలను, వివిధ వస్తువులకు ఒక పట్టిక రూపొందించి అటు శాసన సభ్యులకు, వ్యాపార వర్గాల వారికీ, ప్రజలకూ తెలియజెప్పినట్లయితే బాగుండేది. ఈ రోజు చట్టంలో వచ్చిన ఫైనాన్షియల్ మెమోరాండం ద్వారా మనం చూస్తే, 'వ్యాట్' అనే నూతన విధానాన్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి రు.550 కోట్లు నష్టం వస్తుందని చెప్పారు.

అంటే మనం ప్రజల దగ్గర నుంచి వసూలు చేసే పన్నుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదాయానికి రు.550 కోట్లు తగ్గుతాయని అన్నారు. దానిని కనుక మనం అన్వయించుకుంటే ప్రజల మీద పన్ను భారం ఆ రు.550 కోట్ల మేరకు తగ్గవలసిన అవసరం వుంది. ఏదో ఒక రూపేణా ఇప్పుడు వున్న దాంట్లో కొంచమైనా తగ్గాలని మనకు అవగాహన కలుగుతుంది. మరొకవైపున విమర్శలు – ఈ చట్టం అమలు చేస్తే అనేక వస్తువుల ధరలు పెరుగుతాయి, ద్రవ్యోల్బణం పెరుగుతుంది, ప్రజల నెత్తిన భారం పడుతుంది అనే వాదనలు కూడా వింటున్నాము. కాబట్టి నేను గౌరవ మంత్రి గారికి మనవి చేసేది, మీరు ఏ విధంగా అయితే షెడ్యూలు 1, షెడ్యూలు 2 లలో ఏ వస్తువులకు పన్ను లేదు, ఏ వస్తువులకు ఎంత శాతం పన్ను వుంది, ఈ 'వ్యాట్' విధానంలో అని చెప్పేటప్పుడు, గతంలో వున్న పరిస్థితి ఏమిటి అనేది కూడా స్పష్టంగా పొందుపరచి వున్నట్లయితే మరి కొంత అవగాహన కలిగే అవకాశం వుండేది. షెడ్యూలు–1లో పన్ను లేకుండా చాలా వస్తువులను నివేదించారు.

నేను ఒక్క విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో 24వ ఐటమ్, మాంసం, చేపలు, రొయ్యలు – ఇవన్నీ కూడా నిల్వ చెయ్యనటువంటి వాటికి జీరో శాతం పన్ను వేసారు. ఇది చాలా అన్యాయం. ఈ రోజున చేపలు కాని, రొయ్యలు కాని, మాంసం కాని, కోడి మాంసం కాని నిల్వచేయడం అంటే అర్థం ఏమిటంటే, దాని లైఫ్‌ను పొడిగించాలంటే, రిఫ్రిజిరేటర్లలో పెడతాము, ఐస్‌లో పెడతాము, దానిని చల్లబరుస్తాము. అప్పుడే దాని నాణ్యత మెరుగుపడుతుంది. ఎప్పుడైతే 'నెన్ నాట్ ఫ్రోజెన్'' అని చెప్పారో మన అధికారులు ప్రతి మాంసపు దుకాణాల యజమానులను ఇబ్బంది పెట్టే అవకాశం వుంటుంది. ప్రతి సామాన్య మత్స్యకారుడిని ఇబ్బంది పెట్టే అవకాశం వుంటుంది.

ఎందుకంటే ఈ రోజున చేపల వేట చేసుకునే సామాన్య మత్స్యకారుడు సముద్రంలో చేపల వేటకు వెళ్లినపుడు ఆ బోట్‌లో ఐస్ బాక్స్ పెట్టుకుని, అందులో ఐస్ వేసుకుని వెళ్లి వాటిని అందులో నిల్వ చేసి నాణ్యమైన ఉత్పత్తులను తీసుకొచ్చే పరిస్థితి వుంది. నేను ఈ విధంగా సామాన్యులకు ఇబ్బందులు కలుగకుండా వుండాలంటే, అవి ఐస్‌లో పెట్టినా, పెట్టకపోయినా, ఫ్రీజ్ చేసినా చేయకపోయినా, మాంసం, రొయ్యలు అనేవి ఆహారానికి ఉపయోగపడేవి కాబట్టి, మానవ ఆహారానికి ఉపయోగపడే ఉత్పత్తులకు ' క్యూర్డ్ ', 'ఫ్రోజెన్ ' అనే రెండు పదాలను తొలగించాలని మనవి చేస్తున్నాను.

ఎందుకంటే ఈ రోజున మనం ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహిస్తున్నాము. ప్రాసెస్ చేసిన ఫుడ్‌ను ఎక్కువగా ప్రజలకు అందించాలని అనుకుంటున్నాము. నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు చేరాలని మనం అనుకుంటున్నాము. కుళ్లిపోయిన వస్తువులు ప్రజలకు వెళ్లకూడదని అనుకుంటున్నాము. తాజా అయిన ఫ్రెష్ వెజిటబుల్స్ ప్రజలకు అందించాలనుకుంటున్నాము. కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేసుకోవడానికి ఇన్‌సెన్టివ్స్ ఇచ్చి ఎక్కువ కోల్డ్ స్టోరేజ్‌లు రావాలని అనుకుంటున్నాము. చెట్టున కోసిన కూరగాయలు వేరు, కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టిన కూరగాయలు వేరు అనే విషయాలను మీరు పొందుపరచడం ఎంత మాత్రం సమంజసమూ కాదు, ఎంతమాత్రం సమర్థనీయమూ కాదు. ఏ విధంగానూ దానిని సమర్థించే అవకాశమే లేదని మనవి చేస్తున్నాను.

సమర్థించకపోవడమే కాదు, ఇటువంటి చిన్న చిన్న పదాలను ఇందులో ఉపయోగించడం ద్వారా అధికారులకు లేనిపోని రాళ్లను వారి చేతికి ఇచ్చినట్లవుతుంది. తద్వారా సామాన్య ప్రజల, చిన్న చిన్న వ్యాపారస్థుల చిన్న చిన్న అవసరాలు దెబ్బతినే అవకాశం వుంది కాబట్టి ఇటువంటి చిన్న చిన్న పదాలను వాటికి జోడించవద్దని మనవి చేస్తున్నాను. అట్లాగే ఈ రోజున మనం అందరమూ మాంసం, కోడి మాంసం తింటున్నాము. కోడి మాంసాన్ని ప్రాసెస్ చేసి డ్రెస్ చేసిన డ్రెస్డ్ చికెన్‌ను తింటున్నాము. దానిని కోసి, వేరే విధంగా చేసి అమ్ముతున్నాము. వాటికి అన్నిటికీ ఈ డెఫినిషన్స్ వేరే ఇబ్బందులను క్రియేట్ చేస్తాయి కాబట్టి జాగ్రత్తగా ఆలోచించాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అట్లాగే ఈ వన్ పర్సెంట్ ఆఫ్ లిస్ట్ ఆఫ్ టాక్సబుల్ గూడ్స్‌లో బులియన్స్, జువెలరీ, ప్రెషస్ స్టోన్స్, ఎమరాల్డ్స్, రుబీస్, పెరల్స్ అండ్ సమ్ ప్రెషస్ స్టోన్స్ అని చెప్పారు. అట్లాగే అందులో సింతటిక్ స్టోన్స్‌ను కూడా పొందుపరచవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేర్చి వున్నట్లయితే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను. మీట్ అంటే అందులో చికెన్ కూడా ఇన్‌క్లూడ్ అయి వుంటుందని నేను భావిస్తున్నాను. షెడ్యూల్ 4లో 4 శాతం పన్నులు ఏవైతే వేస్తున్నామో, ఆ అంశాలను పొందుపరచడం జరిగింది.

సా.5.40

చాలా ఎక్కువ స్కోప్ ఇస్తూ, మనం ఈ షెడ్యూల్స్‌లో ఉదహరించబడిన అన్ని వస్తువులను 12.5 శాతంలో వేశాము. చాలా బ్రాడర్ ఫేజ్‌గా పెట్టాము. 12.5 శాతం ఏ వస్తువులకు పన్ను విధిస్తున్నామనేది, ఇందులో మేము చెప్పబడని ఏ వస్తువు అయినా 12.5 శాతంలో వెళుతుందిఅనేది చాలా బ్రాడర్ స్కోప్. ఈ రోజు అధికారులకు ఇచ్చినట్లవుతుంది. ఇది కూడా కొన్ని ఇబ్బందులను తెస్తుందేమో అనే విషయం కూడా స్పెసిఫై చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.ఈ విషయం ఆలోచిస్తే, చాలా మంది వ్యాపారస్థులు ఒక విషయం చెబుతున్నారు. ఈ రోజు హోటళ్లలో తినుబండారాల మీద గతంలో 8 శాతం పన్ను ఉంటే, ఈ నూతన విధానంలో 12.5 శాతం వేశారు. దాని వల్ల హోటల్ వ్యాపారం దెబ్బ తింటుందని చెప్పారు. ప్రభుత్వ వాదన విన్నాను. దాని ప్రకారంగా మనం ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ ఇస్తున్నాము కాబట్టి దానివల్ల 12.5 శాతం 8 శాతానికి వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఇది మనకు పన్ను వేసినట్లు కాదనే వాదన ఉంది. కాని మనం దీనిని పరిశీలిస్తే ఈ లిస్ట్‌లో చూస్తే, హోటల్స్‌లో మనం ఏదయితే తినుబండారాలుగా ఉపయోగిస్తామో చూస్తే, ఉదాహరణకు పాలు తీసుకున్నట్లయితే, ఈ పాలకి జీరో ట్యాక్స్ ఉంది. కూరగాయలు, పండ్లు, మాంసం ఇవన్నీ జీరోపర్సంట్ ట్యాక్స్‌లో పెట్టాము.

ఎప్పుడయితే హోటల్స్‌లో ఎక్కువగా ఉపయోగించే ఈ పదార్థాలను జీరో పర్సంటేజ్ ట్యాక్స్‌లో పెట్టామో ఈ ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ హోటల్‌లో అమ్మే వస్తువుల మీద చాలా తక్కువగా వస్తుంది. 12.5 శాతం పెంచామో ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ తెచ్చుకోవడానికి చాలా తక్కువ అవకాశం ఉంది కాబట్టి ఈహోటల్ వస్తువులు, తినుబండారాల మీద 12.5 శాతం స్పెసిఫై చేస్తున్నామో అది సామాన్య ప్రజలకు ఎక్కువగా హోటల్ భోజనం చేసే మనలాంటి వారందరికి ఇబ్బంది కలుగుతుంది. ఈ హోటల్స్ విషయంలో ఈవిషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఏ విధంగా వారికి వెసులుబాటు కల్పిస్తామో ఆలోచించాలి. ఇంకొక విషయం వ్యాపారస్థులు భయపడుతున్నారు. ఈ రోజు రు.40 లక్షలు దాటితే చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా సర్టిఫై చేసిన రిటర్న్స్ ఫైల్ చేయాలంటున్నారు. లేకపోతే పెనాల్టీ అంటున్నారు.

కాబట్టి ప్రతీ వ్యాపారస్థుడు ఈ చార్టెడ్ అకౌంటెంట్‌ని పెట్టుకోవడం రిటర్న్స్ ఫైల్ చేయడం, ఒకవేళ ఫైల్ చేయడం ఆలస్యం అయితే వీరు వేసే పెనాల్టీ ఎక్కువ ఉందని తెలుపుతున్నారు. ట్యాక్స్ పెట్టకుండా మేము రిటర్న్స్ ఫైల్ చేయడం ఆలస్యం అయితే ప్రతీ నెలా రు.5,000 పెనాల్టీ వేసే విధానం కంప్యూటర్‌లో రూపొందిస్తున్నామని చెబుతున్నారు. తరువాత ట్యాక్స్ ఫైల్ చేస్తున్నాము, ట్యాక్స్ పడడం లేదు కానీ వారు ఆలస్యంగా ఫైల్ చేశారు కాబట్టి రు.5,000 వేస్తామంటే ఇది చాలా అన్యాయం అయిన విషయమని వ్యాపారస్థులు చెబుతున్నారు. అందుకుగాను మంత్రిగారికి ఇచ్చే సూచన ఏమంటే, ఆలస్యంగా ఈ రిటర్న్స్ ఫైల్ చేసినప్పుడు రు.5,000 పెనాల్టీ వేసినప్పుడు, మళ్లీ వారు రిటర్న్స్ ఫైల్ చేసినప్పుడు నిల్ ట్యాక్స్ రిటర్న్ అయితే కంప్యూటర్‌లో ఆటోమ్యాటిక్‌గా రు.5,000 తీసి వేసే విధానాన్ని ప్రోగ్రామింగ్ చేయాలని తమ ద్వారా తెలియచేస్తున్నాను. వారు కంప్లై చేసినప్పుడు ఆ పెనాల్టీ తీసివేసే విధానం ఎప్పుడు చేస్తాము. పర్స్యేటివ్ ఎఫర్ట్స్ మన తరఫు నుండి ఉంటాయి. అక్కడ వ్యాపారస్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

కాబట్టి నిల్ రిటర్న్ ఎప్పుడు ఫైల్ చేస్తారో వ్యాపారస్థుడు వేసిన పెనాల్టీ వెనుకకు తీసుకువెళ్లి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మన చట్టంలో సెల్ఫ్ ఎసెస్‌మెంట్ ఇచ్చాము. వ్యాపారస్థుడికి పన్ను మదింపు చేసుకునే స్వేచ్ఛ ఇచ్చాము. కాబట్టి ఏది సులభతరమని అంటున్నాము. దానితోబాటు తప్పు దొరికితే మనం వేసే పెనాల్టీ ఎక్కువ ఉందని కాబట్టి దానివల్ల భయ సందేహాలు ఉంటున్నాయి. కాబట్టి ఆ పెనాల్టీ విషయంలో ఇంప్రిజన్‌మెంట్ విషయంలో అధికారులు ఎక్కువ కక్ష సాధింపు చర్యలు వ్యాపారుల మీద వర్తింపచేస్తారనే అనే విషయంలో కూడా మనకు అవగాహన ఉండాలి. దానికి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రిటర్న్స్‌విషయంలో గడచిన ఆరు మాసాలు కూడా అసెస్‌మెంట్ ఓపెన్ చేసి పరిశీలించి పెనాల్టీ విధించే

అవకాశాన్ని ఈ చట్టం కల్పిస్తుంది. ఆ విధంగా ఆరు మాసాలు అసెస్‌మెంట్ తెరచే అవకాశం ఇచ్చినప్పుడు చాలా ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి దీనిని మూడు మాసాలకు తిరిగి ఓపెన్ చేసే పరిస్థితికి మార్చినట్లయితే బాగుంటుంది. అది కూడా ఆలోచించాలి. అలాగే డే బుక్, క్యాష్ బుక్ మెయిన్‌టైన్ చేయకపోతే, అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అతని మీద పెనాల్టీ వేసే అధికారం వస్తుంది.

ఈ రోజు వ్యాపారస్థులు మన దేశంలో, రాష్ట్రంలో చూసినట్లయితే ఎక్కువగా వారిలో నిరక్ష్యరాస్యత చోటు చేసుకొని ఉంది. చదువు, సంధ్య లేని వారు చాలా మంది వ్యాపారులు ఉన్నారు. ఈ పెపర్‌వర్క్ సరిగ్గా ఉండవు కాబట్టి నిన్ను పీనలైజ్ చేస్తామనే క్లాజ్ వ్యాపారస్థుణ్ణి చాలా ఇబ్బందికి గురి చేస్తుంది. క్రియాత్మకంగా, ప్రాక్టికల్‌గా మనకున్న పరిస్థితులు ఏమిటనేది ఆలోచించాలి. వ్యాపారస్థులకు ఉన్న విద్యార్హతలు ఏమిటని ఆలోచించాలి. మన వ్యాపారులు పార్ట్ టైమ్ క్లర్క్‌లను పెట్టుకొని లెక్కలు వ్రాసుకునే విధానం ఉంది. రెండు, మూడు రోజులకు ఒకసారి వచ్చి లెక్కలు వ్రాసే ఈ వ్యాపారాలను ఏ రోజు అయినా అధికారి వెళ్లి డే బుక్, క్యాష్‌బుక్ నువ్వు వ్రాసింది సరిగ్గా లేదని ఇబ్బంది పెట్టే పరిస్థితిని ఏ విధంగా నివారించగలమో ఆలోచించాలి. సెక్షన్ 45లో ఫెయిర్ మార్కెట్ వ్యాల్యూ సీజర్ ఆఫ్ గూడ్స్ అథారిటి విషయంలో ఈ చట్టాన్ని అమలుపరచినప్పుడు ఓపెనింగ్ స్టాక్, క్లోజింగ్ స్టాక్ ఏ విధంగా పరిగణిస్తామో, ఇంతవరకూ ఉన్న స్టాక్‌ని క్లోజింగ్ స్టాక్‌గా తీసుకుంటాము, ఆ ట్యాక్స్ వరకూ ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ ఇస్తామనే విషయంలో మూడు నెలలకు ఒకసారిఅని గతంలో చెప్పారు.

కానీ వ్యాపారస్థులు మా దగ్గర అనేక రకాల వస్తువులు గత సంవత్సరం కాలంగా కొన్నవి అమ్ముకోలేక మిగిలినవి ఉంటాయని, అవి అన్నింటికి కూడా ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వకపోతే రాబోయే రోజులలో అమ్మడం కష్టమవుతుందని అంటున్నారు. కాబట్టి క్లోజింగ్ స్టాక్ నిర్ధారణ చేసే విషయంలో గత సంవత్సర కాలంలో ఏదయితే వస్తువులు కొని అమ్ముకోలేక మార్చ్31 క్లోజింగ్ స్టాక్‌లో ఉంటాయో వాటన్నింటికి ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్ ఇచ్చే విధంగా మార్పించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా వ్యాపారస్థుల మనస్సులో ఉన్న భయసందేహాలు తీర్చవలసిన అవసరం ఉంది. ఈ చట్టం అమలుకు అవగాహన పెంచవలసిన అవసరం ఉంది. దీని మీద అనేక సెమినార్లు, సదస్సులు పెట్టారు. అయినప్పటికి ఈ కొద్ది సెమినార్లతో, సదస్సులతో అందరికి పూర్తి అవగాహన కల్పించారని భావించడంలో పూర్తి అవగాహన ఎప్పుడు వస్తుందంటే, ఒక సంవత్సర కాలం ఈ చట్టం అమలుచేసి వ్యాపారస్థులకు, అధికారులకు ఇబ్బంది ఏమిటని ఈ రెండిటిని సమన్వయం చేసుకొని ఏ విధమయిన మార్పులు చేసుకొని ముందుకు వెళ్లాలో అనేది ఆలోచించుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెబుతున్నాను.

మరొక ప్రధానమయిన అంశం పరిశ్రమల రంగంలో ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం. ఇందాకే గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు ప్రస్తావించారు. ఈ రోజు అనేక పరిశ్రమలు ఈరాష్ట్రంలో ఇన్సెంటివ్స్ ఇవ్వడంవల్ల స్థాపించబడ్డాయి. మనకు సేల్స్ ట్యాక్స్ డిఫర్‌మెంట్ విధానం అమలులో ఉంది. ట్యాక్స్ హాలిడే విధానం కొంత కాలం మనం ఇచ్చాము. ప్రభుత్వం ఏ పరిశ్రమలకు ఈ విధమయిన సదుపాయాలు కల్పిస్తామని వాగ్దానాలు చేసి పరిశ్రమలు స్థాపించడానికి కారణభూతమయినాయో, ఆ పరిశ్రమలను తగ్గించే అధికారం మనకు లేదు. వారికి ఆ సదుపాయాలు కంటిన్యు చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయాలు మనం రూపొందించిన చట్టంలో ఎక్కడా మెన్షన్ చేయలేదు. ఆ ప్రొవిజన్ ఎక్కడా లేదు. ఈ ట్యాక్స్ హాలిడే గతంలో మనం ఇచ్చిన పరిశ్రమల కథే. వారు ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల పరిస్థితి ఏ విధంగా అన్నది చెబుతున్నాము. వారికి ఈ వ్యాట్‌లో వచ్చే ఇబ్బంది ఏ విధంగా నివారించగలుగుతున్నాము అనేది చట్టంలో ఎక్కడా పొందుపరచకపోవడం విచారకరమయిన విషయంఅని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

సా.5.50

అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని చెపుతున్నాము. ఈ విషయంలో కొన్ని ప్రతిపాదనలను కొన్ని రాష్ట్రాల వారు చేశారు. The Governments of Maharashtra, Punjab and Gujarat have proposed to continue the benefits of sales tax exemption even after the introduction of V.A.T., which is clear from the following extracts of the budget speeches and also from the proposed draft V.A.T. Act. మహారాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ స్పీచ్‌లో para 2 -- Package Scheme of Incentives -- " As decided in the Chief Ministers' conference, no sales tax based incentives are being granted to industrial units after 2000. There are however units that have been granted these benefits earlier and they presently enjoy the benefits either in exemption mode or deferral mode, I propose to continue the sales tax based incentives presently available to units under the Package Scheme of Incentives. These units which are in exemption mode will continue to enjoy benefits. However, these goods when sold through trading channels will continue to pay tax on value added at that level ". ఈ విధానాన్నే కంటిన్యూ చేస్తామని మహారాష్ట్ర ఆర్థిక మంత్రి చెప్పారు. గుజరాత్ ఆర్థిక మంత్రి బడ్జెటు స్పీచ్‌లోని మూడవ పేజీలో ఇట్లా చెప్పారు. " With a view to honouring the commitment made under the old incentives schemes, the State Government has decided to allow eligible units to avail of the benefits of incentives sanctioned to them. Value additions will be liable to tax at the stage of resale of the goods sold by such eligible units. The dealer purchasing from the tax holiday units has to pay the tax only on his value additions ". ఈ విధంగా చెప్పారు. The Punjab Value Added Tax Act, 2002, Chapter VIII, Section 97 (k) లో ఈ విధంగా చెప్పారు. " Where a registered person was enjoying the benefit of exemption or deferment of tax under the Punjab General Sales Act, 1948 immediately before the appointed day and who would have continue to be so eligible on such appointed day, may be allowed such benefit under this Act for the balance unexpired period or such percentage of gross value of the fixed assets as may have been allowed to such person under the Act ". గుజరాత్‌లో దీనిని ఎక్స్‌టెండ్ చేస్తామని చెప్పారు. మిగతా రాష్ట్రాలో ఈ ఇన్‌సెన్టీవ్‌ని కంటిన్యూ చేస్తామని చెప్పారు. ఆ విషయాన్ని మన యాక్ట్‌లో పొందుపరచాలని కోరుతున్నాము. మన చట్టంలో ఉన్న సెక్షన్ 13(1) ఎ, బి, సి క్లాజ్ యాడ్ చేస్తే, ఇప్పుడున్న యూనిట్స్‌కి మనం సహాయం చేసినట్లౌతుందని తెలియజేస్తున్నాను. Section 13(1) (a), if we modify like this, it will be useful for industry.

(a) -- " provided that in the case of purchases from tax holiday units under various state incentives schemes, the V.A.T. Dealer shall be allowed input tax credit for the amount calculated at the same rate of tax as may be applicable on the said goods as though it is deemed to have been paid ".

ఇంకొకటి B -- a new sub section 13 (1) (a) also should be added. It is like this.

" The sales tax holiday units shall be eligible to claim credit for tax paid on the purchases for business use and the same shall be deducted from the amount of sales tax exemption utilized ".

అలాగే మూడవది (c) Clause -- a new provision to be added in the V.A.T. Act. " The balance period of sales tax holiday shall be proportionately increased in order to utilize the balance amount of sales tax exemption in proportion to the deduction in the rate of sales tax after introduction of V.A.T., as compared to the rate prevailing before V.A.T." . కాబట్టి, ఈ మూడు విషయాలను మనం ఈ చట్టంలో పొందుపరిస్తే దేశంలో పంజాబ్, గుజరాత్, మహారాష్ట్రా రాష్ట్రాల్లో ఏవిధంగానైతే పారిశ్రామిక సంస్థలకు, పరిశ్రమలకు ప్రోత్సాహిన్నిస్తోందో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఇవ్వాలి. మన రాష్ట్రంలో ఏ విధంగానైతే సేల్స్ ట్యాక్స్ ఇన్‌సెన్టీవ్స్ ఇచ్చామో, వారికి ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టాలంటే, వారికి ఇచ్చిన సదుపాయాలు కంటిన్యూ చేయాలంటె, ఆ డెఫరల్ మోడ్, ఎగ్జంప్షన్ మోడ్ సేల్స్ ట్యాక్స్ కంటిన్యూ చేసి ఈ 13 (1) సెక్షన్ మార్పు చేయాలని కోరుతున్నాను. ఈ వ్యాట్ విధానంలో మార్పు చేయకపోతే, గతంలో స్థాపించిన పరిశ్రమలు ఖాయిలా పడి మూతపడే ప్రమాదం వస్తుంది. ఈనాడు ప్రభుత్వం సానుకూలంగా ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. ఈ చట్టంపై నేడు చేసే చర్చ సంపూర్ణమని నేను భావించడం లేదు. ఇది ప్రిలిమినరీ చర్చ మాత్రమే. ఈ చట్టాన్ని అమలు చేస్తూ పోతే మనకు ఎన్నో సమస్యలు, చట్టాలు దృష్టికి వచ్చే పరిస్థితి ఉంది. మనందరం తెలుసుకొనే అవకాశం

ఉంది. కాబట్టి, వచ్చే శాసనసభ సమావేశాల్లో కూడా ఈ వ్యాట్ చట్టం అమలు తీరుపై చర్చ కొనసాగించి, ఏ విధమైన మార్పులు తీసుకొంటే మనం ముందుకు వెళ్లగలుగుతామా అనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదలు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Chairman sir, this V.A.T., Act has been introduced and it is successfully working in 120 countries. The two countries, which have not, yet implemented V.A.T., are India and Ghana. We are having so many countries in our country. Recently, I was told that commercial tax officials have gone to England on a study tour and I do not know what they have learned from there. But whatever they have learned is not being practised or it does not says any thing of their experience in England in the Bill that has been introduced in this august House.

First of all, our objection to this Bill is that there is going to be different rules in the different states. There is going to be disparity of taxes also. This V.A.T., has been successful in Canada for the last 24 years and the reason for it is that the taxes are uniform in all the states of Canada. If we see the statement and objectives of this Bill, at page 94, para two and fifth line, which states that " rate of 4% is proposed on all food grains, other essential items and goods of special importance and standard revenue neutral rate of 12.5% on all other goods ". Sir, all over India, it is only 10% but we have 12.5% here. What is the reason for it?

Secondly, the biggest contribution to sales taxes is coming from the sale of liquor, petrol and diesel. In the financial memorandum of the Bill, at page 96, it says, " the financial implication involved with the introduction of Value Added Sales Tax are estimated to the extent of loss of Rs.550 crores approximately. The Government of India have assured that compensation during the first three years will be provided to make up 100% loss in the first year, 75% loss in the second year and 50% loss in the third year respectively on the basis of suitable mechanism or methodology agreed upon. What is the status of this? What are the modalities? As the Government is saying that there is a loss of Rs.550 crores, when will the Government of India give this amount?

In budget estimates for 2003-2004, second volume -- Taxes on Sales and Trade -- for accounts of 2001-2002, it was 774088.86,000. But when it came to the budget estimates it was 8754. Now, for the revised estimates of 2002-2003, it is going to be 84434900 and for budget estimates of 2003-2004, it is going to be 97412600. How can it go upto Rs.1300 crores? This is very important. I would like to have clarification from the Hon'ble Minister on this point. The state of Andhra Pradesh has highest rates of petrol and diesel. At page 91 of the Bill, Schedule VI, Goods subjected to taxes at special rates -- for liquor -- at the point of first sale in the state -- 70%.

సా.6.00

Fine. No problem because the policy of the Government is that. On prohibition you went back. The second point is petrol other than aviation motor spirit, aviation turbine fuel and diesel is 32.55% and the existing rate, if I am not wrong for petrol is 21%. For diesel it is 19%. How much burden you are going to put on common man? Already, the prices of petrol and diesel are the highest in Andhra Pradesh.

SRI K. VIJAYARAMA RAO: Not to interrupt. Petrol and diesel and also aviation turbine fuel and liquor, these present rates only are to be there. There is no increase. They are present rates only. Just for clarification. They are not under VAT. The existing rates only are repeated.

SRI ASADUDDIN OWAISI: Is there any reason for excluding them? Why have you not brought them under VAT? Moreover, I want to know from the Hon'ble Minister that how much income you are expecting during this year from liquor, petrol and diesel? What are your expectations for the next year? Apart from this, as far as our Party opinion is concerned this Bill requires lot of time and detailed study should be done. There are so many things, which should be dealt with, threadbare. It will be in the fitness of things if the Bill is referred to select committee so that grey points, if any and suggestions that

can be given can be given. The Government is proceeding in a haste manner, which is not good. The reason is Tamil Nadu and Kerala have yet to implement this VAT. If I am not wrong the Delhi Chief Minister had gone on record in T.V that if she would receive representations she might not implement VAT. Another point is that this Bill does not cover inter-State sale transactions. Though it is claimed in the Note that in other federal countries like Canada all inter-State transactions are covered by VAT the tax paid in one State is given credit in the other if the goods move from one State to another. Even in the European Union the tax paid in one country is given credit in the other country if the goods is moved from the latter. Zero rating of tax on inter-State sales while charging CST fully cannot be covering all inter-State sales by VAT and giving input tax credit. Our recommendation is the State Government should move the Central Government to tally scrap the CST act and remove tax on inter-State sales or provide for giving input tax credit on all inter-State purchases which have suffered tax under CST act in the preceding State.

One more point is that this exemption limit of three lakh rupees turnover is still very low. All India I believe it is ten lakh rupees. That can be followed here. In fact, it will be in the fitness of things if dealers having twenty lakh rupees turnover should be exempted totally from the tax. The reason is that this will save the department from unnecessary botheration of running after lakhs of petty dealers having a little return. Instead the attention of tax collecting machinery of Sales Tax Department can be focussed on tackling big dealers which will compensate the loss of revenue on account of exemption of small dealers. In any case, whatever may be the exemption limit there should not be two types of dealers ie., VAT dealer and non-VAT dealer and there should not be parallel administration because it will create a lot of administrative and fiscal complications. A lot of departmental machinery will be unnecessarily engaged in administering lakhs of petty non-VAT dealers to get a little revenue to commensurate with the efforts that they will be putting in. It will create fiscal problems for genuine dealers. They will not get credit on input tax paid on their purchase from non-VAT dealers. Though the tax would have gone to the State they will be in disadvantageous position when compared with other dealers. As far as provision of impressing in the Bill it is totally unnecessary and it is draconian. They will only have unscrupulous officers to threaten and harass the dealers for their own benefit and I suggest that it should be removed. Obtaining of registration certificates should be made more simple, easy and transparent. The traders' association voluntarily coming forward for such certificates should, also, be entrusted with collection of returns and tax by cheques. With regard to assessments only in rare cases and on valid and genuine grounds there should be reopening of assessments. Appeal against assessments should be made easy. There should be no pre-conditions for payment of any part of disputed tax for preferring appeal. The condition of pre-payment of tax for appeal has become strong weapon in the hands of unscrupulous officers to harass the dealers. These are important points and moreover, I request the Hon'ble Minister to please enlighten us that why is it petrol and diesel are not included in the VAT. In the budget estimates how is it that from Rs. 8433 crores you are expecting Rs. 9741 crores? This is very important point and in our Party's opinion it is good if implementation of this Bill is postponed. Let it be referred to a Select Committee so that important suggestions can come up.

Thank you.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన వాల్యూ యాడెడ్ పన్నుకు సంబంధించి, యూనిఫామిటీ ఉండాలని వాళ్లు చేసిన బిల్లు వివిధ రాష్ట్రాలలో వేర్వేరుగా ఉండటం తో వస్తున్న నష్టాన్ని రాకుండా చేయడం కోసం చేసుకున్నది. అంతవరకూ పూర్తిగా దీనిని సమర్ధించాలి. పైగా ఇంకా కొన్ని అదనపు విషయాలను మిత్రులు తెలియజేసినట్లుగా, ఈ బిల్లులో ఉన్న ఉద్దేశాలకు సంబంధించి కొంత ఇబ్బందికరంగా ఉన్నాయి. సరే. ఇది ఏ రకంగా ఉన్నా, పశ్చిమ బెంగాల్‌లో ఛైర్మన్‌గా ఉండి చేసినా కూడా వాస్తవ విషయాలు చూపించినప్పటికీ ఎవరి పరిస్థితులకు అనుగుణంగా వాళ్లకు ఉన్నటువంటి ఉద్దేశాలను చెప్పవలసిన అవసరం ఉంది. కొంతవరకూ ఈ బిల్లు విషయంలో మనకు సంబంధించిన పెద్దలు డిబేటులో లేరని అనుకున్నా దీనిలో రాష్ట్రాలకు వస్తున్నది నష్టమే. కేంద్రానికి అల్టిమేట్‌గా దీనిలో లాభం ఉంది. మొట్టమొదట గా మొదటి సంవత్సరం 100 శాతం వరకూ, రెండవ సంవత్సరం 75 శాతం వరకూ, 3వ సంవత్సరం 50 శాతం వస్తున్నా దీనిలో ఈ

సంవత్సరం రూ.500 కోట్లు మొత్తానికి మొత్తం ఇచ్చే పరిస్థితి ఉంది. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద రిఫ్లెక్ట్ అయింది. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయి గొంతు దాకా ఉన్నాము. శాశ్వతంగా కమిటీకి సంబంధించి ఆలోచన, కమిటీలో వచ్చిన అంశం కాదు. సా.6.10

ఈ విధంగా వేసినటువంటి నష్టానికి సంబంధించి మన వైపు నుంచి తగిన విధంగా సూచన చేయవలసిన అవసరం వుంది. అది శాశ్వతంగా నష్టం పూడ్చడం కోసం రాష్ట్రాలకు నష్టాలు రాకుండా చూసుకోవలసిన అవసరం వుంది. ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలగకుండా ఉండాల్సిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా చెబుతున్నాను.

(అంతరాయం)

He is not our Chairman. He is Minister in West Bengal. నేను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి మాట్లాడుతున్నాను We are having our own views. మాకు ఉండే సిమిలియారిటీస్, మేము ఒకే పార్టీ వాళ్లమే అంతవరకు కాదనం కాని ఆయన చేసినటువంటి ఉద్దేశ్యాలు మంచిగా ఉన్నాయి, ఆయన చెప్పిన విషయాలు మంచిగా ఉన్నాయి. కాని ఛైర్మన్‌షిప్‌లో చర్చించని అంశాలు దీంట్లో రాలేదు. ఈ విషయం కనుక వచ్చివుంటే ఇది నూటికి నూరు శాతం శాశ్వతంగా ఉండాలని చెప్పేవాడు.

(అంతరాయం)

రాష్ట్రాలకు నష్టపెట్టాలని ఆయన ప్రపోజల్ కాదు కాకపోతే మళ్లీ ఒకసారి క్లారిటీ కావాలంటే పశ్చిమ బెంగాల్‌కు ఫోను చేసి తెలుసుకుందాము, ఇంద్రసేనారెడ్డిగారు ఆగండీ. ఈ బిల్లుకు సంబంధించి మంత్రిగారు ఇంటర్‌డ్యూస్ చేసిన దాంట్లో స్పష్టత ఉండాల్సిన అవసరం వుంది, ఇంతకుముందు మిత్రుడు హరిబాబుగారు చెప్పారు. దీనికి సంబంధించి షెడ్యూల్డు 1 నుంచి 6 ఏర్పాటు చేశారు. అనుసూచి-1లో కొన్నింటికి మీరు మినహాయింపు ఇవ్వలేదు. పన్ను మినహాయించబడిన, మాంసము, చేపలు, రొయ్యలు, శుభ్రపర్చని లేక శీతలీకరణ చేయని సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, జంతువులు, పక్షులు మరియు జంతు రోమములు. అంటే ఇది ఏ రూపంగా కూడా స్పష్టతలేదు. ఇది సామాన్యుడు, అతిపేదవాడు, వృత్తి చేసుకొని బ్రతికేవాడు, మీరు క్రుంగ తీయడం, హెరాస్ చేయడానికి క్రుంగతీయటం అంటే ఇప్పటికే వాణిజ్య పన్నులకు సంబందించి ఏ రకంగా ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారో మంత్రిగారికి తెలుసు. ఆఖరికి వీడిని కూడా తప్పని పరిస్థితులలో హెరాస్‌మెంటు వస్తుంది. దయచేసి దీంట్లో స్పష్టత రావలసిన అవసరం వుంది. మరీ ఇబ్బందికరమైన అంశం ఏమంటే ఇప్పుడు అనుసూచి 3లో ఒక శాతము పన్ను బులియన్ వజ్రములు, కెంపులు,ముత్యములు, నీలమణులు మరియు పాక్షిక విలువైన రాళ్లు. ఏది ఏమైన దీనిని ఆలోచించాల్సిన అవసరం వుంది. ఇకపోతే నాలుగు శాతం పన్ను సంబంధించి ఆఖరికి బీడీలు కూడా వదలలేదు. అంటే కెంపులు, వజ్రాలు వాడే వారికి బీడీలు వాడే వారికి తేడా చూపించారు. ఈ పన్ను సైకిళ్లు, మూడు చక్రాల సైకిళ్లు, సైకిలు రిక్షాలు మరియు వాటి విడిభాగములు దానికి ఏమో ఒక శాతం పన్ను దీనికి 4 శాతం పన్ను ఇది అన్యాయం కదా? జాతీయ జండాను వదిలివేశారు.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, గోల్డుపైన ఇప్పుడు కూడా ఒక శాతం పన్ను ఉన్నది. బులియన్ నాట్ టాక్సిబుల్ అది ఎందుకు చేశామంటే ఇతర దేశాలతో పోల్చి చూస్తే స్మగిలింగ్ ఇవి అన్నీ ఉన్నాయి, అంతే కాని హై వ్యాల్యు ఐటమ్ కరెన్సీతో సమానం . యాక్చువల్‌గా అయితే ట్యాక్స్ ఉండకూడదు. మనం ఒక శాతం పన్ను వేశాము అంతేకాని అది గోల్డుకదా అని చెప్పి తక్కువ అని కాదు, ఇప్పుడు ఉన్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నా సబ్ మిషన్ కూడా అదే ప్రభుత్వం అర్థం చేసుకోవలసింది ఏమంటే ఈ కరువులో పేద వాని చెవులు బరువయ్యాయి. పేదవానికి ఎగ్జమ్షన్ ఇచ్చి పెద్దవాడికి ఇంకా అదనంగా వేస్తేపోయిది క దా అంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సిపిఎం ఫ్లోర్ లీడరు నరసింహయ్యగారు మాట్లాడేటప్పుడు చక్కటి సామెతలు చెబుతావుంటారు. ఇప్పుడు చెప్పిన సామెత ఏమంటె పేదవానికి చెవులే భారం అని అంటున్నారు. పేద వానికి చెవులు లేకపోతే వారు వినడానికి అవకాశం ఉండదు కదా, కాబట్టి సామెత మంచిగా లేదు, పేద వాళ్లకి చెవులు అవసరం, చెవులు వుంటే కదా వాళ్లు వినగల్గేది, విత్‌డ్రా చేసుమని చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు దానిని తప్పుగా నిర్వచించి చెబితే నేను చెప్పగల్గేది ఏమి లేదు. చెవులకు వారు పేర్లాడదీస్తున్నారు, పేద వాడు చెవులో బీడి పెట్టుకుంటాడు. పాపం మంత్రిగారు బీడి ఎక్కడ పెట్టుకుంటారో చూడనట్లు వుంది.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, పేదవాని చెవులే బరువు అన్నారు, పేదవాని చెవులకు ఉండే బరువు గురించి రాలేదు, కాకపోతే కరెక్టుగా చెబితే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పేదవాడి బీడి చెవులోనే వుంటుంది, దానిని స్పష్టంగా అర్థం చేసుకోవాలి మన గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన వాళ్లం . చెవి లోపల ఉండే భాగం వినబడేది, చెవి పైన ఉన్న భాగం కాదు. అందుకని దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. పెద్దవాడికి ఒక శాతం పన్ను అంటున్నారు, పేదవాడికి 4 శాతం పన్ను అంటున్నారు. ఇక్కడ స్పష్టత రావలసిన అంశం ఉన్నది. ఇప్పుడు ఇంత రేటు వుంది ఈ 4 శాతం పన్ను వేయడం వల్ల ఇంత తగ్గుతుంది లేకపోతే ఈ రకమైన విలువ వుంటుందని మీరు చూపించి వుంటే మిమ్ములను అన్ని రకాలుగా సమర్థించే వాళ్లం కాదు. ఏ రకంగా అనుమానపడాల్సిన అవసరం లేదు. మర్చెంట్సు అసోసియేషన్ వాళ్లు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు, వాళ్లు రిప్రజంటేషన్సు అందరికి ఇస్తున్నారు. పౌల్ట్రీ ఫార్మర్స్ కూడా ఇస్తునే ఉన్నారు. ప్రతివాడు ఎంతో కొంత బాధతో వణికిపోతున్నారు. ఈ రకమైన వణుకు వచ్చేది కాదు అది చేయకపోవడంవల్ల, ఈ అస్పష్టమైన పద్ధతులవల్ల ఇబ్బందులకు గురౌతున్నారు. ఒక శాతం అంటిరి, జీరో శాతం ఒకటి చూపించారు. అందుకని ఇవి అన్నీ గమనించాలని చెబుతున్నాను. అంతే తప్ప మరొకటి కాదు. ఈ బిల్లుకు సంబంధించినంతవరకు కొన్ని అంశాలను ప్రత్యేకంగా మనం చర్చించాల్సిన అవసరం వుంది. ఉద్దేశాలకు సంబంధించి చాలా స్పష్టంగావుంది. సరుకుల ఉత్పత్తి మరియు పంపిణీలోని అన్ని దశలలో కిస్తులలో వసూలు చేసిన వినియోగముపై విధించిన పన్నుయే వ్యాట్. ముడిసరుకులపై పన్ను (ఇన్‌పుట్‌ట్యాక్సు) జమను అన్ని దశలలో ఇచ్చుటవలన, అది వ్యాపారంపై పన్ను భారాన్ని తొలగిస్తుంది మరియు అంతిమంగా వినియోగదారునిచే చెల్లించబడిన పన్నుకు పూర్తి పారదర్శకతను సాధిస్తుందన్నారు. ఇది ఆ రకంగా వుంటుంది కాని ఈ విషయంలో అర్థం కాలేదు. రామెటీరియల్‌కు సంబంధించి మీరు ఇచ్చినటువంటి మినహాయింపు విషయంలో క్లారిటీ రావలసిన అవసరం వుంది. ˘స్పష్టత లేదు, స్పష్టత తీసుకురావలసిన అవసరం వుంది. వ్యాట్‌కు సంబంధించి నాకు తెలుసు మహారాష్ట్ర గవర్నమెంటు 1995లో ఇది ఇంటర్‌డ్యూస్ చేసింది తరువాత కొన్ని అవంతరాలు వచ్చి అనేక రకాలుగా ఇబ్బందులతో దానిని మళ్లీ విత్‌డ్రా చేసుకున్నారు, అది అవునా ?కాదా? ఒకసారి ఆలోచించాలి , ఏవరి ఆధ్వర్యంలో చేసినా, ఎవరు చేసినా, ఏ రూపంగా ఉన్న కొన్ని విషయాలను ఆచితూచి మనం ఆలోచించాల్సిన అవసరం వుంది. వారే పరిస్థితులను అనుకూలించుకొని వాళ్లే చూడాలి. మనం 22 లక్షల కరెంటు మోటార్లతో వ్యవసాయం చేస్తున్నాము. వాళ్లు ఏమే లక్ష మోటార్లతో వ్యవసాయం చేస్తున్నారు. ఎవరి బేరం ఏరకంగా ఉంది వినియోగదారుడు ఎంత చెల్లిస్తున్నది ఇక్కడ మనం ఒకటి

ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడు సామాన్యుడికి సంబంధించి బిల్లులో చూపించారు. వాటికి సంబంధించి షెడ్యూల్డు 4లో అనేక విషయాలల్లో స్పష్టతలేదు భయంకరమైనటువంటి గోధుమ పిండి, మైదా, రవ్వ, బెల్లం, బియ్యం, తవుడు, ఇవి అన్ని అనేక విషయాలు ఉన్నాయి. వీటిలో మీరు టేబల్ ఇచ్చి వుంటే ఇప్పుడు ఉన్నటువంటి ప్రజంట్ రేటు, ఈ 4 శాతం కల్పుకుంటే ఇంత అవుతుంది అందుకని మీరు ఆంధోళన పడాల్సిన అవసరం లేదు చెప్పి ఈపాటికి మర్చెంట్సుతోటి, ఇంటలెక్చ్యూవల్‌తోటి చర్చివుంటే బాగుండేది. మీరు బడ్జెటును అమాంతం బయటకు తీసుకొనివెళ్లి తరువాత శాసన సభకు తీసుకొనివచ్చాము. ఈ విషయంలో కూడా విస్తారంగా చర్చించివుంటే కొంత బాగుండేంది.
సా.6.20

ఉన్నటువంటి పరిస్థితి ఇది అని చెప్పి ఉంటే బాగుండేది. ఈవిధంగా చెప్పకపోవటంవల్ల కొంత ఇబ్బందికరంగా ఉంది. అనేక రకాల అనుమానాలకు తావిస్తోంది. ఎంతోమంది ఆందోళన చెందుతున్నారు. 8%గా ప్రస్తుతం ఉన్న టాక్స్ 12% పైచిలుకు అవుతుందనే ఆందోళన ప్రతి వినియోగదారుని మీద ఉన్నది. ఇంత టాక్సెస్ ఏరకంగా తట్టుకుంటామనే ఆందోళన కూడా వారిలో వచ్చింది. టాక్సెస్ పెరగటంవల్ల వినియోగం తగ్గటానికి అవకాశం ఉన్నది. ఈ సంవత్సరం డ్రౌట్ ఉంది కాబట్టి ఫెస్టివల్స్‌లో కూడా కనపడాల్సినంత క్రౌడ్ కనపడటంలేదు. పబ్లిక్ తక్కువగా ఉన్నారు. ఎందుకంటే వాడికి ఈరోజు వినియోగించుకునే శక్తి లేదు. ఆదాయం లేదు కాబట్టి ఖర్చుపెట్టే పరిస్థితి లేదు. టాక్సెస్ వేసుకుంటూ పోతూంటే వినియోగదారుడు వినియోగించనందువల్ల సరుకులు మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఆ రకంగా చేయటంవల్ల ఎవరికీ ఉపయోగం ఉండదు. అధికారులకు సంబంధించిన కొన్ని విషయాలను వదిలేస్తున్నాము. అధికారులు సేల్స్‌టాక్స్ లైసెన్స్, రెన్యువల్ మొదలగు పేర్లతో ఎన్నో వేధింపులకు పాల్పడుతున్నారు. కొంచెం ఐరన్ ముందు వేసుకుని అమ్ముకునే వర్తకుల వద్ద కూడా ఎంతో కొంత వసూలుచేసుకునే కార్యక్రమంలో ఉండేవారు. వారికి ఉన్న కళ్లాలు తీసివేస్తే ఇక ఆగుతారా? అధికారులే పన్ను ఎగవేతకు కారణమవుతున్నారు. పి.ఎ.సి.లో బకాయిలు ఎన్ని ఉన్నాయో చెప్పటం జరిగింది, చూపించటం జరిగింది. తినుబండాలకు సంబంధించి కూడా రెండు రకాలుగా టాక్స్ వేయటంవల్ల కన్జ్యూమర్‌కు ఇబ్బంది అవుతోంది. టాక్స్ హోటల్ యజమాని భరాయించడు. తిరిగి మోయలేని భారం కన్జ్యూమర్ మీదనే పడుతుంది. మా పార్టీకి చెందిన పెద్దాయనే దీనికి ఛైర్మన్‌గా ఉన్నారని మిత్రులు చెబుతున్నారు. వాస్తవాలు వాస్తవంగా మాట్లాడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వెస్ట్‌బెంగాల్ అసెంబ్లీలో ఇంట్రడ్యూస్ చేశారు. ఆల్‌రెడీ అయిపోయింది. మనకు సంబంధించినంతవరకు మీరు స్పష్టత లేకుండా పెట్టారు కాబట్టి ఇబ్బందివస్తుందని చెబుతున్నాము. మన రాష్ట్రం నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ విషయాలన్నీ పరిశీలించాలి. వెస్ట్‌బెంగాల్ వారు కూడా ఆరకంగా పరిశీలించుకునే వారికి నష్టంరాకుండా చేసుకున్నారు. బెంగాల్ ప్రభుత్వం, మంత్రులు వారి రాష్ట్రానికి నష్టం వచ్చే పనులు ఎప్పుడూ చేయరు. ఆవిధంగా మనం కూడా ఆలోచించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి(పర్చూరు): అధ్యక్షా, రెండు సంవత్సరాలనుండి ఎదురుచూస్తున్న వ్యాట్ ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టటం చాలా సంతోషించదగిన విషయం. ఇప్పటికే సుమారు 122కు పైగా ప్రపంచదేశాలలో సమర్థవంతంగా నిర్వహించబడుతూ అనేక సత్ఫలితాలను అందిస్తున్న వ్యాట్‌ను మన ప్రభుత్వం కూడా ప్రవేశపెట్టటం చాలా సంతోషించదగ్గ విషయం. ప్రభుత్వపరంగానూ, వ్యాపారస్తులపరంగానూ, వినియోగదారులపరంగానూ ఉన్నత పన్నుల విధానంగా వ్యాట్ ఆవిర్భవించినది. ప్రస్తుతం అమలులో ఉన్న ఎ.పి.జి.ఎస్.టి. పన్ను విధానంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమిస్తూ పూర్తి స్థాయిలో అవగాహనతో కూడిన విధానంగా వ్యాట్ రూపకల్పన చేయబడింది. ఈ పన్ను విధానంలో వ్యాపారస్తుడు తన కొనుగోలుపై చెల్లించిన పన్ను తనపై భారం కాకుడదనే లక్ష్యంతో అమ్మకపు విలువపై చెల్లించవలసిన పన్నునుండి కొనుగోలుపై చెల్లించిన పన్నును మినహాయించి ఆపైన చెల్లించవలసిన మొత్తాన్నే ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంటుంది. ఈ విధానంలో కొనుగోలుపై చెల్లించిన పన్నును ఇన్‌పుట్ టాక్స్ అని వ్యవహరిస్తారు. అవుట్‌పుట్ టాక్స్‌నుండి ఇన్‌పుట్ టాక్స్ తీసివేసి తదుపరి చెల్లించవలసిన మొత్తమును మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. ప్రస్తుత విధానంలో ఇటువంటి అవకాశం లేదు. కొనుగోలుపై

చెల్లించినా మరలా అమ్మకంపై పూర్తిగా చెల్లించవలసి వస్తుంది. ఈ ఇన్‌పుట్ టాక్స్ రిబేట్ అనేది వ్యాపారస్తులకు, వినియోగదారులుకు పూర్తి భారాన్ని రూపుమాపిన వరం వంటిది.

నిర్వహణలో వ్యాపారస్తులకు అత్యంత సరళతరంగా ఉండేందుకు వీలుగా ప్రస్తుత విధానంలోఅమలుపరుస్తున్న ఓపెనింగ్ స్టాక్, క్లోజింగ్ స్టాక్‌లను దృష్టిలో ఉంచుకుని నిర్ణయించే సెటాఫ్ అంశాలను పూర్తిగా సరళీకరించి కేవలం నెలవారీ కొనుగోలు, అమ్మకపు విలువల ఆధారంగా పన్ను చెల్లించే అవకాశం కల్పించబడింది. ఇందువలన వ్యాపారస్తులలో ఉత్పత్తిదారుడు, అమ్మకందారుడు అనే వ్యత్యాసం లేకుండా చేసి అందరికీ సమానంగా ఇనపుట్ టాక్స్ రిబేట్ వాడుకునే అవకాశం కల్పించబడింది. తద్వారా ప్రస్తుత విధానంలో కొద్దిమంది ఉత్పత్తిదారులకు కొన్ని వస్తువులకు మాత్రమే అమ్మకపు సంబంధిత కొనుగోలుకు మాత్రమే పరిమితం చేయబడిన రిబేట్ అవకాశం అందరికీ విస్తరించబడింది. వస్తువుల ఆధారంగా ప్రస్తుతం నిర్ణయించబడిన అనేక పన్ను విధింపు స్థానాలు అన్ని స్థాయిలలో అమ్మకంపైనే విధించి సులభతరం చేయబడినది. ప్రస్తుత విధానంలో ఎదురవుతున్న ప్రధాన సమస్య ఆర్టికల్ డివిజన్. ఏ వస్తువు ఏ షెడ్యూల్‌లో ఏ ఐటమ్ క్రింద పన్ను విధించాలో నిర్ధారించే విషయంలో చాలా క్రియాత్మక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ సమస్యను అధిగమించడానికి, షెడ్యూళ్లను సాధ్యమయినంత తగ్గించి వస్తువుల పన్ను రేట్లను సాధ్యమయినంత తక్కువగా వర్గీకరించడం జరిగింది. వ్యాట్‌లో ప్రధానంగా రెండు పన్ను రేట్లే అమలులో ఉంటాయి. ఒకటి 4% కాగా మరొకటి 12.5% ఎక్కువ వస్తువులకు అమల్లో ఉంటాయి. ఇదికాక 1% మరియు ప్రత్యేక రేట్లు ఉన్నప్పటికీ అవి కేవలం నాలుగు వస్తువులకే పరిమితం. ఇవికాక జీరో రేటెడ్ వస్తువులు అనే భావన ఈ విధానంలో వ్యాపారులకు అత్యంత లాభదాయకమైన, ప్రోత్సాహకరమైన భావన. ఈ భావనను అనుసరించి అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతిచేయబడిన వస్తువులపై అమ్మకపు పన్నును చెల్లించనవసరం లేకపోగా తత్సంబంధిత ఉత్పత్తిలో వినియోగించబడిన కొనుగోలుపై చెల్లించబడిన పన్నును రిఫండ్‌గా అందచేయబడుతుంది. తద్వారా ఉత్పత్తివ్యయం తగ్గడం, వస్తు నాణ్యత పెరగడంవలన అంతర్జాతీయ మార్కెట్‌లో మన వస్తువులు పోటీకి నిలబడి ఫైనాన్షియల్ అప్‌లిఫ్ట్‌మెంట్ సాధించే అవకాశం ఇస్తున్న ఏకైక పన్నుల విధానం ఇది. ఈవిధంగా వినియోగదారునికి అత్యంత ట్రాన్స్‌పరెంట్ విధానంగానూ, వ్యాపారస్తులకు నిర్వహణా సౌలభ్యం ఉన్న ఈజియస్ట్ విధానంగానూ పన్ను భారాన్ని తగ్గించి, పన్నుపై పన్ను విధానాన్ని స్వస్తి పలికి, ఉత్పత్తి వ్యయం తగ్గించి, వస్తు నాణ్యతలో ఔన్నత్యం చూపించి తద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో సమున్నత స్థానాన్ని అందుకునేందుకు దోహదపడనున్న ఏకైకపన్ను విధానాన్ని అమలుపరచేందుకు అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అది సంతోషించదగ్గ విషయం.

ఈ విషయంలో ఎవేర్‌నెస్ కల్పించేందుకు అనేక వందల సమావేశాలు వ్యాపారులకోసం నిర్వహించారు. పశ్చిమబెంగాల్ ఫైనాన్స్ మినిష్టర్ ఛైర్మన్‌గా, కర్నాటక ముఖ్యమంత్రి సౌత్ ఇండియా రాష్ట్రాలకు లీడర్‌గా ఉన్నారు. ఈ వ్యాట్ విధానం దేశవ్యాప్తంగా అమలుజరుగుచున్నది. జాతీయ స్థాయిలోనే విధి విధానాలు, పన్నురేట్లను అన్ని రాష్ట్రాలు కలిసి నిర్ణయించినవి కనుక మనకు ప్రత్యేకమైన స్వాతంత్ర్యము ఉండదు. పార్టీలకు అతీతంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు. మన రాష్ట్రములో ఉత్పత్తి అయిన వస్తువులు ఇతర రాష్ట్రాలలోగాని, ఇతర దేశాలలోగాని అమ్మకం జరగాలంటే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలి. ఇది వ్యాట్ విధానములోనే సాధ్యం. ఈ పద్ధతిలో వర్తక వ్యాపారాలు బాగా అభివృద్ధి చెందుతాయి. వ్యాపారస్తులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పటం జరిగింది. ఈ వ్యాట్‌లో అటువంటివన్నీ సులభతరం చేయటం జరిగింది. ఏ వ్యాపారం బిగిన్ చేయాలన్నా ముందుగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఈ విధానంవల్ల రూ.3 లక్షల టర్నోవర్ పైబడిన వారే రిజిస్ట్రేషన్ చేసుకుని వ్యాపారం చేసుకోవచ్చు. రూ.3 లక్షలనుండి రూ.20 లక్షలవరకు వారే సెల్ఫ్ ఎసెస్‌మెంట్ క్రింద డిక్లేర్ చేసుకోవచ్చు.
సా.6.30

అట్లాగే ఈ విధానంలో పెనాల్టీలు కూడా చాలవరకు తగ్గించబడ్డాయి. వ్యాట్ విధానంలో రిటర్న్‌కు సంబంధించి ఏదైనా తప్పులు చేస్తే ఆరు నెలల లోపల పెనాల్టీ కానీ ఎటువంటి కేసు కానీ లేకుండానే దానిని సరిదిద్దుకునే అవకాశముంది. ఇంతకుముందు ఇటువంటి అవకాశముండేది కాదు. ఇదివరకు ట్యాక్స్ కట్టకపోతే 20 నుండి 30 % వరకు పెనాల్టీ వేస్తే ఇప్పుడు దానిని పది నుండి 15% వరకు తగ్గించడం జరిగింది. అంతే కాకుండా పొరపాటున తక్కువ డిక్లేర్ చేస్తే గతంలో 50% వున్న పెనాల్టీని ఇప్పుడు 10 నుండి 15 శాతానికి తగ్గించడం జరిగింది. తెలియకుండా పొరపాటున తక్కువ డిక్లేర్ చేస్తే 50 శాతం ఉన్న పెనాలిటీని వ్యాట్‌లో పదినుండి పదిహేను శాతానికి తగ్గించడం జరిగింది. టాక్స్ ఎగవేతకు ప్రయత్నిస్తే మూడు వందల నుండి అయిదు వందల వరకు వున్న పెనాలిటీని వ్యాట్‌లో రెండు వందలకు తగ్గించడం జరిగింది. ఇదివరకు టాక్స్ ఎగవేతదారులను ప్రాసిక్యూట్ చేయడానికి డిప్యూటి కమీషనర్ పర్మిషన్ అవసరమైతే ఇప్పుడు వ్యాట్‌లో కమీషనర్ పర్మిషన్ ఇవ్వవలసి ఉంటుంది. వ్యాపారస్తులందరికీ ఈ వ్యాట్ విధానంలో ఉద్యోగుల నుండి ఎటువంటి వేధింపులు లేకుండా, వాళ్లు ఒక గైడ్ లాగా పనిచేసి వారి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి వీలుగా కృషి చేయడం జరుగుతుంది. అదే విధంగా ఇందులో రిజిస్ట్రేషన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్ లాంటివి సులభతరంగా చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ సందర్భంలో ఐడెంటిఫికేషన్ కోసం రేషన్ కార్డు కాని పాస్‌పోర్టు కాని ఉంటే సరిపోతుంది. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రెన్యువల్ విధానాన్ని ప్రతి సంవత్సరం చేసుకునే అవసరం లేకుండా చేయడం జరిగింది. అంతేకాకుండా, రొటీన్ ఇన్‌స్పెక్షన్స్ లేకుండా మూడు లక్షల నుండి ఇరవై లక్షల వరకు ఆదాయం ఉన్న వారు సెల్ఫ్ అసిస్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంది. ఆ పైన సంవత్సరం ప్రాతిపదికన అసిస్‌మెంట్ లేకుండా చేయడం జరిగింది. అదే విధంగా రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఏదైనా పొరపాటు జరిగితే మళ్లీ రివైజడ్ రిటర్న్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. ఆ విధంగా ఉద్యోగుల నుండి ఏ విధమైన వేధింపులు లెకుండా ఈ వ్యాట్ విధానాన్ని అమలు పరచడం జరుగుతుంది. ఈ విధానం గురించి రెండు సంవత్సరాల నుండి వ్యాపారస్తులందరికీ అవేర్‌నెస్ కోసం ఎన్నో కార్యక్రమాలు చెపట్టడం జరిగింది. ఈరోజున ఈ విధానం ఇతర దేశాలలోను ఇతర రాష్ట్రాలలోనూ అమలులో ఉంది కాబట్టి, మన రాష్ట్రంలో కూడా సక్సెస్‌ఫుల్‌గా దీనిని ఇంప్లిమెంట్ చేసుకోవలసిన అవసరం వుంది. కాబట్టి ఈ విధానం పై మన రాష్ట్రంలోని వ్యాపారస్తులు అనుమానాలు వీడి ఈ విధానాన్ని తప్పకుండా ప్రోత్సహించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయరామా రావు: అధ్యక్షా, ఈ వాల్యు యాడెడ్ టాక్స్ బిల్‌ను సభలో ప్రతిపాదించిన తరువాత జరిగిన చర్చలో గౌరవసభ్యులు మైసూరా రెడ్డి గారు, హరిబాబు గారు, అసదుద్దీన్ ఒవైసీ గారు, నోముల నరసింహయ్య గారు లక్ష్మి పద్మావతి గారు చాలా వివరంగా ఎన్నో విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు.......

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ బిల్లు. ఈ బిల్లు విషయంలో ఏమి చర్చ జరుగుతుందన్నది అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీని గురించి పెద్ద వ్యాపారస్తుల నుండి చిన్న వ్యాపారస్తుల వరకు ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. కాబట్టి మిగతా బిల్లుల లాగా ఒకొక్కరితో మాట్లాడించి ఫార్మల్‌గా పాస్ చేయడం కాకుండా, దీని మీద డీప్‌గా డిస్కషన్ జరగవలసి ఉంది. కాబట్టి నేను కోరేదేమిటంటే ఈ బిల్లు పై అన్ని పార్టీలు వివరంగా చర్చించిన తరువాత మంత్రి గారు సమాధానం ఇస్తే బాగుంటుంది. మా పార్టీ తరపున మైసూరా రెడ్డి గారు ఒక యాంగిల్‌లో మాట్లాడారు. ఆ విధంగా మిగిలిన వారు కూడా ఒకొక్క రంగంలో నిష్ణాతులైన వారు ఉన్నారు. వారందరూ కూడా మాట్లాడవలసిన అవసరం వుంది. అజెండాలో రిప్లై ఎలాగూ రేపు పెట్టుకున్నారు కాబట్టి తొందరపడకుండా మిగతా సభ్యులుఅందరు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో డీటేల్డ్ డిస్కషన్ జరగవలసిన అవసరం వుంది. అందులో అనుమానం లేదు. వారి పార్టీ తరపున ఎవరైనా మాట్లాడితే మాట్లాడవచ్చు. అలాగే మా పార్టీ తరపున కూడా కొంతమంది మాట్లాడతారు. సభ్యులు మాట్లాడిన తరువాతనే మంత్రి గారు రిప్లై ఇస్తారు. We have to complete today. కాబట్టి ఈ

రోజే దీన్ని కంప్లీట్ చేసుకునేవిధంగా సభ్యులు ఎవరైనా మాట్లాడవచ్చు. తరువాతే మంత్రి గారి రిప్లై కూడా ఈ రోజు పూర్తి కావలసిన అవసరముంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి రేపు కూడా చర్చ జరుగుతుందని మీరు సర్క్యులేట్ చేసిన అజెండాలో ఉంది కాబట్టి మా సభ్యులు వెళ్లిపోయారు. మీరేమో మంత్రిగారి రిప్లయ్ కూడా ఇప్పుడే వుంటుందని అంటున్నారు. Actually that is the problem. మరిఈ విధంగా రెండు విధాలుగా చేయవలసిన అవసరం ఎందుకొచ్చింది? ఈరోజే రిప్లై ఇస్తే మా వాళ్లు ఎలా మట్లాడతారు?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇంకా చాలా టైం వుంది. ఇప్పుడు కనీసం ఏడు కూడా కాలేదు. కనీసం ఎనిమిది వరకైనా సభ్యులు ఎంతమంది మాట్లాడితే అంత మంది మాట్లాడవచ్చు. సభ్యులు మాట్లాడిన తరువాతే మంత్రి గారు రిప్లై ఇస్తారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫేర్స్ మినిస్టరు గారే ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లని, దీనికి సంబంధించి థరో డిస్కషన్ అవసరమని ఒప్పుకున్నారు కాబట్టి మా సభ్యులు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఆ తరువాత రిప్లై గురించి మీరు తగిన నిర్ణయం తీసుకోవచ్చు. అందులో మాకెటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు(అంబికా కృష్ణ)(ఏలూరు): అధ్యక్షా, 1957లో తీసుకొచ్చిన ఏ.పి.జి.ఎస్.టి యాక్ట్ ఈరోజుతో కాలం చెల్లిపోయి కొత్తగా ఇంకొక యాక్టును తీసుకువస్తున్నాము. ఇది నిజంగా చరిత్రాత్మకమైన దినమే. కాదనడం లేదు. కాని ఈ యాక్ట్ విషయలో గవర్నమెంటు వారు అలాగే ఇతర రాష్ట్రాల వారు అందరూ కలసి ఒక నిర్ణయాత్మకమైన డెసిషన్ తీసుకోడానికి ఇంతకుముందు చాలా తతంగం జరిగింది. అయినప్పటికీ దీనికి సంబంధించి వ్యాపారస్తులలో కొన్ని విషయాలలో డౌట్స్ ఉన్నాయి. ముఖ్యంగా వ్యాపారస్తులకు భయాందోళనలు బాగా ఎక్కువయ్యాయి. దీనికి సంబంధించి డిపార్టుమెంటు వారు చాలా మీటింగులు పెట్టి వ్యాపారస్తులకు కొంతవరకుఅవగాహన కల్పించడం జరిగినప్పటికీ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లలోనే దీనిపై సరైన, సంపూర్ణమైన అవగాహన లేక వ్యాపారస్తులకు కలిగిన భయాందోళనలను, ఇందలోని సాధకబాధకాలను సక్రమంగా తొలగించలేకపోయారు. కాబట్టి దీనిని ఒక సంవత్సరం పాటు ప్రయోగాత్మక పద్ధతిలో అమలు చేస్తే బాగుంటుందని ఆ రకంగా అమలు చేసిన తరువాత దానికి సంబంధించిన శిక్షలను శిక్షాస్మృతి మేరకు అమలుచేయడానికి చర్యలు తీసుకునే విషయం గురించి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

సా 6.40

సేల్స్ ట్యాక్స్ ద్వారా కమర్షియల్ డిపార్టుమెంటుకు వచ్చే ఆదాయంలో సుమారు రూ. 550 కోట్లు తగ్గుతుందని చెప్పారు. ఈ రూ. 550 కోట్లు తగ్గుతుందంటే, వేటి మీద పన్ను ఎక్కువ అయింది, వేటి మీద పన్ను తగ్గిందనే విషయాన్ని చూస్తే చాలా వివరంగా ఇక్కడ చెప్పారు. కోళ్ల దాణా, పశువుల దాణా మీద ఇంతకు ముందు పన్ను నాలుగు శాతం వుంటే ఇప్పుడు దాన్ని పూర్తిగా మినహాయించడం జరిగింది. వక్కపొడి, బేరింగులు, వ్యవసాయ పంపుసెట్లు, అగ్గిపెట్టెలు, కిరోసిన్ లాంటి వాటి మీద ఇంతకు ముందు ఎనిమిది శాతం పన్నుంటే, ఇప్పుడు దాన్ని నాలుగు శాతానికి తగ్గించారు. అలాగే వ్యవసాయానికి ఉపయోగించే ప్లాస్టిక్ పైపులు, ప్రింటింగ్, ప్రింటింగుకు ఉపయోగించే ఇంకులు మొదలైన వాటి మీద ఇంతకు ముందు పన్నెండు శాతం పన్నుంటే ఇప్పుడు అది నాలుగు శాతానికి తగ్గింది. మోటార్లు, మోటారు సైకిల్స్ మీద పన్ను ఇంతకు ముందు పదమూడు శాతం వుంటే, అది ఇప్పుడు 12.5శాతానికి తగ్గింది. అదే విధంగా సిమెంటు, బ్యాటరీలు, ఇంజన్ ఆయిల్స్, లూబ్రికెంట్స్ తదితర వాటి మీద ఇంతకు ముందు పదహారు శాతం పన్నుంటే ఇపుడు అది 12.5 శాతానికి తగ్గించడం జరిగింది. ఈవిధంగా పన్ను రేట్లు తగ్గించడం వల్ల గవర్నమెంటుకు రూ. 550కోట్ల ఆదాయం తగ్గుతుందంటే, ఒక రకంగా వినియోగదార్ల

జేబుల్లోంచి మనం తక్కువే తీసుకుంటున్నామనే విషయాన్ని ఇక్కడ అర్థం చేసుకోవాలి. కాకపోతే ఇక్కడ ముఖ్యమైన విషయాల మీద, పన్నుల వేసే విషయం మీద క్లారిటీ రాలేదు. దాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యంగా వ్యాపార నిమిత్తం ఉపయోగించే సరుకుల డెలివరీ వ్యాన్లకు వాడే డీసిల్ ఆయిల్‌కు సంబంధించి వ్యాట్ మినహాయింపు వర్తించదని చెబుతున్నారు. వాటి మరమ్మత్తులకు అవసరమైన విడి భాగాలకు వ్యాట్ మినహాయింపు వర్తించదని చెబుతున్నారు. జనరల్‌గా ఒక వ్యాపార సంస్థ తయారు చేసే ప్రొడక్ట్ బయకు వెళ్లాలంటే వ్యాన్ ద్వారా తీసుకెళ్లి సేల్ చేయాలి. వ్యాన్ లేకుండా ఆ ప్రొడక్ట్‌ను బయటకు తీసుకెళ్లలేరు, తీసుకెళ్లకపోతే అమ్మకం జరగదు, అమ్మకం జరగకపోతే ట్యాక్స్ రాదు. అటువంటపుడు ఆ వ్యాను కావలసిన మరమ్మత్తులు, డీజిల్ గాని, పెయింటింగు ఖర్చులు గాని, ఇంకొకటి ఇంకొకటి గాని వీటన్నింటికీ వ్యాట్‌లో మినహాయింపు లేకపోతే, ప్రతి సంవత్సరం దాని మెయిన్‌టెనెన్స్ తాలూకు అయ్యే బోలెడంత ఖర్చు ను వ్యాట్ మినహాయింపు క్రింద తీసుకోకపోతే వ్యాపారస్తులు నష్టపోవడం జరుగుతుంది. కాబట్టి ఈ డెలివరీ వ్యాన్లకు సంబంధించిన విషయంలో మినహాయింపు పద్ధతిని అవలంబించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మామూలుగా ప్రైవేటు కార్లు ఉపయోగించే డీజిల్ ఆయిల్‌కు ట్యాక్స్ వేశారు, కాదనడం లేదు. కొన్ని కొన్ని ఫ్యాక్టరీలలో క్యాప్టివ్ పవర్ జనరేషన్ జరుగుతోంది. డీజిల్ ఆయిల్ ను ఉపయోగించి జనరేటర్ల ద్వారా తమకు కావలసిన పవర్‌ను ఉత్పత్తి చేసుకుంటున్నారు. ఈ విధంగా జనరేటర్ల ద్వారా పవర్ ఉత్పత్తి చేసుకోకపోతే ప్రొడక్షన్ జరగదు. ఈ రెండు కూడా ఒకదానికి ఒకటి ముడిపడి వున్నాయి గాబట్టి వ్యాట్‌లో ఈ డీజిల్ ఆయిల్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను.

ముఖ్యంగా చిన్న వ్యాపారస్తుల మీద ఈ వ్యాట్ ప్రభావం చూపుతోంది. వ్యాట్ డీలర్ ఒక వంద రూపాయల వస్తువు అమ్మడం వల్ల అల్టిమేట్‌గా అతను కట్టే ట్యాక్స్ ఎనభై పైసలు అవుతుంది. రూ. 20 లక్షల లోపు వ్యాపారం చేసిన వారికి ట్యాక్స్ లేదు. అయితే టి.ఓ.టి. మాత్రం వుంది. అతను అల్టిమేట్‌గా చెల్లించే ట్యాక్స్ మాత్రం రూ. 1.80 పైసలు అవుతోంది. ఎలాగంటే వంద రూపాయల వస్తువు మీద ఇరవై శాతం లాభం వేసుకుంటే అది నూట ఇరవై రూపాయలు అయినపుడు, దాని మీద నాన్ వ్యాట్ డీలర్ రూ. 1.80 పైసల ట్యాక్స్ కట్టవలసి వస్తుంది. అదే వ్యాట్ డీలర్‌కైతే కేవలం ఎనభై పైసలు మాత్రమే అవుతుంది. ఇది చిన్న వ్యాపారస్తులకు ఒక రకంగా ఇబ్బందికరమైన పరిణామం కాబట్టి దీని గురించి మంత్రిగారు ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా వ్యాట్ అన్నది ఆహ్వానించదగ్గదా కాదా అంటే అందులో ఏమాత్రం సందేహం లేదు, ఖచ్చితంగా ఆహ్వానించదగ్గదే. ఎందుకంటే ప్రపంచంలో చాలా దేశాలు ఈ వ్యాట్ ద్వారానే వ్యాపారం చేస్తున్నాయి. అలాగే మన దేశంలో కూడా దీన్ని అమలు చేయాలని ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే క్లారిటీ లేని కొన్ని రూల్స్ వల్ల వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టే విధంగా అధికారులు వ్యవహరించడానికి ఇక్కడ అవకాశాలున్నాయి. దానికి సంబంధించి కొంత క్లారిటీ రావాలి. ముఖ్యంగా ఇక్కడ జైలు శిక్ష గురించి చెప్పారు. ఇంతకు ముందు మైసూరారెడ్డిగారు కూడా ఆ విషయం గురించి ప్రస్తావించారు. దాన్ని తగ్గించి ఏదో రకంగా మార్పు చేయవలసిన అవసరం వుంది. వ్యాట్ అన్నది ఆహ్వానించదగ్గ పరిణామమే, చక్కగా కన్స్యూమర్స్‌కు క్లారిటీ వస్తుంది. అదే సందర్భంలో ట్యాక్స్ ఎవేషన్ కూడా వుండదు. వ్యాపారస్తులు ఇంతవరకు ఏ రకమైన ఇబ్బందులకు అధికారుల వల్ల గురయ్యారో అటువంటి ఇబ్బందులు లేకుండా వుంటుంది. అందులో డౌట్ లేదు. కాకపోతే ఇంకా కొంచెం వ్యాపారస్తులు అర్థం చేసుకోవడానికి , ఆ పద్దతిలో చేయడానికి వారికి సమయం పడుతుంది, మనకు కూడా సమయం పడుతుంది. ఏప్రిల్ మొదటి నుంచి అమలు చేస్తారో, ఎప్పటి నుంచి అమలు చేస్తారో వెంటనే అమలు చేయండి. అయితే అమలు చేసిన తర్వాత వెంటనే వ్యాపారస్తుల మీద కత్తి ఝుళిపించడమో, అధికారులు వ్యాపారస్తుల మీద జులుం చూపించడమో జరిగితే సమాజానికి రాంగ్ సిగ్నల్స్ వెళతాయి. కాబట్టి ఈవిషయంలో కొంత జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. దీని ఇంప్లిమెంటేషన్‌లో వచ్చే ఇబ్బందులను ఎప్పటికపుడు సార్టవుట్ చేసుకుంటూ సజావుగా జరిగేలా ప్రతి నెలకో, లేకపోతే పదిహేను రోజుల కు ఒకసారి రెవ్యూ చేసుకుంటూ, అర్థం చేసుకుంటూ మంత్రిగారి ద్వారా క్లారిటీ ఇచ్చుకుంటూ పోతే ప్రజలకు మంచి సిగ్నల్స్ వెళతాయి. నేను ఈ వ్యాట్ ను ఆహ్వానిస్తున్నాను, అదే

సందర్భంలో నేను పైన చెప్పిన విషయాలను ప్రభుత్వ దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, ఈ వ్యాట్ పుస్తకం చూడగానే, చాలా ముఖ్యమైనదిగా, చాలా బరువైనదిగా మాత్రమే నాకు కనబడుతోంది. కాయలు, పండ్లు కాచే చెట్లకు రాళ్ల దెబ్బలు తప్పవనే మాట ఎంత వాస్తవమో, ప్రభుత్వానికి పన్నుల రూపేణా ఎక్కువ లాభాలు ఆర్జించిపెట్టే వ్యాపారస్తులను ప్రత్యేక నేరాలనే రాళ్లతో, ట్యాక్సులు ఎక్కువ చేసే రాళ్లతో కొట్టే పరిస్థితి ఈ బిల్లులో చాలా ఎక్కువగా కనబడుతోంది.

శ్రీ కె. విజయరామారావుః వివేకానంద రెడ్డిగారూ, let me say. It will enable you to give me good suggestions. ఇప్పుడున్న జిఎస్‌టి లో ఏఏ పనిష్‌మెంట్స్ వున్నాయో, ఏఏ పెనాల్టీస్ వున్నాయో వాటికంటె ఎక్కువగా ఈ బిల్లులో పెట్టారని అంటున్నారు. Everybody is saying that we have put in very stringent provisions and punishments in this bill. దానికి నేను జవాబు చెబుతాను. ఇప్పుడున్న యాక్ట్‌లో ఇంతకంటె స్ట్రింజెంట్ ప్రొవిజన్స్ వున్నాయి. ఎంతమందిని కమర్షియల్ ట్యాక్స్ వాళ్లు ప్రాసిక్యూట్ చేశారు? They are not police people. They are tax collectors. నేను చెప్పేదేమంటే, మనం ఇప్పుడు బిల్లును కన్సిడర్ చేస్తున్నాం, కన్సిడర్ చేసేటపుడు కొత్తగా ఎక్కువ పన్నులను వేశామా, తక్కువ పన్నులను వేశామా అన్న విషయానికి సంబంధించి kindly have a look and your suggestions are welcome.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, కమర్షియల్ ట్యాక్స్ వాళ్లు పోలీసులు కాదని మంత్రిగారు చెప్పారు. అంతకన్నా భయంకరంగా వున్నారు కమర్షియల్ డిపార్టుమెంటు వాళ్లు . దాన్ని సారు మరచిపోతున్నారు. ఇప్పుడు వ్యాపారస్తులు, వాణిజ్య వేత్తలు వణికిపోతున్నారంటే ఈ వ్యాట్‌కే తప్ప మరొకదానికి కాదు . దీన్ని ఏప్రిల్ ఫస్ట్ నుంచి అమలు చేస్తామని అంటున్నారు. అది ఏప్రిల్ ఫూల్ అవుతుందనే భావన ఇన్ని రోజులు వుండేది. కాని మీతీరును, పద్ధతిని చూస్తుంటే ఎలాగైనా సరే దీన్ని తీసుకరావాలనే ఆలోచనతో వున్నట్లు కనబడుతోంది. ఈ బిల్లును చూసి వ్యాపారస్తులు, వాణిజ్య వేత్తలు, అలాగే నిపుణులు ఏమంటున్నారంటే, this is an imported bill, this is imported by the British Government అని అంటున్నారు. అటువంటి బిల్లు ఈరోజు భారత మార్కెట్ వ్యవస్థను ప్రభావితం చేయబోతోంది. భారత మార్కెట్ వ్యవస్థ చాలా పెద్దది. ఈ భారత వాణిజ్య వ్యవస్థను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో మల్టీ నేషనల్ కంపెనీలు తమ నిర్ణయాన్ని పరోక్షంగా ఈ వ్యాట్ ద్వారా మన మీద రుద్దుతున్నారనే విషయం వాస్తవం . దీనికి ఉదాహరణ కావాలంటే చెబుతాను. ఈనాడు ఎక్స్‌పోర్టుకు జీరో ట్యాక్స్ ఇచ్చాం, ఆవిధంగా జీరో ట్యాక్స్ ఇవ్వడమే గాకుండా ఎక్స్‌పోర్టు మీద వచ్చే ముడిపదార్థాలకు సంబంధించి ట్యాక్స్ రియంబర్స్‌మెంటును చేసుకునే పరిస్థితి ఈరోజు వుందనే మాట వాస్తవం . భారత మార్కెట్ ద్వారా ఎగుమతైన వస్తువులకు సంబంధించి ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం లేదు. వ్యాట్ ద్వారా భారత వ్యాపార పారిశ్రామిక రంగం యొక్క సామర్థ్యాన్ని దెబ్బతీయడం, నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా మల్టీ నేషనల్ కన్సల్టెంట్స్ చేస్తున్న నిర్వాహకమే ఇదనే మాట వాస్తవం.
సా 6.50

ఒక రకంగా చూస్తే పాశ్చాత్య, మంచు దేశాల వర్తక వాణిజ్యాలకు, భారత వర్తక వాణిజ్యాలకు నక్కకు, నాగలోకానికి వున్నంత తేడా వుంది. మనం తల్లి పాలు త్రాగి పెరిగితే, మంచు దేశస్థులు డబ్బా పాలు త్రాగి పెరిగారు. ఒక రకంగా చూస్తే బ్రిటన్ కన్సల్టెంట్‌లతో తయారైనటువంటి ఈ వ్యాట్ ప్రతిలో, అక్కడి వ్యాపారులు, అధికారుల మీద వున్నటువంటి నిబంధనలు చాలా వున్నాయి. కాని ఈ బిల్లులో అవేవీ పొందుపరచినట్లుగా నాకు అనిపించడం లేదు. అవినీతి, అక్రమాలు చేసినటువంటి వ్యాపారస్థుల మీద ఏ చర్యలు తీసుకోబోతున్నారో బ్రిటన్‌లో వున్నప్పటికీ, అటువంటివి ఏవీ ఈ బిల్లులో రాలేదని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను. భారత మార్కెట్ వ్యవస్థకు, ఆర్థిక వ్యవస్థకు న్యాయం జరుగుతుందని ప్రలోభపెట్టడమే ఈ

వ్యాట్ యొక్క లక్ష్యమని నేను మనవి చేస్తున్నాను. కోటీశ్వరులకు, సంపన్నులకు ఎన్నో రాయితీలు రాగా, సామాన్యులకు, చిన్న వ్యాపారస్తులకు నెత్తి మీద టోపి పెట్టడం తప్ప ఇంకొకటి ఏమీ లేదు. అందుకే గాంధీ టోపిని మినహాయించారు. జైలు శిక్షలు, అధిక మొత్తాలలో పెనాల్టీలు, అరెస్టులు, సీజ్ చేయడమనేటటువంటి మాటలు ఇందులో వున్నాయి. ఈ విధంగా బ్లాక్‌మెయిల్ చేసేటటువంటి పద్ధతి కూడా వుంది. అదికూడా తరువాత నేను చెబుతాను. ఈ లోపాలను సవరించాలి. ఆకాశాన్నంటుతున్న ధరలు, రైతులకు గిట్టుబాటు లేనటువంటి ధరలు కలిపి ఒక్కొక్క వినియోగదారునికి మూడు నుంచి నాలుగు రూపాయలు, ఐదు రూపాయల వరకు కూడా పన్ను రూపంలో కారణం లేని చెల్లింపులుగా ఈ వ్యాట్‌లో ప్రతిబింబిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో గాని, అప్లయన్స్‌లో గాని ధరలు ఆకాశాన్నంటుతున్నటువంటి పరిస్థితి వుంది. కొన్ని ఎంపిక చేసినటువంటి వస్తువుల పైన వ్యాట్‌తోబాటు, ఎంట్రీ ట్యాక్స్, లగ్జరీ ట్యాక్స్‌లు అనేటటువంటివి కూడా నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. దానిపైన కూడా మీరు సవివరమైనటువంటి వివరం ఇవ్వవలసి వుంది. దాని మీద సమీక్షించవలసిన అవసరం కూడా వుంది. ఈ విషయాలన్నీ వినియోగదారులను, వ్యాపారస్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పన్నులు, వాటి రేట్లు మారుతూ వుండేటటువంటి పద్ధతి వుంది. మీకు దానిలో కూడా యిస్తాను. మమ్ములను అందరినీ భయపెట్టే పరిస్థితులు వున్నాయి. న్యూట్రల్స్‌గా వుండాలనేటటువంటి దానిలో కూడా మనం పరిగణనలోకి తీసుకుంటే చిన్న వ్యాపారస్తులు, వినియోగదారుల జేబులకు చిల్లి పడడమే తప్ప మరొకటి కాదనేది వాస్తవం . బహుళ జాతి సంస్థలు ఏకీకృత మార్కెట్ విధానాన్ని, నియంతృత్వంతో అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం అవుతుంది. రాష్ట్రాల మధ్య, రాష్ట్రాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం ఈరోజు లేదు. దేశం అంతా, ప్రపంచం అంతా స్వేచ్ఛా వాణిజ్యం వస్తుంది అనుకోవడం ఒక కల అవుతుందనే మాట మాత్రం వాస్తవం. మంత్రిగారు ఈ వ్యాట్ యొక్క ఉద్దేశ్యాలు చెబుతూ, మన రాష్ట్రానికి ఈ వ్యాట్ ఇంప్లిమెంటేషన్ చేస్తే 550 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని చాలా బాధపడుతున్నారు. అదే విధంగా ఇంతకు నాలుగింతలు, వంద రెట్లు ఎక్కువగా వ్యాపారస్తులు కూడా ఈ వ్యాట్ పుస్తకం యొక్క సైజు, బరువు చూసి, వారి యొక్క అవగాహనా సదస్సులు, ఆలోచనా సరళి చూసిన తరువాత యింకా వంద రెట్లు భయపడుతున్నారు. దీని వలన సామాన్యుల పైన భారం పడేటటువంటి అవకాశం వుందని నిపుణుల కమిటీ వాళ్లు చెబుతున్నారు. ఈ మూడు వర్గాలకు కూడా లాభం లేనటువంటి బిల్లు ఎవరి కోసం తెస్తున్నారు? దేని కోసం తెస్తున్నారు? వ్యాపారస్తులు నష్టపోయి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయమునకు గండిపడి, పేదవాడి యొక్క జేబు చిల్లుపడి, వ్యాపారస్తులందరూ భయభ్రాంతులయ్యేటటువంటి పరిస్థితి ఈరోజు వుంది. అసలు ఈ వ్యాట్‌పెట్టిన దాని వలన మనకు ఎంత నష్టము వస్తుందో కూడా నాకు అర్థం కావడం లేదు. ఏ.పి.జి.యస్.టి.లో అప్పుడు లేనటువంటి సరుకులకు కూడా ఇప్పుడు ట్యాక్స్ వేస్తున్నాం . అయినా కూడా నష్టం ఎలా వస్తుంది అనేది ఒక పెద్ద క్వశ్చన్ మార్క్ అవుతుంది. మూడు నుండి 20 లక్షల లోపల వుండే రిటైల్ వర్తకులకు టర్నోవర్ ట్యాక్స్ విధానం 1.5 లక్ష అన్నారు. ఇది కూడా ఒక రకంగా కన్‌ఫ్యూజన్‌గా వుంది. మామూలుగా మనం చిల్లర వ్యాపారస్తులు అంటాము. చింతపండు లాంటివి చిన్న,చిన్నవి అరకేజి నుంచి పావు కేజికి, ఇంకా కూడా తక్కువ అమ్ముకొనే చేసే పరిస్థితి వారిది. మూడు నుంచి ఇరవై లక్షల వరకు వుండే వ్యాపారస్తులు వీరందరూ. అగ్గిపెట్టె నుంచి పూట,పూట తీసుకుపోయే చింతపండు వరకూ బిల్లులు వెయ్యాలంటే ఎంత వరకు ఇది సమంజసమో మీరు ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రతి దానికి మనం బ్రిటన్‌తోను, అమెరికాతోను పోల్చుకోవడం, ఆ విధంగా పెరగాలనుకోవడం తప్పు లేదు కాని ఆ మార్కెట్‌తోబాటు మనం కూడా పెట్టడం అనేది సమంజసమైన విషయం కాదు. పాశ్చాత్య దేశాలలోని వారు వారానికి ఒక రోజు కొనుగోలుకు వెళతారు. వారానికి సరిపడా సరుకులను తెచ్చుకొనే ఆర్థికస్తోమత వారికి వుంది. భారత దేశంలో వుండే వారికి అటువంటి ఆర్థికస్తోమత లేదు. అటువంటి ఆర్థిక పరిజ్ఞానం మనకు యింకా అలవాటు కాలేదు. పూట, పూటకూ అవసరమైనటువంటి మిరియాలు, చింతపండు మొదలైనవి అతి తక్కువ పరిమాణంలో కొనుగోలుచేసే వారిపై కూడా ఈ పన్నుల భారం పడుతుందనేది ఆలోచించవలసిన అవసరం వుంది. నాకు తెలిసినంతవరకు ఎ.పి.జి.యస్.టి.లో మూడు లక్షల రూపాయల లోపు వారికి ట్యాక్స్ లేదు. ఇప్పుడు వ్యాట్‌లో రాదు అన్నారు. నాకు తెలిసి గతంలో కూడా ఎ.పి.జి.యస్.టి. లో వారికి ట్యాక్స్ లేదు. అది ప్రత్యేకంగా దీనిలో ఎందుకు చూపిస్తున్నారు. ఏ విధంగా వ్యాట్‌ను మేము పేద ప్రజానీకానికి అందుబాటులోకి తేబోతున్నాం అని చూపించడానికి మాత్రమే తీసుకువచ్చారు. డి.సి.టి.వోలకు కూడా ఇన్‌స్పెక్షన్ చేసే అధికారం యిచ్చారు. దాని వలన ఎన్నో

ప్రమాదాలు వస్తున్నాయి. మనుషులందరూ మంచివాళ్లు కాదు. అలాగే మనుషులందరూ కూడా చెడ్డవాళ్లు కాదు. అలాగే ఉద్యోగులందరూ చెడ్డవాళ్లు కాదు. వారిలో కూడా చాలా ఉత్తములు వున్నారు. దుర్మార్గులు వున్నారు. అటువంటి మంచి ఆయధమును ఒక్కరి చేతిలో పెట్టడం అనేది సమంజసమైన మాట కాదు. ఈ రోజు ప్రతియొక్క వ్యాపారస్తుడి వద్ద కొన్ని లక్షలు, కోట్లు విలువ చేసే ఓల్డ్ స్టాక్స్ వున్నాయి. ఇవి ఎలక్ట్రికల్ కానివ్వండి. మెకానికల్ కానివ్వండి. ఇటువంటి వాటిలో ఓల్డ్ స్టాక్స్ వుండితీరతాయి.

రా. 7.00

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

వాటికి మనం ఇక్కడ ఆల్‌రెడీ టాక్సేషన్ వేసి ఉన్నాము. వాటికి మరలా టాక్సేషన్ వేస్తే డబుల్ టాక్సేషన్ అవుతుంది. It is my doubt. అది క్లియర్‌చేయాలి. మందులషాప్స్‌వారు ఈరోజు ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా బంద్‌చేస్తున్నారు. మొన్న వేరే వ్యాపారస్తులు చేశారు. అంతకుముందు ప్రజలు చేశారు. ఏ వ్యాపారస్తుడూ దీనికి నిర్భీతితో అంగీకారం తెల్పటంలేదు. అవగాహనా సదస్సులు సరిగా జరగలేదు. వస్త్రానికి సంబంధించి 1957కు ఛేంజెస్ ఈనాడు దీంట్లో తీసుకురాబోతున్నారు. ఈనాడు వారికి డబుల్ టాక్సేషన్ అవుతుందనేది వాస్తవం. ఈ బిల్లువల్ల రైతులు వాడే విత్తనాలకు సైతం టాక్స్ పడే పరిస్థితి ఉంది. ఈ బిల్లువల్ల ముగ్గురు మాత్రమే ఆనందంగా, హాయిగా ఉన్నారు. రాష్ట్రప్రభుత్వం బాధపడుతోంది, వ్యాపారస్తులు బాధపడుతున్నారు. రూ.550 కోట్లు నష్టపోతున్నామని రాష్ట్ర ప్రభుత్వం బాధపడుతోంది. ఒక ఫేస్‌లో ఫైనాన్స్ మినిష్టర్‌గారు కూడా చాలా బాధపడుతున్నారు. ఎం దుకంటే రూ.550 కోట్లు పోతున్నాయి. ఇంత డబ్బు అవుతుందని వ్యాపారస్తులు కూడా బాధపడుతున్నారు. తమకు రూ.4, రూ.5 టాక్స్ ఎక్కువ పడుతుందని ప్రజలు బాధపడుతున్నారు. ముగ్గురు మాత్రం ఆనందిస్తున్నారు. వారెందుకు ఆనందిస్తున్నారో నాకైతే అర్థకావటంలేదు. కమర్షియల్ టాక్సెస్ మినిష్టర్‌గారు, ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఇంకొక ఫేస్‌లో ఆనందంగా ఉన్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: నేను బాధపడే మాట వాస్తవమేగాని రూ.500 కోట్లు లేక రూ.600 కోట్లు తగ్గితే ప్రజలు మాత్రం ఆనందిస్తారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఫైనాన్స్ మినిష్టర్‌గారి ఒక ఫేస్‌గురించి మాత్రమే చెప్పాను. ఇంకొక ఫేస్‌లో వారు ఆనందిస్తున్నారు. వ్యాట్ చూసిన తరువాత మందుప్రియులకు ఏదో గుర్తుకువచ్చి ఆనందపడుతున్నారు. ఇదట్లా అయిపోయింది. పేజ్ 26లో 3, 4, 5, 6 సెక్షన్లు చూడండి. వ్యాపారులు సమర్పించిన రిటర్న్స్‌లో అసంపూర్తి విషయాలు పొందుపరచి ఉన్నట్లయితే, గణాంక వివరాలలో లోపాలు ఉన్నట్లయితే 4 సంవత్సరాల్లో ఎప్పుడైనా ఆ అధికారి పట్టుకోవచ్చు. ఈ లోపల ఆయన స్కూటర్ మీదో, కారు మీదో తిరగవచ్చు. వ్యాపారస్తుడు అప్పటిదాకా అంగడిలో ఉన్న తన పెట్టెవద్ద కూర్చునే పరిస్థితి లేదు, కూర్చోలేడు. బిక్కుబిక్కుమంటూ నాలుగు సంవత్సరాలు బ్రతకాలి. ఇంత పీరియడ్ ఇవ్వవలసిన అవసరముందా సర్? ఒకసారి ఆలోచించండి. ఈ పరిస్థితి చాలా బాధాకరంగా ఉంది. ఆ వ్యాపారి మేము ఇచ్చిన లెక్కలు ఆమోదించారో, లేదో, కరెక్ట్‌గా సర్టిఫై చేశారో, లేదోనని బిక్కుబిక్కుమంటూ అంతకాలం బ్రతకాల్సిన పరిస్థితి ఉంది.

పేజ్ నంబర్ 45లో సెక్షన్ 42 (ఎ)లో డి.సి.టి.ఓ. స్థాయినుండి ఎవరైనా వ్యాపారస్థలాలు తనిఖీచేయుటకు, సోదాచేయుటకు, సరుకులు పరిశోధించుటకు అధికారాలు ఇచ్చారు. అవగాహన సదస్సులలో మనం ఏమి చెప్పాము? నోటీసు లేకుండా తనిఖీ చేయరు, నోటీసు లేకుండా ఎటువంటి పరిస్థితుల్లో ఇబ్బందిపెట్టరని చెప్పి ఈనాడు ఇటువంటి దానిని

పొందుపరచటం చాలా అన్యాయం. అవగాహన సదస్సులలో జరిగినపచ్చిమోసాన్ని మంత్రిగారు గ్రహించాలి. దీనిని రద్దుచేయాలని కోరుతున్నాను.

పేజ్ నంబర్ 47, సెక్షన్ 44లో బిల్లుయందు టాక్సును ప్రత్యేకంగా చూపించాలని ఉంది. ఆవిధంగా చూపించవలసిన అవసరంలేదని ఇంతకుముందు అవగాహన సదస్సులలో చెప్పారు. వినియోగదారునికి ఇచ్చే ప్రతిదానికీ, అగ్గిపెట్టెనుండి, చింతపండు, మిరియాలు, పప్పుదినుసులు మొదలైన వాటన్నింటికీ టాక్స్ చూపించాలంటే సాధ్యమా? సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది. ఇంకా అంతటి పెద్ద అవగాహనగాని, అంతటి సామర్ధ్యంగాని మనకు రాలేదు.

పేజ్ నంబర్ 48లోని సెక్షన్ 45లో "ఒక వ్యాపారి మార్కెట్ వెలకంటే వస్తువులు తక్కువ వెలకు అమ్మితే ............... " ఇది ఇంకా ఘోరం. నావద్ద ఉండే పచ్చి సరుకు లేకపోతే చెడిపోయే సరుకు వెల తక్కువ చేసి అమ్మటం, రిబేట్ ఇవ్వటం తప్పా? అది కూడా నేరమా? అది కూడా నేరమనే పరిస్థితి ఈరోజు వచ్చింది. రిబేట్, డిస్కౌంట్ ఇవ్వటంవల్ల వినియోగదారునికి ప్రయోజనం వస్తుంది. వ్యాపారివద్ద ఉండే స్టాక్ తొందరగా సేల్ అవుతుంది. ఈరోజు అది కూడా నేరమంటున్నారు.

పేజ్ నంబర్ 50లోని సెక్షన్ 49లో సరుకు రవాణా చేసేప్పుడు ఏదైనా తప్పు దొర్లినట్లయితే టాక్స్ మరియు 5 రెట్లు పెనాల్టీ విధించే అధికారం కల్పించారు. నిన్నటివరకు అధికారులకు విచక్షణాధికారాలు ఉండవని, తద్వారా వ్యాపారులకు వేధింపులు ఉండవని చెప్పారు. కాని ఇచ్చట ఎ.పి.జి.ఎస్.టి. టాక్స్‌లో వలే అధికారులకు విచక్షణాధికారాలు కల్పించారు. ఎ.పి.జి.ఎస్.టి.లో వారికి ఎడ్వాంటేజ్‌గా ఉన్న అధికారాలు, సెక్షన్స్ ఇందులో కూడా పొందుపరచారు. వ్యాపారులను వేధింపులకు గురిచేసే పరిస్థితి ఉందా, లేదా అని మేము అడుగుతున్నాము. పేజ్ నంబర్ 55 నుండి 59 వరకు, సుమారు 4 పేజీలలో " అపరాధములు మరియు పెనాల్టీలు" గురించి చెప్పారు.

రా.7.10

అపరాదరుసుము, పెనాల్టిస్ వున్నాయి . డీలరుగాని, వ్యాపారిగాని పెనాల్టీకి సంబంధించి ఈ పుస్తకములో 4 పేజీలు కేటాయించడం జరిగింది . చిన్న చిన్న తప్పిదాలకు కూడా సాంకేతక లోపాలకు కూడా, కారాగారశిక్ష వేయడం జరుగుతుంది . మంత్రిగారు అప్పుడు కూడా వున్నాయని చెప్పారు . ఎపిజిఎస్‌టి టాక్సు విధానంలో కూడా వున్నాయి, వుంటె ఎవరు అయినా ఇంప్లిమెంటు చేశారా? పోలీసువారిలాగా బిహేవ్ చేస్తారు .

MADAM SPEAKER: I will take the opinion of all the Floor Leaders.

శ్రీ కె . విజయరామారావు :- అధ్యక్షా, నేను చెప్పని విషయాలు చెప్పారు . పోలీసు ఆఫీసర్ అంటే, ఎట్లా అంటే అట్లా బిహేవ్ చేస్తారని అనలేదు . I was a Police Officer. They are very well behaved. They are a very disciplined force. They have a very important duty of law and order to discharge. జైలు కస్టడీ అన్నీ కూడా నార్మల్‌గా పోలీసు ఆఫీసర్సు తప్పు చేసే వారిని శిక్షించడం వారి బాధ్యత . ఇది కరెక్టు . Here, I only said that tax collection is the main duty of the Commercial Taxes Officer. కాబట్టి, ఇక్క పనిష్‌మెంటు ప్రొవైడ్ చేశారంటె అది ఇదివరకు వున్నదే ప్రొవైడ్ చేశాము తప్ప కొత్తది ఏమీ చేయలేదు . ప్రాసిక్యూషన్ అనేది కూడా డైరెక్టుగా చేయరు . హయ్యర్ ఆఫీసర్సు యొక్క పర్మిషన్ తీసుకోవాలి . చాలా తక్కువగా చేశారు . దాని గురించి భయాన్ని సృష్టించడం కరెక్టు కాదు అని మాత్రమే చెప్పాను .

శ్రీ డి . శ్రీనివాస్(నిజామాబాద్) :- కమ్మర్షియల్ డిపార్టుమెంటు మంత్రిగారు నిజంగా చాలా ఆనెస్టు పోలీసు ఆఫీసరుగా వుండేవారు . దానిలో అనుమానం లేదు . వారికి పోలీసు డిపార్టుమెంటుపై వున్న ఆనెస్టు ఫీలింగు వుందో, కమ్మర్షియల్ డిపార్టుమెంటులో కూడా అదే ఆనెస్టు అనే ఫిలింగు వుంది . మీ పోలీసు అధికారులు ఎంత న్యాయంగా చేస్తున్నారో కమ్మర్షియల్ డిపార్టుమెంటు అంతే న్యాయంగా చేస్తున్నారనే భావనతో వున్నారు . ఈరోజు భయాందోళనతో వున్నారు . పైన వున్న ఆఫీసర్సుకు కింద ఏమి జరుగుతుందో అవగాహన వుండదు . వాస్తవంగా చూస్తే, పోలీసు డిపార్టుమెంటు, కమ్మర్షియల్ డిపార్టుమెంటు గాని ఏ రకంగా వ్యతిరేకిస్తున్నదో అందరికి తెలుసు . హెరాస్‌మెంటుకు భయపడుతున్నారు .

SRI K. VIJAYARAMA RAO: There are bad heads everywhere , in every branch of our society. I do not want to hurt anybody. In every branch of our society I am proud that there are excellent Officers in Commercial Taxes and Police Departments.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- మేడమ్, మంత్రిగారు చెప్పింది చాలావరకు కరెక్టు . రెండు రకాలుగా వున్నారు . ఈ పోలీసు డిపార్టుమెంటలోనూ, కమ్మర్షియల్ టాక్సు డిపార్టుమెంటులోనూ సమర్థులున్నారు . ఒక లారీకి ఒక రేటు, ఇంకోలారీకి ఇంకో రేటు టాక్సు కట్టించగలిగినటువంటి నిపుణులూ వున్నారు సార్ మీ దాంట్లో . మీరు చెప్పారు – పోలీసు వ్యవస్థకు, కమ్మర్షియల్ టాక్సు వ్యవస్థకు తెలియకుండా ఎట్లా వుంటుంది . ఖచ్చితంగా తెలుసు . ఇటువంటివి అన్ని కూడా నేను ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను . పేజీ నెం . 55 నుంచి 59 వరకు వున్న శిక్షలకు గాని, టాక్సేషన్‌కు గాని వేసే అపరాధరుసుముగాని, ఇవన్ని సంస్కరణలు తీసుకురావలసిన పరిస్థితి వుంది . రిఫామ్స్ అంటె, అటు వ్యాపారస్థులకుగాని, ప్రజలకు గాని భయపడేవిధంగా వుండకూడదు . వీరందరూ సంస్కరణలు అనగానే మా మీద పడే పెద్ద బరువుగా ఫీలు అయ్యే పరిస్థితి వుంది . సంస్కరణలు అనగానే భయపడే పరిస్థితి వుంది . ఇక్కడ వుండేవారు సంస్కరణలకు ఎవరూ వ్యతిరేకం కాదు . సంస్కరణలు కావాలి . ప్రపంచంతోటాబు పోటీ పడి పరుగెత్తాలనే ఆలోచనాసరళి వున్నటువంటి వారే . ఈ రిఫామ్స్ అనేది ఖచ్చితంగా ప్రజలు మెచ్చుకునేవిధంగా వుండాలి . కాని, ప్రజలు తిరస్కరించేవిధంగా వుండకూడదు అనే వారిరిలో నేను కూడా ఒకరిని . పేజీ నెం . 61లో సెక్షన్ 71లో రిటర్ను దాఖలు చేయడంలో విఫలం చెందితే పన్ను మొత్తం పై 50 శాతం అపరాధరుసుము విధిరచేటటువంటి బిల్లు ఇది . అపరాదపు రుసుము నుంచి బయటపడే విధంగా వుండాలి గాని, వ్యాపారం దివాళా తీసే పరిస్థితి వుంటె ఎట్లా మేడమ్? ఏదైనా ఫైన్ వేస్తే, దానిని కట్టి ఇకముందు తప్పు చేయకూడదు, మనం అటువంటి పొరపాటు చేయకూడదు అనేటటువంటి మార్పు తీసుకుని రావాలి గాని, వారు దివాళా తీసే పరిస్థితి ఏర్పడితే సంస్కరణలు అవుతాయా? అది సంస్కారం కాదు, సంస్కరణా కాదు – రెండూ కాదు . పేజీ నెం . 63 నుంచి 74లో రికార్డుల నిర్వహణ గురించి చెప్పారు . రికార్డుల నిర్వహణలో వైఫల్యం చెందితే అపరాధపు రుసుము 5 వేల రూపాయలు అని వుంది . ఒకవేళ నాలుగు రోజులు లెక్కలు వ్రాయలేదు అనుకొండి, గుమాస్తా రాలేక వ్రాయలేకపోతే, కంప్యూటంc ఫేయిల్ అయ్యో, ఎకౌంటెటు సిక్కు అయ్యో, లెక్కలు వ్రాయకపోతే, నాలుగు రోజులకు, రోజుకు రు .5 వేలు చొప్పున 20 వేలు ఫైను పడుతుంది . అది వ్యాపారస్థులకు కాకుండా ఈరోజు రాజకీయ నాయకులు కూడా లెక్కలు వ్రాసుకోవలసిని అవసరం వుంది .

(అంతరాయం )

5 వేల రూపాయలు ఫైను ఎక్కువగా వుంది . దానిని తగ్గించితే బాగుంటుంది . గుమస్తా రాకపోతేనో, కంప్యూటర్ ఆగిపోయో, సరైన విధానం లేకనో, సుబ్బారాయుడు పవర్ కట్ అయిపోయో..... రాత్రి 8-9 గంటలు కరెంటు వుండదు ....కొట్టు కట్టేస్తే లెక్కలు ఎట్లా వ్రాయాలి? రు. 5 వేల ఫైన్ కట్టాల్సిన అవసరం వుంది . నాలుగు రోజులు వ్రాయకుంటే, ఆరోగ్యం బాగా లేకపోతే, రు. 20 వేలు ఫైను కట్టాల్సిన పరిస్థితి వుంది . ఇన్‌పుట్ ట్యాక్సు గురించి కూడా మంత్రిగారు చెప్పాలి . వ్యాపారం కొరకు కొన్న సరుకులు, గృహోపకరణాలు వీటిపై చెల్లించవలసిన వాట్, వుండకూడదు . దీని గురించి కూడా

మంత్రిగారు సమాధానం చెప్పాలి . కొనుగోలుపై ఇన్‌పుట్ టాక్సు క్రెడిట్ లేని సందర్భాలున్నాయి . మంత్రిగారు తెలియచేయాల్సిన అవసరం వుంది . ఇంత పెద్ద బిల్లును, ఇంత బరువు కలిగిన బిల్లును మీరు పెట్టి, నష్టపోయే వ్యాపారస్థులను భయపెట్టి, ప్రజలను నష్టపరిచి ఇంత త్వరగా ఈ బిల్లును తీసుకురావలసిన అవసరం ఏమి వుంది? ఇప్పటివరకు ఇక్కడ మాట్లాడినటువంటి నా మిత్రులందరు కూడా ఎటువంటి పరిస్థితులు వున్నాయో, విశదంగా తెలియచేశారు . బిజెపి, సిపిఐఎం, తెలుగుదేశం నుంచి కూడా మాట్లాడారు – ఇబ్బందులను కూడా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది . దీనిని ఖచ్చితంగా పునపరిశీలించవలసిన అవసరం వుంది . ఈ బిల్లు దేశవ్యాప్తంగా ఒకే రకంగా వుందనేది వాస్తవం కాదు . ఏ స్టేటుకు కావలసిన పరంపరలో ఆ యొక్క నిబంధనలు ఇక్కడ నిర్దేశించుకోవడం జరుగుతుంది . అన్ని రాష్ట్రాలలో ఇటువంటి పద్ధతి ఈరోజు వస్తావుంది . ఇంకా సరళీకృతమైన విధానంతో వ్యాపారులకు అందుబాటులో వచ్చేటట్లు, ప్రజలు నష్టపోకుండా ఈ బిల్లును తీసుకురావలసిన అవసరం వుంది . కాబట్టి, దీనిని ఖచ్చితంగా పునపరిశీలన చేయాలి . దీనిని సెలెక్టు కమిటికి పంపించాల్సిన ఆవశ్యకత వుంది . మీరు నాకు ఇచ్చిన ఈ అకాశానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను .

రా.7.20

DR. K.REVATHIPATHI(Tekkali): Respected Madam Speaker, thank you very much for giving me this opportunity. ఈరోజు గౌరవ మంత్రిగారు శ్రీ విజయరామారావుగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను . It is nothing but the tax on the consumption, collected at all the stages of production and distribution. ఈరోజు ప్రపంచంలో వున్న 115 దేశాలలో ఈ వ్యాట్‌ను ఇంప్లిమెంటు చేయడం వల్ల చక్కని ఫలితాలు వస్తున్నాయి . ఈరోజు భారతదేశంలో వున్నటువంటి ఫైనాన్సు మినిష్టర్సు అందరు కూడా వెస్టు బెంగాల్ ఫైనాన్సు మినిష్టరుగారి ఛైర్మన్ షిప్‌లో చర్చించి ఈ విధానాన్ని భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టడానికి తీర్మానించడం జరిగింది . దాని మేరకు మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఏప్రిల్ 1వ తేదీ నిండి ఇంప్లిమెంటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది . కొంతమంది గౌరవసభ్యులు ఈరోజు రాజకీయ కోణం నంచి ప్రసంగాలు చేశారని అనిపిస్తున్నది . ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది . రు . 10 వేలు టర్నోవరు వున్న ఒక చిన్న వ్యాపారస్థుడు ఇదివరలో టాక్సు పే చేయవలసిన అవసరం వుండేది . పదేపదే అధికారులు వచ్చి ఇన్‌స్పెక్షన్ చేసి, కొన్ని సందర్భాలలో ఇబ్బందులు పెట్టే పరిస్థితి వుండేది . ఈరోజు ఎపిజిఎస్‌టి నుంచి ఆంధ్ర రాష్ట్రంలో 1 లక్షా 25 వేల మందికి ఎగ్జంప్షన్ చేయడం జరిగింది . మొత్తంగా ఎగ్జంప్ట్ చేశారు . రు. 3 లక్షల నుంచి 20 లక్షల వరకు వున్న వ్యాపారస్థులు ఎవరు అయితే వున్నారో వారికి కూడా ఎగ్జంప్టు చేయడం జరిగింది . అటువంటి వారు సుమారు 1 . 25 లక్షలు వున్నారు . మొత్తం 2.25 లక్షలు మంది వున్నారు . మీడియం, స్మాల్‌స్కేలు బిజినెస్ వారు వున్నారో They are totally exampted from the A.P.G.S.T.

కామన్‌మాన్, పూర్‌మాన్‌కు ఉపయెగపడే ఈ వ్యాపారస్థులకు టోటల్‌గా ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది కాబట్టి, ఇది పేదవారికి ఉపయోగపడే టాక్సు విధానమని ప్రతిఒక్కరూ పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది . ఎవరు అయితే, రు. 3 లక్షల నుంచి రు.20 లక్షల వరకు వున్న టర్నోవరు వుందో టి .ఒ.టి . కింద టారిఫ్ 1.5 పర్సెంటు టాక్సు వేయడం జరుగుతూ వుంది . ఇదివరకు చిన్న వ్యాపారం ప్రారంభిచాలన్నా, డిపాజిట్ చేసి, రిజిస్ట్రేషన్ చేయవలసిన అవసరం వుండేది –– Very much useful for the common man and poor man. 20 లక్షలు టర్నోవరు వున్నా కూడా ఈరోజు రిజిస్ట్రేషన్ లేకుండానే వారువ్యాపారాన్ని ప్రారంభించవచ్చు . సెల్ఫు ఎసెస్‌మెంటు చేసుకోవచ్చు . Once in a quarter if submitted, it is deemed to have been assessed. It is nothing but self-policing system and self-assessment system. ఎసెస్‌మెంటు చేసినట్లుగానే పరిగణించడం జరుగుతున్నది . Total tax to be taken into consideration. సెల్ఫు ఎసెస్‌మెంటు సిస్టమ్‌ను కొత్తగా ప్రవేశపెట్టారు . ప్రత ఒక్కరూ గమనించవలసిన అవసరం వుంది . ఇక్కడ చాలా మంది మాట్లాడారు . చిన్న వ్యాపారస్థులకు కూడా హెరాస్‌మెంటు గురి అయ్యే పరిస్థితి వుందన్నారు . మనం నిశితంగా పరిశీలిస్తే, ఎట్టి పరిస్థితిలో కూడా ఇది సామాన్య మానవుడికి, పేద వారికి, ఒక్క పైసా కూడా టక్సా పడే పరిస్థితి లేదు

అనే విషయం ప్రతి ఒక్కరు గమనించాలి . ఈరోజు టాక్సులు పెంచారని చెప్పారు . మనం ఒకసారి బజారుకు వెళ్లితే 10 వస్తువులు కొంటాము . ట్యాక్సు 20 పర్సెంటు వుండేది . ఈరోజు దానిని 4 శాతం నుండి 12.5 శాతానికి కుదించడం జరిగింది . అంటే నామమాత్రంగా పెంచారు. పేదలు ఉపయోగించే సామాన్య వస్తువులు, సాల్టుగాని, ఫైర్ వుడ్ గాని వున్నాయో వాటిపై ట్యాక్సు 100 పర్సెంటు రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది . ఏ ఒక్కరు కూడా మర్చిపోకూడదని మీద్వారా గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను . కిరోసిన్‌కు ట్యాక్సు లేదు . చిన్న హోటల్సుకు ఇదివరకు 8 పర్సెంటు ట్యాక్సు వుండేది . ఈరోజు 4 పర్సెంటు కు రెడ్యూస్ చేయడం జరిగింది . చిన్న హోటల్స్‌కు పెనాల్టి వేస్తారనే భయాందోళనలు వుండేది, ఈరోజు ఆ పరిస్థితి లేండా కేవలం 8 పర్సెంటు నుంచి 1 . 5 పర్సెంటుకు తగ్గించడం జరిగింది. మిడిల్ క్లాసు ఫ్యామిలీస్ ఉపయోగించే నిత్యావసర వస్తువులపై ఇదివరకు 20 శాతం విధించేవారు . దానిని 12.5 శాతానికి తగ్గించడం జరిగింది . టూత్‌పేస్టు, ఎడిబుల్ అయిల్స్, కాస్మటిక్స్, పౌడరు గాని 20 పర్సెంటు నుంచి 12.5 శాతానికి తగ్గించడం జరిగింది . గౌరవసభ్యులు ఒకసారి ఆలోచన చేయాలి . మందుదల విషయంలో నొ డౌటు కొంతవరకు 12 .5 శాతానికి పెంచడం జరిగింది . ప్రభుత్వానికి పెంచాలని ఉద్దేశ్యం లేదు . కాని, ఒకసారి ఆలోచనచేయవలసిన అవసరం వుంది . బల్కు డ్రగ్స్ వున్నాయో వాటి మీద 4 పర్సెంటు ట్యాక్సు మాత్రమే విధించడం జరిగింది .

రా .7.30

అదే విధంగా ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి డ్రగ్ ప్రోడక్ట్స్ ఏవైతే ఉన్నాయో సుమారు రు.3.00 కోట్లు ఇంటర్నేషనల్ మార్కెట్ ఇతర రాష్ట్రాలలో కంటే జరుగుతున్నది. అది ఎంతో హర్షించదగిన విషయం. ఇంకా అంతర్జాతీయ మార్కెట్‌లో మన ప్రాతినిధ్యం పెంచుకోవాలని వారికి తగిన సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో బేసిక్ రా మెటీరియల్ ఏదైతే ఉన్నదో దాని పైన ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎక్స్‌పోర్ట్ సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతోంది అన్న విషయాన్ని మనం మర్చి పోకూడదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదో ఒకటి, రెండు ఐటెమ్స్ పరిగణనలోకి తీసుకుని టాక్స్ పెంచారు, టాక్స్ పెంచారు అంటే గత 5 సంవత్సరాలుగా చంద్రబాబు గారి నాయకత్వంలో ఎన్నడూ, ఏరోజూ టాక్స్‌లు పెంచడం జరగలేదు. మధ్యదళారీల వ్యవస్థ ఉండి, అక్కడ ఉండే వాణిజ్యవేత్తల తెచ్చుకున్న పరిస్థితి ఉంది. దానిని స్ట్రీమ్‌లైన్ చేస్తూ, రేషనలైజేషన్ లీకేజెస్ ప్రివెంట్ చేస్తూ ఈ రోజు రెవిన్యూ రిసీట్స్ పెంపొందించుకోవడం జరిగింది అన్నది ప్రతి ఒక్కరూ గమనించదగిన విషయం అని నేను మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు గిట్టుబాటు ధర గురించి చెప్పరు. మాది శ్రీకాకుళం జిల్లా. మేము ఒరిస్సాకి వెస్ట్‌బెంగాల్‌కి బోర్డరులో ఉన్నాము. వెస్ట్‌బెంగాల్‌లో కాని, ఒరిస్సాలో కాని ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో గిట్టుబాటు ధర ఉంటే అక్కడ ఉన్న రైతులు శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం, సోంపేట, పలాస ప్రాంతాలకు ధాన్యం లోడ్స్, లోడ్స్ తెచ్చి ఎందుకు అమ్ముకుంటారు అన్నది గమనించాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో భారత దేశంలో ఏ రాష్ట్రం కంటే కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే, చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలోనే జరిగింది. అన్ని విధానాలకు ముందు వరుసలో ఉన్నారు అన్న విషయం మర్చిపోకూడదు అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఎవరైతే చిన్న వ్యాపారస్థులు ఉన్నారో వారికి రిజిస్ట్రేషన్ లేకుండా మనం ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది. ఈరోజు చాలామంది చెబుతున్నారు. వ్యాట్ మూలంగా బిజినెస్ పీపుల్ మీద హెరాస్‌మెంట్ జరుగుతుంది అని చిలవలు, పలవలు చేసి ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితిగా ఇక్కడ మట్లాడడం జరిగింది. ఒకసారి ఆలోచించమని గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను. ఇదివరకు నాన్ పేమెంట్ ఆఫ్ టాక్స్ ఉండేప్పుడు ఏ.పి.జి.ఎస్.టి వారు 20 శాతం పెనాల్టీ వేసేవారు. కానీ వ్యాట్ మూలంగా 15 శాతానికి తగ్గించడం గమనించదగిన విషయం. ఎవరైనా టాక్స్ తగ్గించారా? ఇంటర్నేషనల్ కాకుండా పొరపాటున ఏమైనా తప్పు జరిగితే అలాంటి వారికి ఏ.పి.జి.ఎస్.టి లో 50 శాతం పెనాల్టీ వేస్తే దానిని 20 శాతం తగ్గించడం జరిగింది అన్న విషయం ప్రతి ఒక్కరు గమనించాలి. ఎవరైనా సరే ఇంటర్‌నేషనల్ టాక్స్ కాని తగ్గించడానికి ఏర్పాట్లు చేసినట్లయితే అలాంటి వారికి ఏ.పి.జి.ఎస్.టి 300 నుంచి 500 శాతం పెనాల్టీ విధించి పన్ను వేయడం

జరిగింది. దానిని ఈ రోజు 200 శాతానికి తగ్గించడం జరిగింది. అదే విధంగా ఈరోజు టాక్స్ 4 శాతం కాని, 12.5 శాతం కాని ఈ 12.5 శాతం అన్నది బిజినెస్ చేసేవారి మీద బర్డెన్ పెంచకుండా ఉండడానికి బిజినెస్ స్థాయిలో మనం టాక్స్ కలక్ట్ చేయడం జరిగింది అన్నది గమనించదగిన విషయం. Some 'X' is there. ఎక్స్ అన్నతను ఇంకో దగ్గర ఒక వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఏదైతే టాక్స్ పేమెంట్ చేస్తున్నారో తన వ్యాపారం అక్కడున్న ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్, అక్కడున్న టాక్స్ తన టోటల్ లాభం పైన కాని, కొనుగోలు పైన కాని వేసిన 4 శాతం, 12.5 శాతం టాక్స్ వేసి అమ్మడం జరుగుతుంది. It is called output tax. ఈ ఔట్‌పుట్ టాక్స్, ఇన్‌పుట్ టాక్స్ అతను కొనుగోలు ఎవరి దగ్గర చేశారో, ఔట్‌పుట్ టాక్స్ న్‌పుట్ టాక్స్ డిఫరెన్స్ ఏదైతే ఉన్నదో ఆ డిఫరెన్స్ ప్రభుత్వానికి చేరదు. Input tax will be credited into the account of 'X'. ఎక్స్ అన్నతను వ్యాపారం చేస్తున్న వారికి క్రెడిట్ అవుతుంది. ఇక్కడ టోటల్ టాక్స్ విధించడం కాదు. 4 శాతం, 12.5 శాతం కాని నిబంధనల ప్రకారం ఉన్న టాక్స్ వివిధ స్థాయిలలో దానిని కలక్షన్ చేయడం జరుగుతుంది. ఇందు మూలంగా క్లారిటీ, పారదర్శకత ఏర్పడుతుంది తప్ప వేరే పద్ధతులు కాదు అన్న విషయం గమనించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. అదే విధంగా ఎక్స్‌పోర్ట్‌లో మన ఆంధ్ర రాష్ట్రం తద్వారా భారత దేశం యొక్క ప్రాతినిధ్యం పెంచడానికి ఎక్‌పోర్ట్‌లో సబ్సిడీ ఇస్తున్నాము. దాని మూలంగా అంతర్జాతీయ మార్కెట్ పెరగడమే కాకుండా ఈ వ్యాట్ మూలంగా అన్ని క్యాటగిరీలు మోసానికి గురి కాకుండా పారదర్శకత పద్ధతిలో ఒక క్లారిటీతో ముందుకు సాగడానికి అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు సుమారు రు.600 కోట్లు నష్టం జరుగుతున్నది. ఈ రు.600 కోట్లు నష్టపోతున్నా కన్స్యూమర్ బెనిఫిట్ పొందుతున్నాడు తప్పించి ఇక్కడ ప్రభుత్వమే నష్ట పోతున్నది. ఏదైతే రు.600 కోట్లు నష్టం జరుగుతున్నదో మూడు సంవత్సరాలలో మొదటి సంవత్సరం 100 శాతం, రెండవ సంవత్సరం 70 శాతం, మూడవ సంవత్సరం 50 శాతం సెంట్రల్ డివల్యూషన్ మనకు ఇవ్వాలి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు. తాత్కాలికంగా ఈ టాక్స్ విధానంలో ప్రభుత్వానికి నష్టం జరిగింది. కన్స్యూమర్ ఉపయోగపడడం జరుగుతుంది. కాబట్టి ఏదైతే గౌరవ మంత్రి గారు ప్రవేశ పెట్టిన ఆంధ్రప్రదేశ్ వ్యాట్ 2003 ఉన్నదో దానిని సంపూర్ణంగా సమర్థిస్తూ మీ నుంచి శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి:- అధ్యక్షా, ఈ రోజు ఇంత కాలం పన్నుల విధానంలో ఉన్నటువంటి లోటుపాట్ల కారణంగా, ఒక రాష్ట్రానికి, ఒక రాష్ట్రానికి ఉన్నటువంటి పన్నుల విధానంలో తేడాలు ఉన్నటువంటి కారణంగా మాక్జిమమ్ బెనిఫిట్ పొందేవారు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం దొంగ వ్యాపారస్థులే. అటువంటి దానిని నివారించేదానికి ఒకే పన్ను విధానం తీసుకు రావడం ద్వారా ఈ పన్ను ఎగవేత దారులను తగ్గించడానికి ప్రయత్నం చేస్తూ ఆ రెవిన్యూ దేశ ఖజానాలో నింపడానికి చేసే ప్రయత్నమే దీనిలో కనపడుతున్నది. అనేక విషయాలు హరిబాబు గారు మా పార్టీ తరఫున చెప్పారు. కాబట్టి నేను మరలా ఆ విషయాలలోకి వెళ్లదలచుకోలేదు. కాని ఈరోజు వ్యాపారస్థులు చాలా విషయాలలో ఈ వ్యాట్‌ను స్వాగతిస్తున్నారు. కొన్ని విషయాలలో మాత్రమే దీనిలో లోపాలు చూపిస్తున్నారు. ఆ లోపాలను మనం సరిదిద్దుకున్నట్లయితే తప్పనిసరిగా ఈ వ్యాట్ ఉభయ ప్రయోజనం అవుతుంది. విజయరామారావు గారు చెబుతూ పోలీసు డిపార్టుమెంటు కాదు కాబట్టి ఎక్కువగా హెరాస్‌మెంట్ ఉండదు అన్నారు కాని వాస్తవంగా ఎమ్.ఎల్.ఏల దగ్గరకు వెళుతున్నా, ప్రజాప్రతినిధుల దగ్గరకు వెళుతున్నా వ్యాపారస్థుల దగ్గర నుంచీ వచ్చే పెద్ద సమస్య ఏదైనా ఉందీ అంటే ఇది అవినీతి అధికారుల కారణంగా వచ్చేదే. దీనిలో ఎక్కువ వివరాలలోకి వెళ్లదలచుకోలేదు. ఒక సంవత్సరంలో 26 వేల కేసులు కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించి బుక్ చేస్తే దానిలో పనిష్‌మెంట్ ఇచ్చిన కేసులు 298 మాత్రమే. 26 వేలకు 298 మాత్రమే వచ్చాయి అంటే దానిలో మతలబు ఉంది. కేసు బుక్ చేస్తూనే కేసు మొదలు పెట్టిన తరువాత మొత్తం అంతా లోపాయకారీగా జరుగుతుంది. కేసు రిజిస్టర్ చేశాము కాబట్టి, ఇన్‌ప్రిజన్‌మెంట్ వస్తుంది కాబట్టి, జైలులో ఉండవలసి వస్తుంది కాబట్టి, అడ్వకేటుకు ఎంతో ఖర్చు అవుతుంది కాబట్టి, ఆ ఖర్చులు అంతా ఎందుకు? నేను మొత్తం లూప్‌హోల్స్ చెబుతాను అనే పద్ధతిలో అధికారులు పని చేస్తున్నారు. నాకు తెలిసినంత వరకు 75 నుంచి 80 శాతం కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులు అన్నీ కూడా కేవలం లంచాల కోసమే ఈ చట్టాలను ఉపయోగిస్తున్నాయి తప్ప వేరే ప్రయోజనాలకు కాదు. కాబట్టి నేను ముఖ్యంగా కోరేది దీనిలో ఇంప్రిజన్‌మెంట్ అన్నది మంత్రి గారు గతంలో చట్టంలో ఉన్నదే ఈ చట్టంలో ట్రాన్స్‌ఫర్ అవుతుంది అంటున్నారు. వ్యాపార రంగంలో మార్పు తీసుకు రావడం వారిలో కాన్ఫిడెన్స్ తేవడానికి ప్రయత్నం చేయడంలో ఏమాత్రం

తప్పులేదు. ఈ ఇంప్రిజన్‌మెంట్ అన్న క్లాజ్ పెట్టారు. రాష్ట్రంలో ఇన్ని లక్షల మంది ఉంటే కేవలం 298 మందికి మాత్రమే ఇంప్రిజన్‌మెంట్ ఇప్పించగలిగినప్పుడు ప్రయోజనం ఏమిటి? అవినీతి అధికారులకు ప్రయోజనం తప్ప ప్రజలకు లాభం లేదు. దీనిని మొత్తం కూడా రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. సింగపూర్, బ్యాంకాక్ వెళ్లినప్పుడు మేము చూశాము. ఎంగిలి ఉంచితే దానికి 600 డాలర్ల పెనాల్టీ ఉంది. డబ్బా పారేస్తే 600 డాలర్ల పెనాల్టీ ఉంది. కుక్కపిల్లను బజారులోకి తీసుకు వెళితే అది అక్కడ అపరిశుభ్రం చేస్తే దానికి 600 డాలర్ల పెనాల్టీ ఉంది. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే అక్కడ కూడా పెనాల్టీ పెట్టారు కానీ ఇన్‌ప్రిజన్‌మెంట్ పెట్టలేదు. జైలు శిక్షలు పెట్టలేదు. ఎలాగూ చట్టంలో పెనాల్టీకి సంబంధించిన క్లాజులు ఉన్నాయి మన ప్రజానీకం మీద మరలా ఇన్‌ప్రిజన్‌మెంట్ అన్న క్లాజ్ కారణంగా ఉద్యోగస్థులలో అవినీతి తప్ప మరొకటి కాదు అన్న విషయాన్ని స్ట్రెస్ చేస్తూ తప్పనిసరిగా జైలు శిక్ష అనే భయంకరమైన వాతావరణం వ్యాపార వర్గాలలో తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ట్యాక్స్ హాలిడేస్ విషయంలో మీరు ఇచ్చారు. ఏ ఇండస్ట్రీ వారైనా ట్యాక్స్ అడ్వాన్స్‌గా ప్లాన్ చేసుకుని ఉంటారు. అప్పులు తెచ్చుకుని ఆ అప్పులు ఏ విధంగా తీర్చుకోవాలో ప్లాన్ చేసి ఉంటారు. ప్లానే చేసిన తరువాత దయచేసి ఆ టాక్స్ హాలిడేస్ ఈ ఇండస్ట్రీస్‌కు ఏవైతే ఇన్సెంటివ్స్ ఇచ్చారో వాటిని అన్నిటినీ తప్పనిసరిగా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎప్పుడు ఏ ప్రభుత్వం అయినా ఏదైనా ప్రకటన ఇస్తే ఆ ప్రభుత్వాలు మారినా ఆ ప్రభుత్వాల మీద విశ్వాసం ఉంటుంది. ప్రతి ఒక్క వ్యక్తి విశ్వాసం లేకపోతే బ్రతక లేరు. ఏ మాత్రం తప్పు చేసినా కూడా ప్రభుత్వాల మీదనే ప్రజలకు విశ్వాసం ఉంటుంది కాబట్టి టాక్స్ హాలిడేస్ విషయంలో తప్పని సరిగా హామీ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని చిన్న చిన్న విషయాలలో బిల్లు రూపంలో చాలా ఇబ్బందికర విషయాలు ఉన్నాయి అని వివేకానంద రెడ్డి గారు చెప్పారు. వాటికి సొల్యూషన్ చెబుతాను. ఒక షీటు మాత్రమే తీసుకుని చిన్న వస్తువైనా సరే, పెద్ద వస్తువైనా సరే ఆ షీట్ లో ఎంటర్ చేస్తే ఒకే షీటులో ఆ రోజు వచ్చిన టర్నోవర్ వస్తుంది. కాబట్టి అది వ్యాపారస్థులకు లాభం అవుతుంది. దానిని మీరు అనుమతించే విధంగా చట్టంలో మార్పు తీసుకు రావాలి. లేకపోతే చిన్న చిన్న విషయాలకు బిల్స్ ఇవ్వాలంటే చాలా ఇబ్బంది అవుతుంది. దానిని అడ్డం పెట్టుకుని మళ్లీ అరెస్టు చేసే విధానం ఉంది కాబట్టి నేను చెప్పిన రెండు విషయాలలో మార్పులు తెచ్చి అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

**రా7.40**

SRI N. UTTAM KUMAR REDDY (Kodad) : Madam Speaker, the Bill introduced by the Hon'ble Minister, in its objects and reasons says that all the Chief Ministers have endorsed the view and that Sales Tax based incentives extended to industries should be withdrawn.

Madam Speaker, first of all, I want to know from the Government about the policy to be adopted with regard to industries which have been already granted Sales Tax Incentives. Other States which are going to implement VAT have decided that sales tax incentives which have been extended to their industrial units would continue even after the implementation of VAT. In this connection, I wish to bring to the notice of the Hon'ble Minister that the survival of industries located in Nalgonda and Kurnool districts are based on sales tax exemptions. The tax with regard to the cement industries was used to be at 4%, but as per the new bill introduced, it would going to be around 12.5%, which amounts to nearly a three fold increase. With the incentives being withdrawn and the tax being charged at 12.5%, there would be no way left for these cement industries except to close down. Not only this, earlier many goods used to get sales tax exemption, but they have been included now in the 4% tax structure or higher than that, with the result, their prices are certainly going to be increased.

Madam Speaker, the Minister says that the tax policy was reorganized or reoriented to have a simpler procedure. But, unfortunately, the bill does not reflect that. The Government have given imprisonment as a punitive measure? Why are such discriminatory powers given to the tax officer? There is every reason that such a power was going to be misused. The bill says that a penalty should be imposed upto five times, which is quite unreasonable. These are all nothing but draconian provisions. In addition to that, earlier turnover tax used to be 1% above Rs.10 lakhs. Now, with the

introduction of this bill it was thought of increasing it to 1.5%, Is it true, if so, I need a clarification on this from the Government.

I also wish to know from the Government that whether it is true that Central Sales Tax Registration will not be given till one should obtain VAT Registration. Is this true? Through you, I seek a clarification from this from the Government.

Madam Speaker, the bill is filled with so many draconian provisions, which need to be considered in detail. Therefore, I strongly urge the Government not to pass this bill in a hurry, but refer the same to the Select Committee for a detailed review, so as to give it a more acceptable shape.

Madam Speaker, with these few words I would conclude my speech offering you my thanks for giving me this opportunity.

ఎమ్. వెంకట సుబ్బయ్య:- అధ్యక్షా, ఈ వ్యాట్ గురించి అందరూ చెప్పారు. ఆ విషయాలలోకి నేను పోను కానీ మా హైవేలో 300, 400 మంది వ్యాపారస్థులు మీటింగ్ పెట్టి నాకు చెప్పారు. We are paying lot of amount to the Government. But the employees are paid from the Government. ఈ వ్యాట్ ద్వారా టాక్స్ పెంచుకోండి. ఆదాయం పెంచుకోండి. కానీ మీరు జైలు శిక్ష అని క్రిమినల్స్‌గా చూసి 15 రకరకాల జైలు శిక్షలు వేస్తున్నారు. మీరు ఆదాయం పెంచుకోండి. మేము రెడీగా ఉన్నాము. ఏదైనా అంటే కన్స్యూమర్ మీద పడితే ఫర్వాలేదు కానీ జైలు అంటే విపరీతమైన భయంతో కూడుకున్న కార్యక్రమం అని అంటున్నారు. ఇంకే కార్యక్రమం తీసుకున్నా మేము హ్యాపీగా యాక్సెప్ట్ చేస్తాము కానీ చిన్న వ్యాపారస్థులం పోలీసు డిపార్టుమెంట్ అన్నా, ఎంప్లాయిస్ అన్నా గతంలో ఉన్న భయాలను ఇంకా పెంచే విధంగా ఉంది. ఆ ఒక్క దానికి ఎక్జంప్షన్ ఇచ్చి మిగతా విషయాలతో ఏకీభవిస్తాము అన్నారు. దయచేసి ప్రభుత్వం వారు పరిశీలన చేసి ఇన్‌ఫ్రిజన్‌మెంట్ అన్న దాని మీద ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

MADAM SPEAKER : The House will continue the discussion on VAT tomorrow. Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 7-46 PM to meet again at 8-30 AM on Wednesday, the 26th of March 2003 )**